సంగీతములతోను కీర్తనలతోను ఆత్మ సంబంధమైన పద్యములతోను
ఒకనికి ఒకడు బోధించుచు కృపా సహితముగా మీ హృదయములలో
దేవుని గూర్చి గానము చేయుచు సమస్త విధములైన జ్ఞానముతో
క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనీయుడి
కొలస్సీ 3 : 16

# మేలుకొలుపు స్వరాలు

ప్రచురణ
**ఇమ్మానుయేలు స్వస్థత గృహ పరిచర్యలు**
**నిడదవోలు**

# మేలుకొలుపు స్వరాలు

ప్రథమ ముద్రణ **2006 జూలై** (ప్రతులు 1000)
ద్వితీయ ముద్రణ **2010 సెప్టెంబర్** (ప్రతులు 2000)
ద్వితీయ ముద్రణ **2010 సెప్టెంబర్** (ప్రతులు 3000)

వెల
**రూ. 70**

సంకలనం
**శ్రీమతి బి. అరుణ రవికుమార్**

ప్రచురణ
**ఇమ్మానుయేలు స్వస్థత గృహ పరిచర్యలు**

ప్రతులకు
**డా॥ బి. రవికుమార్**
**16వ వార్డు, నిడదవోలు - 534 301**
**ప॥ గో॥ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్**
ఫోన్ : 08813 - 221612
సెల్ : 9849184346
ఇ మెయిల్ : melukolupuswaramu@gmail.com
వెబ్ సైట్ : emmanuelministries.org.in

# విషయ సూచిక


## అ

| | |
|---|---|
| అన్ని నామముల కన్న పైనామము | 11 |
| అంకితం నీకే దేవా అందుకోవయ్యా | 19 |
| అడుగడుగున రక్తబిందువులే | 28 |
| అంతా యేసే- జగమంతా యేసే | 50 |
| అందరు నన్ను విడచినా | 77 |
| అల్లానేరెడల్లో అల్లానేరెడల్లో | 102 |
| అంత్యదినమందు దూత | 116 |
| అందాల తార అరుదెంచె నాకై | 124 |
| అత్యున్నత సింహాసనము పై | 125 |
| అదిగదిగో అల్లదిగో | 126 |
| అదే అదే ఆ రోజు | 127 |
| అవని అంతా ఆయనదే | 128 |
| అభిషేకం దిగుతుంది | 135 |
| అమ్మా నాన్న నాకిష్టం | 235 |
| అపరాధిని యేసయ్య | 236 |
| అర్పింతును ఓ నాదేవా | 237 |
| అందాలు ఎన్నెన్నో | 238 |
| అదిగో అంజూరము | 271 |
| అబ్బాతండ్రి | 272 |
| అయ్యా! నిన్నొక్కసారి | 312 |
| అర్పించెదము | 361 |
| అనురాగ దేవుడు | 365 |
| అనుక్షణము | 440 |
| అసతోమా సద్గమయా | 509 |
| అంకితం ప్రభో నా జీవితం | 539 |
| అత్యున్నత సింహాసనముపై ఆశీనుడా | 579 |
| అగ్ని మండించు నాలో | 582 |
| అర్పింతు స్తుతులన్ నీ సిలువలో | 597 |

## ఆ

| | |
|---|---|
| ఆరాధనీయుడా–నా చాలిన దేవుడా | 6 |
| ఆ తూరుపు దేశములో | 45 |
| ఆరాధన ఆరాధన ఆరాధన | 53 |
| ఆ...ఆ...ఆ...ఆ... | 55 |
| ఆలయంలో ప్రవేశించండి | 56 |
| ఆశైతే ఉంది నాలో | 72 |
| ఆరంభించెదా యేసు నీతోప్రతీదినం | 89 |
| ఆయనే నా సంగీతము | 129 |
| ఆశ్చర్యమైన ప్రేమ | 130 |
| ఆకర్షించుము దేవా | 131 |
| ఆకాశమందున్న ఆశీనుడా | 132 |
| ఆకాశానికి భూమికి మధ్యన | 133 |
| ఆది సంభూతుడు యేసే | 134 |
| ఆకాశంలో కొత్త చుక్కపుట్టింది | 221 |
| ఆనందించుదాం–అన్ని వేళలందు | 222 |
| ఆనందం ఆనందం యేసయ్యలోనే | 231 |
| ఆకాశ రాత్రి వేళ | 234 |
| ఆధారం నీవేనయ్యా | 244 |
| ఆశ్చర్యకరుడా – నా ఆలోచన కర్త | 259 |
| ఆరాధనా–ఆరాధనా | 277 |
| ఆశ్చర్యమే మహాద్భుతమే | 279 |
| ఆకాంక్షతో | 341 |
| ఆశీర్వంబుల్మామీద | 386 |
| ఆ...ఆ....ఆ.... | 411 |
| ఆకాశ నివాసులారా | 428 |
| ఆనందం అమర ఆనందం | 455 |
| ఆకాశమందు నీవు తప్ప ప్రభువా | 456 |
| ఆనంద గీతాలు నేపాడుచూ | 462 |

| | |
|---|---|
| ఆత్మతో నింపవా | 468 |
| ఆరాధనకు యోగ్యుడా | 469 |
| ఆరాధించెదను ఆత్మతో నిరతము | 470 |
| ఆలోచనలో గొప్పవాడా | 520 |
| ఆత్మీయ బండ | 528 |
| ఆల్ టు జీజస్ ఐ సరెండర్ | 564 |
| ఆత్మలేనివాడు నావాడు కాదు | 573 |
| ఆ భోజన పంక్తిలో | 581 |
| ఆరని ప్రేమ ఇది | 595 |

## ఇ

| | |
|---|---|
| ఇంతకాలం నీదు కృపలో | 25 |
| ఇది శుభోదయం క్రీస్తు జన్మదినం | 49 |
| ఇన్నేళ్ళు యిలలో–ఉన్నాము మనము | 104 |
| ఇదిగో దేవా నా జీవితం | 136 |
| ఇమ్మానుయేలు రక్తము | 137 |
| ఇశ్రాయేలు సైన్యమునకు | 138 |
| ఇదిగో నీ రాజు వచ్చుచుండే | 286 |
| ఇనాళ్ళు తోడుగా | 368 |
| ఇంతగ నన్ను | 372 |
| ఇది కోతకు సమయం | 414 |
| ఇదే నా కోరిక | 558 |
| ఇన్ ద నేమ్ ఆఫ్ జీజస్ | 566 |

## ఈ

| | |
|---|---|
| ఈ లాటిదా యేసు ప్రేమా | 139 |
| ఈ స్తుతి నీకే మా యేసు దేవా | 140 |
| ఈ దినం | 431 |
| ఈ లోకం కాదు | 432 |
| ఈ లోకం మాయరా | 481 |

## ఉ

| | |
|---|---|
| ఉన్నవాడవు నీవే నా యేసయ్యా | 117 |
| ఉన్నపాటున వచ్చుచున్నాను | 400 |

## ఊ

| | |
|---|---|
| ఊహలకందని | 433 |
| ఊహించలేని మేలులతో | 508 |
| ఊహకుమించిన కృప చూపించిన | 556 |

## ఎ

| | |
|---|---|
| ఎంత దూరమైన అది ఎంత | 3 |
| ఎగురుతున్నది విజయపతాకము | 13 |
| ఎంత మంచి దేవుడవయ్యా | 141 |
| ఎందుకో నన్నింతగా నీవు | 142 |
| ఎన్ని తలచినా ఏది అడిగినా | 143 |
| ఎవరికి ఎవరు ఈ లోకంలో | 144 |
| ఎవరైనా ఉన్నారా | 316 |
| ఎవరు నను చేయి | 302 |
| ఎంత మధురము | 355 |
| ఎంత రమణీయములు | 545 |
| ఎన్నో ఎన్నో మేలులు చేసావయ్యా | 554 |
| ఎంతో సుందరుడమ్మా తాను | 563 |
| ఎప్పుడూ ఆనందం–నాయేసు ఇచ్చెనే | 591 |

## ఏ

| | |
|---|---|
| ఏమిచ్చెద దేవా నీ కేమివ్వగలను | 4 |
| ఏమని వివరింతు నీ ప్రేమ | 12 |
| ఏమిచ్చి రుణం తీర్చును నా యేసయ్యా | 67 |
| ఏ కీడుకు నేను భయపడను | 145 |
| ఏ పాపము ఎరుగని | 146 |
| ఏముంది నాలో నీ పరిశుద్ధత లేదే | 147 |
| ఏ రీతి స్తుతియింతునో | 148 |
| ఏది నీ సాక్ష్యము | 300 |
| ఏమయ్యో ఏమనుకున్నావు | 343 |
| ఎన్నెలో ఎన్నెలా | 371 |
| ఏమని నే పాడెదన్ | 489 |
| ఏ తెగులు నీ గుడారమున్ | 494 |
| ఏ సమయమందైనా | 517 |

ఏ రీతి నీ ఋణం తీర్చుకొందు 594

## ఐ

ఐ హేవ్ డిసైడెడ్ టు ఫాలో జీజస్ 569

## ఒ

ఒక దివ్యమైన సంగతితో 149
ఒక్కడే–యేసు ఒక్కడే 287

## ఓ

ఓ... నేస్తమా 7
ఓ తల్లి కన్నను ఓ తండ్రి కన్నను 26
ఓ మనసా నా మనసా 54
ఓ నేస్తమా ఈ శుభవార్త తెలియునా 150
ఓరన్నా – ఓరన్నా యేసన్నా 151
ఓ యేసుని ప్రేమ 267
ఓ ప్రభువా... ఓ ప్రభువా 305
ఓ సంఘమా 307
ఓ సద్భక్తులారా 427
ఓ హల్లెలూయా 445
ఓ ఓ క్రైస్తవా నీ జీవితం 454
ఓ విశ్వాసి నీవు మెలకువగా 483
ఓ నేస్తమా యోచించుమా 521

## క

కన్నతల్లి చేర్చునట్లు 5
క్రీస్తు సాక్షిగా నీవు ఉంటావ 9
కృప కృప నీ కృప 31
కనివిని ఎరుగని కరుణకు నీవే 69
కొంతసేపు కనబడి 70
కొత్త పాట పాడను రారే 73
క్రీస్తులో జీవించు నాకు 76
కళ్యాణం కమనీయం 88
కృపయే చాలును యేసయ్యా 98
కుతుహల మార్భాటమే 152
కృప వెంబడి కృపతో 153
క్రొత్తయేడు మొదలు బెట్టెను 154
కన్నీటితో నిన్ను అభిషేకింతును 288
కృపామయుడా నీలోనా 289
క్రైస్తవుడా–సైనికుడా 290
కోటికంఠాలతో 291
కృపలను తలంచుచు 303
కనలేని కనులేలనయ్యా 306
కీర్తించెదను 324
కలువగిరిలో 329
కోయిలమ్మ పాటలా 345
కథ కాదు 346
కారుచున్న రక్తం 351
కరుణచూపు యేసయ్య 359
క్రైస్తవ యువజనమా 406
కలువరిగిరి నుండి 413
కుమ్మరి కుమ్మరి 415
కన్నీటి చుక్కలతోను 446
క్రీస్తు జన్మించే లోకాన 450
కన్ను తెరిస్తే వెలుగురా 451
కరుణామయుడా పరలోక రాజా 536
కొండ కోన లోయలోతుల్లో 540
కెనడాకు వెళ్ళినా ఓహో! ఓహో! 571
కాలమనే సంద్రములో 572
కాచి కాపాడినావు 578
కళ్ళల్లో కన్నీరెందుకు 585
కృపా సత్య సంపూర్ణుడా 586

## గ

గాలి సముద్రపు అలలకు 155
గీతం గీతం జయ జయ గీతం 156
గొప్పదేవుడ వని శక్తి సంపన్నుడని 157
గాడాంధకారములో 292

గళమెత్తి పాడనా 344
గగనము చీల్చుకొని 418
గొల్లల గొప్ప కాపరి 534
గొర్రెపిల్ల వివాహోత్సవ సమయము 598

## చ

చింత లేదిక యేసయ్యా 43
చాలునయా - చాలునయా 61
చింత లేదిక యేసు పుట్టెను 158
చిత్రా చిత్రాలవాడే 159
చలేజానాహై దూరుసెదూర 220
చూడుము గెత్సమనే 245
చూడుము ఈ క్షణమే కల్వరిని 246
చూచుచున్న దేవుడవయ్యా 311
చాటించుడి 438
చెప్పలేను బాబోయ్ 471
చిన్న గొర్రెపిల్లను నేను 488
చూచుచున్న దేవుడవు నీవే యేసయ్యా583

## జ

జయ జెండా పట్టుకొనెదమ్ 22
జయశీలుడా మా యేసయ్యా 68
జగములనేలే శ్రీ యేసా 160
జయజయయేసు జయయేసు 161
జీవనదిని నా హృదయంలో 162
జ్యోతిర్మయుడా నా ప్రాణ ప్రియుడా 163
జీవజలమా ఆత్మనాధుడా 247
జయ్ జయ్ ప్రభు 258
జగతికి వెలుగును 313
జీవిత యాత్రలో 366
జుంటితేనె 399
జీవితమంతా నీ ప్రేమగానం 439
జీవన తొలి సంధ్య 495
జయము నీదే జయము నీదే 505
జ్యోతిగా మము జేయుమో దేవా 525
జగద్విజయునకు జయగీతములు 542
జుంటి తేనెధారలకన్న 547
జణగణమన అధినాయక జయహే 559
జాయ్ టు ద వరల్డ్ 565
జీవిత మంటే మాటలు కాదు 580

## త

తల్లి ఒడిలో పవళించే బిడ్డవలెనే 35
తడిమి చూస్తే ఏశావు 51
తల్లిలా లాలించును 63
తనాన, తనాన, తనాన 164
తనువు నాదిదిగో 165
తండ్రీ దేవా-ఆరాధించెదను 278
తంబుర సితారా నాదముతో 408
తరతరాలలో 416
తల్లి మరచినా నీవు మరువలేదు 457
తేనె కన్న తియ్యనైనది 533

## ద

దేవా నీ మందిరము మాకు ఎంతో 33
దేవుడ లోకమును ఎంతో ప్రేమించును 34
దేవునికి స్తోత్రం కలుగును గాక 52
దేవా నీ కీర్తన పాడెదన్ 58
దేవాది దేవుడు - మహోపకారుడు 85
దేవర నీ దీవెనలు 120
దినమెల్ల నే పాడినా 166
దేవ సంస్తుతి చేయవే మనసా 167
దేవా నిన్నే కొనియాడెదన్ 168
దేవా మా కుటుంబము 169
దేవుని స్తుతియించు 170
దేవుని స్తోత్రము గానము 171
దేవుడు లోకమును ఎంతో 223
దేవా నీ గొప్ప 375

దేవుడే దేవుడే 378
దేవా నా మొర 390
దేవుని వారసులం 397
దేవా నా మొర 401
దేవుడే నా కాశ్రయంబు 405
దేశమా! సంతోషించుమా 409
దారి తప్పి 410
దేవుని ప్రేమ 422
దేవుని యందు 412
దేవా పాపిని నిన్నాశ్రయించాను 460
దావీదు వలె నాట్యమాడి 492
దేవా నా ఆర్త ధ్వని 498
దయ గలిగిన స్వామి 503
దూత పాట పాడుడి 526
దూతలు పాడిన దేవుని పాట 535
దేవా నా దేవా 543
దేవా నీ నామ కీర్తన గానం చేసెదను 555
దిస్ ఈజ్ ద డే 567
దొరుకుతావులే చెల్లీ 570
దేవా దృష్టించు మా దేశం 590

## న

నా ప్రాణమా నా అంతరంగమా 1
నీవుంటే నాకు చాలు యేసయ్యా 18
నా యేసురాజా స్తోత్రం 30
నజరేతువాడ నా యూదుల రాజా 32
నా మదిలో మ్రోగెను సితారలు 36
నా కెంతో ఆనందం నీ సన్నిధి 40
నీ ప్రేమ ఎంతో మధురం 41
నక్షత్రం నక్షత్రం నక్షత్రం 48
నా ఘోర హృదయం మారిపోయె 65
నడిపిస్తాడు నా దేవుడు 75
నీ కన్న లోకాన నా కెవరున్నారయ్యా 83
నీతో సమమెవరు? నీలాప్రేమించేదెవరు 95
నా జీవితాంతము నా ఆశ నీ సేవయే 100
నీ ఆరాధన - హృదయ ఆలాపన 103
నా వందనమర్పించెద నా ప్రభువా 106
నీ కన్న నాకెవరు ఓ యేసయ్యా 110
నా యేసు రాజా నీ మహిమను 111
నా యేసయ్యా నీకేనయ్య 112
నడిపించు నా నావ 113
నజరేయుడా నా యేసయ్యా 172
నా కన్నులు కన్నీరు తుడిచిన 173
నా కెన్నో మేలులు చేసితివే 174
నాదు యేసుని ప్రేమ 175
నాముందర నడుచును ప్రభువు 176
నా పేరే తెలియని ప్రజలు 177
నా స్తుతి పాత్రుడా 178
నీ వాక్యమే నన్ను బ్రతికించెను 179
నీ సన్నిధే పెన్నిది దేవా 180
నీ ధనము నీ ఘనము 181
నీ రక్తమే నీ రక్తమే 182
నీవు చేసిన ఉపకారములకు 183
నేను వెళ్ళేమార్గము 184
నే సాగెద యేసునితో 185
నేనేమైన ప్రభువా నిన్ను స్తుతిస్తాను 186
నాకొక తెల్లంగి నీకొక తెల్లంగి 219
నటనతో ప్రారంభం 232
నీ స్వరము వినిపించు ప్రభువా 239
నీ జల్దరు వృక్షము నీడలలో 240
నీ జీతంలో గమ్యంబు యేదో 252
నా హృదయం వింతగా మారెను 260
నా తలంపంత నీవే యేసయ్యా 262
నిన్నేనయ్యో యేసయ్య పిలిచినాడు 263
నా దేవుడు ప్రతి అవసరమును 276
నీ వాక్యం నమ్మితిని 282
నీ సిలువే నా శరణము 304
నాతో మాట్లాడు ప్రభువా 308

నాదంటు లోకాన 314
నాకు ఆధారము 318
నీతోనే నుండుటయే 321
నిత్యానంద గృహము 325
నాకున్న చిన్న కోరికా 358
నీకిష్టమైనది 360
నిజ స్నేహితుడా 362
నీ సల్లని సూపే 369
నా హృదయాన 334
నమ్మి నమ్మి 335
నిరంతరం నీలోనే 338
నేనే ప్రభువా 353
నా జీవిత 340
నిను నమ్మినచో 350
నేడో రేపో 387
నూతన గీతము 388
నీ చేతితో 389
నాకై నా యేసు 391
నీవైపే చూస్తున్నా 392
నీ నామమున్ 261
నీవే నీవే నా 403
నన్ను ఆకర్షించుము 404
నా ప్రియ యేసు 407
నా హృదయము 425
నాదు జీవితం 421
నిన్నే ప్రేమింతును 442
నిన్న నేడు రేపు 448
నా యేసు నా రక్షకా 459
నీ మాట నా పాటగా 479
నన్ను విడువని 480
నా ప్రాణ ప్రియుడా 484
నీవు లేని రోజంతా రోజేనా 490
నా స్తుతుల పైన నివసించువాడా 496
నిన్న నేడు నిరంతరము 497
నా అర్పణలు నీవు 501
నా దీపము యేసయ్యా 502
నా కేడెమా నా దుర్గమా 504
నీ కృప నిత్యముండును 513
నీ దేవుడేడంచు నన్నడుగుచున్నారు 516
నన్నెంతగానో ప్రేమించెను 522
నా ప్రాణానికి ప్రాణం 527
నా కోసమే బలి అయితివా 530
నిన్ను పోలిన వారెవ్వరు యేసయ్యా 538
నిత్యము స్తుతియించినా 551
నీవు లేని బంగారు గనులు 574
నావన్నీ యంగీకరించు మీ దేవా 577
నాతో మాట్లాడుమయ్యా 587
నే పాడెదన్ ప్రభు కృపాతిశయమును 600

## ప

పరిశుద్ధ అగ్నియే నా ప్రభువా 10
ప్రకటింతును నీ సువార్తను 16
పశుశాలలో నీవు పవళించినావా 46
పాపినయా యేసురాజ 71
పరలోకమే నా మాట పరిశుద్ధమే 74
పరిశుద్ధాత్ముడా స్వాగతం దేవా 79
ప్రశస్తరాజా నీదు మహిమ 81
పఠింప శ్రేష్ఠ గ్రంధము బైబిల్ 93
పవిత్రమైనది యేసు రక్తము 97
ప్రభు యేసు రాకడ 105
పరవాసినినే జగమున ప్రభువా 118
పరదేశులమో ప్రియులారా 187
పరిశుద్ధ పరిశుద్ధ 188
పరమ జీవనము నాకు నివ్వ 189
ప్రభుయేసుని పూజించెదం 190
పల్లె పల్లెల్లో 191
పరిశుద్ధ స్థలము వైపు 230
ప్రార్ధన వినెడి పావనుడా 264

| | |
|---|---|
| పరదేశీ-పరదేశీ | 280 |
| పోదాము పోదాము | 281 |
| పరిశుద్ధాత్మను కోరుము | 283 |
| పరిశుద్ధుడు-పరిశుద్ధుడు | 294 |
| ప్రియ యేసురాజును | 295 |
| ప్రతిరోజు చూడాలని | 315 |
| పరలోకమే నా అంత:పురం | 320 |
| ప్రేమించెదన్ | 347 |
| ప్రభుయేసు మనకై | 356 |
| ప్రాణేశ్వర - దైవకుమార | 377 |
| ప్రియయేసు నిర్మించితివి | 385 |
| పరిశుద్ధాత్ముడా | 396 |
| పాదాలునే | 402 |
| పరలోకము నా దేశము | 419 |
| పాడేద దేవా | 423 |
| ప్రభువా కాచితివి | 424 |
| పశువుల పాకలో | 426 |
| ప్రకటింతునయ్యా | 437 |
| ప్రభువా నీ కార్యములు | 444 |
| ప్రభువా ఈ ఆనందం | 447 |
| ప్రేమ రాజు యేసుప్రభువు | 463 |
| పువ్వుకింత పరిమళమా | 465 |
| ప్రేమ కలిగి సత్యము పలుకుచూ | 482 |
| ప్రార్ధన యేసుని సందర్శన | 486 |
| పాడనా మౌనముగానే | 499 |
| పూజ్యనీయుడా ఓ ప్రేమ | 510 |
| పరమ కుమ్మరి నా యేసయ్యా | 532 |
| పాడలేను పలుకలేను | 550 |
| పోరాటం ఆత్మీయ పోరాటం | 561 |
| ప్రేమా మృత ధారలు చిందించిన | 599 |


## బ


| | |
|---|---|
| భాసిల్లెను సిలువలో పాపక్షమా | 192 |
| బలె బలె మాట-బంగారు మాట | 218 |
| బంగారు నగరిలో నా కొరకు | 224 |
| భయపడకు-భయపడకు | 273 |
| భయములేదు | 429 |
| బూరధ్వనితో | 434 |
| భయము చెందకు భక్తుడా | 476 |
| బెత్లెహేములో సందడి | 524 |
| భూమ్యాకాశములు సృజించిన | 584 |


## మ


| | |
|---|---|
| మహాదేవుడా మహోన్నతుడా | 21 |
| మనిషిగా పుట్టినోడు మహాత్ముడైనా | 60 |
| మందిరములోని రారండి | 64 |
| మధురమైనది నా యేసు ప్రేమ | 84 |
| మృత్యుంజయుడైనా యేసు | 108 |
| మనకై యేసు మరణించె | 119 |
| మహిమ ఘనతకు అర్హుడవు | 122 |
| ముసలమ్మ ముచ్చట్లు కట్టిపెట్టు | 193 |
| మహిమ నీకే ప్రభు | 194 |
| మంచి కుటుంబం | 233 |
| ముక్తిదిలాయె యీశు నాం | 257 |
| మాదు ప్రార్ధన | 270 |
| మానవుల మేలు కొరకు | 293 |
| మహోన్నతుడా నీ కృపలో | 296 |
| మరువలేను | 317 |
| మధుర స్వరములతో | 326 |
| మహా వివేకి | 354 |
| మేనే మేనే టేకెల్ | 383 |
| మారుచున్న సమాజములోన | 384 |
| మేలుకొలుపు స్వరము | 394 |
| మన ప్రభువైన | 417 |
| మూడునాళ్ళ | 435 |
| మహిమగల | 436 |
| మానవుడా కారణ జన్ముడా | 464 |
| మా నాన్న ఇంటికి నేను వెళ్ళాలి | 472 |

మార్పు చెందవా నీవు 477
మధుర మధుర మధుర సేవ 519
మారని దేవుడవు నీవేనయ్యా 529
మిర్యాము వలె ఓ ఓ ఓ 531
మార్గము చూపుము ఇంటికి 541
మనసున్న మంచి దేవా 560

## య

యేసురక్తము రక్తము 2
యెహోవా నామంచి కాపరి 15
యేసయ్యా బంగారు యేసు 17
యేసయ్యా నా యేసయ్యా 23
యేసయ్య నామము పలికితేనే 47
యెహోవా సన్నిధి 57
యేసయ్యా నీవే కావాలి 78
యెహోవా రాఫా-స్వస్థపరచిన దేవా 96
యేసు నా దేవా నీకు వందనాలు 101
యెహోవా నా బలమా 195
యెహోవా నీ నామము 196
యెహోవా నాకు వెలుగయ్యె 197
యేసురాజుగా వచ్చుచున్నాడు 198
యేసన్న స్వరమన్న 199
యేసయ్యా నా హృదయ స్పందన 200
యేసు నామమే శరణము రా 201
యేసయ్య దగ్గరకు వస్తావా 227
యేసయ్య నాతో ఉంటే 228
యేసు స్వామి నీకు నేను 241
యేసు పరిశుద్ధనామమునకు 242
యేసుతో ఠీవిగాను పోదుమా 243
యేసు గొరొయ పిల్లను నేను 265
యేసయ్య పాదాలూ 275
యెహోవా నామెఱలాలించును 298
యేసయ్యా- యేసయ్యా 301
యేసయ్య నా హృదయాభిలాష 323
యేసురాజు రాజులరాజై 330
యేసునాధా - ప్రేమ నాథా 348
యాత్రికులం 357
యవ్వనుడా కదలిరా 333
యూదా స్తుతిగోత్రపు 337
యేసయ్యా యేసయ్యా 363
యేసూ నీవే కావాలయ్యా 370
యేసయ్యా నీ నామ 374
యేసయ్యా దేవుడు 398
యేసు ని నామములో 443
యేసు దేవుని ఆరాధికులం 449
యెహోవాను గానము చేసెదము 474
యెరూషలేములో గొఱ్ఱెల ద్వారం 475
యేసే గొప్ప దేవుడు 478
యుద్ధ వీరుడా కదులు ముందుకు 506
యేసు నీలాంటి దేవుడు 511
యేసయ్యా త్వరగా వస్తున్నావు 514
యేసు చావొందె సిలువపై 523
యెహోవా దయాళుడు 544
యేసు నీ కొరకే బ్రతికెదనూ 553
యేసే నా పరిహారి 562
యేసు నాధా దేవా వందనాలు 592

## ర

రాయబారులము మేము 8
రాజాధి రాజా దేవాది దేవా 82
రండి యుత్సహించి పాడుదుము 99
రుచి చూచి యెరిగితిని 107
రండి సువార్త సునాదముతో 114
రెండే రెండు మార్గాలు 115
రమ్మనుచున్నాడు-నిన్ను ప్రభుయేసు 121
రాజా నీ భవనములో రేయి 202
రాజా నీ సన్నిధి 203
రాజులకు రాజైన 204

రైలుబండి 229
రక్షకుండు దయించినాడు 248
రండి యేహోవాను గూర్చి 249
రండి యేసుని యొద్దకు 253
రాజులు మనకెవ్వరు లేరు 274
రాజుల రాజుల రాజు 328
రాజ జగమెరిగిన 336
రాకడ సమయములో 485
రమ్ము నీ తరుణమిదే 493
రోషము కలిగిన సేవకుడా 507
రిజాయిస్ ఇన్ దలార్డ్ ఆల్వేస్ 568
రేయి పగలు నీ పద సేవే 593
రాజులకు రాజు పుట్టెనన్నయ్య 596


## ల


లెక్కించలేని స్తోత్రముల్ 250
లెమ్ముతేజరిల్లుము 297
లేచినాడురా సమాధి 299


## వ


వెండి బంగారాల కన్న మిన్నయైనది 20
వచ్చేస్తున్నాడు యేసయ్యా 38
వెలిగింది గగనం ఒక వింత తారతో 44
విన్నపములు వినువాడా 80
వివాహమన్నది - పవిత్రమైనది 87
వెండి బంగారు కంటె శ్రేష్ఠమైనది 90
వర్ణించలేను నా యేసు ప్రేమను 225
వాక్కుయనే హార్లిక్స్ త్రాగెన 226
వధ గొఱ్ఱెపిల్ల 327
వర్ధిల్లెదము 339
వినుమా! సువార్తనూ 382
వందనం బొనర్తుమో 380
వందనాలు యేసు నా వందనాలు 458
వేడెదము కొనియాడెదము 461
విజయ గీతము మనసారా 500
విడువని దేవుడ నీవే 518
వేకువనే లేచి నిను ఆరాధింతున్ 546
వందనాలు వందనాలు వరాలుపంచే 552


## స


సంతోషము నాకు సంతోషము 14
స్తుతులందుకో యేసయ్యా 24
స్తోత్రం యేసు స్తోత్రం 29
సుధామధుర కిరణాల అరుణోదయం 42
సంవత్సరములు గతియించుచుండా 59
స్వాగతమో దేవా సుమ స్వాగతమో 62
స్తుతులతో నాట్యముతో నీ సన్నిధి 66
సజీవుడేసుని రక్తములో కడగబడిన 86
స్తోత్రించెదనయ్య యేసయ్యా 91
సాగిపోదును - ఆగిపోను నేను 92
స్తుతియు స్తోత్రం నీకేనయ్యా 109
స్వచ్ఛంద సీయోను వాసీ 123
సక్కనైన యేసురాజు 205
సర్వేశ్వరా నీకే స్తుతి 206
సిలువలో సాగింది యాత్ర 207
సీయోను పాటలు 208
సుగుణాల సంపన్నుడా 209
స్తుతియు మహిమ ఘనత నీకే 210
స్నేహితుడు ప్రాణప్రియుడు 211
స్తోత్ర బలి స్తోత్ర బలి 212
సువార్తను ప్రకటించవా 215
సందేహమేల-సంశయమదేల 251
స్తోత్రము స్తుతి చెల్లింతుము 255
సమానులెవరు ప్రభో 256
సమర్పణ చేయుము 266
సదాకాలము నీతో 268
సోలిపోవలదు 269
సిల్వలో నాకై 284

సిలువలో ఆ సిలువలో 285
స్తోత్రము స్తోత్రమని 309
సొంతమైపోవాలి 319
స్తుతి స్తోత్రములు 322
సరిరారెవ్వరూ 332
స్తుతి గానమా 342
సత్యమునకు 349
సంగీత నాదముతో 367
సరిగమ పదనిస 373
సింహాసనమందు 376
సర్వచిత్తంబు 381
స్తుతియించి ఆరాధింతును 393
స్తోత్రము - స్తుతి 395
సిలువే నా 420
స్తోత్రము చెల్లింతుము 441
సిలువను మోసి ఈ లోకమును 452
సీయోను కుమారి సంతోషించు 453
స్వస్థత పరచు యెహోవా నీవే 466
సాగిలపడి మ్రొక్కెదము సత్యముతో 467
సిలువపై వ్రేలాడు శ్రీయేసుడు 473
సిలువ చెంత చేరిన నాడు 491
స్తుతికి పాత్రుడా స్తోత్రార్హుడా 512
స్తుతి ఘనత మహిమంతయు 515
సర్వశక్తితో నిన్ను స్తుతింతును 537
సర్వ యుగములలో సజీవుడవు 548
సర్వజనాంగమా సంతోషించుమా 549
సిలువలో వ్రేలాడే నీ కొరకే 575
స్తుతి పాత్రుడా స్తోత్రార్హుడా 576
స్తోత్రబలి అర్పించెదను 589

## శ

శృతి చేసి నే పాడనా స్తోత్రగీతం 39
శరణము యేసయ్యా 94
శక్తిచేత కాదనెను 213
శుభవేళ-స్తోత్రబలి 214
శాశ్వత కృపను 331
శాశ్వతమైనది 352
శ్రమలందు నీవు 441
శుద్ధరాత్రి! సద్దణంగ 557
శుద్ధ హృదయం కలుగచేయుము 588

## ష

షాలేము రాజా 254
షారోను పొలములో 430

## హ

హోసన్ననుచు స్తుతిపాడుచు 27
హల్లెలూయ స్తుతించి పాడి కీర్తింతును 37
హల్లెలూయా స్తుతి మహిమ 216
హల్లెలూయా-హల్లెలూయా-స్తోత్రము 217
హోసన్నా హోసన్నా 310
హెచ్చింపదగినవాడా 364
హల్లెలూయ యేసు 379
హల్లెలూయా అని పాడి స్తుతింపను 487

# 1

పల్లవి : నా ప్రాణమా నా అంతరంగమా
నాలో ఉన్న నా సమస్తమా
యెహోవా చేసిన ఉపకారములలో
దేనిని మరువక కొనియాడుమా ॥నా॥

1. నీ దోషములన్నిటిని – క్షమియించువాడు
నీ పాపములన్నిటిని పారద్రోలువాడు (2)
పరమ వైద్యుడు – ప్రభుయేసుడు
పరిశుద్ధ నామమును – సన్నుతించుమా (2) ॥నా॥

2. సమాధిలో నుండి నీ ప్రాణమును
విమోచించుచున్నాడు శ్రీ యేసుడు (2)
కరుణా కటాక్షములను నీకు కిరీటముగా
ధరియింపజేయును ప్రభు యేసుడు (2) ॥నా॥

3. మేలుతో నా హృదయం తృప్తిపరచినావు
కృపలతో నన్ను దీవించినావు (2)
మనసార నిన్ను స్తుతియింతును
బ్రతుకంత నీ సేవ నే చేతును (2) ॥నా॥

# 2

పల్లవి : యేసు రక్తము రక్తము రక్తము
అమూల్యమైన రక్తము – నిష్కళంకమైన రక్తము (2)

1. ప్రతి ఘోర పాపమును కడుగును మన యేసయ్య రక్తము (2)
బహు ద్ణుఖములో మునిగెనే చెమట రక్తముగా మారెనూ (2) ॥యే॥

2. మనస్సాక్షిని శుద్ధి చేయును మన యేసయ్య రక్తము (2)
మన శిక్షను తొలగించెను సంహారమునే తప్పించెను (2) ॥యే॥

3. మహా పరిశుద్ధ స్థలములో చేర్చును మన యేసయ్య రక్తము (2)
మన ప్రధాన యాజకుడు మన కంటె ముందుగా వెళ్ళెను (2) ॥యే॥

## 3

పల్లవి : ఎంత దూరమైన–అది ఎంత భారమైన (2)
యేసు వైపు చూడు–నీ భారమంత తీరు తీరానికి చేరు (2)

1. నడచి నడచి అలసిపోయినావా
నడువలేక సొమ్మసిల్లి నిలిచిపోయినావా (2)
కలువరిగిరి దనుక సిలువ మోసినా (2)
నజరేయుడేసుని ముందు నడువగా (2) ॥ఎంత॥

2. తెలిసి తెలిసి జారిపోయినావా
తెలియరాని చీకటిలో చిక్కుబడినావా (2)
నిశీధిలో ప్రకాశించు చిరంజీవుడా (2)
పరంజ్యోతి యేసు నీ ముందు నడువగా (2) ॥ఎంత॥

## 4

పల్లవి : ఏమిచ్చెద దేవా నీకేమివ్వగలను (2)
నీవు చేసిన ఉపకారములకు – నేనేమి అర్పించగలను (2) ॥ఏ॥

1. నా పూర్ణ ఆత్మతో నా పూర్ణబలముతో
నా దేవ దేవునికి ప్రేమతో అర్పింతును – అర్పింతును (2) ॥ఏ॥

2. ప్రథమ ఫలములు ప్రతిష్టార్పణలు
దశమ భాగములు స్వేచ్ఛార్పణలు నర్పింతును ॥ఏ॥

3. సణుగుకొనకయు బలవంతముగా కాక
సామర్థ్యము కొలది – సంతోషముగా అర్పింతును ॥ఏ॥

4. నీ మందిరములో – ఆహారముండునట్లు
నా మ్రొక్కుబడులను – చెల్లించెదను చెల్లించెదను ॥ఏ॥

## 5

పల్లవి : కన్నతల్లి చేర్చునట్లు – నన్ను చేర్చు నా ప్రియుడు (2)
హల్లెలూయా – హల్లెలూయా (2)

1. కౌగిటిలో హత్తుకొనున్ – నా చింతలన్ బాపును (2) ॥కన్న॥
2. చేయిపట్టి నడుపును – శిఖరముపై నిలుపును (2) ॥కన్న॥

3. నా కొరకై మరణించే – నా పాపముల్ భరియించే (2) ॥కన్న॥
4. చేయి విడువడు ఎప్పుడు – విడనాడడు ఎన్నడు (2) ॥కన్న॥

# 6

పల్లవి : ఆరాధనీయుడా – నా చాలిన దేవుడా
దివారాత్రులు నీ నామ స్మరణ (2)
చేసిన నాకెంతో మేలు (2)
స్తోత్రము స్తుతి స్తోత్రము (4) ॥ఆరాధ॥

1. దూతలు నిత్యము స్తుతియించగా
నాలుగు జీవులు కీర్తించగా (2)
స్తుతులు మధ్యలో వశియించు దేవా
నా స్తుతి గీతము నీకే దేవా ॥స్తోత్రము॥

2. సిలువలో మాకై మరణించిన
పరిశుద్ధ రక్తము చిందించిన (2)
వధింపబడిన ఓ గొఱ్ఱెపిల్ల (2)
యుగ యుగములకు నీకే మహిమ (2)
స్తోత్రము – స్తుతి స్తోత్రము (4) ॥ఆరాధ॥

# 7

పల్లవి : ఓ ........ నేస్తమా (2)
యేసు లేచాడని మరణం గెలిచాడని
మళ్ళీ వస్తాడని మాట మరువకని
దూతలు వార్తలిచ్చాయి – సమాధి సాక్ష్యమిచ్చింది (2)

1. చీకటి పోయేనని వెలుగే వచ్చేనని
బంధకాలు తెగేనని విడుదల కలిగేనని
కోకిలమ్మ పాట పాడింది – నెమలమ్మ నాట్యమాడింది (2)

2. యేసులో రక్షణని సూటిగా నమ్మాలని
నిత్యం కొలవాలని సత్యం చాటాలని
చెట్లన్ని చప్పట్లు కొట్టాయి – ఏరులే వీణలు మీటాయి (2)

# 8

పల్లవి : రాయబారులం మేము రాయబారులం
రాయబారులం క్రీస్తు రాయబారులం (2)

1. సువార్త చాటుటయే మా ధ్యేయం
సర్వజనుల రక్షణయే మా భారం (2)
చాటుచు సువార్తను - దాటుదాం
సరిహద్దులు - చాటుచు - సరిహద్దులు దాటుదాం
2. కలువరి గిరి కష్టాలే మా మార్గం
కన్నీళ్ళ ప్రార్థనయే మా గానం (2) ॥చాటు॥
3. నశించుచున్న ఆత్మలే మా ధ్యేయం (2)
నలుమూలల చుట్టుటయే మా గమనం ॥చాటు॥
4. పాపముపై పొందెదము ఘన విజయం
సాతానుతో పోరాడి గెలిచెదము (2) ॥చాటు॥

# 9

పల్లవి : క్రీస్తు సాక్షిగా నీవు ఉంటావా - నీదు సాక్ష్యము నిలుపుకుంటావా
అన్యజనుల మధ్యన యేసు ప్రభుని నామము
నీ వలన దూషింపబడుచున్నది -నీ క్రియల వలన అవమానం
పొందుచున్నది

1. యవ్వనుడు యేసేపు ఐగుప్తు దేశమందు
యెహోవాను ఘనపరిచాడు
పోతిఫరు భార్య యొక్క కామ క్రోధ చేష్టకు లొంగక
తప్పించుకున్నాడు తన సాక్ష్యము నిలుపుకున్నాడు
2. చెరలో నున్న యూద దాసిని సిరియాను దేశమందు
యెహోవాను ఘనపరచింది
కుష్ఠురోగి నయమానును షోమ్రోనుకు వెళ్ళమంది
ఎలీషా ప్రవక్త యందున తన సాక్ష్యము నిలుపుకున్నది

## 10

పల్లవి : పరిశుద్ధ అగ్నియే నా ప్రభువా - పరిశుద్ధ పరచి నన్ను నడుపు
నా ప్రాణమును నా ఆత్మను - నా దేహము
ఈ క్షణం నింపుమయా(2)

1. బలము చేత కాలేదు - పరాక్రమముతో కానేరదూ (2)
సమస్తము నీకు సాధ్యమని - నీ పాద శరణయితిని (2) ॥పరి॥
2. విడుదల ఆత్మను కురిపించుము - అంధకార కట్లను తెంచి వేయుము (2)
కడిగించుము నను శుద్ధి చేయుము - నీ వలె నను మార్చుము (2)

## 11

పల్లవి : అన్ని నామముల కన్న పై నామము యేసను నామము
ఎన్ని తరములకైన ఘనపరచదగినది క్రీస్తేసు నామము
యేసు నామము జయం జయము
సాతాను శక్తుల్ లయం లయము (2)
హల్లెలూయా హోసన్నా హల్లెలూయా - హల్లెలూయా ఆమెన్ (2)

1. పాపము నుండి తప్పించును యేసను నామము
నిత్య నరకాగ్నిలో నుండి విడిపించును క్రీస్తను నామము ॥యేసు॥
2. సాతానుపై అధికార మిచ్చును - శక్తి కలిగిన యేసు నామము
శత్రు సమూహము పై జయమిచ్చును జయశీలుడైన యేసు నామము

## 12

పల్లవి : ఏమని వివరింతు నీ ప్రేమ - ఏమని వర్ణింతు నీ మహిమ
హల్లెలూయ ఆమెన్ హల్లెలూయ (2)
యేసయ్యా - యేసయ్యా - యేసయ్యా - యేసయ్యా (2)

1. యేసు జననమే వసంతము - యేసులో వేదాంతము (2)
వేదాంతము - వసంతము (2) ॥హ॥
2. యేసు మరణమే విశాంతము - యేసులో ప్రశాంతము (2)
ప్రశాంతము - విశాంతము (2) ॥హ॥

3. కలువరి యాగమే లోక కళ్యాణము – సిలువ రుధిరమె
పాప పరిహారము (2)
పరిహారము – కళ్యాణము (2) ॥హ॥

# 13

పల్లవి : ఎగురుతున్నది విజయ పతాకం
యేసురక్తమే మా జీవిత విజయం
రోగదుఃఖ వ్యసనములను తీసివేయును
సుఖజీవము నిచ్చుటకు శక్తి నిచ్చును
రక్తమే రక్తమే రక్తమే యేసురక్తమే
రక్తమే జయం యేసు రక్తమే జయం

1. యేసుని నామం ఉచ్చరింపగనే
సాతానుని సైన్యము వణుకుచున్నది
వ్యాధుల బలం నిర్మూలమైనది
జయం పొందుడి నామం నమ్మినప్పుడే ॥రక్తమే॥
2. దయ్యపు కార్యముల్ గెలిచిన రక్తం
ఎడతెగకుండా మనము స్మరణ జేయుదం
పాపపు క్రియలన్నిటిని చెదరగొట్టును
క్రీస్తుని సిలువను అనుసరించెదం ॥రక్తమే॥
3. మా ప్రేమ వైద్యుడా ప్రాణ నాధుడా
ప్రీతితోను నీ హస్తము చాపుము దేవా
నీ పాద పద్మముకై చేరియున్న ప్రజలను
స్వస్థపరచుము – తండ్రి ఈ క్షణమందే ॥రక్తమే॥

# 14

పల్లవి : సంతోషం నాకు సంతోషం – యేసు నాలో ఉంటే సంతోషం (2)
హల్లెలూయా ఆనందమే – ఎల్లవేళ నాకు సంతోషమే

1. గంతులు వేసి చప్పట్లు కొట్టి దావీదు వలె పాడనా
రక్తాన్ని నాకై చిందించి శుద్ధునిగా చేసినా యేసంటే నాకు సంతోషం

2. కష్టాలలోన కరువులలోన పౌలు వలె స్తుతియించనా
కష్టాన్ని నాకై భరియించి మృత్యువుని గెలిచినా
యేసంటే నాకు సంతోషం ॥హ॥
3. ఆత్మతోను సత్యముతోను ఆరాధనా చేయనా
ఆత్మను నాకై ప్రోక్షించి పరలోకం చేర్చినా యేసంటే నాకు సంతోషం
॥హ॥

# 15

పల్లవి : యెహోవా నా మంచి కాపరి - యెహోవా నా గొప్ప కాపరి (2)
నేనాయన గొఱ్ఱెను (4) నాకు లేమి కలుగదు నేనాయన గొఱ్ఱెను (2)
మంచి కాపరి నా కాపరి - గొప్ప కాపరి నా కాపరి (2) ॥యె॥
1. పచ్చిగ గల చోట్ల ఆయన నన్ను పరుండజేయును
శాంతికరమైన జలముల చెంతకు నన్ను నడిపించును (2)
నా ఆకలి తీరెనే - నా దాహము తీర్చెనే (2)
నాకు లేమి కలుగదు - నేనాయన గొఱ్ఱెను (2) ॥మ॥
2. గాఢందకారపు లోయలలో నే సంచరించినను
నీ దుడ్డు కఱ్ఱయు నీ దండము నను ఆదరించును
నా భయమే పోయెనే - నా భారము తీర్చెనే (2)
నాకు లేమి కలుగదు - నేనాయన గొఱ్ఱెను (2) ॥మ॥

# 16

పల్లవి : ప్రకటింతును నీ సువార్తను-సకల జనులకు సహనముతో
సత్యవాక్యము ధ్యానించుచు-సమయము నందు అసమయమునందు
1. లోకము నన్ను ద్వేషించినా - లోకులు నన్ను దూషించినా (2)
నా వారు నను నిందించినా-నా ప్రియులే నను విడనాడినా
నిందలు మోపి హింసలు పెట్టినా-ప్రకటింతును నీ సువార్తను ॥ప్ర॥
2. తల్లిదండ్రులు తరిమేసినా-అన్నదమ్ములు త్రోసేసినా
కదలక యేసుని అడుగులలో-తడబడకుండా నడిచెదను
ప్రాణము నాలో ఉన్నంత వరకు-ప్రకటింతును నీ సువార్తను ॥ప్ర॥

3. ఆత్మలరక్షణ కొరకై నేను–అలయక ముందుకు సాగెదను
అంతము వరకు ప్రకటింతును–అసువులు బాపిన ప్రభు యేసును
హత సాక్షులలో చేరుటకై–కలవర మొందక సువార్తకై ॥ప్ర॥

# 17

పల్లవి : యేసయ్యా బంగారు యేసయ్యా (2)
మా కంటి వెలుగై–మా ఇంటి వెలుగై
మము నడిపించు భారం నీదయ్యా ॥యే॥

1. మా తల్లిదండ్రివి నీవేనయ్యా–నీకన్న పెన్నిధి లేరెవ్వరూ
మా తోడు నీడవై మా అండదండగా
మము నడిపించు భారం నీదయ్యా ॥యే॥

2. ఎడబాయని నీ కృపలో నడిపించినావా నా దేవా (2)
మా తోడు నీడవై మా అండదండగా
మము నడిపించు భారం నీదయ్యా ॥యే॥

# 18

పల్లవి : నీవుంటే నాకు చాలు యేసయ్యా–నీవెంటే నేను ఉంటానేసయ్యా(2)
నీ మాట చాలయ్యా–నీ చూపు చాలయ్యా
నీ తోడు చాలయ్యా–నీ నీడ చాలయ్యా (2)

1. ఎన్ని బాధలున్నను – ఇబ్బందులెదురైనను
ఎంత కష్టమొచ్చినా – నిష్ఠూరమైననూ (2) ॥నీ॥

2. బ్రతుకు నావ పగిలిన – కడలిపాలైననూ
అలలు ముంచి వేసిన – ఆశలు అణగారినా(2) ॥నీ॥

3. ఆస్తులన్ని పోయిన – అనాధగా మిగిలిన
ఆప్తులే విడనాడినా – ఆరోగ్యం క్షీణించినా (2) ॥నీ॥

4. నీకు ఇలలో ఏదియూ – లేదు అసాధ్యమూ
నీదు కృపలో నాకేదియు – కాదిల సమానము (2) ॥నీ॥

# 19

పల్లవి : అంకితం నీకే దేవా అందుకోవయ్యా
అంకితం ప్రభో – ఆశ్రయంబు ఆశలనెల్ల అంకితమేసయ్యా(2) ॥అ॥

1. దుర్మార్గులు నిను దూషించిననూ – దుఃఖము కలిగిననూ
కరుణను నొసగి కాచిన దేవా ఆ.... ఆ.... ఆ (2)
కానుకలివిగోనయ్యా (2) ॥అ॥

2. పాపము లెల్ల పరుగిడజేసి – పావనులను చేసి
పరమ రహస్యం కనుగొన చేసి ఆ.... ఆ.... ఆ (2)
పతకము నొసగుమయ్యా (2) ॥అ॥

3. నీవు ఒసగిన ఈవులనెల్ల – నీ సేవా కొరకే
అణుకువ తోడ అర్పణ జేతు ఆ.... ఆ.... ఆ (2)
అల్పుని గాంచుమయ్యా (2) ॥అ॥

# 20

పల్లవి : వెండి బంగారాల కన్న మిన్నయైనది
యేసు ప్రేమ – నా యేసు ప్రేమ (2)
లోక జ్ఞానమునకు మించిన ప్రేమ
లోకస్తులు ఎవ్వరూ చూపలేని ప్రేమ (2)

1. లోకమునకు వెలుగైన ప్రేమ
లోకమును వెలిగించిన ప్రేమ (2)
లోకులకై కరిగిపోయిన ప్రేమ
లోకాన్ని జయించిన ప్రేమ (2)
యేసు ప్రేమ–శాశ్వత ప్రేమ (2)
హల్లెలూయ మహదానందమే (2) ॥వెండి॥

2. ఏ స్థితికైనా చాలిన ప్రేమ
నీ పరిస్థితిని మార్చగల ప్రేమ (2)
నీకు బదులు మరణించిన ప్రేమ
చిరజీవము నీకొసగే ప్రేమ (2)
యేసు ప్రేమ శాశ్వత ప్రేమ (2)

హల్లెలూయ మహదానందమే (2) ॥వెండి॥

# 21

పల్లవి : మహాదేవుడా మహోన్నతుడా నిన్ను స్తుతియించెద
కృపామయుడా దయామయుడా నిన్ను కీర్తించెద
మహిమ నీకే ఘనత నీకే ప్రభావము నీకే
నీకే నీకే నీకే నా యేసయ్యా

1. నన్ను ఎడబాయని నా పరమతండ్రి
నన్ను విడువని నా కన్నతండ్రి (2)
నీలో ఫలియించి నీకై జీవించి (2)
నిన్నే నిన్నే నిన్నే నే కొలిచెదా ॥మ॥

2. నీదు గాయాలను నే రేపకుండా,
నీదు ఆత్మలో నే సాగిపోతా (2)
నీకై శ్రమియించి నీపై చూపుంచి నిన్నే నిన్నే
నిన్నే నిన్నే నిన్నే నే ప్రకటించెద ॥మ॥

# 22

పల్లవి : జయజెండా పట్టుకొనెదమ్ – మనము వీరులుగా నడిచెదము (2)

1. వెల్లువై సాతాను వచ్చినా – ఆత్మ తానే జెండా పైకెత్తున్ (2)
జడియకు నా పుత్రుడా – నీవు జడియకు నా పుత్రికా(2) ॥జయ॥

2. వేయివేలు శ్రమలొచ్చినన్ – శోకపు దరికి రావు (2)
ఆత్మ ఖడ్గముచే మనము సాతానున్ జయించితివి (2) ॥జయ॥

3. గుట్టలైన మెట్టలైనను – ప్రభువును వెంబడించెదమ్ (2)
నాగలిపై చేయి ఉంచితిన్ – మనము వెనుకకు తిరిగి చూడము (2)

# 23

పల్లవి : యేసయ్యా నా యేసయ్యా – ఎపుడయ్యా నీ రాకడ
యేసయ్యా నిన్ను చూడ ఆశయ్యా
రావయ్యా ఏసయ్యా రయమునా

రమ్ము రమ్ము యేసునాధ - వేగమే రారమ్ము
ఆమెన్ ఆమెన్ హల్లెలూయా ఆమెన్ హల్లెలూయా

1. చూచుటకెన్నో వింతలున్నవి భువిలోన
చూడక ఎందరో ఘనులున్నారీ ధరలోన (2)
ఏమి చూసినా ఎవరిని చూసిన ఫలమేమి (2)
నా కన్నులారా నిన్ను చూసిన చాలయ్యా (2) ॥రమ్ము॥

2. నా రూపమే మారునంట నిన్ను చూచు వేళ
నిన్ను పోలి ఉంటానంట నీవు వచ్చు వేళ (2)
అనంతమయినా నీ రాజ్యమే నా సొంతమయ్యా (2)
అందుండు సర్వ సంపదలన్ని నా సొంతమయ్యా (2) ॥రమ్ము॥

# 24

పల్లవి : స్తుతులందుకో యేసయ్యా - మా స్తుతులందుకో యేసయ్యా
ధవళ వర్ణుడా రత్నవర్ణుడా (2)
పదివేలలో అతికాంక్షనీయుడా (2) ॥స్తుతు॥

1. వేయి నోళ్ళతో కీర్తించినా తీర్చలేము నీ ఋణమును
విస్తార తైలము నీకిచ్చినా - తీరునా నీ త్యాగము (2)
నలిగిన నా హృదయ భీతికా - అందుకో స్తుతి మాలికా
స్తుతి స్తుతి స్తుతి స్తుతి స్తోత్రార్హుడా
స్తుతి స్తుతి స్తుతి స్తుతి స్తుతిపాత్రుడా (2) ॥స్తుతు॥

2. యోగ్యతా లేని నన్ను పిలిచావు నీ సాక్షిగా
అర్హత లేని నన్ను ఆదరించి బ్రతికించావు (2)
నా జీవిత కాలమంతా స్తుతియింతును నీ నామము (2) ॥స్తుతు॥

# 25

పల్లవి : ఇంత కాలం నీదు కృపలో కాచిన దేవా
ఇకను కూడా మాకు తోడు నీడ నీవే గదా (2) ॥ఇంత॥

1. ఎన్ని ఏళ్ళు గడిచినా - ఎన్ని తరాలు మారినా (2)
మారని వీడని ప్రేమే నీదయ్యా -మార్చినా నా జీవితం నీకే యేసయ్యా

2. నీవు చేసిన మేలులు తలంచుకొందును అనుదినం (2)
నా స్తుతి స్తోత్రము నీకే యేసయ్యా-వేరుగా ఏమియు చెల్లించలేనయ్యా
3. దూరమైతిరి ఆప్తులు - విడచిపోయిరి స్నేహితులు శోధన వేదన
తీర్చిన యేసయ్య తల్లిలా తండ్రిలా కాచిన యేసయ్యా ॥ఇంత॥

# 26

పల్లవి : ఓ తల్లి కన్నను - ఓ తండ్రి కన్నను
ప్రేమించు దేవుడు - క్షమియించు దేవుడు
ప్రేయసి కన్న - ప్రేమించు దేవుడు
ప్రాణాన్ని త్యాగమిచ్చిన - నిజ స్నేహితుడు (2) ॥ఓ॥

1. కాలాలు మారినా - కరిగిపోని ప్రేమ
కలువరిలో చూసిన - క్రీస్తేసు ప్రేమ (2)
ముదిమి వచ్చు వరకు - నిన్నెత్తుకొనే ప్రేమ
తల్లియైన మరచిన - నిను మరువని ప్రేమ (2)
ప్రేమా - ప్రేమా - ఏ లోపం లేనిది క్రీస్తు ప్రేమ
ప్రేమా - ప్రేమా - ఏ బదులాశించనిది యేసు ప్రేమ
2. పర్వతాలు తొలగిన - తొలగిపోని ప్రేమ
పాపులని త్రోయక - దరిచేర్చు ప్రేమ (2)
ప్రాణ స్నేహితుడై - ప్రాణమిచ్చిన ప్రేమ
పరలోకమునకు నిన్ను చేర్చు ప్రేమ (2) ॥ప్రేమా॥

# 27

పల్లవి : హోసన్ననుచు స్తుతిపాడుచు సీయోనుకు వెళ్ళెదం
హోసన్నా - హోసన్నా (4)

1. ఈ లోకయాత్రలో బాటసారులం - ఈ జీవన ధరణిలో పరదేశులం
క్షణభంగురం ఈ క్షయ జీవితం - అక్షయ నగరం మనకు శాశ్వతం
2. మన్నైన ఈ దేహం మహిమ రూపమై
ధవళవర్ణ వస్త్రములు ధరియింపగా (2)
నాధుడేసుకు నవ వధువులం - నీతిపాలనలో యువరాజులం

॥హోసన్నా॥

3. ప్రతి భాష్ప బిందువును తుడిచివేయును
చింతలన్ని తీర్చి చెంత నిల్చును (2)
ఆకలి లేదు దప్పిక లేదు
ఆహా మన యేసుతో నిత్యానందం (2) ॥హోసన్నా॥

# 28

పల్లవి : అడుగడుగున రక్త బిందువులే - అణువణువున కొరడదెబ్బలే
నా యేసుకు ముళ్ళ కిరీటం - భుజములపై సిలువ భారం (2)

1. సిలువ మోయుచు వీధుల వెంట - రక్తధారలే నిన్ను తడిపెను (2)
నా ప్రజలారా ఏడవకండి - మీ కోసము ప్రార్థించండి (2) ॥అడుగు॥
2. కలువరిలోన నీ రూపము - నలిగిపోయెనే నా యేసయ్యా (2)
చివరి రక్త బిందువు లేకుండా - నా కోసమే కార్చినావా ॥అడుగు॥
3. మరణము గెలిచి తిరిగి లేచినా - మృత్యుంజయుడా నీకే స్తోత్రం (2)
మహిమ స్వరూప నా యేసయ్యా - మహిమగా నన్ను మార్చినావా(2)

# 29

పల్లవి : స్తోత్రం యేసు స్తోత్రం యేసు రాజా
నేను ఎల్లప్పుడూ పాడెదా నా జీవిత కాలమంతా (2)

1. స్తోత్రములకు పాత్రుడా
నేను ఎల్లప్పుడూ పాడెద (2) ॥స్తోత్రం॥
2. ఘనతకు పాత్రుడా
నేను ఎల్లప్పుడూ పాడెద (2) ॥స్తోత్రం॥
3. మహిమకు పాత్రుడా
నేను ఎల్లప్పుడూ పాడెద (2) ॥స్తోత్రం॥
4. స్తుతులకు పాత్రుడా
నేను ఎల్లప్పుడూ పాడెద (2) ॥స్తోత్రం॥

# 30

పల్లవి : నా యేసురాజా స్తోత్రము (2)
స్తోత్రము స్తోత్రము నే జీవించుదాక ప్రభు (2)

1. కరుణా సంపన్నుడా – బహు జాలిగల ప్రభువా (2)
దీర్ఘశాంతము ప్రేమ కృపయు నిండియుండు ప్రభువా (2) ॥నా॥
2. స్తుతి ఘన మహిమలెల్ల నీకే చెల్లింతును (2)
ఇంపుగ స్తోత్రబలులు చెల్లించి ఆరాధనా చేసెదం (2) ॥నా॥
3. పిలిచెడి వారికెల్ల దరిలో నున్నవాడా (2)
మనసార పిలిచే శరణును వినిన విడుదల నిచ్చువాడా (2) ॥నా॥
4. సృష్టి మొదలుకొని నాకై శ్రమపడియు (2)
ద్రోహిగ బ్రతికే నన్ను విమోచించి నవ జీవిత మిచ్చితివే (2) ॥నా॥

# 31

పల్లవి : కృప కృప నీ కృప – కృప కృప క్రీస్తు కృప (2)
నేనైతే నీ కృపయందు – నమ్మిక యుంచియున్నాను (2)

1. కృపను గూర్చి న్యాయము గూర్చి నేను పాడెదను (2)
నీ సన్నిధిలో నిర్దోషముతో నేను నడిచెదను (2)
నీ కృపయే నాకు ఆధారం – ఆ కృపయే నాకు ఆదరణ (2) ॥కృప॥
2. దీనదశలో నేనున్నప్పుడు నను విడువనిది నీ కృప (2)
నే నీ స్థితిలో ఉన్నానంటే కేవలం అది నీ కృప (2)
నీ కృపయే నాకు ఆధారం ఆ కృపయే నాకు ఆదరణ (2) ॥కృప॥

# 32

పల్లవి : నజరేతువాడా యూదుల రాజా ఇమ్మానుయేల్ ప్రభు నీకే స్తోత్రం
అబ్రహాము దేవా ఇస్సాకు దేవా యాకోబు దేవా నీకే స్తోత్రం (2)

1. పాపము చేసిన నరునికి రక్షణ కోసం పరమును వీడి
మరియ తనయుడిగ – పశువుల పాకలో బాలుడేసుగా పుట్టి
సిలువను భుజముపై మోసి మరణముపై విజయం ప్రకటించే
యేసు నీ ప్రేమ – యేసు నీ కరుణ

యేసు నీ త్యాగం - యేసు నీ మహిమా నీకే నీకే నీకే చెల్లును
ఆ..... హల్లెలూయ - హల్లెలూయ - హల్లెలూయ ॥నజరేతు॥

2. ఎన్నో సూచక క్రియలను - మాకై చేసి శిష్యులను పిలచి
సర్వసత్యమున నడుపగ నీ ఆత్మ మాపై పంపి
రెండో రాకను నమ్మిన వారలు ఎత్తబడే ఆకర్షణకు ॥నజరేతు॥

# 33

పల్లవి : దేవా నీ మందిరము మాకు ఎంతో ప్రియము
ఒక్క దినము గడుపుట వేయి దినములా కంటే మాకు ఎంతో శ్రేష్టము

1. సజీవ యాగము ద్వారా మమ్ములను రక్షించితివి (2)
మా మార్గములో తోడై మా కాపరి నీవైతివే (2) ॥దేవా॥
2. సార్వత్రిక సంఘములోన మమ్ములను జేర్చితివి (2)
వాక్యముతో పోషింపను నీ దాసుల నిచ్చితివి (2) ॥దేవా॥
3. నీ వలన జయము నొందు మేము ధన్యులము (2)
మా దేవుని ఆలయములో స్తంభముగా ఉండెదము (2) ॥దేవా॥

# 34

పల్లవి : దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను
తన ఏకైక కుమారుని మనకు ప్రసాదించెను

1. ఆ కుమారుడు యేసుక్రీస్తు - ఆయనే లోకరక్షకుడు
ఆయనే ప్రేమ స్వరూపుడు - ఆయనే పాప విమోచకుడు
2. ఆయనను నమ్మిన ప్రతివారు - నాశనము చెందక
నిత్యజీవమును నిజముగ పొందెదరు (2)
హల్లెలూయ - హల్లెలూయ (4)
3. ఆయనను నమ్మిన ప్రతివారు చీకటిలో నడువక
వెలుగు బాటలో పయనము చేయుదురు
హల్లెలూయా - హల్లెలూయ (4)

# 35

పల్లవి : తల్లి ఒడిలో పవళించే బిడ్డవలెనే
తండ్రి నీ ఒడిలో నే ఒదిగితినయ్యా

1. వేదన లేదు శోధన లేదు నీ హస్తం విడువనయ్యా
భయమన్నది లేనే లేదు - ప్రేమతో నడిపితివి (2) (నన్ను) ॥తల్లి॥
2. నీ ఉపకారం స్మరియించి - స్తుతి స్తోత్రం తెలిపెదను
చేయి విడువని నా యేసయ్యా - కల్వరి నాయకుడా (2) (నా) ॥తల్లి॥
3. మంచి కాపరి జీవ కాపరి - హృదయపాలకుడా
ఆహారమై వచ్చితివా - ఆత్మతో కలిసితివా (2) (నా) ॥తల్లి॥
4. నిన్ను నేను పట్టుకొంటిని - భుజముపైన సోలెదను
నీ రెక్కల నీడలో నుండి - లోకాన్ని మరచితిని (2) (ఈ) ॥తల్లి॥
5. రేయింబవళ్ళు వెదికానయ్యా - నీకై వేచితిని
నా జీవితమంతా - నీ నామం చాటెదను (2) (నే) ॥తల్లి॥

# 36

పల్లవి : నా మదిలో మ్రోగెను సితారలు
నా హృదయం పాడెను కృతజ్ఞతలు
ప్రభు ప్రేమను తలపోయుచు
నా యేసు కృపలను తలంచుచు (2) ॥నా మది॥

1. నూతన వత్సరం దయా కీరిటం
నా తలపై ఉంచావు (2)
నీ కృప నాపై చూపావు
నన్ను కరుణించావు (2) ॥నా మది॥
2. మహోన్నతుడా మహిమస్వరుపుడా
మరణపు ముల్లును విరచినక్రీస్తు
సర్వోన్నతుడా సర్వశక్తిమంతుడా
సతతము నిన్నే స్మరియింతునయ్యా (2) ॥నా మది॥
3. నిన్ను మరువనయ్యా నిర్మల హృదయా (2)
నిన్ను విడువనయ్యా అడుగడుగునయ్యా (2)

బ్రతికినను నీ కొరకే తండ్రి
మరణించినను నీ కొరకే దేవా (2)

# 37

పల్లవి : హల్లెలూయ స్తుతించి పాడి కీర్తింతును
జీవము కంటె ఉత్తమమౌ నీ కృపను
యేసయ్యా (4) హల్లెలూయ (4) ॥హల్లె॥

1. బంధువులు స్నేహితులు ఎంతోమందుండగా
ఎన్నో మారులు నేను ఒంటిరినై ఏడ్చితిని (2)
నా ఒంటరితనములో మంచి స్నేహితునిగా (2)
చెంత చేరినావే చెలిమి చేసినావే
గుండెల నిండ నీవే నిన్ను పాడని ॥యేసయ్యా॥

2. నా జీవితంలో ఎండా వానలు రాగా
పగలు చీకటిని నేను అనుభవించగా (2)
పగలు మేఘ స్తంభమై రాత్రి అగ్ని స్తంభమై (2)
ఆవరించి నావే ఆదరించి నావే
కన్నీరు తుడచి నన్ను ముద్దాడితివే ॥యేసయ్యా॥

3. అంతా నావారేనని ఎంతో సంబరపడగా
నట్టనడి సంద్రాన నన్ను ముంచినారు (2)
తీరం చేర్చేందుకు నడచి వచ్చినావే (2)
కన్న తండ్రి నీవై ప్రాణమిచ్చి నావే
చాలిన దేవుడవని నిన్ను పాడనీ (2) ॥యేసయ్యా॥

# 38

పల్లవి : వచ్చేస్తున్నాడు యేసయ్యా - త్వరలోనే ఆయన వస్తున్నాడు
సిద్ధపడుదుమా -ఎదుర్కొందుమా-ఎదుర్కొని యేసుతో ఎగిరిపోదుమా

1. ప్రతివాని క్రియల చొప్పున - ప్రతిఫలాన్ని తెస్తున్నాడు (2)
అందుకొనుటకు సిద్ధపడుదుమా
అందుకొని యేసుతో ఎగిరిపోదుమా (2) ॥వచ్చే॥

2. పరలోక పట్టణమును నీ కొరకే సిద్ధపరచెను (2)
వధువు సంఘమై వరుడు యేసుని
ఎదుర్కొని యేసుతో ఏకమవుదుమా (2) ॥వచ్చే॥

3. కలిగి యుండు యేసుని నామం కలిగియుండు రక్షణ వస్త్రం (2)
రాత్రి ఉండదు - భయము ఉండదు
యుగయుగములు యేసుతో రాజ్యమేలుదాం (2) ॥వచ్చే॥

# 39

పల్లవి : శృతి చేసి నే పాడనా స్తోత్ర గీతం
భజియించి నే పొగడనా స్వామి (2)
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయా హల్లెలూయ (2)

1. దానియేలును సింహపు బోనులో కాపాడినది నీవే కదా
జల ప్రళయములో నోవాను కాచిన బలవంతుడవు నీవే కదా
నీవే కాదా నీవే కదా ॥హల్లె॥

2. సమరయ స్త్రీని కరుణతో బ్రోచిన సచ్చరితుడవు నీవె కదా
పాపుల కొరకై ప్రాణము నిచ్చిన కరుణామయుడవు నీవె కదా
నీవే కదా నీవే కదా ॥హల్లె॥

# 40

పల్లవి : నా కెంతో ఆనందం నీ సన్నిధి - ప్రభువా
నీలో నేనుండుటే అదే నా ధన్యతయే

1. ఏ అపాయము నను సమీపించక
ఏ రోగమైనను నా దరికి చేరక (2)
నీవు నడుపు మార్గములో నా పాదము జారక
నీ దూతలే నన్ను కాపాడితిరా ॥నా కెంతో॥

2. నా వేదనలో నిన్ను వేడుకొంటిని
నా రోదనలో నీకు మొట్టపెట్టితిని
నా కన్నీటిని తుడిచి నీ కౌగిట చేర్చితివా
నా కన్న తండ్రివై కాపాడు చుంటివా (2) ॥నా కెంతో॥

3. నూతన యెరూషలేం నా గమ్యమేనని
నా కొరకు నీవు సిద్ధపరచుచుంటివా
నీవుండు స్థలములలో నేనుండ గోరెదను
నా వాంఛ అదియే శ్రీయేసయ్యా ॥నా కెంతో॥

# 41

పల్లవి : నీ ప్రేమ ఎంతో మధురం యేసు నీ ప్రేమ ఎంతో ఎంతో మధురం
యేసయ్య మధురాతి మధురం–యేసయ్యా నీ ప్రేమ మధురం

1. తల్లికుండునా నీ ప్రేమ–సొంత చెల్లికుండునా నీ ప్రేమా
అన్నకుండునా నీ ప్రేమ–కన్న తండ్రికుండునా నీ ప్రేమా
2. నన్ను మరచిపోనిది నీ ప్రేమా–నన్ను మార్చుకున్నది నీ ప్రేమా
కనురెప్పలాంటిది నీ ప్రేమా–చిరకాలముంటుంది నీ ప్రేమా
3. నాకై సిలువ నెక్కెను నీ ప్రేమా – నాకై వెలుగునిచ్చెను నీ ప్రేమా
నాకై మరణించెను నీ ప్రేమా–నాకై తిరిగి లేచెను నీ ప్రేమా
4. త్యాగమున్నది నీ ప్రేమలో –దీర్ఘశాంతమున్నది నీ ప్రేమలో
బలమున్నది నీ ప్రేమలో–గొప్ప భాగ్యమున్నది నీ ప్రేమలో

# 42

పల్లవి : సుధామధుర కిరణాల అరుణోదయం
కరుణామయుని శరణాల తరుణోదయం
తెరమరుగు హృదయాలు వెలుగైనవి
మరణాల చెరసాల మరుగైనది

1. దివిరాజుగా భువికి దిగినాడని
రవిరాజుగా ఇలలో మిగిలాడని
పరలోక భవనాలు పిలిచాయని
నవలోక గగనాలు తెరచాయని
ఆరని జీవన జ్యోతి వెలుగై తారకొటొచ్చింది
పాడే పాటలు పశువుల శాలలు ఊయలు వేసింది
ఆ జన్మమే ఒక మర్మమే ఆ మర్మమే ఒక బంధమై ॥సుధా॥

2. లోకాలలో పాపశోకాలలో
ఏకాకిలా బ్రతుకు అవివేకులా
శ్రమ హృదయ సహనాలు సమపాళ్ళగా
ప్రేమానురాగాలు స్థిర ఆస్తిగా
నమ్మిన వారిని రమ్మని పిలిచే రక్షకుడా యేసే
నిత్య జీవాల జీవజలాల పెన్నిధి ఆ ప్రభువే
నిను కానగా నిరుపేదగా జన్మించగ ఇల పండగా ॥సుధా॥

# 43

పల్లవి : చింత లేదిక యేసయ్యా నీ చెంతనే ఉంటానయ్యా
అంతము దాకా యేసయ్యా–నీ సొంతమై ఉంటానయ్యా

1. చెర నుండి విడిపించేవయ్యా
చిరునవ్వు మా నోట ఉంచేవయ్యా
రేయి పగలు కుడి యెడమల మా తోడై నీడై నడిపేవయ్యా

2. మెట్టలు గుట్టలు తత్తరిల్లినా
పర్వతములు తొలగిపోయినా
రాకపోకల కృపాక్షేమము – మా ముందు వెనుక వచ్చేవయ్యా

# 44

పల్లవి : వెలిగింది గగనం ఒక వింత తారతో
మురిసింది భువనం ప్రభు యేసు రాకతో
పులకించె ప్రకృతి – పలికించె ప్రస్తుతి
Happy Happy Christmas - Merry Merry Christmas

1. రాజుల రాజు ప్రభువుల ప్రభువు భువికేతెంచెనని
భూజనులకు బహుమానముగా ఇలలో జనియించెనని
పరమోన్నతుని ప్రసన్నత ఈ జగతిలో నిండెనని
వరసుతుడేసుని నవ్వుతో పశువుల పాకయె పండెనని

2. దీనులగాచే దైవ కుమారుడు పరమును వీడెనని
మనుష్య కుమారుడై కన్య మరియ ఒడిలో పరుండెనని

పాపుల బ్రోచే రక్షకుడు యేసయ్యగ వచ్చెనని
కాపుదలిచ్చే ఇమ్మానుయేలు వెలుగును తెచ్చెనని

# 45

పల్లవి : ఆ తూరుపు దేశములో - రాత్రి వేళలో
గొఱ్ఱెల కాపరులు - మందను కాయగా
Happy Happy Christmas
Merry Merry Christmas

1. ఒక దూత నిలిచెను - ప్రభువు మహిమ
ప్రకాశించెను - వారు భయపడిరి ॥కబిచీచీగి॥
2. అయితే ఆ దూత - భయపడకండని చెప్పి
సువార్త మానము - చెప్పెద నేననెను ॥కబిచీచీగి॥
3. దావీదు పట్టణములో - రక్షకుడు మీ కొరకు
పశువుల పాకలో - జన్మించియున్నాడు ॥కబిచీచీగి॥
4. ఆయనే యేసయ్యా - ప్రభువైన మెస్సయ్యా
లోక పాపములు - పారిపోయెను ॥కబిచీచీగి॥

# 46

పల్లవి : పశుశాలలో నీవు పవళించినావా - పరమాత్ముడవు నీవు
పసిబాలుడవు కావు - నీవు పసిబాలుడవు కావు

1. చిరుప్రాయమందే శాస్త్రులు - సరితూగలేదే బోధకులు
స్థలమైన లేదే జన్మకు - తలవంచె సర్వలోకము (2) ॥పశు॥
2. స్థాపించలేదే తరగతులు - ప్రతి చోట కూడ నీ పలుకే
ధరియించలేదే ఆయుధం - వశమాయే జనుల హృదయాలు(2)
3. పాపంబు మోసి కలువరిలో - ఓడించినావు మరణమును
మేఘాలలోన వెళ్ళినావు - త్వరలోనే భువికి తరలుచున్నావు ॥పశు॥

# 47

పల్లవి : యేసయ్య నామము పలికితేనే మోక్షము
యేసయ్య రాకడ రానైయున్నది

పాపులకు రక్షకుడై ఉన్నాడు క్రీస్తు
హల్లెలూయ నీకే స్తోత్రమయ (2)

1. పావన రూపమున కన్యమేరి గర్భమున
వెలసెను క్రీస్తు పాపుల కోసమే ॥యేసయ్యా॥
2. మన పాపములకై యెరూషలేము వీధులలో
గొల్గొతా కొండపై బలియాయె క్రీస్తు ॥యేసయ్యా॥
3. పావన రూపుండు మన యేసుక్రీస్తు
సత్యము తెలుసుకో యేసుని నమ్ముకో ॥యేసయ్యా॥

# 48

పల్లవి : నక్షత్రం నక్షత్రం నక్షత్రం
క్రీస్తు పుట్టెనని ప్రకటించే నక్షత్రం
యేసుని చూచుటకు ప్రజలను
నడిపించే హ్యాపీ క్రిస్మస్ నక్షత్రం హ్యాపీ హ్యాపీ

1. తూర్పు దిక్కున గొప్ప జ్ఞానులు యేసుని
చూచుటకు వారిని నడిపించె యేసుని
చూచిరి సాగిలపడిరి కానుకలు అర్పించి ఆరాధించిరి
సర్వోన్నతమైన స్థలములలోన దేవునికి మహిమా హల్లెలూయా
2. నీతి మార్గము అనుసరించుటకును
ఎవరు అనేకులు యేసువైపు తిప్పెదరు
వారు ఆయన నక్షత్రం వలెను 92)
నిరంతరము ప్రకాశించెదరు
సర్వోన్నతమైన స్థలములలోన దేవునికి మహిమ హల్లెలూయా

# 49

పల్లవి : ఇది శుభోదయం క్రీస్తు జన్మదినం
ఇది లోక కళ్యాణం మేరి పుణ్య దినం (2)

1. రాజుల నేలే రారాజు వెలసేను పశువుల పాకలో
పాపుల పాలిట రక్షకుడు నవ్వెను తల్లి కౌగిలిలో

భయము లేదు మనకిలలో జయము జయము మహాజయము

2. గొల్లలు జ్ఞానులు ఆనాడు ప్రణమిల్లిరి భయభక్తితో
పిల్లలు పెద్దలు ఈనాడు పూజించిరి ప్రేమ కీర్తితో
జలపాతమే ఈ భువిలో ప్రతిధ్వనించెను ఆ దివిలో

# 50

పల్లవి : అంతా యేసే – జగమంతా యేసే (4)
నా పాట – నా ఊహ నా ఆశ – నా యాస
అంతా యేసే – జగమంతా యేసే (4)

1. నా జీవం – భావం
నా దైవం – నా భారం – నా భారం – నా దైవం
అంతా యేసే – బ్రతుకంతా యేసే
అంతా యేసే – నా బ్రతుకంతా యేసే ॥అంతా॥

2. నా కాంతి – నా శాంతి
జయంతి – వర్ధంతి – నా వర్ధంతి – నా జయంతి
అంతా యేసే – అనుభవమంతా యేసే
అంతా యేసే – నా అనుభవమంతా యేసే ॥అంతా॥

# 51

పల్లవి : తడిమి చూస్తే ఏశావు – స్వరము చూస్తే యాకోబు
నిన్ను తడిమి చూస్తే అన్యుడవు – నీ స్వరము చూస్తే క్రైస్తవుండవు
వేషధారి ఓ వేషధారి (2) నీ బ్రతుకంతా మార్చుకోవా

1. సున్నం కొట్టిన సమాధిలా ఉంటివా
పైన తెలుపేగాని లోపల కుళ్ళు
నీ బ్రతుకంత అలా ఉన్నదా
ఆచారాలకు బానిసవుదువా

2. ఏపుగ ఉన్నది అంజురపు చెట్టు
పైకి పచ్చదనమే దాని ఫలము శూన్యమే
నీవు కూడా అలా ఉంటివా

ఆత్మ ఫలములు కాయకుంటివా

3. ఎన్నాళ్ళ వేషధారిగా ఉందువు
ఎన్ని నాళ్ళు క్రీస్తుని సిలువ వేతువు
నేడే రక్షణ దినమని ఎరుగుమా
నేడే క్రీస్తుని వెంబడించుమా

# 52

పల్లవి : దేవునికి స్తోత్రం కలుగును గాకా ఆమెన్
మహిమ ఘనత నీకే చెల్లును గాకా ఆమెన్
ఆమెన్ హల్లెలూయా - ఆమెన్ హల్లెలూయా

1. నీ సన్నిధిలో మాకు సుఖశాంతులు కలవు
నీ నామంలో మాకు నిత్య జీవం కలదు
2. నీ మహిమను చూచాము నీ ఘనతను చాటాము
యుగయుగములకు నీవే దేవదేవుడవు
3. నీ ఆశ్చర్య కార్యాలు మా కద్భుత కార్యాలు
మా జీవితాలకెంతో - దేవ దీవెనలు

# 53

పల్లవి : ఆరాధన ఆరాధన ఆరాధన ఆరాధన
తల్లిని నేనేనని నాతో అన్నావు తండ్రిని నేనేనని నాతో చెప్పావు

1. ఆదరించువాడనని నాతో అన్నావు ఆశ్రయంగా
ఉంటానని నాతో చెప్పావు
2. తల్లికన్నా మిన్నగా ప్రేమిస్తానన్నావు బంధువులు
వద్దన్నా నీవు కావాలన్నావు (2) ॥ఆరాధన॥
3. అరణ్యంలో హాగరుకు తోడైయున్నావు
నీటి ఊటను పుట్టించి బ్రతికించావు (2)
4. పనికిరాని నన్ను నీవు చేరదీసావు
పనికొచ్చే పాత్రగా మార్చుకొన్నావు (2) ॥ఆరాధన॥

# 54

పల్లవి : ఓ మనసా నా మనసా శోధనలో పడి వేదనతో ఉన్నావా

1. ఎరిగి ఎరిగి శోధనలో పడి కృంగియుంటివా
విరిగే విరిగే హృదయ పలక ముక్కలు ముక్కలుగా
కరిగి పోయావా కడలి తరంగంలా జరిగి పోయావా క్రీస్తుకు దూరంగా

2. శోధకుడైన సాతాను నీకు గాలం వేశాడు
ఎర చూపించి భ్రమ చూపించి నిను చిక్కించాడు
చివరకు నిన్ను బానిస చేసి విజయ గర్వముతో తను నవ్వుకున్నాడు

3. శాంతికి శత్రువై భ్రాంతిని చేరువై నీవు ఉంటివా
శాంతి సమాధానం మనసుకు ఉల్లాసం ఒసగే దేవుడు ఆయనే

# 55

పల్లవి : ఆ..... ఆ..... ఆ...... ఆ......
ఆ...... ఆ..... ఆ..... ఆ.....
ఆరాధన ఆ.... ఆ..... ఆరాధన
ఆ...... ఆ...... ఆరాధన
ఆ...... ఆ...... ఆరాధన

1. ప్రభువుల ప్రభువుకు ఆరాధన
దేవాది దేవునికి ఆరాధన
రాజాధి రాజుకు ఆరాధన
రాబోవు రాజుకు ఆరాధన

2. ఆత్మతోను సత్యముతో (2)
హృదయ పూర్వక ఆరాధన (2)
పాపమును పరిహరించిన పునరుత్థానుని ఆరాధన (2) ॥ప్రభు॥

3. సర్వమును సృజియించిన (2)
సర్వశక్తునికి ఆరాధన (2)
సర్వాంతర్యామి పరిశుద్ధాత్మకు ఆరాధన (2) ॥ప్రభు॥

4. సర్వాధికారి సత్యస్వరూపి (2)
ఆత్మ స్వరూపునకు ఆరాధన

సింహాసనాసీనునికి గొఱ్ఱెపిల్లకు ఆరాధన (2) ॥ప్రభు॥

# 56

పల్లవి : ఆలయంలో ప్రవేశించండి అందరూ
స్వాగతం సుస్వాగతం యేసు నామంలో
నీ బ్రతుకులో పాపమా కలతలా – నీ హృదయంలో బాధలా కన్నీరా
నీ కన్నీరంతా తుడిచివేయు రాజు యేసు కోసం

1. దీక్ష స్వభావంతో ధ్యాన స్వభావమై–వెదికే వారికంతా కనబడు దీపమై
యేసురాజు మాటలే వినుట ధన్యము
వినుట వలన విశ్వాసం అధికమధికమై
ఆత్మలో దాహము తీరును రారండి ఆనందమానందం హల్లెలూయ

2. ప్రభుయేసు మాటలే పెదవిలో మాటలై
జీవ వృక్షంబుగా ఫలియించాలని
పెదవితో పలికెదం మంచి మాటలే
హృదయమంత యేసు ప్రభుని ప్రేమ మాటలే
నింపెదం నిండెదం కోరెదం పొందెదం
ఆనందమానందంహల్లెలూయ

# 57

పల్లవి : యెహోవా సన్నిధిని – మీ స్తోత్రగానముతో
మహోపకారునకు – మానుగనర్పణ సమర్పించుడి

1. ప్రభువడుగు అర్పణలు – ప్రేమ కృతజ్ఞతలు
అభయ ప్రధానములు – విభునకు నియ్యుడి విరివిగను (2) ॥యెహో॥

2. రిక్త హస్తములతో – రావలదు సన్నిధికి
భక్త వత్సలునకు – శక్తి కొలది మీరర్పించుడి (2) ॥యెహో॥

3. శృంగార లయమిలలో – పొంగార గట్టుటకు
బంగారు వెండియును – బాగుగ నియ్యుడి ప్రభు పేర (2) ॥యెహో॥

4. వరమానముల చేత – వాంచింపవలదండి
గురునాజ్ఞ చొప్పునను –విరివిగ హృదయములర్పించుడి (2) ॥యెహో॥

5. యెహోవా జనులారా – ఇయ్యండి మనసారా
యెహోవా ఇచ్చినది – యేసునకర్పణ చెల్లించుము (2) ॥యెహో॥

# 58

పల్లవి : దేవా నీ కీర్తన పాడెదనూ (2)
తనువునే తంతిని చేసి మనస్సునే సితార చేసి
వేకువనే నే పాడెదన్
నీ దివ్య ప్రేమతో నా ప్రభువా

1. నీ కార్యములెంతో ఘనమైనవి
నీ తలంపులు ఎంతో మధురములు
నీ ఆలోచనలెంతో లోతైనవి
నీ ఉనికి ఎంతో ఘనమైనది

2. ఆత్మానందుడనై నే యుంటిని
నీ జీవపు వెలుగును ఒసగితిని
పుణ్య పురుషులను దీవించితివయ్య
సమృద్ధిగా నను దీవించుమా

# 59

పల్లవి : సంవత్సరములు గతియించుచుండా
నను నూతన పరచుము – యేసయ్యా
నీ రూపునకు మార్చుము
హిమము కంటె తెల్లగా
పరిశుద్ధ పరచుము – నా రక్షకా ॥సం॥

1. దిన దినంబు నీకు సమీపమై
ప్రతి క్షణము నా – సిలువ మోయుచు
వెనుక చూడకనే – నేను సాగెదను
సిలువన చూచుచునే – గురిని చేరేదను
నీ ఆత్మతో నను నింపుమా
నీ సేవ జేతును – స్థిరపరచుమా ॥సం॥

2. నూతన మనసు – నూతన ఆత్మను
నూతన జీవమునే – నింపుము దేవా
రాతి గుండెనే – మార్చు యేసయ్యా
మాంసపు గుండెనే – అమర్చుమో దేవా
నీ హృదయము – నాకిమ్మయా
లోకాన్ని నీకై సంపాదించెదా ॥సం॥

# 60

పల్లవి : మనిషిగా పుట్టినోడు మహాత్ముడైనా
మరల మట్టిలో కలవవలయురా
తీసుకొని పోలేడు పూచిక పుల్లైనా – ఇల సంపాదన వదలవలయురా
దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకో
ప్రాణముండగానే నీవు ప్రభుని నమ్ముకో ॥మనిషి॥

1. ఒకసారి జన్మిస్తే రెండుసార్లు చావాలి
ఆరిపోని అగ్నిలో యుగయుగాలు కాలాలి (2)
క్రీస్తులో పుట్టినోళ్ళు రెండవ మారు స్వర్గానికి
ఆయనతో వారసులౌతారు (2) ॥మనిషి॥

2. జన్మనిచ్చిన వాడు యేసుక్రీస్తు దేవుడే
జన్మించక ముందే నిన్నెరిగిన నాధుడే (2)
ఆయనను నమ్మి పునర్జన్మ నొందితే
నీ జన్మకు నిజమైన అర్థముందిలే (2) ॥మనిషి॥

3. నీలో ఉన్న ఊపిరి గాలని భయపడకు
చచ్చినాక ఏమౌనో ఎవరికి తెలుసనకు (2)
నీలోని ఆత్మకు స్వర్గమో నరకమో
నిర్ణయించే సమయమిదే కళ్ళు తెరచుకో (2) ॥మనిషి॥

# 61

పల్లవి : చాలునయా – చాలునయా (2)
నీ కృప నాకు చాలునయా (2)

ప్రేమామయుడివై ప్రేమించావు
కరుణామయుడివై కరుణించావు
తల్లిగా లాలించి తండ్రిగా ప్రేమించే
ప్రేమా కరుణ నీ కృప చాలు ॥చాలు॥

1. జిగట గల ఊబిలో పడియుండగా
నా అడుగులు స్థిరపరచి నిలిపితివయ్యా
హిస్సోపుతో నన్ను కడుగుము యేసయ్యా
హిమము కంటేను తెల్లగా మార్చయ్యా
నీకేమి చెల్లింతును నా మంచి మెస్సయ్యా
నీ సాక్షిగా నేను ఇల జీవింతును
ప్రేమా కరుణ నీ కృప చాలు ॥చాలు॥

2. బంధువులు స్నేహితులు త్రోసేసినా
తల్లిదండ్రులే నన్ను వెలివేసినా
నన్ను నీవు విడువనేలేదయ్యా
మిన్నగా ప్రేమించి రక్షించినావయ్యా
నీకేమి చెల్లింతును నా మంచి మెస్సయ్యా
నీ సాక్షిగా నేను ఇల జీవింతును
ప్రేమా కరుణ నీ కృప చాలు ॥చాలు॥

# 62

పల్లవి : స్వాగతమో దేవా సుమ స్వాగతమో ప్రభువా
నీ దివ్య సన్నిధిని పూజించుటకు
వేం చేసిన వేళ ఈ శుభవేళ
స్వాగతమో దేవా – సుమ స్వాగతమో దేవా ॥స్వాగ॥

1. ఇద్దరు ముగ్గురు కూడిన చోట
నేనుంటినని పలికిన దేవా
మా దోషములను క్షమించు స్వామి
నీ కృపలో మము నడిపించు దేవా ॥స్వాగ॥

2. గురువుతో చేసెడి – బలియాగము

మాకెల్లరకు ఆశీర్వాదం
ఆత్మను మాపై కురిపించు స్వామి
మా జీవితములు పండించు దేవా ॥స్వాగ॥

# 63

పల్లవి : తల్లిలా లాలించును తండ్రిలా ప్రేమించును
ముదిమి వచ్చు వరకు ఎత్తుకొని ముద్దాడును
చంక బెట్టుకొని కాపాడును యేసయ్య

1. తల్లియైన మరచునేమో నేను నిన్ను మరువను
చూడుము నా అరచేతులలో నిన్ను చెక్కియున్నాను
నీ పాదము తొట్రిల్లనీయను నేను నిన్ను కాపాడువాడు
కునుకడు నిదురపోడు అని చెప్పి వాగ్ధానం చేసిన యేసయ్య ॥తల్లి॥

2. పర్వతాలు తొలగవచ్చు తత్తరిల్లు మెట్టలన్ని
విడిపోదు నా కృప నీకు నా నిబంధన తొలగదు
దిగులు పడకు భయపడకు నిన్ను విమోచించెను
నీదు భారమంత మోసి నాదు శాంతి నొసగదా
అని చెప్పి వాగ్ధానం చేసిన యేసయ్య ॥తల్లి॥

# 64

పల్లవి : మందిరము లోనికి రారండి-వందనీయుడేసుని చేరండి
కలవరమైన కలతలు ఉన్నా-తొలగిపోవును ఆలయాన చేరను
కలుగు సుఖములు ఆ ప్రభుని వేడను

1. దేవుని తేజస్సు నిలిచే స్థలమిది
క్షేమము కలిగించు ఆశ్రయపురమిది
వెంటాడే భయములైనా వీడని అపజయములైనా

2. సత్యము బోధించు దేవుని బడి ఇది
ప్రేమను చాటించు మమతల గుడి ఇది
శ్రమల వలన చింతలైనా శత్రువులతో చిక్కులైనా

3. శాంతి ప్రసాదించు దీవెన గృహమిది

స్వస్థత కలిగించు అమృత జలనిధి
కుదుట పడని రోగమైనా ఎదను తొలుచు వేదనైనా

# 65

పల్లవి : నా ఘోర హృదయం మారిపోయె
సాతాను సైన్యం పారిపోయె
పాప ఋణం తీరిపోయె–నా మనసు మితగ తేలిపోయె
హల్లెలూయ–హల్లెలూయ–హల్లెలూయ–నా యేసయ్యా (2)

1. జీవజలము సేవింతును
జీవాహారము భుజియింతును
ఆత్మతో సత్యముతో ఆరాధించి ఆనందితున్ ॥హల్లె॥

2. చెలిమి కలిమి రాకున్నను
బంధు బలము లేకున్నను
సిలువ బలము నాకున్నది ప్రియుడు యేసుని పిలుపున్నది ॥హల్లె॥

3. చదువు పదవి రాకున్నను
ఆస్తి అంతస్థు లేకున్నను
రాజును నేను యాజకుడను నీతి సూర్యుని వారసుడను ॥హల్లె॥

# 66

పల్లవి : స్తుతులతో నాట్యముతో నీ సన్నిధి చేరెదము
ఆత్మతో సత్యముతో ఆరాధించెదము
లల్ల లాల్ల లలలా – లల్ల లాల్ల లలలా

1. ప్రేమ స్వరూపుడా – బలశౌర్యములు నీవెగా
అధిక స్తోత్రమునకు – అర్హుడవు నీవెగా (2)
భూలోకమంతట నీ మహిమ నిండియుండెనుగా (2)

2. జీవనదులన్నియు – చప్పట్లు కొట్టుచున్నవి
పర్వత శిఖరములు – సంతసించుచున్నవి (2)
ఆకాశము కన్న నీ కృప ఉన్నతమైనదిగా

3. పరిమళ తైలము – నీ నామ ప్రభావము

ఆకర్షించితివేసు – నీ చెంతకు నన్ను (2)
అగాధ జలములు నీ ప్రేమను ఆర్పజాలవుగా (2)

# 67

పల్లవి : ఏమిచ్చి రుణం తీర్చను నా యేసయ్యా నీ ప్రేమకై నీ జాలికై
స్తుతి స్తోత్రం ఆరాధన నా బ్రతుకంత ఆలాపన హల్లెలూయ

1. నాలో ఉన్న ఊపిరి నీవేనయ్యా
నా రాకనుపోకనూ ఎరిగినవాడవు నీవెనయ్యా
యజమానుడా దయాళుడా నే సాగిలపడితినయ్యా (2) ॥స్తుతి॥
2. నీవు లేక నేనెల బ్రతుకనయ్యా
నా తల్లియు నా తండ్రియూ నీవే నా మంచి యేసయ్యా
స్నేహితుడా ప్రాణ ప్రియుడా నేనమస్కరించెదనయ్య (2) ॥స్తుతి॥
3. ఎటు చూచిన కటిక చీకటియే
నీవు నన్ను వెలిగించే పరంజ్యోతి నీవే యేసయ్యా
ఆత్మదేవ నా నాధుడా ఆరాధించెదనయ్యా (2) ॥స్తుతి॥
4. ఏదేమయినా నిన్ను వదలనయ్యా
పట్టువదలక నీ అడుగు జాడలో వచ్చెదనయ్యా
యేసురాజ నా రక్షకా పాడి స్తుతించెదనయ్యా (2) ॥స్తుతి॥

# 68

పల్లవి : జయశీలుడా మా యేసయ్య – జీవించువాడా మెస్సయ్యా
జయమిచ్చువాడా స్తోత్రము – నా ప్రాణప్రియుడా వందనం
ఆ..... ఆ..... హల్లెలూయ (2) ఆ...... హల్లెలూయా (2)

1. బలమిచ్చువాడా బలవంతుడా – శక్తినిచ్చువాడా శక్తిమంతుడా
తృప్తినిచ్చువాడా తనయులకు – ముక్తినిచ్చువాడా మృత్యుంజయుడా
మాకై మరల రానుంటివా (2) ॥జయ॥
2. ఆదియు అంతము నీవేగా – ఆరాధ్యుడవు నీవేగా
అత్యున్నతుడా అతి ప్రియుడా – ఆత్మ స్వరూపి ఆశ్రయుడా
అనిశం నిన్నే కీర్తింతును (2) ॥జయ॥

3. నీవే దిక్కని నమ్మితిమి – నిన్నే గురిగా ఎంచితిమి
నీవే మాకు తండ్రివి – నీకు సమస్తం సాధ్యమే
నీపై సర్వం మోపితిమి (2) ॥జయ॥

# 69

పల్లవి : కనివిని ఎరుగని కరుణకు నీవే–ఆధారం తండ్రి నీవే ఆధారం తండ్రి
దయామయా నీ చూపులతో
దావీదు తనయ నీ పిలుపులతో
మరణం మరణించె మళ్ళీ జీవం ఉదయించె (2)
నీ రూపము కనిపించె
హల్లెలూయ...... హల్లెలూయ........ హల్లెలూయ.......హల్లె (2)

1. నీపద ధూళీలు రాలిన నేలలు మేమున్నామంటే
భాగ్యం ఉందా ఇంతకంటే ఆ..... ఆ..... ఆ......
చల్లని నీ చేతులు తాకి
పులకితమైపోయె బ్రతుకే పునీతమైపోయే (2)
కనులారా కంటిని నీ రూపం – చెవులారా వింటిననిరి నీ మాట
ఇది అపురూపం – ఇది అదృష్టం
మేము చేసినాము పుణ్యం – మా జీవితాలు ధన్యం ॥కని॥

2. మా కనురెప్పల పందిరిలో నిను దాచుకొందుమయ
నిత్యం కొలుచుకొందువయ్య ..... ఆ........ ఆ.......
మా శుద్ధాత్మలు నివాసీలుగా నీదుకాళ్ళ క్రింద
ప్రేమగ పరచినాము ప్రభువా (2)
ఇవే చాలు మాకు ఈ జన్మకు
మము వీడి నీవు ఎటు వెళ్ళకు
నీవే మా నేస్తం – నీవే మా ప్రాణం
మా విశ్వాసమే నీవు – మా విశ్వాసివి నీవు ॥కని॥

# 70

పల్లవి : కొంతసేపు కనబడి – అంతలోనే మాయమయ్యే

ఆవిరివంటిదిరా ఈ జీవితం - లోకాన కాదేదీ శాశ్వతం
యేసే నిజ దేవుడు నిత్యజీవమిస్తాడు
మరణమైన జీవమైన నిన్ను విడువడు

1. ఎదురౌతారెందరో నీ పయనంలో
నిలిచేది ఎందరో నీ అక్కరలో
వచ్చేదెవరు నీతో మరణము వరకు
ఇచ్చేదెవరు ఆపై నిత్యజీవము నీకు ॥యేసే॥

2. చెమటోడ్చి సుఖము విడిచి కష్టములోర్చి
ఆస్తులు సంపాదించిన శాంతి ఉన్నదా
ఈ రాత్రే దేవుడు నీ ప్రాణమడిగితే
సంపాదన ఎవరిదగునో యోచించితివా ॥యేసే॥

3. నీ శాపం తాను మోసి పాపం తీసి
రక్షణ భాగ్యం నీకై సిద్ధము చేసి
విశ్రాంతి నియ్యగా నిన్ను పిలువగా
నిర్లక్ష్యము చేసిన తప్పించుకొందువా ॥యేసే॥

# 71

పల్లవి : పాపినయా యేసురాజా - నా పాపము కడుగుమయా
దోషినయా యేసు రాజా - నా దోషము బాపుమయా (2)
బాధతో వచ్చానయా - నన్ను ఓదార్చి పంపుమయా
ఆశతో వచ్చానయా - నాతో మాట్లాడి పంపుమయా

1. రక్తస్రావము గల స్త్రీని - స్వస్థపరచినావనీ
విన్నానయా - నేను విన్నానయా
వచ్చానయా - నమ్మి వచ్చానయా (2) ॥బాధతో॥

2. కానా విందులో నీవు - చేసినట్టి అద్భుతములు (2)
విన్నానయా - నేను విన్నానయా
వచ్చానయా - నమ్మి వచ్చానయా (2) ॥బాధతో॥

3. కుళ్ళిపోయిన లాజరును - మళ్లీ బ్రతికించావనీ (2)
విన్నానయా - నేను విన్నానయా

వచ్చానయా – నమ్మి వచ్చానయా (2) ॥బాధతో॥

4. ఇమ్మానుయేలు స్వస్థత శాలలో – ఎన్నో అద్భుతములు చేస్తున్నావని
విన్నానయా – నేను విన్నానయా
వచ్చానయా – నమ్మి వచ్చానయా (2) ॥బాధతో॥

# 72

పల్లవి : ఆశైతే ఉంది నాలో – అందుకోలేకున్నాను
నా చేయి పట్టుకో నా రక్షకా నా చేయి పట్టుకో నా యేసయ్యా ॥ఆశైతే॥

1. నీలోనె నేను నిలవాలని – నీ ఆత్మలో నేను నడవాలని (2)
నీ రూపునే పొందుకోవాలనీ – నీ మనసు నాకిల రావాలని ॥ఆశైతే॥
2. నీ ప్రేమనే కలిగియుండాలని – నీ ఫలము నాలో పండాలని (2)
నీ కృపతో నా మది నిండాలని – ఆత్మాగ్ని నాలో మండాలని ॥ఆశైతే॥
3. ఆనాటి పౌలులా బ్రతకాలని – ఆశ్చర్యకార్యాలు వెదకాలని (2)
ఆత్మీయ శిఖరాల నెక్కాలని – అపవాదిని చితక ద్రొక్కాలని ॥ఆశైతే॥

# 73

పల్లవి : క్రొత్త పాట పాడను రారే – క్రొత్తరూపు పొందను రారే
హల్లెలూయ – హల్లెలూయ – పాట పాడెదం (2)
ప్రభు యేసుకే స్తోత్రం – మన రాజుకే స్తోత్రం

1. శృంగనాధం చేయండి హల్లెలూయా
హోసన్నాయని పాడండి హల్లెలూయ (2)
ఉల్లసించి పాడరే హల్లెలూయ
ఎల్లరు జై కొట్టరే – హల్లెలూయ (2)
2. అడుగడుగో మన యేసురాజు మేఘంలోన
రానైయున్నాడు కొంచెం కాలంలోన (2)
జేజేలు పాడుచూ ఎదురెళుదాం
దూతాళి వలె నింగి కెగిరెళదాం
3. కొంత కాలమే క్రైస్తవుడా – యీ కన్నీరు
అంతలో వర్షించునోయి – పన్నీరు (2)

ప్రతి భాష్ప బిందువును తుడుచునులే
ప్రతి నోరు హల్లెలూయ పాడునులే (2) ॥హల్లె॥

# 74

పల్లవి : పరలోకమే నా మాట పరిశుద్ధమే నా శ్వాస
భువి నుండేది కొద్ది కాలమే యేసునికై సువిశేషముకై
తనాన – తనాన – తనాన (3)

1. యేసయ్య వస్తాడు మేఘాలపైన తనతో చేర్చుకోనున్
తోడుగా ఉంచుకొనున్ – తన తోడుగ ఉంచుకొనున్ (2) ॥తనాన॥
2. కన్నీరంతా తుడువబడున్ – కష్టాలు మాయమగున్
అంతా నూతనమగున్ – బ్రతుకంతా నూతనమగున్ ॥తనాన॥
3. సంగీత కారుడు దావీదున్ గాంచి పాడమని నేకోరెదన్
నాట్యమాడెదను – నేను నాట్యమాడెదను ॥తనాన॥
4. నా స్వంత దేశము పరలోకమే ఎప్పుడు నే చూస్తానో
ప్రతి దినం వేచియున్నా – నే ప్రతి దినంవేచియున్న ॥తనాన॥

# 75

పల్లవి : నడిపిస్తాడు నా దేవుడు – శ్రమలోనైనా నను విడువడు
అడుగులు తడబడిన – అలసట పై బడినా
చేయి పట్టి వెన్ను తట్టి చక్కని ఆలోచన చెప్పి

1. అంధకారమే దారి మూసిన – నిందలే నను కృంగదీసినా
తన చిత్తం నెరవేర్చుతాడు – గమ్యం వరకు నను చేర్చుతాడు ॥తన॥
2. కష్టాలు కొలిమి కాల్చివేసినా – శోకాలు గుండెను చీల్చివేసిన ॥తన॥
3. నాకున్న కలిమి కరిగిపోయినా – నా యొక్క బలిమి తరిగిపోయినా

# 76

పల్లవి : క్రీస్తులో జీవించు నాకు – ఎల్లప్పుడు జయమే
జయం జయం – యేసు జయం హోసన్నా జయమే

1. ఎటువంటి శ్రమలొచ్చినా – నేను దిగులు పడను ఇలలో

ఎవరేమి చెప్పినను – నేను సోలిపోనెపుడు

2. నా రాజు ముందున్నాడు – జయముతో వెళ్ళుచున్నాడు
మట్టలను చేతపట్టి – నేను హోసన్నా పాడెదను

3. సాతాను అధికారమున్ – నా రాజు తీసివేసెను
సిలువలో దిగ గొట్టి – యేసు కాళ్ళతో త్రోసివేసెను

# 77

పల్లవి : అందరు నన్ను విడచినా – నీవు నన్ను విడువనంటివే (2)
నా తల్లియు నీవే – నా తండ్రియు నీవే
నా తల్లి తండ్రి నీవే యేసయ్యా (2) ॥అందరూ॥

1. లోకము నన్ను విడచినా – నీవు నన్ను విడువనంటివే
నా బంధువు నీవే – నా మిత్రుడు నీవే
నా బంధు మిత్రుడు నీవే యేసయ్యా (2) ॥అందరూ॥

2. వ్యాధులు నన్ను చుట్టినా – బాధలు నన్ను ముట్టినా
నా కొండయు నీవే – నా కోటయు నీవే
నా కొండ కోట నీవే యేసయ్యా (2) ॥అందరూ॥

3. నేను నిన్ను నమ్ముకొంటిని – నీవు భయపడకంటివే (2)
నా తోడుయు నీవే – నా నీడయు నీవే
నా తోడు నీడ నీవే యేసయ్యా ॥అందరూ॥

# 78

పల్లవి : యేసయ్యా నీవే కావాలి – యేసయ్యా నీవే రావాలి
గగనాల పైన కూర్చొన్న మహరాజువు
సంద్రాల పైన నడిచొచ్చే రారాజువు (2) ॥యేసయ్యా॥

1. ఆకాశము నీది – ఈ భూమియు నీది
సంద్రము నీది – ఈ జలరాసులు నీవి (2)
ఆదియు నీవే – అంతము నీవే (2)
సర్వము నీవే – నా సమస్తము నీవే (2) ॥యేసయ్యా॥

2. పరలోకము నీది – ఆ పట్టణము నీది

పరిశుద్ధుడ నీవే – పరలోక నాధుడా (2)
అబ్రహాము దేవా – ఇస్సాకు దేవా (2)
యాకోబు దేవా – నాకు చాలిన దేవుడా (2) ॥యేసయ్యా॥

3. మార్గము నీవే సత్యము నీవే
జీవము నీవే – నా స్థానము నీవే (2)
కాపరీ నీవే – నా ఉపకారివి నీవే (2)
బలవంతుడ నీవే – నా బలమంత నీవే (2) ॥యేసయ్యా॥

# 79

పల్లవి : పరిశుద్ధాత్ముడా స్వాగతం దేవా
నా నావికుడవు నా నాయకుడవు నా బోధకుడవు నా స్నేహితుడవు(2)
రండీ రండీ రండీ రండీ పరిశుద్ధాత్ముడా (2)
రండీ రండీ మాపై రండీ
రండీ రండీ మాలో రండీ (2) ॥పరి॥

1. అగ్ని జ్వాలల వంటి నాలుక వోలె
మా పెదవుల పైకి రండి దేవా ॥రండీ॥
2. బలముగా వీచే గాలి వోలె
మా హృదయములోకి రండి దేవా ॥రండీ॥
3. స్వస్థతపరచు ఆత్మ వోలె
మా దేహము పైకి రండి దేవా ॥రండీ॥
4. విడుదల పరచు ఆత్మ వోలె
దురాత్మ కట్లను తెంచు దేవా ॥రండీ॥

# 80

పల్లవి : విన్నపములు వినువాడా నా కన్నీరు తుడుచువాడా
సుఖమును ఇచ్చువాడా స్తోత్రం యేసయ్యా (2) ॥విన్న॥

1. నీ నుండియే అన్ని సాధ్యమయ్యా
మాట ఒకటి చాలునయ్యా – అయ్యా మాట ఒకటి చాలునయా
2. నా చిత్తమే శుద్ధి పొందు అని చెప్పి తాకితివే

అయ్యా అని చెప్పి తాకితివే ॥విన్న॥

3. నా వ్యాధిని సిలువలోను నీవు పొంది తీర్చితివే
అయ్యా నీవు పొంది తీర్చితివే ॥విన్న॥

# 81

పల్లవి : ప్రశస్త రాజా నీదు మహిమ పాడనా
ప్రణుతింతు నీ నామమును ప్రకటింతు నీ వాక్యమును
ప్రభువా నీ సాక్షిగ జీవించనా

1. పరిమళ సువాసనగా నే విరజిల్లాలని
అర్పణ బలిగా సిలువలో మౌనివైతివా (2)
నీ ప్రేమ పావనా మాకిల నేర్పించి (2)
పరమేగి నావ నా యేసయ్యా నా యేసయ్యా ॥ప్రశ॥

2. ఈ లోకయాత్ర ముగిసిన వేళ
నీతో కలకాలం జీవించాలని (2)
ఎవరు పాడనీ నూతన గీతం పాడాలనీ (2)
ఆశించే నా మనస్సు నా యేసయ్యా నా యేసయ్యా ॥ప్రశ॥

# 82

పల్లవి : రాజాధి రాజా దేవాది దేవా నీకే ఆరాధన
రాజుల రాజా ప్రభువుల ప్రభువ నీకే ఆరాధన
హల్లెలూయ ఆరాధన హల్లెలూయ ఆరాధన

1. సర్వోన్నతుడా సర్వాధికారి నీకే ఆరాధనా
ఆదరణకర్త పరిశుద్ధాత్ముడ నీకే ఆరాధనా ॥హల్లె॥

2. మంచి కాపరి ప్రధాన కాపరి నీకే ఆరాధన
గొర్రెల కాపరి లోక రక్షకా నీకే ఆరాధన ॥హల్లె॥

3. నీతిమంతుడా సత్యస్వరూపి నీకే ఆరాధనా
కరుణామయుడా దయామయుడా నీకే ఆరాధనా ॥హల్లె॥

4. జీవాధిపతి జీవన దాత నీకే ఆరాధనా
జ్యోతిర్మయుడా కృపామయుడా నీకే ఆరాధన ॥హల్లె॥

# 83

పల్లవి : నీ కన్న లోకాన నాకెవరున్నారయ్యా
నాకున్న తోడు నీడ నీవే యేసయ్యా (2) ॥నీకన్న॥

1. నీలా ప్రేమించేవారు ఎవరున్నారయ్యా
ప్రాణం పెట్టిన దేవుడవు నీవే యేసయ్యా ॥నీకన్న॥

2. నీలా బోధించే వారు ఎవరున్నారయ్యా
జీవం ఉన్న దేవుడవు నీవే యేసయ్యా ॥నీకన్న॥

3. నీలా రక్షించేవారు ఎవరున్నారయ్యా
రక్తం కార్చిన దేవుడవు నీవే యేసయ్యా ॥నీకన్న॥

4. నీలా పోషించే వారు ఎవరున్నారయ్యా
అన్ని తెలిసిన దేవుడవు నీవేనా యేసయ్యా ॥నీకన్న॥

# 84

పల్లవి : మధురమైనది నా యేసు ప్రేమ
మరపురానిది నా తండ్రి ప్రేమ
మరువలేనిది నా యేసుని ప్రేమ
మధురాతి మధురం నా ప్రియుని ప్రేమా
ప్రేమా ప్రేమా ప్రేమా నా యేసు ప్రేమా

1. ఇహలోక ఆశలతో అంధురాలనైతిని
నీ సన్నిధి విడిచి నీకు దూరమైతిని (2)
చల్లని స్వరముతో నన్ను నీవు పిలిచి
నీలో నను నిలిపిన నీ ప్రేమ మధురం (2)

2. నీ సిలువ ప్రేమతో నన్ను ప్రేమించి
మార్గమును చూపి మన్నించితివి
మరణపు ముల్లును విరచిన దేవా
జీవము నొసగిన నీ ప్రేమా మధురం (2)

3. పర్వతాలు తొలగిన మెట్టలు గతి తప్పిన
ఎగసిపడే అలలతో కడలే గర్జించిన (2)
మరణపు ఛాయలే దరి చేరనీయక

కౌగిట దాచిన నీ ప్రేమ మధురం (2)

# 85

పల్లవి : దేవాది దేవుడు మహోపకారుడు - మహాత్యముగల మహారాజు
ప్రభువుల ప్రభువు రాజుల రాజు ఆయన కృప - నిరంతరముండును

1. సునాధ వత్సరము - ఉత్సాహ సునాధము
నూతన సహస్రాబ్ది - నూతన శతాబ్ధము
ఉత్తమ దేవుని దానములు ఆ....... ఆ...... ॥దేవాది॥
2. యుగయుగములకు దేవుడవు - ఉన్నవాడవు అనువాడవు
జగమంత ఏలుచున్న జీవాధిపతి నీవే
నీదు క్రియలు ఘనమైనవి ఆ...... ఆ...... ॥దేవాది॥
3. తంతి వాయిద్యములతో - తంబుర సితారలతో
మ్రోగు తాళములతో గంభీర ధ్వనులతో
సకల ప్రాణులు స్తుతించెదరు ఆ..... ఆ...... ॥దేవాది॥
4. అద్వితీయ దేవుడవు - ప్రభువైన యేసుక్రీస్తు
మహిమ మహాత్యములు - సర్వాధిపత్యమును
సదా నీకే కలుగును గాక ఆ..... ఆ......... ॥దేవాది॥

# 86

పల్లవి : సజీవుడేసుని రక్తములో కడగబడిన జనమా
సమాధి గెలిచిన దేవునిచే - నాటబడిన వనమా
యువజనమా యేసులో బలపడుమా
జడియకుమా యేసుకై పరుగిడుమా

1. జీవిత కాలం స్వల్పం - యవ్వనమెంతో శ్రేష్ఠం (2)
నీ యవ్వన బలం యేసుకై వాడిన జీవితమే ఫలవంతం (2 ॥యువ॥
2. ఆకర్షించే లోకం - ఆశల నాశన కూపం (2)
లోకాశలను జయించుచూ సాగిన చేరెదవు పరలోకం(2) ॥యువ॥
3. దేవుని తోటయే సంఘం పని చేయుట నీ ధర్మం (2)
నీ వరములను రెట్టింపు చేసిన పొందెదవు బహుమానం(2) ॥యువ॥

# 87

పల్లవి : వివాహమన్నది - పవిత్రమైనది ఘనుడైన దేవుడు - ఏర్పరచినది (2)

1. ఎముకలలో ఒక ఎముకగా దేహములో సగ భాగముగా (2)
నారిగా ..... సహకారిగా........ స్త్రీని నిర్మించినాడు దేవుడు (2)
2. ఒంటరిగా ఉండరాదని - జంటగా ఉండమేలని (2)
శిరస్సుగా నిలవాలని పురుషుని నియమించినాడు దేవుడు (2)
3. దేవునికి అతి ప్రియులుగా ఫలములతో వృద్ధి పొందగా (2)
వేరుగా వున్న వారిని ఒకటిగ ఇల చేసినాడు దేవుడు (2) ॥వివాహ॥

# 88

పల్లవి : కళ్యాణం కమనీయం ఈ సమయం అతి మధురం
దేవా రావయ్య నీ దీవెనలీవయ్య (2)

1. ఏదేను వనమున - యెహోవా దేవా
మొదటి వివాహం - చేసితివే (2)
ఈ శుభ దినమున - నవ దంపతులను (2)
నీ దీవెనలతో - నింపుమయా ॥దేవా॥
2. కానా విందులో - అక్కర నెరిగి
నీళ్ళను రసముగ మార్చితివే (2)
కష్టములలో నీవే అండగ నుండి (2)
కొరతలు తీర్చి నడుపుమయా ॥దేవా॥
3. బుద్ధియు జ్ఞానము సంపదలన్నియు
గుప్తమైయున్నవి నీ యందే (2)
ఇహపర సుఖములు మెండుగ నొసగి (2)
ఇల వర్ధిల్లగ చేయుమయా ॥దేవా॥

# 89

పల్లవి : ఆరంభించెద యేసూ నీతో ప్రతీదినం
ఆనందించెద యేసు నీలో ప్రతిక్షణం
ఆస్వాదించెద నీ మాటల మాధుర్యం

ఆరాధించెద నిన్నే నిత్యం

1. నీ సన్నిధిలో ప్రతి ఉదయం - ఆలించెద నీ మధుర స్వరం
అరుణోదయమున నీ సహవాసం - నింపును నాలో నూతన ధైర్యం
2. నీ చిత్తముకై ప్రతి విషయం - అర్పించెద నీ కృప కోసం
వేకువ జామున నీ ముఖ దర్శనం - పెంచును నాలో ఆత్మవిశ్వాసం
3. నా పెదవులతో ప్రతి నిముషం - స్తుతియించెద నీ ఘన నామం
దిన ప్రారంభమున నీ ప్రియ ధ్యానం-కాల్చును నాలో అహము సర్వం

# 90

పల్లవి : వెండి బంగారు కంటె శ్రేష్ఠమైనది-మన బైబిలు దివ్యమైన మాట
జుంటె తేనెల కంటె మధురమైనది - మన యేసయ్య ప్రేమగల మాట
దేవుని మాట జీవపు ఊట-బైబిలు మాట సత్యాల మూట (2)
చదివి చదివి చదివి ఆనందించండి బహు సంతోషించండి
బహు ఆనందించండి (2)

1. పరిశుద్ధ గ్రంథం పఠించి చూడు వాక్యానుసారం గ్రహించి మెలగు
చెప్పలేని మేలులెన్నో అందుకొందువు నీవు ఆనందింతువు
బహు సంతోషింతువు
2. యేసయ్య నీ ధర్మశాస్త్రం దినమెల్ల నాకదియే ప్రాణం
వాక్యము వల్ల వెలుగు కలిగి చీకటి పోవును లోకపు చీకటి పోవును
3. సువార్త గ్రంథం సజీవ గ్రంథం దైవాను గ్రంథం నిత్యాను బంధం
నిత్యం చదివి ప్రభుని కృపలో నిలిచియుందువు
నీవు ఆనందింతువు బహు సంతోషింతువు

# 91

పల్లవి : స్తోత్రించెదనయ్య యేసయ్య కీర్తించెదనయ్య
నీవు చేసిన మేలులకు నీ ఋణము తీర్చగ చాలనయ్య

1. చావు గోతి నుండి నన్ను పైకి లేపితివి (2)
జిగటయైన ఊబి నుండి లేవనెత్తితివి (2)
నీవు చేసిన మేలులకు నీ ఋణము తీర్చగ చాలనయ్య (2)

2. ఆది అంతము లేనివాడా – అల్ఫా ఓమేగా (2)
ఆశ్చర్యకరుడా యేసయ్యా – ఆలోచన కర్తా (2)
నీవు చేసిన మేలులకు నీ ఋణము తీర్చగ చాలనయ్య
3. సిలువ మరణము నొంది నావా నా కొరకేనయ్య
శ్రమలనన్ని ఓర్చినావా నా కొరకేనయ్యా
నీవు చూపిన కరుణకు నీ ఋణము తీర్చగ చాలనయ్య

# 92

పల్లవి : సాగిపోదును – ఆగిపోను నేను
విశ్వాసములో నేను – ప్రార్థనలో నేను
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ
1. ఎండిన ఎడారి లోయలలో – నేను నడచినను
కొండ గుహలలో బీటులలో – నేను తిరిగినను (2)
నా సహాయకుడు – నా కాపరి యేసే ॥హల్లె॥
2. పగలెండదెబ్బకైనను – రాత్రి వేళ భయముకైన
పగవాని బాణములకైన – నేను భయపడను (2)
నాకు ఆశ్రయము – నా ప్రాణము యేసే (2) ॥హల్లె॥
3. పదివేల మంది పైబడిన – పదిలముగానే నుండెదను
ప్రభుయేసు సన్నిధానమే – నాకు ఆధారం
నాదు కేడెము – నా కోటయు యేసే ॥హల్లె॥

# 93

పల్లవి : పఠింప శ్రేష్ఠ గ్రంథము బైబిల్ (2)
1. అను దినము పఠించిన – ప్రేమతో నడువును
పఠింప శ్రేష్ఠ గ్రంథము బైబిల్
2. అనుదినము పఠించిన – భక్తితో నడుపును
పఠింప శ్రేష్ఠ గ్రంథము బైబిల్
3. అనుదినము పఠించిన – ఆత్మతో నడుపును
పఠింప శ్రేష్ఠ గ్రంథము బైబిల్

# 94

పల్లవి : శరణము యేసయ్య – మాకు శరణము నీవెనయ్య
నీ కాంతిలో, నీ శాంతిలో – నీ ప్రేమలో మమ్ము నడుపుమయ్య
నీ ప్రేమలో మము నడుపుమయ్య

1. మా జీవితం క్షణ బంగురం – మాకు గమ్యము నీవే యేసయ్య
మాకు గమ్యం నీవే యేసయ్య
2. మాకు మార్గము జీవము – నీవని నమ్మితిమి ధరిచేరితిమి
మము నీతో నడుపుము – యేసయ్య
3. స్తోత్రము యేసయ్య – మాకు శరణము నీవె యేసయ్య

# 95

పల్లవి : నీతో సమమెవరు?–నీలా ప్రేమించేదెవరు?
నీలా క్షమియించేదెవరు?–యేసయ్యా
నీలా పాపికై ప్రాణం పెట్టినవారెవరు (2)

1. లోకబంగారము–ధనధాన్యాదులు
ఒక్క పోగేసినా–నీతో సరితూగునా
జీవనదులన్నియు–సర్వ సంద్రములు
ఒక్కటై ఎగసినా నిన్ను తాకగలవా
నీలా పరిశుద్ధ దేవుడెవరున్నారయ్యా
నీవెగా మంచి దేవుడవు ॥నీతో॥
2. పలు వేదాలలో మత గ్రంథాలలో
పాపమే సోకని పరిశుద్ధుడేడి
పాప పరిహార్థం శిలువ మరణ మొంది
తిరిగి లేచినట్టి దైవ నరుడెవ్వరు
నీలా జాలిగల ప్రేమగల దేవుడేడి
నీవెగా–విమోచకుడవు ॥నీతో॥
3. నేను వెదకకున్నా–నాకు దొరికితివి
నే ప్రేమించకున్నా–నన్ను ప్రేమించితివి
నీకు గాయాలు చేసి–తరచు రేపితిని

నన్నెంతో సహించి-క్షమించితివి
లోక సౌఖ్యాలన్ని ఒకచోట కుమ్మరించిన నీవెగా-చాలిన దేవుడవు

# 96

పల్లవి : యెహోవా రాఫా - స్వస్థపరచిన దేవా
మాట ఇచ్చి మాట తప్పని ప్రభువా
నీ కరుణకు కరువే లేదని చాటి చెబుతున్న
నీ ప్రేమకు కొరతే లేదని చాటి చెబుతున్న
నీదు యెడబాయని ప్రేమ - నిన్ను మరువని నీ ప్రేమ

1. పాపినని దోషినని నన్ను విడువక - నీ కరుణతో పిలిచావు
నీ గాయాల చేతులతో తాకి స్వస్థపరచిన దేవా
మరువగలనా నీ ప్రేమ - మరపురానిది నీ ప్రేమ

2. పర్వతముల్ మెట్టలును తత్తరిల్లినను
నీ కృప నను విడువదుగా (2)
నీ నిత్య నిబంధన ప్రేమ ఇది - శాశ్వతమైన ప్రేమ ఇది
ఊహకందని ప్రేమ ఇది - మరువజాలని ప్రేమ ఇది

# 97

పల్లవి : పవిత్రమైనది యేసు రక్తము
నిష్కళంకమైనది - యేసు రక్తము
రక్తమే జయం - యేసు రక్తమే జయం (4)

1. గాయముపై ఔషదము - యేసు రక్తమే
బాధలలో నెమ్మది - యేసు రక్తమే (2) ॥రక్త॥

2. పాపిని పరిశుద్ధ పరిచి - యేసు రక్తమే
పరలోకం చేర్చునది - యేసు రక్తమే (2) ॥రక్త॥

3. కల్వరిలో కార్చినది - యేసు రక్తమే
కఠినులను మార్చినది - యేసు రక్తమే (2) ॥రక్త॥

రచన:- **రెవ॥ బి. రవికుమార్**

# 98

పల్లవి : కృపయే చాలును యేసయ్యా
నీ కృపయే చాలును మెస్సయ్యా
యేసయ్యా... ఓ ... యేసయ్యా... (2) ॥కృప॥

1. సర్వలోకము నీ మహిమతో నింప
సర్వజనులను రక్షించెడి నీ కృప (2) ॥కృప॥
2. ఎందరు మాకున్న ఈధరలో
నీవేనయ్య జీవాధారము (2) ॥కృప॥
3. వ్యాధి బాధలు కష్ట సుఖదుఃఖములలో
చాలిన నీ కృప చాలును దేవా (2) ॥కృప॥

రచన:- **రెవ॥ బి. రవికుమార్**

# 99

పల్లవి : రండి యుత్సహించి పాడుదము-రక్షణ దుర్గము మన ప్రభువే

1. రండి కృతజ్ఞత స్తోత్రముతో-రారాజు సన్నిధి కేగుదము
సత్ప్రభు నామము కీర్తనలన్-సంతోషగానము చేయుదము ॥రండి॥
2. మన ప్రభువే మహా దేవుండు-ఘనమహాత్మ్యముగల రాజు
భూమ్యాగాధపు లోయలును-భూధర శిఖరము లాయనవే ॥రండి॥
3. సముద్రము సృష్టించె నాయనదే-సత్యుని హస్తమె భువిజేసెన్
ఆయన దైవము పాలితుల-మాయన మేపెడి గొఱ్ఱెలము ॥రండి॥
4. ఆ ప్రభు సన్నిధి మోకరించి-ఆయన ముందర మ్రొక్కుదము
ఆయన మాటలు గైకొనిన-నయ్యవి మనకెంతో మేలగును ॥రండి॥
5. తండ్రి కుమార శుద్ధాత్మకును-దగు స్తుతి మహిమలు కల్గుగాక
ఆదిని నిప్పుడు నెల్లప్పుడు-నయినట్టు యుగములనౌను ఆమెన్ ॥రండి॥

# 100

పల్లవి : నా జీవితాంతము నా ఆశ, నీ సేవయే

1. కలకాలం నేను నా యేసు సేవలో కరిగిపోవాలని
దినదినము నేను ఆ దివ్య సేవలో అరిగిపోవాలని (2)

2. అణువణువున నేను నశియించు ఆత్మలకై వేదన నొందితిని
క్షణక్షణమున నేను ప్రార్థనాత్మతో నింపబడితిని (2)
3. వడివడిగా నీ సేవలో పరుగిడుతుంటే పడిపోతినయ్యా
లే లెమ్మని చేయి చాపి నన్నాదరించిన నా యేసు వందనము
4. నీ ఊపిరి నాలో ఉన్నంత వరకు నీ సేవ చేతునయ్య
చివరి శ్వాస వరకు నీ సువార్తను చాటుచు నీ ఒడిలో ఒదిగిపోతును

రచన:-**రెవ॥ బి. రవికుమార్**

# 101

పల్లవి : యేసు నా దేవా నీకు వందనాలు
యేసు నా ప్రభువా నీకు వందనాలు
వందనాలు వందనాలు వందనాలయ్యా
వందనాలు వందనాలు వందనాలయ్యా (2)

1. ఎందరు ఉన్నా నాకు - నీవే కావాలి
నీ తోడు ఉంటే నాకు చాలును యేసయ్యా (2) ॥వంద॥
2. ఒంటరినైనా నాకు నీవే కావాలి ॥నీ తోడు॥
3. అప్పులు ఉన్నా నాకు నీవే కావాలి ॥నీ తోడు॥
4. లక్షలు ఉన్నా నాకు నీవే కావాలి ॥నీ తోడు॥
5. వ్యాధులు ఉన్నా నాకు నీవే కావాలి ॥నీ తోడు॥

రచన:-**రెవ॥ బి. రవికుమార్**

# 102

పల్లవి : అల్లానేరెడల్లో అల్లానేరెడల్లో అల్లల్ల నేరెడల్ల నేరేడల్లా నేరెడల్లో

1. సుక్కాలు చేసినోడ చెంద్రున్ని చేసినోడ
సృష్టంతా నీదేనయ్యా శ్రీ యేసు దేవా దేవా! ॥అ॥
2. నరజాతి గావ నెంచి నరరూపమెత్తినావా
కన్య మరియ గర్భమందు జన్మించినావా దేవా ॥అ॥
3. కుంటోళ్ళకు కాళ్ళిచ్చి గుడ్డోళ్ళకు కళ్ళిచ్చి
సచ్చి నోళ్ళ లేపినావా శ్రీ యేసు దేవ దేవ ॥అ॥

4. నమ్మినోళ్ళకేమో స్వర్గం నమ్మనోళ్ళకేమో నరకం
నమ్ముకుందూ నిన్నే దేవా నా తండ్రి నీవేగావ ॥అ॥

# 103

పల్లవి : నీ ఆరాధన - హృదయ ఆలాపన
ఆత్మతో సత్యముతో ఆరాధించెదను

అ.ప : ఆరాధనా క్రీస్తు ఆరాధనా - ఆరాధనా యేసు ఆరాధనా

1. అరుణోదయమున ఆరాధన
సూర్యాస్తమయమున ఆరాధన
దినమెల్ల నీ నామం కీర్తించినా - నా ఆశ తీరునా ॥ఆరా॥

2. స్తోత్రము చేయు పెదవులతో
తంబుర సితార నాదముతో
విరిగి నలిగిన హృదయముతో - ఆరాధనకు యోగ్యుడవు

3. రాజుల రాజ స్తుతియింతును
ప్రభువుల ప్రభువా ప్రణుతింతును
ఇహమందు పరమందు నీ నామమే - స్తుతి యింపబడును ఆమెన్

# 104

పల్లవి : ఇన్నేళ్ళు యిలలో - ఉన్నాము మనము - చల్లని దేవుని నీడలో
గతించె పోయెకాలం-స్మరించు యేసు నామం-సంతోషించు ఈ
నవోదయం

1. లోకమే నటనాలయం - జీవితమే రంగుల వలయం
పరలోకమే మనకు శాశ్వతం - పరలోక దేవుడే నిత్య జీవం
ప్రేమామయుడే ఆ పరమాత్ముడే - పదిలపరచె ఈ రక్షణ భాగ్యం

2. మారుమనస్సు మనిషికి మార్గం-పశ్చాత్తాపం మనసుకు మోక్షం
నీ పూర్ణ హృదయముతో సేవించుమా - నీ పూర్ణ ఆత్మతో
ప్రార్థించుమా

# 105

పల్లవి : ప్రభు యేసు రాకడ అతి సమీపమాయెనుగా
ప్రభు రాకకై సిద్ధపడుమా (4)
హల్లెలూయా...... హల్లెలూయా...... హల్లెలూయా......హల్లెలూయా

1. నీదు ప్రాణ ప్రియుడు నిన్ను కొనిపోవుటకై
పరము నుండి భువికి వచ్చు సమయమేతెంచెను
నీ సిద్ధెను వెలిగించుమా ప్రభు యేసుని నీవు ఎదుర్కొనుమా ॥హల్లె॥

2. నీదు ప్రాణ ప్రియుని నీవు ఎదుర్కొను వేళ
సంతోషమే సమాధానమే - నిత్యము ఆనందమే ॥నీ సిద్ధెను॥

3. క్రీస్తు కల్వరి రక్తం కార్చబడెను నీకై
రక్తమందు స్వస్థతుంది - పొందుకో సోదరా! ॥నీ సిద్ధెను॥

రచన:- **రెవ॥ బి. రవికుమార్**

# 106

పల్లవి : నా వందనమర్పించెద నా ప్రభువా వందనము పరిశుద్ధుడా
గైకొనుమివే మా ప్రణతులు
ఆరాధనా స్తుతి ఆరాధనా

1. ఇన్ని నాళ్ళు మము ఇలలో బ్రోచి
ఎన్నిక లేని మము ఎన్నుకొంటివి
ఎల్లలు లేని దీవెనలు ఒసగిన
తండ్రి కుమార పరిశుద్ధాత్ముడా ॥ఆరాధనా॥

2. కన్న తండ్రిని మించిన ప్రేమను చూపి
పాతకంబులు ఎల్ల బాపిన ప్రభువా
నీదు నీతిని నాకిల ఒసగిన
నీతి సూర్యుడా ఇవే మా ప్రణుతులు ॥ఆరాధనా॥

రచన:- **రెవ॥ బి. రవికుమార్**

# 107

పల్లవి : రుచి చూచి యెరిగితిని - యెహోవా ఉత్తముడనియు

రక్షకునాశ్రయించి - నే ధన్యుడనైతిని ॥రుచి॥

1. గొప్ప దేవుడవు నీవే - స్తుతులకు పాత్రుడ నీవే
తప్పక ఆరాధింతు - దయాళుడవు నీవే ॥రుచి॥

2. మహోన్నతుడవగు దేవా - ప్రభావము గలవాడా
మనసార పొగడెదను నీ - ఆశ్చర్య కార్యములన్ ॥రుచి॥

3. మంచి తనము గల దేవా - అతి శ్రేష్ఠుడవు అందరిలో
ముదమార పాడెద నిన్ను - అతి సుందరుడవనియు ॥రుచి॥

4. నా జీవిత మంతయును - యెహోవాను స్తుతియించెదను
నా బ్రతుకు కాలములో నా - దేవుని కీర్తింతున్ ॥రుచి॥

5. సంతోషింతు నెల్లప్పుడు - కష్ట దుఃఖ బాధలలో
ఎంతో నెమ్మది నిచ్చు నా - రక్షకుడు నా యేసు ॥రుచి॥

6. ప్రార్థింతును ఎడతెగక - ప్రభు సన్నిధిలో చేరి
సంపూర్ణముగా పొందెదను - అడుగు వాటన్నిటిని ॥రుచి॥

7. కృతజ్ఞత చెల్లింతు - ప్రతి దాని కొరకు నేను
క్రీస్తుని యందే తృప్తి - పొంది హర్షించెదను ॥రుచి॥

# 108

పల్లవి : మృత్యుంజయుడైన యేసు నీకిల సాటెవరు?
సర్వోన్నతుడైన యేసు నీకిల సమమెవరు?
పరిశుద్ధుడా - పరమాత్ముడా
రక్షకుడవు నీవెగా (2)

1. పాపులమైన మా కొరకు - పసి బాలునిగ ఇల జన్మించి (2)
పాపములను బాప - పరము నుండి దిగి వచ్చితివి (2)

2. సిలువ పైన మా కొరకు - ఘోర శ్రమలు ఇల పొందితివి
పరములోన నను చేర్చ - నాకై మరలా రానుంటివి

రచన:-**రెవ॥ బి. రవికుమార్**

# 109

పల్లవి : స్తుతియు స్తోత్రం నీకేనయ్యా నా యేసయ్యా
మహిమ ఘనత నీకేనయ్యా

యేసయ్యా నీకే వందనమయ్యా
యేసయ్యా నీకే స్తోత్రాలయ్యా

1. వ్యాధులను తొలగించె మా పరమ వైద్యుడవు
నీవే యేసయ్యా నీవే యేసయ్యా
బలహీన సమయాన బలపరిచే దేవుడవు
నీవే యేసయ్యా నీవే యేసయ్యా ॥యేసయ్యా॥

2. శ్రమయైన కరువైన నను నడిపే దేవుడవు
నీవే యేసయ్యా నీవే యేసయ్యా
ఏమున్న లేకున్న నా తోడు నీడవు
నీవే యేసయ్యా నీవే యేసయ్యా ॥యేసయ్యా॥

3. నాకున్న ఏకైక నా మంచి దేవుడవు
నీవే యేసయ్యా నీవే యేసయ్యా
నా జీవితమంతా ఆరాధనీయుడవు
నీవే యేసయ్యా నీవే యేసయ్యా ॥యేసయ్యా॥

రచన:- **రెవ॥ బి. రవికుమార్**

# 110

పల్లవి : నీ కన్న నాకెవరు ఓ యేసయ్యా - లోకాన ఇంకెవరు ఓ యేసయ్యా
నీవే నా దైవము నీవే నా సర్వము

1. కలుషాత్ముడని నన్ను నీ నుండి త్రోయక
కనుపాప మాదిరిగ నన్ను కాచితివి
ఎన్నెన్నో మారులు నిన్ను నే విడచిన
నన్ను కాచిన విడవని కన్న తండ్రి
ఎడబాయని పరమతండ్రి

2. అతి మనోహరుడా ప్రియమైన దైవమా
నా కొరకు సిలువలో ప్రాణమిచ్చితివా
నాగటి చాళ్ళ వలె నీ వీపు దున్నినా
నీకై ననూ మెదపలేదే నాపైన నీకెంత జాలయ్యా

రచన:- **రెవ॥ బి. రవికుమార్**

# 111

పల్లవి : నా యేసు రాజా నీ మహిమను చాటెదను
రాజాది రాజా నీ ప్రేమను ప్రకటించెదను
నీ సాక్షినై ఇల బ్రతికెదన్
నీవే నాకు తోడని నిన్ను ప్రస్తుతించెదన్
హల్లెలూయా హల్లెలూయా – యేసురాజ వందనము
హల్లెలూయా హల్లెలూయా – ప్రభువుల ప్రభువ వందనము

1. నా యేసయ్యా నీ ప్రేమను
సరిపోల్చలేనయ్యా ఇహపరమున (2)
నాకై నీవు శిక్షను పొందితివి
ఈ ఘోర పాపిని పరిశుద్ధుని చేయుటకై (2) ॥హల్లె॥

2. ఆదరణను కలిగించిన
ఘన దైవమెవరయ్య ఇహ పరమున (2)
నాకై నీవు ఇల జన్మించితివే
పరమందు మహిమను విడిచి – భువికరుదెంచితివి (2) ॥హల్లె॥

రచన:-**రెవ॥ బి. రవికుమార్**

# 112

పల్లవి : నా యేసయ్యా నీకేనయ్య నా స్తుతియాగము నీకేనయ్య
నీకే నా ఆరాధన నీకే నా సంకీర్తన
స్తుతియు స్తోత్రం నీకేనయ్యా
యేసయ్య..... యేసయ్య..... యేసయ్య..... యేసయ్య.....

1. నా పాప భారాన్ని మోసావయ్యా
నా శిక్షను నీవు సహియించితివి (2)
నీవే నన్ను కాపాడు తండ్రివి యేసయ్యా (2)
నా జీవితం నీ కొరకే అర్పించెదా (2) ॥నా యేసయ్య॥

2. వేదనతో నేను కృంగియుండగా
విడుదలను నాకిచ్చి కృప చూపితివి (2)
ఏమిచ్చి నీ ఋణమును తీర్చను యేసయ్యా (2)
నీ సాక్షినై ఇల బ్రతుక కృప నీయుమా (2) ॥నా యేసయ్య॥

రచన:- **రెవ॥ బి. రవికుమార్**

# 113

పల్లవి : నడిపించు నా నావ – నడి సంద్రమున దేవా
నవజీవన మార్గమున – నా జన్మ తరియింప

1. నా జీవిత తీరమున – నా యపజయ భారమున
నలిగిన నా హృదయమును – నడిపించుము లోతునకు
నా యాత్మ విరబూయ – నా దీక్ష ఫలియింప
నా నావలో కాలిడుము – నా సేవ జేకొనుము ॥నడిపి॥

2. రాత్రంతయు శ్రమపడినా – రాలేదు ప్రభూ జయము
రహదారులు వెదకినను – రాదాయెను ప్రతిఫలము
రక్షించు నీ సిలువ – రమణీయ లోతులలో
రతనాలను వెదకుటలో – రాజిల్లు నా పడవ ॥నడిపి॥

3. ఆత్మార్పణ జేయకయే – ఆశించితి నీ చెలిమి
అహమును ప్రేమించుచునే – అరసితి ప్రభు నీ కలిమి
ఆశా నిరాశాయె – ఆవేదనెదురాయే
ఆధ్యాత్మిక లేమిగని – అల్లాడె నా వలలు ॥నడిపి॥

4. ప్రభు మార్గము విడిచితిని – ప్రార్థించుట మానితిని
ప్రభు వాక్యము వదలితిని – పరమార్థము మరచితిని
ప్రపంచ నటనలలో – ప్రావీణ్యమును బొంది
ఫలహీనుడనై యిపుడు – పాటింతు నీమాట ॥నడిపి॥

5. లోతైన జలములలో – లోతున వినబడు స్వరమా
లోబడుటను నేర్పించి లోపంబులు సవరించి
లోనున్న యీవులలో – లోతైన నా బ్రతుకు
లోపించని యర్పణగా లోకేశ జేయుమయా ॥నడిపి॥

6. ప్రభుయేసుని శిష్యుడనై – ప్రభు ప్రేమలో పాదుకొని
ప్రకటింతును లోకములో – పరిశుద్ధుని ప్రేమకథ
పరమాత్మ ప్రోక్షణతో – పరిపూర్ణ సమర్పణతో
ప్రాణంబును ప్రభుకొరకు – పాణార్పణముజేతు ॥నడిపి॥

# 114

పల్లవి : రండి సువార్త సునాదముతో-రంజిలు సిలువ నినాదముతో
తంబుర సితార నాదముతో-ప్రభు యేసు దయానిధి సన్నిధికి

1. యేసే మానవ జాతి వికాసం-యేసే మానవ నీతి విలాసం
యేసే పతిత పావన నామం-భాసుర క్రైస్తవ శుభనామం ॥రండి॥
2. యేసే దేవుని ప్రేమ స్వరూపం-యేసే సర్వేశ్వర ప్రతిరూపం
యేసే ప్రజాపతి పరమేశం-ఆశ్రిత జనముల సుఖవాసం ॥రండి॥
3. యేసే సిలువను మోసిన దైవం-యేసే ఆత్మల శాశ్వత జీవం
యేసే క్షమాపణ అధికారం-దాసుల ప్రార్థన సహకారం ॥రండి॥
4. యేసే సంఘములో మనకాంతి-యేసే హృదయములో ఘనశాంతి
యేసే కుటుంబ జీవన జ్యోతి-పసిపాపల దీవెన మూర్తి ॥రండి॥
5. యేసే జీవన ముక్తికి మార్గం-యేసే భక్తుల భూతల స్వర్గం
యేసే ప్రపంచ శాంతికి సూత్రం-వాసిగ నమ్మిన జన స్తోత్ర॥రండి॥

# 115

పల్లవి : రెండే రెండు మార్గాలు జీవం మరణం
ఒకటే మోక్ష మార్గము-యేసే ఆ మార్గం ప్రభు యేసే ఆ మార్గం

1. పాపము పోయే మార్గము తెలియక
చీకటిలో మనిషి వెదకుచున్నాడు
వ్రతములు పూజలు చేసిన గాని
పుణ్య నదులలో మునిగిన గాని
పాపము పోదు - మోక్షము రాదు ॥యేసే॥
2. పాపిని కోరి - సిలువ వరించెను
పాపపు శిక్షను - తానే భరించెను
నింగిలో నడుమకు - కొయ్యపై వ్రేలాడి
శపిత మరణమును - పొందెను యేసు
రక్తము కార్చెను - ముక్తి నొసగెను ॥యేసే॥

# 116

పల్లవి : అంత్య దినమందు దూత బూరనూదుచుండగా
నిత్యవాసరంబు తెల్లవారగా–రక్షణందు కొన్నవారి
పేర్లు పిల్చుచుండగా–నేను కూడ చేరియుందు నచ్చటన్
నేను కూడ చేరియుందున్–నేను కూడ చేరియుందు నచ్చటన్ (2)

1. క్రీస్తు నందు మృతులైన వారు లేచి క్రీస్తుతో
పాలు పొందునట్టి–యందలంబునన్–భక్తులారా కూడిరండి
యంచు బిల్చు చుండగా–నేనుకూడ చేరియుందు నచ్చటన్
నేను కూడ చేరియుందున్–నేను కూడ చేరియుందు నచ్చటన్ (2)

2. కాన యేసు సేవ ప్రత్యహంబు చేయుచుండినే–క్రీస్తు
నద్భుతంబు ప్రేమ చాటుచు–కృపనొందు వారి పేర్లు
యేసు పిల్చుచుండగా–నేను కూడ చేరియుందు నచ్చటన్
నేను కూడ చేరియుందున్–నేను కూడ చేరియుందు నచ్చటన్ (2)

# 117

పల్లవి : ఉన్నవాడవు నీవే నా యేసయ్యా
మము కన్నవాడవు నీవే నా యేసయ్యా (2)
నీ ఆత్మశక్తితో నింపి నను నడిపించు
పరలోక అగ్నిని పంపి శుద్ధీకరించు (2)
ఆమెన్ హల్లెలూయ – ఆమెన్ హల్లెలూయ
ఆమెన్ హల్లెలూయ – ఆమెన్ హల్లెలూయ

1. అబ్రహాము పిలువగనే ఆశీర్వదించావు
హన్నా మొరలిడగా గర్భమును తెరిచావు (2)
దావీదుకు యుద్ధము నేర్ప ధైర్యము నిచ్చావు
సౌలును పౌలుగా మార్చి మహిమతో నింపావు (2) ॥ఆమెన్॥

2. చీకటిని తరుముటకై వెలుగుగా వచ్చావు
పాప పరిహారముకై భువిని జన్మించావు (2)
సిలువ పైన నీ ప్రాణమునే నాకై అర్పించావు
లోకములో ఎవరూ చూపని ప్రేమను చూపించావు ॥ఆమెన్॥

రచన:-**రెవ॥ బి. రవికుమార్**

# 118

పల్లవి : పరవాసినినే జగమున ప్రభువా నడచుచున్నాను–నీ దారిన్
నాగురి నీవె నా ప్రభువా–నీ దరినే చేరెదను నేను నీ దరినే చేరెదను

1. లోకమంతా నాదని యెంచి–బంధు మిత్రులే ప్రియులనుకొంటిని
అంతయు మోసమేగా–వ్యర్థము సర్వము యిలలో వ్యర్థము సర్వము యిలలో
2. ధన సంపదలు గౌరవములు గతించి పోవు నీ లోకమున
పాపము నిండె జగములో–శాపము చేకూర్చుకొనే లోకము ॥పర॥
3. తెలుపుము నా అంతమునాకు–తెలుపుమునా ఆయువు యెంతో
తెలుపుము యెంత అల్పుడనో–విరిగి నలిగి యున్నాను నేను (2)॥పర॥
4. ఆ దినము ప్రభు గుర్తెరిగితిని–నీ రక్తముచే మార్చబడితిని
క్షమాపణ పొందితివనగా–మహానందము కలిగెనాలో (2) ॥పర॥
5. యాత్రికుడనే నీ లోకములో–శిలువ మోయుచు సాగెదనిలలో
అమూల్యమైన ధనముగా–పొందితిని నేను–యేసునే (2) ॥పర॥
6. నా నేత్రములు మూయబడగ – నాదు యాత్ర ముగియునిలలో
చేరుదున్ పరలోక దేశము – ఆనందములో యేసుతో ॥పర॥

# 119

పల్లవి : మనకై యేసు మరణించె–మన పాపముల కొరకే
నిత్య జీవము నిచ్చుటకే–సత్యుండు సజీవుడాయె

1. తృణీకరింపబడే–విసర్జింపబడేను
దుఃఖా క్రాంతుడాయె–వ్యసనములు భరించెను ॥మన॥
2. మన వ్యసనముల వహించెన్–మన దుఃఖముల భరించెన్
మన మెన్నిక చేయకయే–మన ముఖముల ద్రిప్పితిమి ॥మన॥
3. మన యతిక్రమముల కొరకు–మన దోషముల కొరకు
మన నాథుడు శిక్షనొందె–మనకు స్వస్థత కలిగె ॥మన॥
4. గొర్రెల వలె తప్పితిమి–పరుగిడితిమి మనదారిన్
అరుదెంచె కాపరియై–అర్పించె ప్రాణమును ॥మన॥
5. దౌర్జన్యము నొందెను–బాధింపబడెను

తన నోరు తెరువలేదు-మనకై క్రయధన మీయన్ ॥మన॥

6. ఎదిరింప లేదెవరిన్-లేదే కపటము నోట
యెహోవా నలుగ గొట్టెన్-మహా వ్యాధిని కలిగించెన్ ॥మన॥
7. సిలువలో వ్రేలాడెన్-సమాధిలో నుండెన్
సజీవుండై లేచెన్-స్తోత్రములు హల్లెలూయా ॥మన॥

# 120

పల్లవి : దేవర నీ దీవెనలు ధారాళముగను వీరలపై బాగుగ
వేగమె దిగనిమ్ము - పావన యేసుని ద్వారగను

1. దంపతులు దండిగనీ ధాత్రిలో వెలయుచు సంపదలన్-సొంపుగ
నింపుగ పెంపగుచు సహింపున వీరు సుఖించుటకై ॥దేవ॥
2. ఈ కవను నీ కరుణన్ ఆఖరు వరకును లోకములో-శోకము
లేకయె యేకముగా బ్రాకటముగను జేకొనుము ॥దేవ॥
3. ఇప్పగిదినెప్పుడును గొప్పగు ప్రేమతో నొప్పుచుదామెప్పిన
చొప్పున దప్పకను మెప్పుగ బ్రతుకగ బంపు కృపన్ ॥దేవ॥
4. తాపములు పాపములు మోపుగ వీరిపై రాకుండగ-గాపుగ
బ్రాపుగ దాపునుండి యాపదలన్నియు బాపుచును ॥దేవ॥
5. సాధులుగన్ జేయుటకై శోధనలచే నీవు శోధింపగా-కదలక
వదలక ముదమున నీ పాదము దాపున బాదుకొనన్ ॥దేవ॥
6. మెండుగ భూమండలపు గండములలో వీరుండగను-తండ్రిగ
దండిగ అండ నుండి వెండియు వానిని ఖండించవే ॥దేవ॥
7. ఇద్దరు వీరిద్దరును శుద్ధులై నిన్ను సేవించుటకై శ్రద్ధతో
బుద్ధిగ సిద్ధపడన్ దిద్దుము నీ ప్రియ బిడ్డలుగాన్ ॥దేవ॥
8. వాసిగ నీ దాసులము చేసిన యీ మొరల్ దీసికొని మా
సకలేశ్వర నీ సుతుడౌ యేసుని పేరిట బ్రోవుమామెన్ ॥దేవ॥

# 121

పల్లవి : రమ్మనుచున్నాడు - నిన్ను ప్రభు యేసు
(వాంఛతో) తన కరము చాపి - రమ్మనుచున్నాడు

1. ఎటువంటి శ్రమలందును - ఆదరణ నీకిచ్చునని
గ్రహించి నీవు యేసుని చూచిన - హద్దు లేని యింపు పొందెదవు
2. కన్నీరంతా తుడుచును - కనుపాప వలె కాపాడున్ - కారు మేఘము వలె
కష్టములు వచ్చినను - కనికరించి నిన్ను కాపాడును ॥రమ్మ॥
3. సొమ్మసిల్లు వేళలో - బలమును నీకిచ్చును - ఆయన నీ వెలుగు
రక్షణయైయున్నందున - ఆలసింపక నీవు - త్వరపడి రమ్ము ॥రమ్మ॥
4. సకల వ్యాధులను - స్వస్థపరచుటకు - శక్తివంతుడగు ప్రభుయేసు
ప్రేమతో - అందరికి తన కృపల నిచ్చును ॥రమ్మ॥

# 122

పల్లవి : మహిమ ఘనతకు అర్హుడవు నీవే మా దైవమా
సృష్టి కర్త ముక్తి దాత (2) మా స్తుతులకు పాత్రుడా ఆ... ఆ...
ఆరాధన నీకే మా యేసయ్యా (4)
ఆరాధన స్తుతి ఆరాధన ఆరాధన నీకే (4)
1. మన్నాను కురిపించినావు - బండ నుండి నీళ్ళిచ్చినావు (2)
యెహోవా యీరే చూచుకొనును - సర్వము సమకూర్చును ॥ఆరా॥
2. వ్యాధులను తొలగించినావు - మృతులను మరి లేపినావు
యెహోవా రాఫా స్వస్థపరచును - నను స్వస్థపరచునూ ॥ఆరా॥

# 123

పల్లవి : స్వచ్ఛంద సీయోను వాసీ - సర్వాధికారి - కస్తూరి పూరాసి
వర్తమాన - భూత భవి-ష్యత్కాల వాసీ - అల్ఫా ఓమేగా తానే
ఆధ్యంతము మన యేసే ॥స్వచ్ఛంద॥
1. ఇదిగో నేనొక నిబంధనను - అద్భుతముగ జేతున్
నీ ప్రజలందరి యెదుట-పరిశోధింపజాలని మహా-పనులెల్ల ప్రభువే
లెక్కలేని యద్భుతముల్ - మక్కువతో చేయువాడు ॥స్వచ్ఛంద॥
2. సంగీత నాదముల తోడ - సీయోను పురము సొంపుగను చేరితిమి
శాశ్వత సంతోషము మా - శిరములపై వెలసెన్

దుఃఖము, నిట్టూర్పును పోయెన్-మిక్కిలి ఆనందముకల్గెన్ ॥స్వచ్ఛంద॥

3. నీలముల పునాదులు వేసి - నీలాంజనములతో
మాణిక్యమణులతో - సువర్ణ శునీయముల సూర్య కాంతముతో
ప్రశస్త రత్నములతో-ప్రవిమలముగ నిను గట్టెదను ॥స్వచ్ఛంద॥

4. సుమముల హారము - సంతోషానంద తైలము నీదే
స్తుతి వస్త్రము నీదే - ఉల్లాస వస్త్రంబు నీదే, విడుదలయు నీదే
హిత వత్సరము విముక్తి - ఆత్మాభిషేకము నీదే ॥స్వచ్ఛంద॥

5. జలములలో బడి దాటునప్పుడు - బలమై యుండెదను
నీ తోడై యుండెదను - నదులలో వెళ్లునపుడు నీపై పారవు
అగ్ని మధ్యను నడచినను - జ్వాలలు నిన్ను కాల్చగలేవు ॥స్వచ్ఛంద॥

6. ఇత్తడి తలుపుల పగుల గొట్టెద - ఇనుప గడియలను విడగొట్టెదను
నేను అంధకార స్థలములలోను-న్నటి నిధులను
రహస్యములో మరుగైన - ధనమును నీకొసంగెదను ॥స్వచ్ఛంద॥

7. గర్భమున పుట్టినది మొదలు-తల్లి యొడిలోన కూర్చుండినది మొదలు
నేను చంక బెట్టుకున్న నాదు ప్రజలారా - ముదిమి వచ్చువరకు
నిన్ను ఎత్తుకొను వాడను నేను ॥స్వచ్ఛంద॥

# 124

పల్లవి : అందాల తార అరుదెంచె నాకై అంబర వీధిలో
అవతార మూర్తి యేసయ్య కీర్తి అవని చాటుచున్
ఆనంద సంద్రముప్పొంగె నాలో అమర కాంతితో
ఆది దేవుని చూడ ఆశింపమనసు పయనమైతిని ॥అందా॥

1. విశ్వాస యాత్ర దూర మెంతైన విందుగదోచెను
వింతైన శాంతి వర్షించెనాలో విజయ పథమున
విశ్వాల నేలెడి దేవకుమారుని వీక్షించు దీక్షతో
విరజిమ్మె బలము ప్రవహించె ప్రేమ విశ్రాంతి నొసగుచున్ ॥అందా॥

2. యెరుషలేము రాజ నగరిలో యేసుని వెదకుచూ
ఎరిగిన దారి తొలగిన వేళ ఎదలో క్రుంగితి
యేసయ్య తార ఎప్పటివోలె ఎదురాయెత్రోవలో

ఎంతో అబ్బుర పడుచు విస్మయమొందుచు ఏగితి స్వామి కడకు ॥అందా॥

3. ప్రభుజన్మ స్థలము పాకయెగాని పరలోక సౌధమే
బాలుని జూడ జీవితమంత పావనమాయెను
ప్రభుపాద పూజ దీవెనకాగ ప్రసరించెపుణ్యము
బ్రతుకే మందిరమాయె అర్పణలే సిరులాయె ఫలియించె ప్రార్థన

# 125

పల్లవి : అత్యున్నత సింహాసనముపై-ఆసీనుడవైన మా దేవా
అత్యంత ప్రేమా స్వరూపివి నీవే-ఆరాధింతుము నిన్నే
ఆహాహా... ఆహా... హల్లెలూయా ॥అత్యు॥

1. ఆశ్చర్యకరుడా స్తోత్రం-ఆలోచనకర్త స్తోత్రం
బలమైన దేవా నిత్యుడగు తండ్రి-సమాధాన అధిపతి స్తోత్రం ॥అత్యు॥
2. కృపా సత్య సంపూర్ణుడ స్తోత్రం-కృపతో రక్షించితివే స్తోత్రం
నీ రక్తమిచ్చి విమోచించినావే-నా రక్షణ కర్త స్తోత్రం ॥అత్యు॥
3. మృత్యుంజయుడా స్తోత్రం-మహాఘనుడా స్తోత్రం
మమ్మును కొనిపోవ త్వరలో రానున్న-మేఘవాహనుడా స్తోత్రం॥అత్యు॥
4. ఆమెన్ అనువాడా స్తోత్రం-అల్ఫా ఒమేగా స్తోత్రం
అగ్నిజ్వాలల వంటి కన్నులు కలవాడా-అత్యున్నతుడా నీకే స్తోత్రం

# 126

పల్లవి : అదిగదిగో అల్లదిగో - కల్వరి మెట్లకు దారదిగో
ఆ ప్రభువుని వేసిన సిలువదిగో

1. గెత్సమనే ఒక తోటదిగో - ఆ తోటలో ప్రార్థన స్థలమదిగో
ఇచటనే వుండి ప్రార్థించమని - పలికిన క్రీస్తు మాటదిగో ॥అది॥
2. శిష్యులలో ఇస్కరియోతు - యూదాయను ఒక ఘాతకుడు
ప్రభువును యూదుల కప్పగింప - పెట్టిన దొంగ ముద్దదిగో ॥అది॥
3. లేఖనము నెరవేరుటకై - ఈ లోకపు పాపము పోవుటకై
పావనుడేసుని రక్తమును గల - ముప్పది రూకల మూటదిగో ॥అది॥
4. చలి కాచుకొను గుంపదిగో - ఆ పేతురు బొంకిన స్థలమదిగో

మూడవసారి బొంకిన వెంటనే – కొక్కొరొకోయను కూతదిగో ॥అది॥

5. యూదుల రాజువు నీవేనా – మోదముతో నీ వన్నట్లే
నీలో దోషము కనుగొనలేక – చేతులు కడిగిన పిలాతుడదుగో ॥అది॥

6. గొల్గొతా స్థల అద్దరిని – ఆ యిద్దరు దొంగల మధ్యమున
సాక్షాత్తు యెహోవా తనయుని – సిలువను వేసిరి చూడదిగో ॥అది॥

7. గొల్లున ఏడ్చిన తల్లి అదిగో – ఆ తల్లికి చెప్పిన మాటదిగో
యూదుల రాజా దిగిరమ్మనుచు – హేళన చేసిన మూకదిగో ॥అది॥

8. దాహము గొనుచున్నాననుచు – ప్రాణము విడచెను పావనుడు
పరిశుద్ధుడు మన రక్షకుడేసు –మన మది యేమో గమనించు ॥అది॥

# 127

పల్లవి : అదే అదే ఆరోజు యేసయ్య ఉగ్రత రోజు
యేడేండ్ల శ్రమల రోజు–పాపులంత ఏడ్చే రోజు
ఆ రోజు శ్రమ నుండి తప్పించే నాధుడు లేడు

1. వడగండ్లు కురిసే రోజు–భూమి సగం కాలే రోజు
నక్షత్రముల్ రాలే రోజు–నీరు చేదు అయ్యే రోజు ॥అదే॥

అ.ప. : ఆ రోజు శ్రమ నుండి తప్పించే నాధుడు లేడు

2. సూర్యుడు నలుపయ్యే రోజు –చంద్రుడు ఎరుపయ్యే రోజు
కోపాగ్ని రగిలే రోజు–పర్వతములు పగిలే రోజు ॥అదే॥

3. మిడతల దండొచ్చే రోజు–నీరు రక్తమయ్యే రోజు
భూకంపం కలిగే రోజు–దిక్కులేక అరిచే రోజు ॥అదే॥

4. వ్యభిచారులు ఏడ్చే రోజు–మోసగాళ్ళు మసిలే రోజు
అబద్ధికులు అరిచే రోజు–దొంగలంత దొర్లే రోజు ॥అదే॥

5. పిల్లజాడ తల్లికి లేక–తల్లిజాడ పిల్లకు రాక
చెట్టుకొకరు పుట్టకొక్కరై–అనాధులై అరచే రోజు ॥అదే॥

6. ఓ మనిషి యోచించవా–నీ బ్రతుకు ఎలావున్నదో
బలము చూసి భంగపడకుమా–ధనము చూచి దగాపడకుమా ॥అదే॥

# 128

పల్లవి : అవని అంతా ఆయనదే - అయినా స్థలమేది
అందరికీ హృదయముంది - యేసుకు చోటేది (2)

1. పశువులు తమ యజమానుని స్వరమెరుగును గాని
నరులు దైవ సుతునికి స్థలమివ్వగ లేరూ (2) ॥అవని॥
2. పసిబాలుడు జన్మింప పశుల తొట్టి పరుపాయె
తలవాల్చగ విశ్రమింప సిలువనిచ్చె లోకం (2) ॥అవని॥
3. సిలువ మీద యేసయ్య కనులు మూయు వేళా
సమాధులు తమ కనులు తెరిచి చూచువేళ-సజీవులైరి చాలా ॥అవని॥

# 129

పల్లవి : ఆయనే నా సంగీతము-బలమైన కోటయును
జీవాధిపతియు ఆయనే-జీవితకాలమెల్లా స్తుతించెదను ॥ఆయ॥

1. స్తుతుల మధ్యలో నివాసం చేసి-దూతలెల్ల పోగడే దేవుడాయెనే
వేడుచుండు భక్తుల స్వరము వినె-దిక్కులేని పిల్లలకు దేవుడాయెనే ॥ఆయ॥
2. ఇద్దరు ముగ్గురు నా నామమున-ఏకీభవించిన వారి మధ్యలోన
ఉండెదననిన మన దేవుని-కరములు తట్టి నిత్యము స్తుతించెదము ॥ఆయ॥
3. సృష్టికర్త క్రీస్తు యేసునామమున-జీవిత కాలమెల్ల కీర్తించెదము
రాకడలో ప్రభుతో-నిత్యముందము మ్రొక్కెదము స్తుతియించి పొగడెదము

# 130

పల్లవి : ఆశ్చర్యమైన ప్రేమ-కల్వరిలోని ప్రేమ
మరణము కంటే-బలమైన ప్రేమది నన్ను జయించే నీ ప్రేమ

1. పరమును వీడిన ప్రేమ ధరలో-పాపిని వెదకిన ప్రేమ
నన్ను కరుణించి ఆదరించి, సేదదీర్చి, నిత్య జీవమిచ్చె ॥ఆశ్చ॥
2. పావన యేసుని ప్రేమ సిలువలో-పాపిని మోసిన ప్రేమ
నాకై మరణించి జీవమిచ్చి-జయమిచ్చి-తన మహిమనిచ్చె ॥ఆశ్చ॥
3. శ్రమలు సహించిన ప్రేమ నాకై-శాపము నోర్చిన ప్రేమ
విడనాడని ప్రేమది-ఎన్నడూ ఎడబాయదు ॥ఆశ్చ॥

4. నా స్థితి జూచిన ప్రేమ నాపై–జాలిని చూపిన ప్రేమ
నాకై పరుగెత్తి కౌగిలించి ముద్దాడి కన్నీటిని తుడిచె ॥ఆశ్చ॥

## 131

పల్లవి : ఆకర్షించుము దేవా మమ్మాదరించగ రావా
కాంక్షనీయుడా నీవే మా దేవా
కాపరి నా యేసు దేవా (2) ॥ఆకర్షించుము॥

1. సాతాను శోధనలు నను లాగుచున్నవి దేవా
కష్టాలు కన్నీరు నా గుండె నిండెను దేవా (2)
లోకము నన్ను పిలచుచున్నది
శోక సముద్రము పొంగుచున్నది (2) ॥ఆకర్షించుము॥

2. నీ ఆత్మ వరములను నాకిమ్ము నా యేసు దేవా
నీ సేవ చేయుటకు నా శక్తి చాలదు దేవా (2)
సుఖము శరీరము కోరుచున్నది
మనస్సు ధనాశక్తి లాగుచున్నది (2) ॥ఆకర్షించుము॥

3. జీవజలాల ఊటలతో నా తోట తడుపుము దేవా
తియ్యని తేనెల మాటలతో నా నోరు నింపుము దేవా (2)
సుమ మధుర సహవాసముతో
సాగెద నిరతము నీ సేవలో ॥ఆకర్షించుము॥

## 132

పల్లవి : ఆకాశమందున్న ఆశీనుడా
నీతట్టు కన్ను లెత్తు చున్నాను
నేను నీ తట్టు కనులెత్తుచున్నాను

1. కరుణించుమా యేసు కాపాడుమా
నీ కృపలో నన్ను దాచి యుంచుమా ॥ఆకాశ॥

2. గాయమైన నా హృదయం బాగు చేయుమా
నీ గాయములో నన్ను దాచియుంచుమా ॥ఆకాశ॥

3. కృంగియున్నాను ప్రభువా లేవనెత్తుమా

నీ వైపు నా చేతులు ఎత్తుచున్నాను ॥ఆకాశ॥

4. పాపిని దేవా నన్ను కడుగుము దేవా
నీ ఆత్మలో నన్ను నింపుము దేవా ॥ఆకాశ॥

# 133

పల్లవి : ఆకాశానికి భూమికి మధ్యన వ్రేలాడు చున్నావా
ఆ లోకానికి మమ్మును చేర్చను నిచ్చెనవైనావా (2)
మహనీయుడ నీ బలియాగం (2)
మరువలేని మధుర స్వరం ॥ఆకాశానికి॥

1. పెడరెక్కలు విరిచి కట్టిన మెడబట్టి నెట్టినా
అపహాసము చేసి తిట్టిన ముసుగేసి కొట్టినా (2)
మౌనముగానే సహియించితివా (2)
నా శిక్షను భరియించితివా (2) ॥ఆకాశానికి॥

2. సిలువను నీతో మోయించినా బహుగా బాధించినా
సిలువకు మేకులతో బిగియించినా తలపై ముళ్లుంచినా (2)
నీ తగ్గింపును చూపించితివా (2)
శత్రువులను క్షమియించితివా ॥ఆకాశానికి॥

# 134

పల్లవి : ఆది సంభూతుడు యేసే మహనీయుడు
సర్వ సృష్టికి యేసే నిజ దేవుడు (2)

అ.ప : యేసే స్తోత్రార్హుడు – యేసే పూజార్హుడు
యేసే పరిశుద్ధుడు – యేసే పరిపూర్ణుడు (2)

1. జగతికి ఆయనే ఆధారము – జ్ఞానమునకూ మూలము (2)
జగములు మారిన మారని వాడు
యుగములు మారిన మారని వాడు
యిహమందైన పరమందైన
యేసు ఒక్కడే నిజరక్షకుడు (2) ॥యేసే॥

2. లోక పాప పరిహారముకై

వధకు తేబడిన గొఱ్ఱె పిల్లగా (2)
సిలువలో త్యాగము చేసిన వాడు
బలియై మరణము గెలిచినవాడు (2)
యిహ మందైన పరమందైన
యేసు ఒక్కడే నిజరక్షకుడు (2) ॥యేసే॥

# 135

పల్లవి : అభిషేకం దిగుతుంది - అగ్ని జ్వాలలు వీస్తున్నాయి
శక్తి గల మహాగాలి - జనములు లేవాలి ఉజ్జీవం రావాలి
ఆత్మ మహా గాలి వీస్తుంది వీస్తుంది ఆత్మాగాలి వీస్తుంది అగ్ని సుడిగాలి

1. అగ్ని నాలుకలు దిగుచున్నవి (ఇక్కడ)
నూతన శక్తి పొంగుచున్నది అద్భుతం జరుగుచున్నది
దెయ్యాలు పరుగెడుచున్నవి (2) ॥వీస్తుంది॥
2. ఏలియా శక్తి దిగుచున్నది (ఇక్కడ)
ఎలీషా శక్తి పెరుగుచున్నది (2) రెట్టింపు శక్తియే
అది యేసుని శక్తియే (2) ॥వీస్తుంది॥
3. ఎఱ్ఱ సముద్రం చీల్చాడే (ఇక్కడే)
జయధ్వని ఏకముగా వచ్చుచున్నది (2) ఆకాశం
తెరవబడింది వాక్యము ధ్వనిస్తుంది (2) ॥వీస్తుంది॥
4. ఆత్మ శక్తి వీస్తున్నది (ఇక్కడ)
ఎండిన ఎముకలన్ని కదులుచున్నవి (2) ఉన్నత శక్తియే అది
అద్భుతం చేయుచున్నది (2) ॥వీస్తుంది॥

# 136

పల్లవి : ఇదిగో దేవా నా జీవితం-ఆపాదమస్తకం నీకంకితం (2)
శరణం-నీ చరణం-శరణం-నీ చరణం

1. పలుమార్లు వైదొలగినాను-పరలోక దర్శనము నుండి
విలువైన నీ దివ్య పిలుపుకునే-తగినట్లు జీవించనైతి (2)
అయినా నీ ప్రేమతో నన్ను దరిచేర్చినావు

అందుకే గైకొనుము దేవా ఈ నా శేష జీవితం ॥ఇది॥

2. నీ పాదముల చెంత చేరి–నీ చిత్తంబు నే నెరుగ నేర్పు
నీ హృదయ భారంబు నొసగి–ప్రార్థించి పనిచేయ నిమ్ము (2)
ఆగిపోక సాగిపోవు ప్రియ సుతునిగ పనిచేయనిమ్ము
ప్రతి చోట నీ సాక్షిగా ప్రభువా నన్నుండ నిమ్మయా (2) ॥ఇది॥

3. విస్తార పంట పొలమునుండి–కష్టించి పనిచేయ నేర్పు (2)
కన్నీటితో విత్తు మనసు–కలకాలం మరినాకు నొసగు
క్షేమ క్షామ కాలమైన నిన్ను–ఘన పరచు బ్రతుకు నిమ్మయా (2)
నశియించు ఆత్మలన్ నీ దరిచేర్చు కృప నిమ్మయా ॥ఇది॥

# 137

పల్లవి : ఇమ్మానుయేలు రక్తము – ఇంపైన యూటగు
ఓ పాపి! యందు మున్గుము పాపంబు పోవును
యేసుండు నాకు మారుగా ఆ సిల్వ జావగా
శ్రీయేసు రక్త మెప్పుడు స్రవించు నాకుగా

2. ఆ యూట మున్గి దొంగయు హా! శుద్ధుడాయెను
నేనట్టి పాపి నిప్పుడు నేనందు మున్గుదున్ ॥యేసు॥

3. నీ యొక్క పాపమట్టిదే నిర్మూల మౌటకు
రక్షించు గొఱ్ఱెపిల్ల నీ రక్తంబె చాలును ॥యేసు॥

4. నా నాధు రక్తమందున నే నమ్మి యుండినన్
నా దేవుని నిండు ప్రేమ నే నిందు జూచెదన్ ॥యేసు॥

5. నా యా యుష్కాల మంతట నా సంతసంబదే
నా క్రీస్తు యొక్క రొమ్మునన్ నా గాన మిదియే ॥యేసు॥

# 138

పల్లవి : ఇశ్రాయేలు సైన్యమునకు–ముందు నడచిన దైవమా
నేడు మాతో కూడ నుండి–మమ్ము నడిపించుమా (2)

1. సొలొమోను దేవాలయములో–నీదుమేఘము రాగానే
యాజకులు నీ తేజోమహిమకు–నిలువలేకపోయిరి ॥ఇశ్రా॥

2. పూర్వము ప్రవక్తలతో-నరులకు రక్షణ ప్రకటించి
నన్ను వెదకెడు వారికి- దొరికెద నంటివి ॥ఇశ్రా॥
3. నరులయందు నీదు ప్రేమ-క్రీస్తు ద్వారా బయలు పరచి
సిలువ రక్తము చేత మమ్ము-రక్షించి యుంటివి ॥ఇశ్రా॥
4. ఆది అపోస్తులులపై నీ - ఆత్మ వర్షము కుమ్మరించి
నట్లు మాపై కుమ్మరించి-మమ్ము నడిపించుము ॥ఇశ్రా॥
5. ఇంతవరకు మాకు సహాయంబు చేసిన యేసువా
ఇకముందు కూడ నీవు మమ్ము నడిపించుమా ॥ఇశ్రా॥

# 139

పల్లవి : ఈలాటిదా యేసు ప్రేమ నన్ను తూలనాడక తనదు జాలి జూపినదా

1. ఎనలేని పాపకూపమున-నేను-తనికి మినుకుచు
నే-దరి గానకుండన్-కనికరము బెంచి నాయందు-వేగ
గొనిపోవ నా మేలు-కొరకిందు వచ్చె ॥ఈ॥
2. పెనుగొన్న దుఃఖాబ్దిలోన-నేను-మునిగి కుములుచు
నేడు-పున గుందునపుడు-నను నీచుడని త్రోయలేక
తనదు-నెనరు నాకగుపరచి-నీతి జూపించె ॥ఈ॥
3. నెమ్మి రవ్వంతైన లేక-చింత-క్రమ్మిపొగలుచునుండ-గా
నన్నుజూచి-సమ్మతిని నను బ్రోవదలచి-కరము జాచి
నా-చేయిబట్టి చక్కగా బిలిచె ॥ఈ॥
4. పనికిమాలిన వాడనైన-నేను-కనుపరచు నాదోష-కపట
వర్తనము-మనసునుంచక తాపపడక-ఇంత-ఘనమైన
రక్షణను నాకు జూపె ॥ఈ॥
5. నా కోర్కెలెల్ల సమయములన్-క్రింది-లోక వాంఛల
భ్రమసి లొంగెడు వేళన్-చేకూర్చి దృఢము చిత్తమునన్
శుభము-నాకొసగె జీవింప-నా రక్షకుండు ॥ఈ॥
6. శోధనలు నను జుట్టినపుడు-నీతి-బోధనా మనసులో
బుట్టించి పెంచి బాధలెల్లను బాపి మాపి-యిట్టి
యాదరణ జూపెనా యహహా యేమందు ॥ఈ॥

# 140

పల్లవి : ఈ స్తుతి నీకే మా యేసు దేవా – మా మనసారా నిన్నే సేవింతుము
పరలోక దూతాళి స్తోత్రాలతోనే మా స్తోత్ర గానాలు గైకొనుమా

1. జగతికి పునాది నీవని మాలోని ఊపిరి నీదేనని (2)
మా పోషకుడవు నీవేయని మా కాపరివి నీవేనని (2)
మా హృదయాలలో ఉండాలని – నీ సాక్షిగా మేము బ్రతకాలని ॥ఈ॥

2. మనసారా నీ దరిచేరగా – మాకెంతో సంతోషమాయెగా
హల్లెలూయా స్తుతి మధుర గీతాలతో
మా హృది ప్రవహించె సెలయేరులా (2)
నీ మధుర ప్రేమను చాటాలని నీ జీవ బాటలో నడవాలని ॥ఈ॥

# 141

పల్లవి : ఎంత మంచి దేవుడవయ్యా యేసయ్యా
చింతలన్నీ తీరేనయ్యా నిన్ను చేరినా
నా చింతలన్ని తీరేనయ్యా నిన్ను చేరినా

1. సంతోషం ఎక్కడ వుందనీ
సమాధానం ఎచ్చట నాకు దొరికేనని
జగమంతా వెదికాను – జనులందరి నడిగాను
చివరికది నీలోనే కనుగొన్నాను ॥ఎంత॥

2. ప్రేమనేది ఎచ్చట వుందని
క్షమనేది ఎచ్చట నాకు దొరికేనని
బంధువులలో వెదికాను – స్నేహితులను అడిగాను
చివరికది నీలోనే కనుగొన్నాను ॥ఎంత॥

3. సత్యమనేది ఎక్కడ వుందని
నిత్య జీవమనేది ఎచ్చట నాకు దొరికేనని
ఎందరికో మ్రొక్కాను – ఏమేమో చేసాను
చివరికది నీలోనే కనుగొన్నాను ॥ఎంత॥

# 142

పల్లవి : ఎందుకో నన్నింతగా నీవు - ప్రేమించితివో దేవా
అందుకో నా దీన స్తుతి పాత్ర - హల్లెలూయ యేసయ్యా

1. నా పాపముబాప - నరరూపివైనావు
నా శాపముబాప - నలిగి వ్రేలాడితివి (2)
నాకు చాలిన దేవుడవు నీవే - నా స్థానములో నీవే (2) ॥హల్లె॥

2. నీ రూపము నాలో - నిర్మించియున్నావు (2)
నీ పోలికలోనే - నివసించుచున్నాను
నీ వు నన్ను ఎన్నుకున్నావు - నీ కొరకే నీ కృపలో (2) ॥హల్లె॥

3. నా శ్రమలు సహించి - నా ఆశ్రయమైనావు
నా వ్యధను భరించి - నన్నాదుకొన్నావు (2)
నన్ను నీలో చూచుకున్నావు - నను దాచియున్నావు (2) ॥హల్లె॥

4. నీ సన్నిధి నాలో - నా సర్వము నీలో
నీ సంపద నాలో - నా సర్వస్వము నీలో (2)
నీవు నేను ఏకమగు వరకు - నన్ను విడువనంటివో దేవా ॥హల్లె॥

5. నా మనవులు ముందే - నీ మనసులో నెరవేరే
నా మనుగడ ముందే - నీ గ్రంథములో నుండే (2)
ఏమి అద్భుత ప్రేమ సంకల్పం - నేనేమి చెల్లింతున్ (2) ॥హల్లె॥

# 143

పల్లవి : ఎన్ని తలచినా ఏది అడిగినా-జరిగేది నీ చిత్తమే ప్రభువా
నీ వాక్కుకై వేచియుంటిని-నా ప్రార్థన ఆలకించుమా ప్రభువా (2)

1. నీతోడు లేక నీ ప్రేమ లేక-ఇలలోన ఏప్రాణి నిలువలేదు (2)
అడవిపువ్వులే నీ ప్రేమ పొందగ-నా ప్రార్థన ఆలకించుమా ప్రభువా ॥ఎన్ని॥

2. నా యింటి దీపం నీవే అని తెలిసి-నాహృదయం నీకొరకే పదిలపరచితి
ఆరిపోయిన నా వెలుగు దీపము-వెలిగించుము నీ ప్రేమతో ప్రభువా (2)

3. ఆపదలు నన్ను వెన్నంటి యున్న-నాకాపరి నీవై నన్నాదుకొంటివి (2)
లోకమంతయు నన్ను విడిచిన-నీనుండి వేరు చేయవు ప్రభువా (2) ॥ఎన్ని॥

4. నా స్థితి గమనించి–నన్ను ప్రేమించి–నా కొరకై కలువరిలో యాగమైతివా
నీదు యాగమే–నా మోక్ష భాగ్యము–నీయందే నిత్య జీవమూ ప్రభువా

# 144

పల్లవి : ఎవరికి ఎవరు ఈ లోకంలో చివరికి యేసే పరలోకంలో (2)

1, ఎవరెవరో ఎదురౌతుంటారు ప్రాణానికి నా ప్రాణం అంటారు
కష్టాలలో వారు కదలిపోతారు కరుణగల యేసు నీతో ఉంటాడు (2)

2. ధనము నీకుంటే అందరూ వస్తారు దరిద్రుడవైతే దరికెవ్వరురారు
ఎవరిని నమ్మిన ఫలితము లేదురా యేసుని నమ్మిన మోక్షం ఉందిరా (2)

3. మనుష్యుల సాయం వ్యర్థమురా రాజుల నమ్మిన వ్యర్థమురా
యెహోవాను ఆశ్రయించిన ఎంతో మేలు! ఎంతోమేలు (2)

# 145

పల్లవి : ఏ కీడుకు నేను భయపడను ఏ తెగులు నన్ను సమీపించదు (2)
ఉన్నత దేవుడే ఆశ్రయము బలవంతుడేసే నా పక్షమూ (2)

1. పగలు ఎండ దెబ్బైననూ రాత్రి వెన్నెల దెబ్బైననూ
చీకటిలో సంచరించు తెగులైననూ (2)
మధ్యాహ్న వేళ యే రోగమైననూ (2) ॥ఏ కీడుకు॥

2. నా ప్రక్కను వేయి మందైననూ కుడి ప్రక్కను పది వేలైననూ (2)
వేటగాడు నాపై గురిపెట్టినా (2)
శత్రువు వురులు ఎన్ని వేసినా (2) ॥ఏ కీడుకు॥

# 146

పల్లవి : ఏ పాపమెరగని – యో పావనమూర్తి
పాప విమోచకుండ నా పాలి దైవమా
నా పాపముల కొఱకీపాట్లు నొందినావా ॥ఏ॥

1. ముళ్ళతో కిరీటమల్లి నీ శిరముపై జల్లాటమున మొత్తిరా–
ముళ్ళ పోట్లకు శిరము తల్లడిల్లగ సొమ్మ – సిల్లి పోతివా రక్షకా ॥ఏ॥

2. కలువరి గిరి దనుక – సిలువ మోయలేక
కలవరము – నొందినావా సిలువ నీతో మోయ

తులువలు వేరొకని తోడుగా నిచ్చినారా ||ఏ||

3. చెడుగు యూదులు బెట్టు పడరాని పాట్లకు
సుడివడి నడచినావా కడకు కల్వరి గిరి
కడకేగి సిల్వను గ్రక్కున దించినావా ||ఏ||

4. ఆ కాల కర్ములు - భీకరంబుగ నిన్ను
ఆ కొయ్యపై నుంచిరా నీ కాలుసేతులు
ఆ కొయ్యకే - సూది - మేకులతో గ్రుచ్చినారా ||ఏ||

5. పలు విధంబుల శ్రమలు చెలరేగ దండ్రికి
నెలుగెత్తి మొఱలిడితివా సిలువపై బలుమారు
కలుగుచుండెడి బాధ వలన దాహము నాయెనా ||ఏ||

6. బల్లి దుండగు బంటు - బల్లెమున నీ ప్రక్క -
జిల్లి బడ బొడిచి నాడా - ఉల్లోలముల వలె -
నల్ల నీరుబుకంగ-జల్లారె గద కోపము

7. కటకటా పాప సంకటము బాపుట కింత -
పటు బాధ నొంది నావా ఎటువంటి దీ ప్రేమ-
యెటువంటి దీ శాంత మెటుల వర్ణింతు స్వామి

# 147

పల్లవి : ఏముంది నాలో నీ పరిశుద్ధత లేదే
అయినా నను ప్రేమించితివే
ఎందుకో యీ ఘోర పాపని చేరదీశావు ప్రభువా
అయిననూ నన్ను కరుణించావు
ప్రేమించావు నన్ను విడిపించావు (2) ||ఎందు||

1. అన్యాయపు తీర్పు పొందావ నాకై
అపహాస్యం భరియించావా (2)
ఆదరణ కరువై భాదింపబడియు - నీ నోరు తెరువలేదే (2)
నీ ప్రేమ మధురం, నీ ప్రేమ అమరం (2)
నీ త్యాగమే, నన్ను మురిపించింది (2) ||ఎందు||

2. ఉమ్మిరి నీదు మోముపైన - నా కోసం భరియించావా

గుచ్చిరి శిరమున్ ముండ్ల మకుటాన్ని
నా కోసం భరియించావా (2)
నీ ప్రేమ మధురం – నీ ప్రేమ అమరం (2)
నీ త్యాగమే నన్ను మురిపించింది (2) ॥ఎందు॥

# 148

పల్లవి : ఏ రీతి స్తుతియింతునో – ఏ రీతి సేవింతునో
నేరము లెంచనివాడా – నాదు నజరేయుడా
తీరము దాటినవాడా – నాదు గలలీయుడా

అ.ప : నా ప్రాణ నాథుండా – నీదు ప్రాణమిచ్చితివి
నేను నీ వాడనో – యేసువా....... (2)

1. వెదకి నను ఇల చేరితివి – వెంబడించగ పిలచితివి
రోత బ్రతుకును మార్చితివి – నీదు సుతునిగ జేసితివి ॥నా ప్రాణ॥
2. మహిమ నగరిని వీడితివి – మంటి దేహము దాల్చితివి
సకల సంపద విడచితివి – సేవకునిగ మారితివి ॥నా ప్రాణ॥
3. ఇంత ప్రేమకు కారణము – ఎరుగనైతిని నా ప్రభువా
ఎన్నతరమా నీ ప్రేమ – సన్నుతించుచు పాడెదను ॥నా ప్రాణ॥

# 149

పల్లవి : ఒక దివ్యమైన సంగతితో నా హృదయం ఉప్పొంగెచున్నది
యేసు రాజు గూర్చి నే పాడెదన్ నే పాడెదన్ (2)

1. సుందర రూపం పోలినవాడు అందరిలోన అతి శ్రేష్టుడు
అందరి మదిలో అతి ప్రియుడు (2) ॥ఒక దివ్యమైన॥
2. సత్యము నీతిని స్థాపించెను నిత్యనిబంధన స్థిరపరచెను
నిత్య మహిమలో నన్ను నిలిపెను (2) ॥ఒక దివ్యమైన॥

# 150

పల్లవి : ఓ నేస్తమా ఈ శుభవార్త తెలియునా (2)
నిన్ను ప్రేమించే వారు ఒకరున్నారని వాస్తవం తెలియునా

నిన్ను రక్షించు వాడు యేసయ్యేనని సత్యం తెలియునా (2) ॥ఓ॥

1. నీవు నమ్మిన వారే మోసంతో నీ గుండెనే చీల్చినా
నీ సొంత జనులే నీ ఆశల మేడలు అన్నియు కూల్చినా (2)
ఊహించనివి జరిగినా అవమానం మిగిలినా (2)
నిన్ను ఓదార్చే వారు ఒకరున్నారని వాస్తవం తెలియునా
నీ స్థితి మార్చువాడు యేసయ్యేనని సత్యం తెలియునా (2) ॥ఓ॥

2. నీ కష్టార్జితము అన్యాయము చేయు వారికే దక్కినా
నీ కున్నా స్వాస్థ్యము దోపిడి దారుల చేతికే చిక్కినా (2)
ఉద్యోగమే ఊడినా వ్యాపారంలో ఓడినా (2)
నిన్ను ఓదార్చే వారు ఒకరున్నారని వాస్తవం తెలియునా
నీ స్థితి మార్చువాడు యేసయ్యేనని సత్యం తెలియునా (2) ॥ఓ॥

# 151

పల్లవి : ఓరన్నా –ఓరన్నా యేసుకు సాటి వేరే లేరన్నా లేరన్నా
యేసే ఆ దైవం చూడన్నా చూడన్నా యేసే ఆ దైవం చూడన్నా

1. చరిత్ర లోనికి వచ్చాడన్నా – పవిత్రజీవం తెచ్చాడన్నా(2)
అద్వితీయుడు ఆదిదేవుడు–ఆదరించెను ఆదుకొనెను(2) ॥ఓ॥

2. పరమును విడిచి వచ్చాడన్నా – నరులలో నరుడై పుట్టాడన్నా
పరిశుద్ధుడు పావనుడు – ప్రేమించెను ప్రాణమిచ్చెను (2)
మనిషిగ మారిన దేవుడెగా–మరణం పాపం తొలగించెను(2) ॥ఓ॥

3. సిలువలో ప్రాణం పెట్టాడన్నా–మరణం గెలిచి లేచాడన్నా(2)
మహిమ ప్రభు మృత్యుంజయుడు–క్షమించును జయమిచ్చును(2)

4. మహిమలు ఎన్నో చూపాడన్నా – మార్గం తానే అన్నాడన్నా
మనిషిగ మారిన దేవుడిగ – మరణము పాపం తొలగించెను ॥ఓ॥

# 152

పల్లవి : కుతూహల మార్భాటమే నా యేసుని సన్నిధిలో
ఆనందమానందమే నా యేసుని సన్నిధిలో ॥కు॥

1. పాపమంత పోయెను రోగమంతా తొలగెను

యేసుని రక్తములో క్రీస్తునందు జీవితం
కృప ద్వారా రక్షణ–పరిశుద్ధాత్మలో ||కు||

2. దేవాది దేవుడు ప్రతిరోజు నివసించే
దేవాలయం నేనే ఆత్మలోనే దేవుడు
గుర్తించేనన్ను అద్భుతమద్భుతమే ||కు||

3. శక్తినిచ్చు యేసు జీవమిచ్చు యేసు
జయంపై జయమిచ్చును ఏకంగా కూడి
హోసన్నా పాడి –ఊరంతా చాటెదం ||కు||

4. బూరధ్వనితో–పరిశుద్ధులతో క్రీస్తురానై
యుండె ఒక్క క్షణములోనే రూపాంతరం
పొంది మహిమలో ప్రవేశిద్ధాం ||కు||

# 153

పల్లవి : కృప వెంబడి కృపతో – నను ప్రేమించిన నా యేసయ్య
నను ప్రేమించిన నా యేసయ్య నను కరుణించిన నా యేసయ్య (2)

1. నా యెడల నీ కున్న తలంపులు
బాహు విస్తారముగా ఉన్నవి నీలో దేవా
వర్ణించలేను నా యేసయ్య
వివరింప లేను నా యేసయ్య 92)
నా యెడల నీకున్న ఆశలన్నియు (2) ||కృప||

2. ఎన్నో దినములు నిన్ను – నే విడచితిని
ఎన్నో దినములు నిన్ను – నే మరచితిని
విడువని ఎడబాయని – నా యేసయ్య
మరువక ప్రేమించిన – నా యేసయ్య
ఏమిచ్చి నీ ఋణము తీర్చెదనయ్య (2) ||కృప||

# 154

పల్లవి : క్రొత్తయేడు మొదలు బెట్టెను మన బ్రతుకునందు
క్రొత్త యేడు మొదలు బెట్టెను

క్రొత్త మనసు తోడ మీరు–క్రొత్తయేట ప్రభుని సేవ
దత్తర పడకుండ జేయు టుత్త మోత్తమంబు జూడ

1. పొందియున్న మేలులన్నియు–బొంకంబు మీఱ–డెంద
మందు స్మరణజేయుచు యిందు మీరు మొదలు బెట్టు
పందెమందు బారవలయు నందముగను రవిని బోలి
నలయకుండ మెలయకుండ ॥క్రొత్త॥

2. మేలుచేయ దడవొనర్పగా మీరెరుగునట్లు–కాలమంత
నిరుడు గడచెగా–ప్రాలుమాలి యుండకుండ జాలమేలు
సేయవలయు –జాల జనముల ఇమ్మానుయేలు
నామ ఘనత కొరకు ॥క్రొత్త॥

3. బలము లేని వారమయ్యును – బల మొందవచ్చు గలిమి
మీఱ కర్తవాక్కున–నలయకుండ నడుగుచుండ
నలుగకుండ మోదమొంది బలమొసంగు సర్వవిధుల
నెలమి మీరొనర్చుచుండ ॥క్రొత్త॥

4. ఇద్దరిత్రినుండు నప్పుడే యీశ్వరుని జనులు వృదిబొందు
జూడవలయును–బుద్దినీతి శుద్దులందు –వృద్ధినొంద శ్రద్ధ
జేయ–శుద్దులైనవారిలో బ్ర–సిద్దులగుచువెలుగవచ్చు ॥క్రొత్త॥

5. పాపపంక మంటినప్పుడు–ప్రభుక్రీస్తు యేసు
ప్రాపుజేరి మీరు వేడగా–నేపుమీఱ దనదు
కరుణ బాపమంత గడిగి వేసి
పాప రోగ చిహ్నలన్నీ– మాపివేసి శుద్దిజేయు ॥క్రొత్త॥

# 155

పల్లవి : గాలి సముద్రపు అలలకు నేను
కొట్టబడి నెట్టబడి ఉండినపుడు (2)
ఆదరించెను నీ వాక్యము – లేవనెత్తెను నీ హస్తము (2) ॥గాలి॥

1. శ్రమలలో నాకు తోడుంటివి–మొర్రపెట్టగా నా మొరవింటివి (2)
ఆదుకొంటివి నన్నాదుకొంటివి–నీ కృపలో నన్ను పిలిపితివి (2)

2. వ్యాధులలో నీకు మొఱ్ఱ పెట్టగా–బాధలలో నిన్ను ఆశ్రయించగా

చూపితివి నీ మహిమన్–కొనియాడెదను ప్రభుయేసుని (2)

# 156

పల్లవి : గీతం గీతం జయ జయ గీతం చేయితట్టి పాడెదము
యేసు రాజు లేచెను హల్లెలూయా జయమార్భటించెదము

1. చూడు సమాధిని మూసినరాయి దొరలుచు పరుగిడెను అందు
వేసిన ముద్ర కావలి నిల్చిన దైవ సుతునిముందు ॥ఆఆ॥

2. వలదు వలదు ఏడువ వలదు వెళ్ళుడి గలిలయకు
తాను చెప్పిన విధమున తిరిగి లేచెను పరుగిడి ప్రకటించుడి ॥ఆఆ॥

3. అన్న కయప వారల సభయును అదరుచు పరుగిడెను
ఇంక దూతగణముల ధ్వనిని వినుచు వణకుచు భయపడిరి ॥ఆఆ॥

4. గుమ్మముల్ తెరచి చక్కగా నడువుడి జయవీరుడు రాగా
మీ మేళతాళ వాయిద్యములతో బూరలెత్తి ధ్వనియించుడి ॥ఆఆ॥

# 157

పల్లవి : గొప్ప దేవుడవని శక్తి సంపన్నుడని
గళమెత్తి నిన్ను నేను గానమాడెదన్
రాజుల రాజువని రక్షణ దుర్గమని
నీ కీర్తిని నేను కొనియాడెదన్ (2)

అ.ప. : హల్లేలూయా నా యేసునాథా
హల్లేలూయా నా ప్రాణనాథా ॥గొప్ప॥

1. అద్భుత క్రియలు చేయువాడని
ఆశ్చర్యకార్యములు చేయగలడని
అద్వితీయుడవని – ఆది సంభూతుడని
ఆరాధించెద నిత్యము నిన్ను ॥హల్లెలూయా॥

2. సాగరాన్ని రెండుగా చీల్చినావని
సాతాను శక్తులను మ్రుంచినావని
సర్వోన్నతుడవని సర్వ సంపన్నుడని
సాక్ష్యగీతం నే పాడెదన్ ॥హల్లెలూయా॥

# 158

పల్లవి : చింత లేదిక యేసు పుట్టెను-వింతగను బేత్లెహేమందున
చెంతజేరను రండి సర్వ జనాంగమా-సంతస మొందుమా ॥చి॥

1. దూత తెల్పెను గొల్లలకు శుభ-వార్త నాదివసంబు వింతగా
ఖ్యాతిమీరగ వారు యేసునుగాంచిరి-స్తుతులొనరించిరి ॥చి॥
2. చుక్క గనుగొని జ్ఞానులెంతో-మక్కువతో నా ప్రభుని గనుగొన
చక్కగా బేత్లేహ పురమున జచ్చిరి-కానుక లిచ్చిరి ॥చి॥
3. కన్య గర్భమునందు బుట్టెను-కరుణగల రక్షకుడు క్రీస్తుడు
ధన్యులగుటకు రండి వేగమె దీనులై-సర్వమాన్యులై ॥చి॥
4. పాప మెల్లను పరిహరింపను-పరమ రక్షకుడవతరించెను
దాపుజేరినవారి కిడుగడు భాగ్యము-మోక్ష భాగ్యము ॥చి॥

# 159

పల్లవి : చిత్రా చిత్రాలవాడే మన యేసయ్యా
చాలా చిత్రాలవాడే మన యేసయ్యా (2)
లోకానికి వచ్చినాడు - పాపులను రక్షించినాడు
దయగల వాడమ్మో-ఈ జగమున లేనే లేడమ్మో ॥అమ్మోమో॥

1. రాయిరప్పకు మొక్కావద్దు-చెట్టూపుట్టా కొలువవద్దు (2)
పరిశుద్ధుడొచ్చినాడు - ఆ పరమున తెచ్చినాడు (2)
దయగల వాడమ్మో-ఈ జగమున లేనే లేడమ్మో
2. లోకానికి వచ్చినాడు పాపులన్ రక్షించినాడు (2)
పరిశుద్ధుడొచ్చినాడు-ఆపరమున తెచ్చినాడు (2) ॥అరెరె॥
3. అండకొండ నీయండా-నీయండా ఆయన కొండ (2)
దయగల వాడమ్మో-ఈ జగమున లేనేలేడమ్మో (2)

# 160

పల్లవి : జగములనేలే శ్రీయేసా మా రక్షణ ప్రాకారమా
మా అనుదిన జీవాహారమా

1. వేల్పులలోన నీవంటి దేవుడు - ఎవరున్నారు ప్రభు

పూజ్యులలోన పూజార్హుడవు - నీవే మా ప్రభువా
అడిగిన ఇచ్చే దాతవు నీవే దేవా
శరణము వేడిన అభయమునొసగే దేవా
అవధులు లేని నీ ప్రేమను - వర్ణింపచాలనయా (2) ॥జగ॥

2. జీవనమంతయు నీకర్పించి - పానార్పనముగా నే పోయబడుదును
శ్రేష్ఠ ఫలములను ఫలియించెదను - నీదు సన్నిధిలో
విరిగిన మనస్సే నీకతిప్రియమోదేవా-విరిగిన హృదయం నీఆలయమో దేవా
అన్ని వేళలలో మాతో ఉండి - మము నడిపించు ప్రభు (2) ॥జగ॥

# 161

పల్లవి : జయజయయేసు జయయేసు - జయజయక్రీస్తు జయక్రీస్తు
జయజయరాజా జయరాజా - జయజయస్తోత్రం జయస్తోత్రం

1. మరణము గెల్చిన జయయేసు - మరణము ఓడెను జయయేసు
పరమబలమొసగు జయయేసు - శరణము నీవే జయయేసు ॥జయ॥
2. సమాధిగెల్చిన జయయేసు - సమాధి ఓడెను జయయేసు
సమరము గెల్చిన జయయేసు - అమరమూర్తివి జయయేసు ॥జయ॥
3. బండను గెల్చిన జయయేసు - బండయు ఓడెను జయయేసు
బండలు దీయుము జయయేసు-అండకుచేర్చుము జయయేసు ॥జయ॥
4. ముద్రను గెల్చిన జయయేసు - ముద్రయు ఓడెను జయయేసు
ముద్రను దీయుము జయయేసు-ముద్రించుము నను జయయేసు ॥జయ॥
5. కావలిన్ గెల్చిన జయయేసు - కావలి ఓడెను జయయేసు
సేవలో బలము జయయేసు - జీవము నీవే జయయేసు ॥జయ॥
6. సాతానున్ గెల్చిన జయయేసు - సాతాను ఓడెను జయయేసు
పాతవి గతియించె జయయేసు - దాతవు నీవే జయయేసు ॥జయ॥

# 162

పల్లవి : జీవనదిని నా హృదయములో ప్రవహింపచేయుమయా

1. శరీర క్రియలన్నియు నాలో నశియింపచేయుమయా
2. బలహీన సమయములో నీ బలము ప్రసాదించుము
3. ఎండిన ఎముకలన్నియు తిరిగి జీవింపచేయుమయా
4. ఆత్మీయ వరములతో నన్ను అభిషేకం చేయుమయా
5. హల్లెలూయా–హల్లెలూయా–హల్లెలూయా–ఆమెన్
6. నీ వాక్య దీపమును - నాలో వెలుగింప చేయుమయా
7. నీ జీవ మార్గములో - మమ్ము పయనింపజేయుమయా
8. పరిశుద్ధ అగ్నితో - నన్ను మండింపజేయుమయా

# 163

పల్లవి : జ్యోతిర్మయుడా నా ప్రాణ ప్రియుడా–స్తుతి మహిమలు నీకే
నా ఆత్మలో అనుక్షణం నా అతిశయము నీవే
నా ఆనందము నీవే నా ఆరాధన నీవే (2)

1. నా పరలోకపు తండ్రి–వ్యవసాయకుడా(2)
నీ తోటలోని ద్రాక్షవల్లితో
నన్ను అంటుకట్టి స్థిర పరిచావా (2) ॥జ్యోతి॥
2. నా పరలోకపు తండ్రి–నా మంచి కుమ్మరి (2)
నీ కిష్టమైన పాత్రను చేయ నను
విసిరేయక సారెపై నుంచావా (2) ॥జ్యోతి॥
3. నా తండ్రి కుమారా–పరిశుద్ధాత్ముడా (2)
త్రియేక దేవా–ఆధిసంభూతుడా
నిను నేనేమని ఆరాధించెద (2) ॥జ్యోతి॥

# 164

పల్లవి : తనాన, తనాన, తనాన, తనాన, తనాన, తనాన
పరలోకమే నా మాట పరిశుద్ధమే నా శ్వాస
భువినుండేది కొద్ది కాలమే యేసునికై సువిశేషముకై (2) ॥తనానా॥

1. యేసయ్య వస్తాడు మేఘాల పైన తనతో చేర్చుకొనున్ (2)
తోడుగా ఉంచుకొనున్ తన తోడుగా ఉంచుకొనున్ (2) ॥తనానా॥

2. కన్నీరంతా తుడవబడున్ కష్టాలు మాయమవున్ (2)
అంతా నూతనమగున్ బ్రతుకంతా నూతన మగున్ (2) ॥తనానా॥
3. సంగీత కారుడు దావీదున్ గాంచి పాడమని నే కోరెదన్ (2)
నాట్య మాడెదను నేను నాట్య మాడెదను (2) ॥తనానా॥
4. నా సొంత దేశము పరలోకమేప్పుడు నే చూస్తానో
ప్రతి దినం వేచియుందున్ నే ప్రతిదినం వేచియుందున్

# 165

పల్లవి : తనువు నాదిదిగో గై - కొనుమీ యో ప్రభువా నీ - పనికి బ్రతి
ష్ఠించుమీ = దినములు క్షణములు
దీసికొని యవి నీదు - వినుతిన్ బ్రవ
హింపజే - యను శక్తి నీయుమీ ॥తనువు॥

1. ఘనమైన నీ ప్రేమ - కారణంబున నీకై - పనిచేయుజేతు లివిగో
యనయంబు నీ విషయ-మై సొగసుగాు జురుకు
దనముతోఁ బరుగెత్త వినయ పాదము లివిగో ॥తనువు॥
2. స్వర మిదిగో కొనుమీ-వరరాజ నిను గూర్చి నిరతమ్ము పాడనిమ్ము
మరియు పెదవు లివిగో మహనీయమైన నీ - పరిశుద్ధ వార్తతోఁ-
బరి పూర్ణముగ నింపు ॥తనువు॥
3. వెండి పసిడి యివిగో వీసమైనను నాకై - యుండవలెనని కోరను
నిండైన నీ యిష్ట - నియమంబు చొప్పున
మెండుగ వాడు బరి-మితియౌ జ్ఞానం బిదిగో ॥తనువు॥
4. నా యిష్ట మిదిగో యిది - నీ యిష్టముగుజేయ-నా యిష్ట మికు
గాదది-నా యిచ్చు యున్నట్టి-నా హృదయ మిదిగో నీ-కే యియ్యది
రాజ-కీయ సింహాసనమౌ ॥తనువు॥
5. ఉన్న నా ప్రేమ నీ - సన్నిధానమున నే నెన్నుడు ధారవోయన్ =
నన్ను నీ వానిగ - నాథా గైకొనుమపుడు - చెన్నుగ నీ వశమై -
స్థిరముగ నుండెద ॥తనువు॥

# 166

పల్లవి : దినమెల్ల నే పాడినా కీర్తించినా – నీ రుణము నే తీర్చగలనా
కొనియాడి పాడి నీ సాక్షిగా నే – యిలలో జీవించనా

1. గాయపడిన సమయాన మంచి సమరయునిలా
నా గాయాలు కడిగిన దేవా
ఆకలైన వేళలో ఆహారమిచ్చి నన్ను పోషించినావు దేవా
నిన్ను విడువను ఎడబాయనని న నా యేసయ్యా ॥దిన॥

2. నా బలహీనతయందు నా సిలువను మోస్తూ
నిన్ను పోలి నేను నడిచెదన్
వెనుకున్నవి మరచి ముందున్న వాటికై
సహనముతో పరుగెత్తెదన్
ఉన్నత పిలుపునకు కలుగు బహుమానము నేను పొందాలని ॥దిన॥

# 167

పల్లవి : దేవ సంస్తుతి చేయవే మనసా – శ్రీమంతుడగు యె–హోవ
సంస్తుతి చేయవే మనసా – దేవ సంస్తుతి చేయుమా–నా జీవమా
యెహోవా దేవుని – పావన నామము స్తుతింపుమా –
నా యంతరంగము–లో వసించు నో సమస్తమా ॥దేవా॥

1. జీవమా యెహోవా నీకు – జేసిన మేళ్ళన్ మరువకు –
నీవు జేసిన పాతకంబులను – మన్నించి జబ్బు – లేవియున్
లేకుండా జేయును ఆ కారణముచే ॥దేవా॥

2. చావు గోతినుండి నిన్ను – లేవనెత్తి దయను కృపను –
జీవ కిరీటముగ వేయును – నీ శిరసుమీద – జీవ కిరీటముగ
వేయును – ఆ కారణముచే ॥దేవా॥

3. యౌవనంబు పక్షిరాజు – యౌవనంబువలెనె క్రొత్త –
యౌవనంబై వెలయున్నట్లుగ – మేలిచ్చి నీదు – భావమును
సంతుష్టిపరచునుగా ఆ కారణముచే ॥దేవా॥

4. ప్రభువు నీతి పనులు చేయున్ – బాధితులకు న్యాయమీచ్చున్
విభుడు మార్గము తెలిపె మోషేకు – దాన కార్యములను

విప్పె నిశ్రా - యేలు జనమునకు - ఆ కారణముచే ॥దేవా॥

5. అత్యధిక ప్రేమ స్వరూపి - యైన దీర్ఘ శాంతపరుడు - నిత్యము
వ్యాజ్యంబు చేయు - ఆ కృపోన్నతుడు - నీపయినెపుడు
కోపముంచడు - ఆ కారణముచే ॥దేవా॥

6. పామరులమని - ప్రత్యుపకార - ప్రతిఫలంబుల్ పంపలేదు
భూమికన్న నాకసంబున్న - యెత్తుండు దైవ-ప్రేమ భక్తజనుల
యందున - ఆ కారణముచే ॥దేవా॥

7. పడమటికి తూర్పెంత యెడమో - పాపములకున్ మనకు
నంత యెడమ కలుగజేసి యున్నాడు - మన పాపములను
నెడముగానె చేసియున్నాడు - ఆ కారణముచే ॥దేవా॥

8. కొడుకులపై తండ్రి జాలి - పడువిధముగా భక్తిపరుల
యెడల - జాలిపడును దేవుండు - తన భక్తిపరుల
యెడల జాలిపడును దేవుండు ఆ కారణముచే ॥దేవా॥

9. మనము నిర్మితమైనరీతి - తనకు దెలిసియున్న సంగతి
మనము మంటివారమంచును - జ్ఞాపకము చేసి - కొనుచు
స్మరణ చేయుచుండును - ఆ కారణముచే ॥దేవా॥

10. పూసగాలి వీవనెగిరి - పోయి బసకు దెలియని వన - వాస
పుష్పమువలెనె నరుడుండు - నరనాయువుతృణ ప్రాయము
శ్రీదేవ కృపమెండు - ఆ కారణముచే ॥దేవా॥

11. పరమదేవ నిబంధనాజ్ఞల్ - భక్తితో గైకొను జనులకు
నిరతమును కృప నిలిచి యుండును యె-హోవా నీతితరముల
పిల్లలకు నుండును - ఆ కారణముచే ॥దేవా॥

# 168

పల్లవి : దేవా నిన్నే నే కొనియాడెదన్
దేవా నీకే దేవా నీకే దేవా నీకే నీ స్తుతి పాడెదన్ (2)

1. నన్ను పుట్టించావు బ్రతికించావు పోషిస్తున్నావు
కన్న తల్లి కన్న మిన్నగా లాలిస్తున్నావు
చిన్న ప్రాయం నుండి నన్ను రక్షిస్తున్నావు

మహోన్నతుడా నీకే స్తోత్రము (2)
మహాఘనుడా మహాఘనుడా మహాఘనుడా నీకే వందనం(2) ॥మహో॥

2. ఆపత్కాలమందు నీవు నాకు ఉత్తరమిచ్చావు
అన్ని కాలా లందు చేయ పట్టి నడిపిస్తున్నావు (2)
అంతులేని ప్రేమా నాపై కురిపిస్తున్నావు (2) ॥మహో॥
3. కృంగియున్న వేళలందు నన్ను బలపరచావు
భంగ పడిన వేళలందు నన్ను ఆదరించావు
దుఃఖ బాధలను నాకు నీవు దూరం చేశావు (2) ॥మహో॥

# 169

పల్లవి : దేవా మా కుటుంబము - నీ సేవకే అంకితము
ఈ శాపలోకాన నీ సాక్షులుగా నిలువ నీ ఆత్మతో నింపుమా

1. కాపరి మా యేసు ప్రభువే - కొదువేమి లేదు మాకు
మాకేమి భయము - మాకేమి దిగులు నీకే వందనములయ్యా
లోబడి జీవింతుము - లోపంబులు సవరించుము
లోకాశలు వీడి లోకంబులోన - నీ మందగా వుందుము ॥దేవా॥
2. సమృద్ధి జీవంబును - సమృద్ధిగ మాకిమ్ము
నెమ్మదిగల ఇళ్లు నిమ్మళమగు మనస్సు - ఈ మహిలో మాకిమ్మయ్య
ఇమ్ముగ దయచేయుము - నిన్నే నమ్మిన అనుభవము
ఎన్నో కుటుంబాల ధన్యులుగా చేయంగా మమ్ములను బలపరచుము
3. ఏకీడు రాకుండగా కాపాడుము మా పిల్లలను
లోకాదుల వ్యసనముల తాకుడు లేకుండా
దాచుము నీ చేతులలో - ఒలీవ మొక్కలవలెను ద్రాక్షతీగలను పోలి
ఫల సంపదలతోను కలకాలం జీవించ -కురిపించుము నీ దీవెనలన్

# 170

పల్లవి : దేవుని స్తుతియించుడి
ఎల్లప్పుడు దేవుని స్తుతియించుడి-ఆ (2)

1. ఆయన పరిశుద్ధ ఆలయమందు-ఆయన సన్నిధిలో

ఆ... ఆయన సన్నిధిలో-ఎల్లప్పుడు ॥దేవుని॥

2. ఆయన బలమును ప్రసిద్ధి చేయు-ఆకాశ విశాలమందు
ఆ...ఆకాశవిశాలమందు ఎల్లప్పుడు ॥దేవుని॥

3. ఆయన పరాక్రమ కార్యమునుబట్టి-ఆయన ప్రభావమును
ఆ... ఆయన ప్రభావమును ఎల్లప్పుడు ॥దేవుని॥

4. బూరధ్వనితో ఆయనన్ స్తుతించుడి-స్వరమండలములతో
ఆ... స్వరమండలములతో-ఎల్లప్పుడు ॥దేవుని॥

5. సన్నతంతుల సితారతోను-చక్కని స్వరములతో
ఆ... చక్కని స్వరములతో-ఎల్లప్పుడు ॥దేవుని॥

6. తంబురతోను నాట్యముతోను-తంతి వాయిద్యములతో
ఆ... తంతి వాయిద్యములతో-ఎల్లప్పుడు ॥దేవుని॥

7. పిల్లన గ్రోవులు-చల్లగనూది-ఎల్లప్రజలు చేరి
ఆ... ఎల్లప్రజలు చేరి-ఎల్లప్పుడు ॥దేవుని॥

8. మ్రోగుతాళములతో ఆయనన్ స్తుతించుడి-గంభీర తాళముతో
ఆ... గంభీర తాళముతో-ఎల్లప్పుడు ॥దేవుని॥

9. సకల ప్రాణులు యెహోవాను స్తుతించుడి-హల్లెలూయా ఆమెన్
ఆ... హల్లెలూయా ఆమెన్-ఎల్లప్పుడు ॥దేవుని॥

# 171

పల్లవి : దేవునికి స్తోత్రము గానము చేయుటయే మంచిది
మనమందరము స్తుతి గానము చేయుటయే మంచిది

1. యెరూషలేము యెహోవాయే - కట్టుచున్నవాడని
ఇశ్రాయేలీయులను - పోగుచేయువాడని ॥దేవుని॥

2. గుండె చెదరిన వారిని-బాగుచేయువాడని
వారి గాయములన్నియు -కట్టుచున్నవాడని ॥దేవుని॥

3. నక్షత్రముల సంఖ్యను - ఆయనే నియమించెను
వాటికన్నియు పేరులు - పెట్టుచున్నవాడని ॥దేవుని॥

4. ప్రభువు గొప్ప వాడును - అధిక శక్తి సంపన్నుడు
జ్ఞానమునకు ఆయనే - మితియు లేని వాడని ॥దేవుని॥

5. దీనులకు అండాయనే - భక్తిహీనుల గూల్చును
సితారతో దేవుని - స్తుతులతో కీర్తించుడి ॥దేవుని॥
6. ఆయన ఆకాశము - మేఘములతో కప్పును
భూమి కొరకు వర్షము - సిద్దపరచువాడని ॥దేవుని॥
7. పర్వతములలో గడ్డిని - పశువులకు మొలిపించును
అరచు పిల్ల కాకులకును ఆహారము తానీయును ॥దేవుని॥
8. గుఱ్ఱముల నరులందలి బలమునానందించడు
కృపకు వేడువారిలో - సంతసించువాడని ॥దేవుని॥
9. యెరూషలేము యెహోవాను-సీయోను నీ దేవుని
కీర్తించుము కొనియాడుము - ఆనందించువాడని ॥దేవుని॥
10. పిల్లల నాశీర్వదించియు బలపరచె నీ గుమ్మముల్
మంచి గోధుమ పంటతో నిన్ను తృప్తిగ నుంచును ॥దేవుని॥
11. భూమికి తన యాజ్ఞను - యిచ్చువాడు ఆయనే
వేగముగను దేవుని - వాక్యము పరుగెత్తును ॥దేవుని॥
12. వాక్యమును యాకోబుకు - తెలియజేసిన వాడని
ఏ జనముకీలాగున-చేసియుండలేదని ॥దేవుని॥

# 172

పల్లవి : నజరేయుడా - నా యేసయ్యా - ఎన్ని యుగాలకైనా
ఆరాధ్యదైవము నీవేనని - గళమెత్తి నీ కీర్తినే చాటెద
1. ఆకాశగగనాలను - నీ జానతో కొలిచితివి
శూన్యములో ఈ భూమిని - వ్రేలాడదీసిన నా యేసయ్యా
నీకే వందనం - నీకే వందనం ॥నజరేయుడా॥
2. అగాధ సముద్రాలకు - నీవే ఎల్లలువేసితివి
జలములలోబడి నే వెళ్లినా - నన్నేమిచేయవు నా యేసయ్యా
నీకే వందనం - నీకే వందనం ॥నజరేయుడా॥
3. సీయోను శిఖరాగ్రము - నీ సింహాసనమాయెనా
సీయోనులో నిన్ను చూడాలని - ఆశతోవున్నాను నా యేసయ్యా
నీకే వందనం - నీకే వందనం ॥నజరేయుడా॥

# 173

పల్లవి : నా కన్నుల కన్నీరు తుడిచిన యేసయ్యకే
ఆరాధనా ......... ఆరాధనా ......... (2)

అ.ప : ఆరాధనా ......... ఆరాధనా ......... ఆరాధనా.........ఆరాధనా(2)

1. నా హృదయములోనికి వచ్చిన యేసయ్యకే
ఆరాధనా ......... ఆరాధనా (2) ॥ఆరాధనా॥
2. తన రెక్కల నీడలో దాచిన యేసయ్యకే
ఆరాధనా ......... ఆరాధనా (2) ॥ఆరాధనా॥
3. తన కృపతో నను బలపరచిన యేసయ్యకే
ఆరాధనా ......... ఆరాధనా (2) ॥ఆరాధనా॥
4. తన రక్తములో నను కడిగిన యేసయ్యకే
ఆరాధనా ......... ఆరాధనా (2) ॥ఆరాధనా॥

# 174

పల్లవి : నాకెన్నో మేలులు చేసితివే–నీకేమి అర్పింతును దేవా నీకేమి చెల్లింతును
హల్లెలూయా–యేసునాధా–కృతజ్ఞతా స్తుతులివే (2) ॥నాకెన్నో॥

1. కృపచేత నన్ను – రక్షించినావే
కృపవెంబడి కృపతో–నను బలపరచితివే
నన్నెంతగానో ప్రేమించినావే
నా పాపమును కడిగి పరిశుద్ధ పరచితివే ॥నాకెన్నో॥
2. నా కిక ఆశలు లేవను కొనగా
నా ఆశ నీవైతివే–ఆశలు తీర్చితివే (2)
నలుదిశలు నన్ను భయమావరింప
నాపక్షమందుంటివే–నాకభయ మిచ్చితివే (2)
3. నీ కాడిమోపి నా తోడునీవే
నీ చేతి నీడలో నను దాచియున్నావు
ఏకీడు నాకు రాకుండ చేసి
నీ జాడలో నన్ను–నడిపించుచున్నావే ॥నాకెన్నో॥

4. నీ రాజ్యమందు నను చేర్చుకొందువు
రానున్న రారాజువు–నారాజువు నీవు
నీ వధువు సంఘమున–నను చేర్చుకొన్నావు
నను కొన్నవాడవు నా వరుడవు నీవు (2) ॥నాకెన్నో॥

# 175

పల్లవి : నాదు యేసుని ప్రేమ – మధురాతి మధురము కాదా
నన్ను మార్చిన ప్రేమా – మరపురానిది కాదా (2)
హల్లెలూయా.... హల్లెలూయా .... (2)

1. పాపపు బ్రతుకులో నేను – పరవశించిన సమయములో
దేవా నిన్ను దూషించుచూ – దూరమైన వేళలో (2)
ప్రియుడా నను నీ ప్రేమతో నన్ను చెంత చేర్చుకున్నావా
హల్లెలూయా.... హల్లెలూయా .... (2)

2. నజరేయుడా నిన్ను చూడాలని – ఆశకలిగెను నా మదిలో
సుందరుడా ఒకసారి నా ఆశ తీర్చవమనసారా (2)
ప్రియుడా నను నీ ఆత్మతో నను నడిపించు మయా ఇల నిత్యము
హల్లెలూయా... హల్లెలూయా... (2) ॥నాదు॥

# 176

పల్లవి : నా ముందర నడుచును ప్రభువు – నా తొందరులన్నియు బాపున (2)
నా చింతను నే విడిచెదన్ – ప్రభు వెంట నేను నడచెదన్ (2) ॥నా॥

1. అబ్రహాముకు ముందుగా నడచి
హానోకుతో నిత్యము నడచి (2)
కొనిపోయెగా పరలోకము
నన్ను కొనిపోవుటకు తిరుగునుగా ॥నా॥

2. దావీదుకు తోడై జయమిచ్చెను
సొలొమోనుకు జ్ఞానం అతడిచ్చెను (2)
హెబ్రి బాలురకు వడిగా నడచి
నా చేయిపట్టి నడుపునుగా (2) ॥నా॥

3. కుడి ఎడమలకు నే తొలగకను
వడి వడిగా నే గుడి చేరెదను
కడవరకు నాదు నమ్మికను
క్రీస్తేసు నందే వుంచెదను (2) ॥నా॥

# 177

పల్లవి : నాపేరే తెలియని ప్రజలు ఎందరో ఉన్నారు నా
ప్రేమను వారికి ప్రకటింప-కొందరే ఉన్నారు
1. నేను నమ్మిన వారిలో కొందరు మోసము చేసారు
వెళతానని చెప్పి వెనుకకు తిరిగారు
అ.ప. : ఎవరైనా మీలో ఒకరైనా-వెళతారా నా ప్రేమను చెబుతారా ॥ఎవరైనా॥
2. రక్షణ పొందని ప్రజలు-లక్షలు కొలదిగా యున్నారు
మారుమూలల- గ్రామములో ఊరిలోపలి వీధులలో ॥ఎవరైనా॥
3. వెళ్ళగలిగితే మీరు తప్పక వెళ్ళండి
వెళ్లలేకపోతే వెళ్ళేవారిని పంపండి ॥ఎవరైనా॥

# 178

పల్లవి : నా స్తుతి పాత్రుడా-నా యేసయ్యా
నా ఆరాధనకు నీవే యోగ్యుడవయ్యా ॥నా స్తుతి॥
1. నీ వాక్యమే నా పరవశము
నీ వాక్యమే నా ఆత్మకు ఆహారము
నీ వాక్యమే నా పాదములకు దీపము (2) ॥నా స్తుతి॥
2. నీ కృపయే నా ఆశ్రయము
నీ కృపయేనా ఆత్మకు అభిషేకము
నీ కృపయే నా జీవన ఆధారము (2) ॥నా స్తుతి॥
3. నీ సౌందర్యము యెరుషలేము
నీ పరిపూర్ణత సీయోను శిఖరము
నీ పరిపూర్ణత నా జీవిత గమ్యము (2) ॥నా స్తుతి॥

# 179

పల్లవి : నీ వాక్యమే నన్ను బ్రతికించెను
బాధలలో నెమ్మది నిచ్చెను
కృపా శక్తి దయాశక్తి సంపూర్ణుడా
వాక్యమై యున్న యేసు వందనమయ్యా

1. జిగట గల ఊబి నుండి లేవనెత్తెను
సమతలమగు భూమిపై నన్ను నిలిపెను
నా పాదములకు దీపమాయెను
సత్యమైన మార్గమందు నడుపు చుండెను ॥నీ వాక్యమే॥

2. శత్రువులను ఎదుర్కొనే సర్వాంగ కవచమై
యుద్ధమునకు సిద్ధమనసు ఇచ్చుచున్నది
అపవాది వేయుచున్న అగ్ని బాణములను
ఖడ్గము వలె ఎదుర్కొని ఆర్పివేయుచున్నది ॥నీ వాక్యమే

3. పాలవంటిది జుంటితేనె వంటిది
నా జిహ్వకు మహా మధురమైనది
మేలిమి బంగారు కన్న మిన్నయైనది
రత్న రాసుల కన్న కోరదగినది ॥నీ వాక్యమే॥

# 180

పల్లవి : నీ సన్నిధే పెన్నిధి దేవా
పరుగున వచ్చా నిను చూడాలని
స్వరం వినాలని, నీ స్వరం వినాలని
రాజా.... యేసు రాజా.....

1. ఒక కోటి ఐశ్వర్యంనను వెదకి వచ్చినను
నీకది సమమౌనా (2)
సంపద సిరి సంపద (2)
యేసయ్య నిన్ను గూర్చిన తలంపులే నాకు (2)

2. నా పాపం తొలగింప మోసావు సిలువను
మహోన్నతం నీ ప్రేమ (2)

చల్లని గాలి కల్వరి చల్లని గాలి (2)
ఆవరించుమా ఆదుకొనుమా పాలించుమా (2)

3. ఎన్నెన్నో మనోహర దృశ్యాన్ని చూచినను అంతా మాయ అయ్యా (2)
జలమా జీవ జలమా (2)
నీ నదిలో అనుదినము నను వుంచుమా (2)

# 181

పల్లవి : నీ ధనము నీ ఘనము ప్రభు యేసుదే
నీ దశమ భాగము నీయ – వెనుదీతువా ॥నీ॥

1. ధరలోన ధనధాన్యముల నీయగా కరుణించి
కాపాడి రక్షింపగా పరలోక నాథుండు నీకీయగా
మరి యేసు కొరకీయ వెనుదీతువా ॥నీ॥
2. పాడిపంటలు ప్రభువు నీకీయగా
కూడు గుడ్డలు నీకు దయచేయగా వేడంగ ప్రభుయేసు
నామంబును – గడువేల ప్రభుకీయ నో క్రైస్తవా ॥నీ॥
3. వెలుగు నీడలు గాలి వర్షంబులు కలిగించె
ప్రభునీకు ఉచితంబుగా వెలిగించె ధరపైని
ప్రభునామము కలిమి కొలది ప్రభున కర్పింపవా ॥నీ॥
4. కలిగించె సకలంబు సమృద్ధిగా తొలిగించె
పలుబాధ భరితంబులు బలియాయె నీ పాపముల
కేసుడే – వెలుగంగ ప్రభుకీయ చింతింతువా ॥నీ॥

# 182

పల్లవి : నీ రక్తమే నీ రక్తమే – నన్ శుద్ధీకరించున్ నీ రక్తమే నా బలము

1. నీ రక్తధారలే యిల – పాపికాశ్రయంబిచ్చును
పరిశుద్ధ తండ్రి పాపిని – కడిగి పవిత్రపరచుము ॥నీ రక్తమే॥
2. నశించు వారికి నీ సిలువ – వెర్రితనముగా నున్నది
రక్షింపబడుచున్న పాపికి – దేవుని శక్తియై యున్నది ॥నీ రక్తమే॥
3. నీ సిల్వలో కార్చినట్టి – విలువైన రక్తముచే

పాపవిముక్తి జేసితివి - పరిశుద్ధ దేవతనయుండ ॥నీ రక్తమే॥
4. పందివలె పొర్లిన నన్ను - కుక్కవలె తిరిగిన నన్ను
ప్రేమతో జేర్చుకొంటివి - ప్రేమార్హుడా నీకే స్తోత్రము ॥నీ రక్తమే॥
5. నన్ వెంబడించు సాతానున్ - నన్ బెదరించు సాతానున్
దునుమాడేది నీ రక్తమే - దహించేది నీ రక్తమే ॥నీ రక్తమే॥
6. స్తుతి మహిమ ఘనతయు - యుగయుగంబులకును
స్తుతిపాత్ర నీకే చెల్లును - స్తోత్రార్హుడ నీకే తగును ॥నీ రక్తమే॥

# 183

పల్లవి : నీవు చేసిన ఉపకారములకు -నేనేమి చెల్లింతును
ఏడాది దూడలనా -వేలాది పొట్టేళ్ళనా (2)
1. వేలాది నదులంత విస్తార తైలము నీకిచ్చినా తీరునా
గర్భఫలమైన - నాజ్యేష్ఠ పుత్రుని నీకిచ్చినా చాలునా ॥ఏడాది॥
2. విరిగి నలిగిన బలియాగమునకై - నా హృదయ మర్పింతును (2)
రక్షణ పాత్రను చేబూని నిత్యము - నిను వెంబడించెదను ॥ఏడాది॥
3. మరణ పాత్రుడనై యున్నా -నాకై మరణించితివి సిల్వలో (2)
కరుణ చూపి - నీ జీవ మార్గాన నడిపించుమో యేసయ్యా ॥ఏడాది॥
4. ఈ గొప్ప రక్షణ నాకిచ్చినందుకు నేనేమి చెల్లింతును
కపట నయనాలు చాలించి హృదయాన్ని నీకిచ్చినా చాలునా ॥నీవు॥

# 184

పల్లవి : నేను వెళ్ళేమార్గము-నాయేసుకే తెలియును
శోధింపబడిన మీదట-నేను-సువర్ణమై మారెదను
హల్లెలూయా-హల్లెలూయా-హల్లెలూయామెన్
1. కడలేని కడలి తీరము ఎడమాయె కడకు నా బ్రతుకునా
గురిలేని తరుణాన వెరవగా-నాదరినే నిలిచావ నాప్రభూ ॥హల్లె॥
2. జలములలో బడినేవెళ్ళినా-అవినామీద పారవు
అగ్నిలో నేను నడిచినా-జ్వాలలు నను కాల్చజాలవు ॥హల్లె॥
3. విశ్వాస నావ సాగుచూ పయనించే సమయాన నా ప్రభూ

సాతాను సుడిగాలి రేపగా నాయెదుటే నిలిచావ నా ప్రభూ ॥హల్లె॥

## 185

పల్లవి : నే సాగెద యేసునితో–నా జీవిత కాలమంత
యేసుతో నడిచెద యేసుతో గడిపెద
పరమున చేరగా నే వెళ్ళెద
హనోకు వలె సాగెద ఆ... ఆ... ॥నే॥

1. లోకపు శ్రమలు నన్నెదిరించిన
కఠినులు రాళ్ళతో హింసించిన
స్తెఫను వలె సాగెద ఆ... ఆ... ॥నే॥

2. వెనుక శత్రువులు వెంటాడినను
ముందు సముద్రము ఎదురొచ్చిన
మోషేవలె సాగెదా ఆ... ఆ... ॥నే॥

3. తల్లి మరచిన తండ్రి విడచిన
బంధువులే నన్ను వెలివేసినా
బలముతో సాగెదా ఆ... ఆ... ॥నే॥

4. బ్రతుకుట క్రీస్తు చావైతే మేలే
క్రీస్తుకు హతసాక్షిగా మారెదా
పౌలు వలె సాగెదా ఆ... ఆ... ॥నే॥

5. మరణ శాసనం హెచ్చించినను
సింహపు బోనులో నను వేసినా – దానియేలు వలె సాగెదా ॥నే॥

## 186

పల్లవి : నేనేమైనా ప్రభువా నిన్ను స్తుతిస్తాను
నాకేమున్నా ప్రభువా–నీకర్పిస్తాను
నేనేమైయున్నానో–నీ దయవలనేనయ్యా (2)
నాకున్న వన్నియు–నీ విచ్చినవేనయ్యా ॥నేనే॥

1. లేక లేక వృద్ధాప్యమందు–ఏకైక కుమారుని ఇచ్చింది నీవే
ఇచ్చిన నీవే బలికోరగా–తెచ్చి నీకు నర్పించినా...అబ్రహాములా...

2. సర్వము పోయినా శరీరం క్రుళ్లినా–నా అనువారే నను వెలివేసినా
ఆప్తులంతా శత్రువులైనా–అంతం వరకూ సహించినా ఆ యోబులా... ॥నేనే॥

3. నామట్టుకైతే బ్రతుకుట క్రీస్తే–చావైతే అది నాకెంతో మేలు
ఇదిగో నేను ఉన్నానయ్యా–దయతో నన్ను గైకొనుమయ్యా...నా యేసయ్య

# 187

పల్లవి : పరదేశులమో ప్రియులారా మన
పురమిదిగాదెపుడు నిజముగ (2) ॥పర॥

1. చిత్ర వస్తువులు – చెల్లెడి యొక
వి – చిత్రమైన సంత లోకము ॥పర॥

2. సంత గొల్లు క్షమ – సడలిన చందం
బంతయు సద్దణగున్ – నిజముగ ॥పర॥

3. స్థిరమని నమ్మకు – ధర యెవ్వరికిని
బరలోకమె స్థిరము నిజముగ ॥పర॥

4. మేడలు మిద్దెలు – మేలగు సరుకులు
పాడై కనబడవే నిజముగ ॥పర॥

5. ధన ధాన్యంబులు – దరగక మానవు
పని పాటలు పోయె – నిజముగ ॥పర॥

6. ఎన్ని నాళ్ళు మన మిలలో బ్రతికిన
మన్నై పోవునుగా దేహము ॥పర॥

7. వచ్చితి మిచ్చటికి – వట్టి హస్తముల
దెచ్చిన దేదియు లేదు గదా ॥పర॥

8. ఎట్లు వచ్చితిమి – యీ లోకమునకు
అట్లు వెళ్ళ వలయున్ – మింటికి ॥పర॥

9. యేసునందు విశ్వాసం బుంచిన
వాసిగ నిను జేర్చున్ బరమున ॥పర॥

10. యేసే మార్గము యేసే సత్యము
యేసే జీవముగా నిజముగ ॥పర॥

# 188

పల్లవి : పరిశుద్ధ పరిశుద్ధ-పరిశుద్ధ ప్రభువా
వరదూతలైన నిన్ వర్ణింపగలరా

1. పరిశుద్ధజనకుడ-పరమాత్మరూపుడ
నిరుపమబలబుద్ధి-నీతి ప్రభావా ॥పరి॥
2. పరిశుద్ధ తనయుడ-నరరూపధారుడ
నరులను రక్షించు కరుణా సముద్రా ॥పరి॥
3. పరిశుద్ధమగు నాత్మ-వరములిడు నాత్మ
పరమానంద ప్రేమ-భక్తులకిడుమా ॥పరి॥
4. జనక కుమారాత్మ-లనునేక దేవా
ఘన మహిమ చెల్లును-దనర నిత్యముగా ॥పరి॥

# 189

పల్లవి : పరమ జీవము నాకు నివ్వ-తిరిగి లేచెను నాతో నుండ
నిరంతరము నన్ను నడిపించును-మరలా వచ్చి యేసు కొనిపోవును
యేసుచాలును-హల్లెలూయ-యేసుచాలును-హల్లెలూయ
ఏ సమయమైన-యే స్థితికైన-నా జీవితములో యేసు చాలును

2. సాతాను శోధన లధికమైన-సొమ్మసిల్లక సాగి వెళ్ళెదను
లోకము శరీరము లాగినను-లోబడక నేను వెళ్ళెదను ॥యేసు॥
3. పచ్చిక బయళ్ళలో పరుండజేయున్-శాంతి జలము చెంత నడిపించును
అనిశము ప్రాణము-తృప్తిపరచున్ మరణలోయలో నన్ను కాపాడును॥యేసు॥
4. నరులెల్లరు నన్ను విడచినను-శరీరము కుళ్ళికృశించినను
హరించినను నా ఐశ్వర్యము-విరోధివలె నన్ను విడచినను ॥యే॥

# 190

పల్లవి : ప్రభు యేసును పూజించెదం-అనుదినము ఘనపరిచెదం
కీర్తనలు పాడి చప్పట్లుకొట్టి-సంతోషముగా నుండెదం
సంతోషముగా నుండెదం
హల్లెలూయా-హల్లెలూయా-హల్లెలూయా-హల్లెలూయా-హల్లెలూయా

1. జీవమైన యేసు–మనకున్నాడు
జీవజలరుచులు మనకు చూపాడు (2)
మన పాపం తీసాడు–మనశ్శాంతి యిచ్చాడు ॥హల్లె॥
2. మేలులన్ని చేయువాడు–మన ప్రభువు
బాధలన్ని తీయువాడు–మన ప్రభువు (2)
ఈలాంటి ఈ ప్రభువు–మరిలేడు ఇలలోన ॥హల్లె॥
3. ఆరిపోయిన దివిటీలు వెలగాలి
అందరూ ఆత్మతో నిండాలి (2)
ఏజామో ఏగడియో–రారాజు రానుండే ॥హల్లె॥

# 191

పల్లవి : పల్లె పల్లెల్లో – పట్టణాల మూలల్లో
వాడవాడల్లో – సొగసైన మేడల్లో
యేసు వార్తను  చాటను పదరో తమ్ముడా
నాకేమని అనబోకురో (2)
1. ఈ సువార్త అసలు వినని జనులెందరో
యేసులేక నశియించు ప్రజలెందరో
ప్రకటించే బాధ్యత నీ మీద వున్నది
దారి చూపే భారం నీకీయబడినది (2)
యేసయ్య నిజదేవుడని ఎలుగెత్తి చాటరో (2) ॥పల్లె॥
2. నువ్వు మాత్రం తెలుసుకొని ఊరకుంటావా
సొంత పనులు చూసుకుంటూ సంతసిస్తావా (2)
కోతెంతో వున్నా పనివారు లేరని
అడుగుచున్నాడేసు తన పని చేయమని (2)
యేసయ్యను నమ్మికోమని ఎలుగెత్తి చాటరో (2) ॥పల్లె॥
3. రాకడకు గురుతులు కనిపించుచుండగా
అంతం అతి దగ్గరగా వచ్చుచుండగా (2)
సమయం అసమయమనక సందేహపడక
దొరికిన అవకాశమేది జారవిడువక (2)

యేసయ్య తిరిగొస్తాడని ఎలుగెత్తి చాటరో (2) ॥పల్లె॥

# 192

పల్లవి : భాసిల్లెను సిలువలో పాపక్షమా యేసు ప్రభో నీదివ్యక్షమా (2)

1. కలువరిలో నా పాపము పొంచి-సిలువకు నిన్ను
యాహూతి చేసె కలుషహరా కరుణించితివి (2) ॥భా॥
2. దోషము చేసినదీ నేనే కదా-మోసముతో బ్రతికిన నేనెకదా
మోసితివా నా శాపభారం (2) ॥భా॥
3. పాపము చేసి గడించితి మరణం-శాపమేగానే నార్జించినది
కాపరివైనను బ్రోచితివి (2) ॥భా॥
4. ఎందులకో నాపై ఈ ప్రేమ-అందదయాస్వామి నా మదికి
అందులకే భయమొందితిని (2) ॥భా॥
5. నీ మరణపు వేదన వృధాకాదు-నామది నీ వేదనలో మునిగె
క్షేమము కలిగెను హృదయములో (2) ॥భా॥
6. నమ్మిన వారిని కాదనవనియు-నెమ్మది నొసగెడు
నా ప్రభుడవని నమ్మితినీ పాదంబులను (2) ॥భా॥

# 193

పల్లవి : ముసలమ్మ ముచ్చట్లు కట్టి పెట్టి - పరిశుద్ధ గ్రంథాన్ని చేతపట్టి (2)
దీక్షతో నడుము కట్టి - ఇంటింట తలుపు తట్టి (2)
యేసయ్య ఊసే చెప్పమ్మ ఊరకునే ఉంటే తప్పమ్మ (2)

1. ఆ ఇంటి సంగతులన్ని - ఈ ఇంటికి మోసేవమ్మ
పొరిగింటి విషయాలన్ని చాటింపు వేసేవమ్మ (2)
ఇక్కడ మాటలు అక్కడ చెప్పి - మంచిని చెడుగా తిప్పి
రెచ్చగొట్టే పనులే మానమ్మా - చిచ్చుబెట్టబాకే చిన్నమ్మా
2. కల్పించిన కథలంటే చెవి కోసుకుంటావమ్మా
చెడు మాటల సభలంటే నువ్వే ముందుంటావమ్మా
విన్నదానికి కొసరు వేసి - ఉన్న దాన్ని మార్చేసి
కొండాలు చెప్పవద్దమ్మా - జగడాలు పెట్టకు పెద్దమ్మ

3. మంచిగ ఉన్నోళ్ళని చూస్తే కళ్లెర్ర జేస్తావమ్మా
హెచ్చింపబడుతూ ఉంటే అపనిందలు వేస్తావమ్మా
వ్యంగ్యపు మాటల కత్తులు దూసి - చల్లగ గుండెను కోసి
గాయాలు చెయ్యవద్దమ్మా - నోటికి ఉండాలి - హద్దమ్మా ॥ముస॥

# 194

పల్లవి : మహిమ నీకే ప్రభూ ఘనతనీకే ప్రభూ
స్తుతి మహిమ ఘనతయు ప్రభావము నీకే ప్రభూ
అ.ప. : ఆరాధన ఆరాధన-ప్రియ యేసు ప్రభువుకే-నా యేసు ప్రభువుకే
1. సమీపింపరాని తేజస్సునందు వసియించు అమరుండవే
శ్రీమంతుడవే సర్వాధిపతివే నీ సర్వము నా కిచ్చితివే ॥ఆరా॥
2. ఎంతో ప్రేమించి నాకై ఏతెంచి-ప్రాణము నర్పించితివే
విలువైన రక్తము చిందించి నన్ను-విమోచించితివే ॥ఆరా॥
3. ఆశ్చర్యకరమైన నీ వెలుగు లోనికి-నన్ను పిలచి వెలిగించితివే
నీ గుణా తిశయముల్ ధరనేప్రచురింప-ఏర్పరచుకొంటివే ॥ఆరా॥
4. రాజులైన యాజక సమూహముగా ఏర్పరచబడిన వంశమై
పరిశుద్ధమై నీ సొత్తైన ప్రజగా నన్ను చేసితివే ॥ఆరా॥

# 195

పల్లవి : యెహోవా నా బలమా యధార్థమైనది నీ మార్గం
పరిపూర్ణమైనది నీ మార్గం ॥యె॥
1. నా శత్రువులు నను చుట్టినను
నరకపు పాశము లరికట్టి- నను వరదవలె భక్తిహీనులు పొర్లిన
వదలక నను ఎడబాయని దేవ ॥యె॥
2. మరణపుటురులలో మరువక మొరలిడ
ఉన్నత దుర్గమై రక్షణ శృంగమై తన ఆలయములో
నా మొరవినెను- అదరెను ధరణి భయకంపముచే ॥యె॥
3. నా దీపమును వెలిగించువాడు
నా చీకటిని వెలుగుగ జేయున్ - జలరాసుల నుండి

బలమైన చేతితో-వెలుపల జేర్చిన బలమైన దేవుడు ||యె||

4. పౌరుషముగల ప్రభు కోపింపగ పర్వతముల
పునాదులు వణకెను తన నోటినుండి వచ్చిన
అగ్ని-దహించి వేసెను వైరుల నెల్లను ||యె||

5. మేఘములపై ఆయన వచ్చును మేఘములను తన మాటుగ జేయును
ఉరుముల మెరుపుల మెండుగ జేసి
అపజయమిచ్చును అపవాదికిని ||యె||

6. దయగలవారిపై దయజూపించును-కఠినుల
యెడల వికటము జూపును-గర్విష్టుల యొక్క గర్వము
నణచును సర్వము నెరిగిన సర్వాధికారి ||యె||

7. నా కాళ్ళను లేడికాళ్ళగ జేసి - యెత్తైన స్థలములో
శక్తితో నిలిపి రక్షణ కేడెము నా కందించి
అక్షయముగ తన పక్షము జేర్చిన ||యె||

8. యెహూవా జీవముగలదేవా-బహుగా స్తుతులకు
అర్హుడ నీవు - అన్యజనులలో ధన్యత జూపుచు
హల్లెలూయ స్తుతిగానము జేసెద ||యె||

# 196

పల్లవి : యెహోవా నీనామము ఎంతో బలమైనది
ఎంతో బలమైనది-ఎంతో ఘనమైనది (2)

1. మోషే ప్రార్థింపగా-మన్నాను కురిపించితివి
యెహోషువా ప్రార్థింపగా-సూర్యచంద్రులనాపితివి ||యెహోవా||

2. నీ ప్రజల పక్షంబుగా-యుద్ధములు చేసిన దేవా
అగ్నిలో పడవేసినా-భయమేమి లేకుండిరి ||యెహోవా||

3. సింహాల బోనైననూ-సంతోషముగా వెళ్ళిరి
ప్రార్థించిన వెంటనే-రక్షించే నీ హస్తము ||యెహోవా||

4. చెరసాలలో వేసిన-సంకెళ్ళు బిగియించినా
సంఘము ప్రార్థింపగా చెరసాల బ్రద్దలాయె ||యెహోవా||

5. పౌలు సీలను బంధించి-చెరసాలలో వేసినా

పాటలతో ప్రార్థింపగా-బంధాలు విడిపోయెను ॥యెహోవా॥

6. మానవుల రక్షణకై-నీప్రియకుమారుని
లోకమునకు పంపగా-ప్రకటించె నీ వాక్యము ॥యెహోవా॥

# 197

పల్లవి : యెహోవా నాకు వెలుగయ్యె-యెహోవా నాకు రక్షణయ్యె
నా ప్రాణ దుర్గమాయె-నేను ఎవరికి ఎన్నడు భయపడను

1. నా తల్లియు నా తండ్రియు ఒకవేళ విడిచినను
ఆపత్కాలమున చేయి విడువకను యెహోవా నన్ను చేరదీయును ॥యె॥

2. నా కొండయు నా కోటయు నా ఆశ్రయము నీవే
నేనెల్లపుడు ప్రభు సన్నిధిలో స్తుతిగానము చేసెదను ॥యె॥

3. నాకు మార్గమును ఉపదేశమును ఆలోచన అనుగ్రహించెన్
నీ ఆజ్ఞలలో జీవించుటకు కృపతో నింపి కాపాడును ॥యె॥

# 198

పల్లవి : యేసు రాజుగా వచ్చుచున్నాడు-భూలోకమంత తెలుసుకుంటారు
రవికోటి తేజుడు-రమ్యమైన దేవుడు-రారాజుగా వచ్చుచున్నాడు ॥యే॥

1. మేఘాల మీద యేసు వచ్చుచున్నాడు
పరిశుద్ధులందరినీ తీసుకుపోతాడు
లోకమంత శ్రమకాలం-విడువబడుట బహుఘోరం ॥యే॥

2. ఏడేండ్లు పరిశుద్ధులకు - విందౌబోతుంది
ఏడేండ్లు లోకం మీదికి-శ్రమ రాబోతుంది
ఈ సువార్త మూయబడున్-వాక్యమే కరువగును ॥యే॥

3. వెయ్యేండ్లు యిలపై యేసు రాజ్యమేలును
ఈ లోక రాజ్యాలన్ని ఆయన ఏలును
నీతి శాంతి వర్థిల్లును- న్యాయమే కనబడును ॥యే॥

4. ఈ లోకదేవతలన్నీ ఆయన ముందర
సాగిలపడి నమస్కరించి గడగడలాడును

వంగని మోకాళ్లన్నీ యేసయ్య ఎదుట వంగిపోవును ॥యే॥

5. క్రైస్తవుడా మరువవద్దు ఆయన రాకడ
కనిపెట్టి ప్రార్థన చేయి సిద్ధముగా నుండి
రెప్పపాటున మారాలి - యేసయ్య చెంతకు చేరాలి ॥యే॥

# 199

పల్లవి : యేసన్న స్వరమన్నా - నీవెపుడైనా విన్నావా

1. జనముల శబ్దము జలముల శబ్దము - బలమైన ఉరుములతో
కలిసిన స్వరము పిలచిన యేసు - పిలచిన పిలుపును నీ వింటివా
2. ఏదేను తోటలో ఆదాముచెడగా - ఆ దేవుడే పిలచే దేవుని
ఎదుటను ఆదాము దాగెను అటులానే నీవును దాగెదవా
3. పనులను వదలి జనులను విడచి - ననుకనుగొనమనగా కనిపెట్టి
నందున ఘనుడబ్రహాముకు - కనిపించె మనకున్న తండ్రి యేసే
4. ఆనాడు దేవుడు - మోషేకు పిలువగ-ఆలకించెను స్వరము ఈనాడు
నీవును - ఈ స్వరము వినగా కనాను చేరగ కదలీరావా
5. ఆ రీతిగానే సమూయేలు వినగా - ఆశీర్వాద మరసె
ధారాళముగను - పరమవరుని - దరిజేరుకొని నీవు సేవించుమా
6. సౌలా! సౌలా నన్నేల హింసింతువు - చాలించుమనె స్వరము
సౌలాధిపునంత సంధించగానే - సధ్భక్తుడై పౌలుగా మారెగా
7. స్వరమును వినగా-పరమార్థజ్ఞాని-స్థిరుడైన యోహాను పరమామర్మాలు
భవిషద్విషయాలు-ప్రకటించె ప్రతిరోజు స్మరించుమా

# 200

పల్లవి : యేసయ్యా నా హృదయ స్పందన నీవెకదా
విశ్వమంతా నీ నామము ఘనసీయము

1. నీవు కనిపించని రోజున ఒక క్షణమొక యుగముగా మారెనే
నీవు నడిపించిన రోజున యుగాయుగాల తలపు మదినిండెనే
2. నీవు మాట్లాడని రోజున నా కనులకు నిద్దుర కరువాయెనే
నీవు పెదవిప్పిన రోజున నీ సన్నిధి పచ్చిక బయాలాయెనే

3. నీవు వరునిగా విచ్చేయువేళ నా తలపుల పంట పండునే
వధువునై నేను నిను చేరగా యుగయుగాలు నన్నేలు కొందువనే

# 201

పల్లవి : యేసు నామమే శరణమురా ఓ సోదరా
యేసు ధ్యానమే జీవమురా ఓ సోదరా (2)
యేసే మార్గం, మార్గం – యేసే సత్యం, సత్యం
యేసే జీవం, జీవం – యేసే సర్వం

1. ఆత్మ శుద్ధి లేని ఆచారాలెన్నున్నా ఆ స్వర్గం చేర్చవురా (2)
పరిశుద్ధినిగా మారాలంటే – యేసే మార్గమురా ... ॥యేసే॥
2. మనిషిగ పుట్టిన నీకు మనశ్శాంతి లేకుంటే ఎన్నుంటే ఏమిటిరా? (2)
శాంతి లేక సతమతపడితే – యేసే శరణమురా (2) ॥యేసే॥
3. గడిచిన కాలమంతా నీవు ఎంత గడించిన విడువక తప్పదురా (2)
కలనైనా నిను విడువని వాడు – యేసు ఒక్కడేరా ... (2) ॥యేసే॥

# 202

పల్లవి : రాజా నీ భవనములో రేయి, పగలు వేచి యుందును (యేసురాజా)
స్తుతించి ఆనందింతును – చింతలు మరచెదను
నిన్ను స్తుతించి ఆనందింతును – చింతలు మరచెదను

1. నా బలమా నా కోట – ఆరాధన నీకే
నా దుర్గమా ఆశ్రయమా – ఆరాధన నీకే
ఆరాధన ... ఆరాధన ... అబ్బా తండ్రి... నీకేనయ్యా
2. అంతటా నివసించు యెహోవా ఎలోహిమ్ – ఆరాధన నీకే
నా యొక్క నీతి యెహోవా సిద్కెను – ఆరాధన నీకే
ఆరాధన... ఆరాధన... అబ్బా తండ్రి... నీకేనయ్యా
3. పరిశుద్ధపరచు యెహోవా మెక్కాదీస్ – ఆరాధన నీకే
రూపించు దైవం యెహోవా హోసేను – ఆరాధన నీకే
ఆరాధన ... ఆరాధన... అబ్బా తండ్రి... నీకేనయ్యా

# 203

పల్లవి : రాజా నీ సన్నిధి - చాలునయ్యా
నిత్యము నాకు - చాలునయ్యా (2)

అ.ప : సన్నిధి... సన్నిధి... దైవసన్నిధి (2) ॥రాజా॥

1. నీ సన్నిధి నా పెన్నిధి నిత్యము నాకు చాలునయ్య (2) ॥సన్నిధి॥
2. వేకువనె వెదకెదను ఆశతోనే వెదకెదను (2) ॥సన్నిధి॥
3. లోకమంతా మాయేగదా నీ ప్రేమయే చాలునయ్యా (2) ॥సన్నిధి॥
4. స్తుతులపైన ఆసీనుడా స్తుతులు నీకే చెల్లింతుము (2) ॥సన్నిధి॥

# 204

పల్లవి : రాజులకు రాజైన యీ - మన విభుని
పూజ సేయుటకు రండి = యీ జయశాలి కన్న
మనకింక - రాజెవ్వరును లేరని ॥రాజులకు॥

1. కరుణగల సోదరుండై - యీయన
ధరణి కేతెంచెనయ్యా = స్థిరముగా నమ్ముకొనిన
మన కొసగు-బరలోక రాజ్యమ్మును ॥రాజులకు॥
2. నక్కలకు బొరియలుండె - నాకాశ
పక్షులకు గూళ్లుండెను = ఒక్కింత స్థలమైనను
మన విభుని - కెక్కడ లేకుండెను ॥రాజులకు॥
3. అపహాసములు సేయుచు - నాయన
యాననము పై నుమియుచు = గృప మాలిన సైనికు
లందరును - నెపము లెంచుచు గొట్టిరి ॥రాజులకు॥
4. కరమునం దొక్క రెల్లు -పుడకను
దిరముగా నునిచి వారల్= ధరణీపతి శ్రేష్ఠుడా నీకిపుడు
దండ మనచు - మ్రొక్కిరి ॥రాజులకు॥
5. ఇట్టి శ్రమలను బొందిన - రక్షకుని
బట్టుదలతో నమ్మిన = అట్టహాసము తోడను
బరలోక పట్టణంబున జేర్చును ॥రాజులకు॥
6. శక్తిగల రక్షకుండై - మన కొరకు

ముక్తి సిద్ధము జేసెను = భక్తితో బ్రార్థించిన
మన కొసగు- రక్తితో నా ముక్తిని ॥రాజులకు॥

7. త్వరపడి రండి రండి - యీ పరమ
గురుని యొద్దకు మీరలు = దరికి జేరిన వారిని
యీ ప్రభువు - దరుమడెన్నడు దూరము ॥రాజులకు॥

# 205

పల్లవి : సక్కనైన యేసురాజు మక్కువతో పిలిచినాడు
ఒక్కమారు ఇనిపో మరి ఎన్నియాలో
నిక్కముగా నీదు బతుకు లెక్కలన్ని ఎరిగినోడు
సక్కజేయ పిలిసె మరి ఎన్నియాలో

1. రాజ్యాల నేలేటోడు ఎన్నియాలో
నిన్ను రాజుగా చేయగోరె ఎన్నియాలో (2)
పూజలందుకునేటోడు ఎన్నియాలో
ఆయనతో భోజనం చేయగోరె ఎన్నియాలో (2) ॥సక్కనైన॥

2. ఆకసమే పట్టనోడు ఎన్నియాలో
నీకై పాకలోన పుట్టినాడు ఎన్నియాలో (2)
సిరి గలిగిన గొప్పోడు ఎన్నియాలో
నీకై దరిద్రుడుగ మారినాడు ఎన్నియాలో (2) ॥సక్కనైన॥

3. పాపాలను బాపెటోడు ఎన్నియాలో
నీకై శాపమాయె సిలువలోన ఎన్నియాలో (2)
నరకాన్ని తప్పించి ఎన్నియాలో
నిన్ను సొరగానికి సేర్చదలిచె ఎన్నియాలో (2) ॥సక్కనైన॥

# 206

పల్లవి : సర్వేశ్వరా నీకే స్తుతి-సర్వము నీకే ప్రభూ
ఆధారము ఆశ్రయము-నీవేనా యేసు

అ.ప. : నన్ను కన్న తండ్రి-నన్ను కొన్న తండ్రి
రక్తమిచ్చిన తండ్రి-ప్రాణమిచ్చిన తండ్రి

1. చిన్నచిన్న గొర్రెపిల్లలము-కాపరివైమము కాయుము
అమ్మ నాన్న అన్నీ నీవై-ఆదరించి సేద దీర్చుము (2) ॥సర్వే॥
2. పరుగెత్తినా కొండ కోనలలోన పచ్చని పచ్చికలో
అండదండ కొండ కోన-నీవే నా యేసు (2) ॥సర్వే॥
3. చెంగు చెంగు మని దూకె నన్ను-కంగారు పడనీయకు
గుట్టలను మెట్టలను-దాటించి నన్ను నడుపుము (2) ॥సర్వే॥
4. సంకెళ్ళలో లోక బందాలలో-ఎందాక నీవుందువు
ఓ సోదరా ఓ సోదరీ-నేడే విడుదల నొందు (2) ॥సర్వే॥

# 207

పల్లవి : సిలువలో సాగింది యాత్ర-కరుణామయుని దయగల పాత్ర
ఇది ఎవరి కోసమో-ఈ జగతి కోసమే-ఈ జనుల కోసమే
1. పాలుగారె దేహంబు పైన-పాపాత్ముల కొరడాలెన్నో (2)
నాట్యమాడినాయి-నడివీధిలో నడిపాయి
నోరు తెరువలేదాయె-ప్రేమా
బదులు పలుకలేదాయె-ప్రేమా (2) ॥ఇది॥
2. చెళ్ళుమని కొట్టింది ఒకరు
తన మోముపై ఊసింది మరియొకరు
గేలిచేసినారు పరిహాసమాడినారు
నోరు తెరువలేదాయె ప్రేమా
బదులు పలుకలేదాయె-ప్రేమా (2) ॥ఇది॥
3. వెనుక నుండి తన్నింది ఒకరు-తన ముందు నిలచి నవ్వింది
మరియొకరు-బంతులాడినారు - బాధలను పెట్టినారు
నోరు తెరువలేదాయె -ప్రేమా
బదులు పలుకలేదాయె-ప్రేమా (2) ॥ఇది॥

# 208

పల్లవి : సీయోను పాటలు - సంతోషముగ పాడుచు సీయోను వెళ్ళుదము
1. లోకాన శాశ్వతానందమేమియు లేదని చెప్పెను ప్రియుడేసు

పొందవలె నీ లోకమునందు కొంతాకాలమెన్నో శ్రమలు ॥సీ॥

2. ఐగుప్తును విడిచినట్టి మీరు అరణ్యవాసులే యీ ధరలో
నిత్యనివాసము లేదిలలోన నేత్రాలు కానానుపై నిల్పుడి ॥సీ॥
3. మారాను పోలిన చేదైన స్థలముల ద్వారాపోవలసి యున్ననేమి
నీ రక్షకుండగు యేసే నడుపును మారని తనదు మాట నమ్ము ॥సీ॥
4. ఐగుప్తు ఆశలన్నియు విడిచి రంగుగ యేసుని వెంబడించి
పాడైన కోరహు పాపంబుమాని విధేయులై విరాజిల్లుడి ॥సీ॥
5. ఆనందమయ పరలోకంబు మనది అక్కడి నుండి వచ్చు నేసు
సీయోను గీతము సొంపుగ కలిసి పాడెదము ప్రభు యేసుకు జై ॥సీ॥

# 209

పల్లవి : సుగుణాల సంపన్నుడా – స్తుతిగానాల వారసుడా
జీవింతును నిత్యము నీ నీడలో ఆస్వాదింతును నీ మాటల మకరందము

1. యేసయ్య నాతో జీవించగానే – నా బ్రతుకు బ్రతుకుగా మారేనులే
నాట్యమాడేను నా అంతరంగము – ఇది రక్షణానందభాగ్యమే
2. యేసయ్య నిన్ను వెన్నంటగానే – ఆజ్ఞల మార్గము కనిపించెనే
నీవు నన్ను నడిపించగలవు – నేను నడవవలసిన త్రోవలో
3. యేసయ్య నీ కృప తలంచగానే–నా శ్రమలు శ్రమలుగా అనిపించలేదే
నీవు నాకిచ్చే మహిమ యెదుట – ఇవి ఎన్నతగినవి కావే

# 210

పల్లవి : స్తుతియు మహిమ ఘనత నీకే యుగయుగముల వరకు
ఎంతో నమ్మదగిన దేవా (2)

1. మా దేవుడవై మాకిచ్చితివి ఎంతో గొప్ప శుభదినము
మేమందరము ఉత్సహించి సంతోషించెదము (2)
కొనియాడెదము మరువబడని మేలులు జేసెనని (2) ॥స్తుతి॥
2. నీ ఒక్కడవే గొప్ప దేవుడవు ఘనకార్యములు చేయుదువు
నీదు కృపయే నిరంతరము నిలిచియుండునుగా
నిన్ను మేము ఆనందముతో ఆరాధించెదము ॥స్తుతి॥

3. నూతనముగా దినదినము నిలుచు నీదు వాత్సల్యత మాపై
ఖ్యాతిగా నిలిచే నీ నామమును కీర్తించెదమెప్పుడు
ప్రీతితో మా స్తుతులర్పించెదము దాక్షిణ్య ప్రభువా (2) ॥స్తుతి॥
4. నీవే మాకు పరమ ప్రభుడవై నీ చిత్తము నెరవేర్చితివి
జీవము నిచ్చి నడిపించితివి నీ ఆత్మ ద్వారా
నడిపించెదవు సమభూమిగల ప్రదేశములో నన్ను ॥స్తుతి॥
5. భరియించితివి శ్రమలు నిందలు ఓర్చితివన్ని మా కొరకు
మరణము గెల్చి ఓడించితివి సాతాను బలమున్
పరము నుండి మాకై వచ్చే ప్రభుయేసు జయము ॥స్తుతి॥

# 211

పల్లవి : స్నేహితుడు ప్రాణప్రియుడు - ఇతడే నా ప్రియ నాయకుడు
నా సమీప బంధువుడు - దీన పాపి బాంధవుడు
వినుమా క్రైస్తవమా - వినుమా యువతరమా
1. తోడు నీడ లేనినను చూడవచ్చెను - జాడలు వెదకి జాలిచూపెను
పాడైన బ్రతుకును బాగుచేసెను - ఎండినమోడులే చిగురించెను
2. దాహముకోరి నేను దూరమైతిని - మరణము మారా దాపురించెను
క్రీస్తు జీవము మధురమాయెను - క్షీరధారలు ప్రవహించెను
3. చీకటి క్రియలలో చిక్కుకొంటిని - పాపపుటురులతో పట్టబడితిని
యేసుడు నాకై ఉదయించెను - ప్రాణము క్రయధనముగ నిచ్చెను
4. బాధలయందు నన్నాదరించెను - శోధనలందు తోడునిలిచెను
నా మొరలన్నియు ఆలకించెను - నా భారమంతయు తొలగించెను

# 212

పల్లవి : స్తోత్ర బలి స్తోత్ర బలి మంచిదేవా నీకేనయ్యా
శుభవేళ ఆనందమే నా తండ్రి నీ చిరుపాదమే
కోటి కోటి స్తోత్రం డాడి (3)
1. నిన్నటి బాధలంతా నేటికి మాయమయ్యే (2)
నెమ్మది ఉదయించె అది శాశ్వతమైన దయ్యా (2) ॥కోటి॥

2. రేయంతా కాచితివి మరుదినము నిచ్చితివి (2)
మరువని నా స్నేహమా కలసి సంతోషింతును (2) ॥కోటి॥
3. నీ సేవ మార్గములో ఉత్సాహం నొసగితివి (2)
ఉరికురికి పనిచేయ నాకు ఆరోగ్యం ఇచ్చితివి (2) ॥కోటి॥
4. వేదన దుఃఖమైన ఎన్నడు విడదీయదు (2)
యేసయ్య నీ నీడలో దినదినం జీవింతును (2) ॥కోటి॥

# 213

పల్లవి : శక్తిచేత కాదనెను–బలముతో నిది కాదనెను
నా ఆత్మ ద్వారా దీని చేతునని–యెహోవా సెలవిచ్చెను
1. ఓ గొప్ప పర్వతమా–జెరుబ్బాబెలు నడ్డగించను
ఎంత మాత్రపు దానవు నీవనెను–చదును భూమిగా మారెదవు ॥శక్తి॥
2. ఓ ఇశ్రాయేలు విను–నీ భాగ్యమెంత గొప్పది
యెహోవా రక్షించిన నిన్ను–పోలినవారెవరు ॥శక్తి॥

# 214

పల్లవి : శుభవేళ–స్తోత్రబలి తండ్రి దేవా–నీకేనయ్యా
ఆరాధన–స్తోత్రబలి తండ్రి దేవా–నీకేనయ్యా(3)
1. ఎల్‌షద్దాయ్, ఎల్‌షద్దాయ్
సర్వశక్తి మంతుడా (2) ఎల్‌షద్దాయ్ – ఎల్‌షద్దాయ్
2. ఎల్‌రోహి, ఎల్‌రోహి
నను ఇల చూచువాడా (2) ఎల్‌రోహి – ఎల్‌రోహి
3. యెహోవాషమ్మా
మాతో ఉన్నవాడా (2) యెహోవాషమ్మా
4. యెహోవా షాలోమ్
శాంతి నొసగువాడా (2) యెహోవా షాలోమ్
5. యెహోవా రాఫా
స్వస్థ పర్చువాడా (2)

# 215

పల్లవి : సువార్తను ప్రకటించవా - సునాదము వినిపించవా
సిలువను ధరియింపవా! దాని విలువను వివరింపవా
లెమ్ము సోదరా - లేచి రమ్ము సోదరీ (2)

1. నీలో ఆత్మను ఆరనీకు - ఎదలో పాపము దాచుకోకు (2)
నిను నమ్మిన యేసయ్యకు నమ్మక ద్రోహం చేయుదువా (2) ॥లెమ్ము॥
2. సుఖము సౌఖ్యము కోరి నీవు - సువార్త భారము మరచినావు
నీవేకదా ఆ యేసుకు సాక్షివని తెలుసుకో (2) ॥లెమ్ము॥
3. సువార్త ద్వారము తెరచివుంది శ్రీయేసు స్వరము పిలుస్తుంది (2)
సమయమును పోనియ్యక సద్వినియోగం చేయుదువా (2) ॥లెమ్ము॥

# 216

పల్లవి : హల్లెలూయా స్తుతి మహిమ - ఎల్లప్పుడు దేవునికిచ్చెదము(2)
ఆ... హల్లెలూయా... హల్లెలూయా... హల్లెలూయా...

1. అలసైన్యములకు అధిపతియైన-ఆ దేవుని స్తుతించెదము(2)
అల సంద్రములను దాటించిన-ఆ యెహోవాను స్తుతించెదము(2)॥హల్లె॥
2. ఆకాశమునుండి మన్నాను పంపిన-దేవుని స్తుతించెదము
బండ నుండి మధుర జలములు పంపిన-ఆ యెహోవానుస్తుతించెదము

# 217

పల్లవి : హల్లెలూయా-హల్లెలూయా-స్తోత్రము
హల్లెలూయా-హల్లెలూయా-స్తోత్రము

1. సూర్యునిలో చంద్రునిలో-తారలలో ఆకాశములో
మహిమా మహిమా-ఆ యేసుకే (2)
2. కొండలలో-కోనలలో-జీవులలో ఆ జలములలో
మహిమా మహిమా-ఆ యేసుకే (2)
3. లోయలలో-లోతులలో-ఆడవులలో-ఎడారులలో
మహిమ మహిమా-ఆ యేసుకే (2)

# 218

పల్లవి : బలె బలె మాట - బంగారు మాట బైబిలు మాట యేసు మాట

1. నీ జీవితాన - నా జీవితాన - మారని మాట - యేసు మాట
2. ఈ లోకాన - పరలోకాన - మారని మాట - యేసు మాట

# 219

పల్లవి : నాకొక తెల్లంగి నీకొక తెల్లంగి - దైవ పిల్లలకు తెల్లంగి
నేను మోక్షం చేరాక తెల్లంగి ధరించుకొని చుట్టూ చుట్టూ తిరిగి వచ్చెద

1. నాకొక వాయిద్యం నీకొక వాయిద్యం దైవ పిల్లలకు వాయిద్యం ॥నా॥
2. నాకొక కిరిటం నీకొక కిరీటం దైవ పిల్లలకు కిరీటం ॥నా॥

# 220

పల్లవి : చలేజానాహై దూరుసెదూరు తక్
లేకే ఈ శూకా ప్యారా ప్యారా నామ్

1. జీస్ నామ్‌సె హమ్ కో ముక్తి మిలి
జీస్ నామ్‌సె హమ్ కో శాంతి మిలి (2)
వహీ నామ్ ప్యారా ప్యారా నామ్ ॥చలే॥
2. జిస్ నామ్‌సే హమ్ కో ఆనందమిలి
జీస్  నామ్ సే హమ్‌కో బాహేచలె
వహీ నామ్ ప్యారా ప్యారా నామ్ (2) ॥చలే॥
3. జిస్ నామ్ సె హమ్‌కో అనంద్ మిలి
జిస్ నామ్ సె హమ్‌కో శాంతి మిలి
వహి నామ్ ప్యారా ప్యారా నామ్ ॥చలే॥

# 221

పల్లవి : ఆకాశంలో కొత్త చుక్కపుట్టింది వింత వింత కాంతులు పంచి పెట్టింది

1. ప్రజలందరికి మంచి వార్త తెచ్చింది లోక రక్షకుని జన్మ చాటి చెప్పింది
2. జ్ఞానులకు సరియైన దారి చూపింది బాలుడైన యేసురాజు చెంత చేరింది

# 222

పల్లవి : ఆనందించుదాం - అన్ని వేళలందు
బలమొందుదాం - యేసుక్రీస్తు నందు

1. కష్టాలొచ్చినా కలత చెందము నష్టాలొచ్చినా దిగులు చెందము
ఇమ్మానుయేలు దేవుడున్నాడు ఎల్లప్పుడు మనతోనే ఉంటాడు
2. చిక్కులన్నీ యేసుకే అప్పగించెదం చింతలన్నీ ఆయన పైనే వేసెదం
ఇమ్మానుయేలు దేవుడున్నాడు ఎల్లప్పుడూ మనతోనే ఉంటాడు

# 223

పల్లవి : దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను
కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని యందు
విశ్వాసముంచు ప్రతి వాడును నశింపక
నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను ॥దేవుడు॥

# 224

పల్లవి : బంగారు నగరిలో నా కొరకు ఇల్లు కట్టెను నా యేసు
రాజు సుందరమైన నగరం - రత్నాల రాసుల పరమపురం

1. తానుండే చోటుకు కొనిపోవుటకును రానుండె నా యేసురాజు
బాధలు లేని నగరం - రోదన ఎరుగని పరమపురం
2. నీవును యేసుని అంగీకరించిన కట్టును నీకును ఇల్లు
ఆకలి లేని నగరం - చీకటి కానని పరమపురం

# 225

పల్లవి : వర్ణించలేను నా యేసు ప్రేమను - నా ఊహకందనిది ఆ ప్రేమ
వివరించలేను నా క్రీస్తు కృపను - నా తెలివికి అది మించినది

1. ప్రతి ఉదయమున నీ కృపను - ప్రతి రాత్రి నీ విశ్వాస్యతను
సన్నుతి తంతుల సితారాతో - కీర్తించెదను కొనియాడెదను
2. లోకాశలలో నశియించిన నను - వెదకి నీవు రక్షించితివి
యుగయుగములు నీ సన్నిధిలోన - ఆరాధించే కృప నిచ్చితివి

# 226

పల్లవి : వాక్యమనే హార్లిక్స్ త్రాగెను.......
దేవుని బలము దినము పొందెదను (2)

1. జయింతును జయింతును సాతానుని జయింతును
వెళ్ళెదను వెళ్ళెదను గురివైపు వెళ్ళెదను (2)

# 227

పల్లవి : యేసయ్య దగ్గరకు వస్తావా! వస్తావా! వస్తావా!
మంచోడంటారు నిన్ను - ప్రేమిస్తారు నిన్ను (2)
అడిగిందల్లా ఇస్తారు - స్నేహం చేస్తారు
సైతాన్ దగ్గరకు వెళ్తావా! వెళ్తావా! వెళ్తావా! (2)
పిచ్చోడంటారు నిన్ను రాళ్ళతో కొడ్తారు నిన్ను
చీ పో అంటూ అందరు నిన్ను దూరం చేస్తారు (2)

# 228

పల్లవి : యేసయ్య నాతో ఉంటే ఎంతో ఆనందం
యేసయ్య నా వెంటుంటే ఎంతో సంతోషం
ఆనందం ఆనందం మనసంతా ఆనందం
సంతోషం సంతోషం జీవితమంతా సంతోషం

1. యేసయ్య మాటంటే చాలు ఎంతో ఉల్లాసం
యేసయ్య నాలో ఉంటే ఎంతో ఉత్సాహం
ఉల్లాసం ఉల్లాసం ఉప్పొంగిన ఉల్లాసం
ఉల్లాసం ఉత్సాహం ఎదనిండా ఉత్సాహం

# 229

పల్లవి : రైలు బండి రైలు చికుబుకు చికుబుకు రైలు
యేసు నా డ్రైవర్ ఆయనే నా మాష్టర్
ఆ రైలులో కూర్చుంటే భయమేమి లేదు

1. రైలు బండి రైలు చికుబుకు చికుబుకు రైలు

డబ్బులేమి అడగడు రక్షణ టిక్కెట్టు చాలు
పరలోకానికి నన్ను తీసుకుపోతాడు
మమ్మీ టాటా డాడి టాటా అంకుల్ టాటా ఆంటి టాటా
అన్నా టాటా తమ్ముడు టాటా అక్కా టాటా చెల్లి టాటా టాటా......

# 230

పల్లవి : పరిశుద్ధ స్థలమువైపు నా చేతులెత్తుచున్నాను
భూమిని ఆకాశములను సృజించిన యెహోవా
నిన్ను ఆశీర్వదించును నిన్ను ఆశీర్వదించును

1. నేను చేతులెత్తుట నీకు సాయంకాలపు నైవేద్యము
2. నిన్ను స్తుతియించుట నాకు ఎంతో మంచిది
3. నేను ప్రార్థించుట నీకు అనుకూలమైనది
4. నేను నాట్యమాడుట నీకు ఎంతో ఇష్టము

# 231

పల్లవి : ఆనందం ఆనందం యేసయ్యలోనే ఆనందం – లల్లలాల

1. కష్టాలలో ఆనందం – కన్నీటిలో ఆనందం
శోధనలో ఆనందం – వేదనలో ఆనందం
2. శ్రమయైన ఆనందం – బాధయైన ఆనందం
హింసయైన ఆనందం – కరువైనా ఆనందం
3. మరణమైన ఆనందం – జీవమైన ఆనందం
లోతైన ఆనంద – ఎత్తైనా ఆనందం

# 232

పల్లవి : నటనతో ప్రారంభం – పాటలకు ఆనందం
వచ్చింది సండే వచ్చింది వచ్చింది సంతోషం వచ్చింది (2)
హాలిడే వచ్చింది – జాలిడే వచ్చింది హాలిడే వచ్చింది వచ్చింది

1. పాట పాడుదాం నటన మాడుదాం
కథలు వినుదాం మంచి నీతి వినుదాం ॥నటన॥

# 233

పల్లవి : మంచి కుటుంబం మా కుటుంబం ఒహోహో..........
మా కుటుంబం యేసయ్యా కుటుంబం

1. అనురాగం కలిగిన మా నాన్న
ప్రేమ కలిగిన మా అమ్మ (2)
మేమెప్పుడు యేసయ్యా కుటుంబం (2) ॥మంచి॥

2. సద్గుణుడైన మా అన్న - ప్రేమ కలిగిన మా అక్క
మేమెప్పుడు యేసయ్యా కుటుంబం (2) ॥మంచి॥

3. యేసయ్య మా నాయకుడు - యేసయ్యా మా రక్షకుడు (2)
మేమేప్పుడు యేసయ్యా కుటుంబం (2) ॥మంచి॥

# 234

పల్లవి : ఆకాశ రాత్రి వేళ కన్నులెత్తి చూడగా (2)
అక్కడ చుక్కలు ఇక్కడ చుక్కలు అన్ని చుక్కలే

1. ప్రొద్దున్న లేవగానే పక్షేలేమి బీయును
ఎగిరి ఎగిరి దేవుని స్తుతించెదను (2) ॥ఆకాశ॥

2. సముద్రంలో చేపలన్ని లెక్కపెట్టలేముగా (2)
పట్టుకుంటే జారిజారి పోవునులే (2) ॥ఆకాశ॥

# 235

పల్లవి : అమ్మా నాన్న నా కిష్టం కమ్మనైన కౌగిలిలో
హాయి ప్రేమ నాకుంది భయము అసలు లేదింక

1. తమ్ములు - చెల్లెలూ - అన్నలు - అక్కలు
ప్రేమతో మేము పెరిగెదము (2)
అమ్మ నాన్నకు లోబడుదము (4) ॥అమ్మ॥

2. ఎప్పుడు యేసయ్యా ఇంట్లో వుండగా (2)
ఆడుతూ మదిలో నింపెదము (2)
వేడుచు దేవుని కొలిచెదము (4) ॥అమ్మ॥

# 236

పల్లవి : అపరాధిని యేసయ్య కృపజూపి బ్రోవుమయ్యా
నెపమెంచకయ నీ కృపలో నపరాధములను క్షమించు ॥అప॥

1. సిలువకు నిను గొట్టితిని–తులవలతో జేరితిని
కలుషంబులను మోపితిని–దోషుండ నేను ప్రభువా ॥అప॥

2. పక్కలో బల్లెపుపోటు–గ్రక్కున పొడిచితి నేనే
మిక్కిలి బాధించితిని–మక్కువ జూపితివయ్యో ॥అప॥

3. ముళ్ళతో కిరీటంబు–నల్లి నీ శిరము నిడితి
నావల్ల నేరమాయె–చల్లని దయగల తండ్రీ ॥అప॥

4. దాహంబు గొనగా చేదు–చిరకను ద్రావనిడితి
ద్రోహుండనై జేసితినీ–దేహంబు గాయంబులను ॥అప॥

5. ఘోరంబుగా దూరితిని–నేరంబులను జేసితిని
క్రూరుండనై గొట్టితిని–ఘోరంపు పాపిని దేవా ॥అప॥

6. చిందితి రక్తము నాకై–పొందిన దెబ్బలచేత
నిందలు పెట్టితినయ్యో–సందేహ మేలనయ్యా ॥అప॥

7. శిక్షకు పాత్రుడనయ్యా–రక్షణ దెచ్చితివయ్యా
అక్షయ భాగ్యమునియ్య–మోక్షంబు జూపితివయ్యా ॥అప॥

# 237

పల్లవి : అర్పింతును ఓ నాదేవా–నాసమస్తం నీ సేవలో (2)
అందించుమా నీ చేతిని–అందుకొనుమా యేసువా

1. శోధన శ్రమలు వెంటాడిన–ఓదార్చుచుండె నీ హస్తము
జీవకిరీటము–నా ముందుండే–జీవిత కాలం–నడతును ॥అర్పి॥

2. నూతన జీవిగ చేయుమా–నిత్యము నన్నిల కాయుమా
ఆత్మ శరీర–ప్రాణంబులు అంకితంబు–నారక్షకా ॥అర్పి॥

# 238

పల్లవి : అందాలు ఎన్నెన్నో ఉన్నా–ఆనందమెంతో ఉన్నా
నీ సేవలోని దివ్యానుభూతి–ఇంకెందులేదు దేవా (2)

1. ఈలోకమే నటనాలయం–ఈ జీవితం పాపపు నిలయం (2)
నీ ప్రేమ లేని జీవితం–ఏనాటికైన శూన్యం (2) ॥అందా॥
2. నీ ప్రేమను–నీ దీవెనను–గ్రహించలేని పాపిని నేను
నీకరుణ లేని జీవితం– ఏనాటికైనా వ్యర్థం (2) ॥అందా॥

# 239

పల్లవి : నీ స్వరము వినిపించు ప్రభువా–నీదాసు డాలకించున్
నీ వాక్యము నేర్పించు దానియందు నడుచునట్టు నీతో ॥నీ॥
1. ఉదయమునే లేచి నీ స్వరము వినుట నాకు ఎంతో మధురము
దినమంతటి కొరకు నను సిద్ధపరచు రక్షించు ఆపదలనుండి ॥నీ॥
2. నీ వాక్యము చదివి నీ స్వరము వినుచు నేను సరిజేసికొందు
నీ మార్గములో నడుచునట్లుగా నేర్పించు ఎల్లప్పుడు ॥నీ॥
3. భయభీతులలో తుఫానులలో నీ స్వరము వినిపించుము
అభయము నిమ్ము ఓ గొప్పదేవా ధైర్యపరచుము నన్ను ॥నీ॥
4. నాతో మాట్లాడుము స్పష్టముగా ప్రభువా నీ స్వరము నాకొరకే
నీతో మనుష్యులతో సరిచేసుకొందు–నీ దివ్య వాక్యముద్వారా ॥నీ॥
5. నీ వాక్యము అగ్నిసుత్తె వంటిది–అది రెండంచులు గల ఖడ్గం
నీ వాక్యమేగా అద్భుత అద్దం–నిజ స్వరూపము చూపించుని ॥నీ॥
6. నే నేర్చుకొన్న నా శ్రమల ద్వారా నీ వాక్యమును ఎంతో
నన్నుంచుము ప్రభువా నీ విశ్వాస్యతలో–నీయంద నిలుచునట్లుగా ॥నీ॥
7. నా హృదయములోని చెడుతలంపులను ఛేదించు నీ వాక్యం
నీ రూపమునకు మార్చును నన్ను నీదు మహిమ కొరకేగా ॥నీ॥

# 240

పల్లవి : నీ జల్దరు వృక్షపు నీడలలో నేనాంధభరితుడనైతిని
బలురక్కసి వృక్షపు గాయములు–ప్రేమా హస్తములతో తాకు ప్రభు
1. నా హృదయపు వాకిలి తీయుమని పలుదినములు మంచులో నిలచితివి
నీ శిరము వానకు తడచినను–నను రక్షించుటకు వేచితివి ॥నీ॥
2. ఓ ప్రియుడా నా అతి సుందరుడా–దవళవర్ణుడా నాకతిప్రియుడా

వ్యసనా క్రాంతుడుగ మార్చబడి నిసోగసును నాకు ఒసగితివి ॥నీ॥
3. నీ పరిమళ పుష్ప సుగంధములు నా రోత హృదయమును నింపినవి
ద్రాక్షరసధారలకన్న మరి నీ ప్రేమే ఎంతో అతి మధురం ॥నీ॥

# 241

1. యేసు స్వామి నీకు నేను–నా సమస్తమిత్తును
నీ సన్నిధిలో వసించి ఆశతో సేవింతును ॥నా॥
2. యేసు స్వామి నీకె నేను–దోసిలగ్గి మ్రొక్కెదన్
తీసివేతు లోక యాశల్–యేసు చేర్చు మిప్పుడే ॥నా॥
3. నేను నీ వాడను యేసు–నీవును నా వాడవు
నీవు నేను నేకమాయె–నీ శుద్దాత్మ సాక్ష్యము ॥నా॥

పల్లవి : నా సమస్తము నా సమస్తము
నా సురక్షకా నీ కిత్తు నా సమస్తము

4. నీకు నన్ను యేసుప్రభు– ఈయనే నె యేగితి
నీదు ప్రేమ శక్తి నింపు–నీదు దీవెనియ్యవే ॥నా॥
5. యేసు నీవె నా సర్వాస్తి–హా సుజ్వాలన్ బొందితి
హా సురక్షణా నందమా–హల్లెలూయా స్తోత్రము ॥నా॥

# 242

పల్లవి : యేసు పరిశుద్ధ నామమునకు–ఎప్పుడు అధికస్తోత్రమే (2)

1. ఇహపరముల మేలైన నామము
శక్తి గల్గినట్టి నామమిది
పరిశుద్ధులు స్తుతించు నామమిది ॥యేసు॥
2. సైతానున్ పాతాళమును జయించు
వీరత్వముగల నామమిది (2)
జయమొందెదము ఈ నామమున ॥యేసు॥
3. నశించు పాపుల రక్షింపలోక
మున కేతెంచిన–నామమిది (2)
పరలోకమున జేర్చు నామమిది ॥యేసు॥

4. ఉత్తమ భక్తులు పొగడి స్తుతించు
ఉన్నత దేవుని నామమిది (2)
లోకమంతా ప్రకాశించే నామమిదే ॥యేసు॥

5. శోధన బాధల-కష్టసమయాన
ఓదార్చి నడుపు నామమిది (2)
ఆటంకముల్ తీసివేయు నామమిది ॥యేసు॥

# 243

పల్లవి : యేసుతో ఠీవిగాను పోదమా! అడ్డుగావచ్చు వైరి గెల్వను
యుద్ధ నాదంబుతో బోదమా ॥యేసుతో॥

1. రారాజు సైన్యమందు చేరను-ఆ రాజు దివ్య సేవచేయను
యేసురాజు ముందుగా ధ్వజముబట్టి నడువగా
యేసుతో ఠీవిగాను వెడలను

2. విశ్వాస కవచమును ధరించుచు - ఆ రాజు నాజ్ఞమదినినిల్పుచు=
అనుదినంబు శక్తిని బొందుచున్నవారమై
యేసుతో ఠీవిగాను వెడలను ॥యేసుతో॥

3. శోధనలు మనల చుట్టివచ్చినా-సాతాను అంబులెన్ని
తగిలినా భయములేదు మనకిక ప్రభుచెంత నుందుము
యేసుతో ఠీవిగాను వెడలను ॥యేసుతో॥

4. ఓ యువతి యువకులార చేరుడి- శ్రీ యేసురాజు వార్త
చాటుడి = లోకమంత యేకమై యేసునాధు గొల్వను
సాధనంబెవరు నీవు నేనెగా ॥యేసుతో॥

# 244

పల్లవి : ఆధారం నీవేనయ్యా-ఆధారం నీవేనయ్యా
కాలము మారిన కష్టాలే తీరిన-కారణం
నీవేనయ్యా యేసయ్యా కారణం-నీవేనయ్యా

1. లోకంలో ఎన్నో జయాలు చూచాను నేనింతకాలం అయినను
ఎందుకో నెమ్మది లేదు-సమాధానం కొదువైనది-యేసయ్యా ॥ఆ॥

2. ఐశ్వర్యం కొదువేమి లేదు-కుటుంబంలో కలతేమి లేదు ఆయినను
ఎందుకో నెమ్మది లేదు-సమాధానం కొదువైనది-యేసయ్యా ॥ఆ॥
3. నీ సేవకునిగా జీవించి-హృదయములో ఉన్న కోర్కెలను
హృదయము ఇచ్చాను నెమ్మది నొందాను సాక్షిగా-జీవింతును
హల్లేలూయ

# 245

పల్లవి : చూడుము గెత్సెమనే-తోటలోనా ప్రభువు
పాపి నాకై విజ్ఞాపన చేసెడి-ధ్వని వినబడుచున్నది ॥చూ॥
1. దేహమంతయు నలిగి-శోకము చెందినవాడై
దేవాది దేవుని-ఏకసుతుడు పడు-వేదనలు నాకొరకే ॥చూ॥
2. తండ్రి ఈ పాత్ర తొలగున్-నీచిత్తమైన యెడల
ఎట్టయినను నీచిత్తము చేయుటకు-నన్నప్పగించితివనెను ॥చూ॥
3. రక్తపు చెమట వలన-మిక్కిలి బాధనొంది
రక్షకుడేసు హృదయము పగులగ-విజ్ఞాపనము చేసెను ॥చూ॥
4. ముమ్మారు భూమి మీద-పడి మిక్కిలి వేదనచే
మన యేసుప్రభువు-తానే వేడుకొనెను-పాపుల విమోచన కొరకే ॥చూ॥
5. ప్రేమా మృత వాక్కులచే-ఆదరించెడి ప్రభువు
వేదన సమయమున-ఆదరించువారు లేక బాధనొందెను ॥చూ॥
6. నన్ను తనవలె మార్చెడి-ఈ మహాప్రేమను తలచి
తలచి-తలచిహృదయము కరుగగ-నే సదా కీర్తించెదను ॥చూ॥

# 246

పల్లవి : చూడుము ఈ క్షణమే కల్వరిని ప్రేమా ప్రభువు నీకై నిలుచుండెను
గొప్ప రక్షణ నివ్వ శ్రీయేసుడు సిలువలో వ్రేలాడు చున్నాడుగా
1. మానవులెంతో చెడిపోయిరి-మరణించెదమనీ తలపోయక
ఎరుగరు మరణము నిక్కమని-నరకమున్నదని వారెరుగరు ॥చూ॥
2. ఇహమందు నీకు కలవన్నియు-చనిపోవు సమయాన వెంటరావు
చనిపోయినను నీవు లేచెదవు-తీర్పున్నదని ఎరుగు ఒక దినమున॥చూ॥

3. మనలను ధనవంతులుగా చేయను-దరిద్రుడాయెను మన ప్రభువు
రక్తము కార్చెను పాపులకై అంగీకరించుము శ్రీయేసుని ॥చూ॥
4. సిలువపై చూడుము ఆప్రియుని ఆప్రేమకై నీవు ఏమిత్తువు
అర్పించుకో నీదు జీవితము-ఆయన కొరకై జీవించుము ॥చూ॥

# 247

పల్లవి : జీవజలమా ఆత్మనాధుడా -యెండని నదిలాగ రమ్ము బోధకా (2)
రండయ్యా బోధకుడా (2) -యెండని జీవనదిలాగ (2)
1. పాదాల కొలత సరికాదయ్యా -మోకాళ్ళలోతు సరిపోదయ్యా (2)
ఈతలో మునిగి తేలాలయ్యా (2) -తేలి తేలి ఆడాలయ్యా (2) ॥రండ॥
2. పోవు స్థలమెల్ల ఆరోగ్యమే - పారుచోట్లెల్లా పరిశుద్ధమే (2)
చేరు దారంతా సంతృప్తియే (2)-నిలుచు మేరంతా పుష్టికరమే(2)॥రండ॥
3. కోట్ల కోట్ల జాలర్ల గుంపు-పరుగు పరుగున వలవేయాలి (2)
పాడిపాడి చేపలు పట్టి (2)-పరమ దేవునికి భజన చెయ్యాలి(2)॥రండ॥
4. ఒడ్డున చెట్లు విస్తారంగా పండ్లు ఇవ్వాలి ధారాళంగా (2)
ఔషదమవ్వాలి ఆకులన్నీ (2) -ఆహారమవ్వాలి పండ్లు అన్ని (2)॥రండ॥

# 248

పల్లవి : రక్షకుండుదయించినాడు-మనకొరకు పరమ-రక్షకుండు
దయించినాడు-రక్షకుడుదయించినాడు-రారె గొల్లబోయలార
తక్షణమున బోయి మన నిరీక్షణ ఫల మొందుదము ॥రక్ష॥
1. దావీదు వంశమందు ధన్యుడు-జన్మించినాడు=దేవుడగు
యెహోవా మన-దిక్కుచేరి చూచినాడు ॥రక్ష॥
2. గగనము నుండి డిగ్గి ఘనుడు గాబ్రియేలు దూత
తగినట్టు చెప్పె వారికి-మిగుల సంతోష వార్త ॥రక్ష॥
3. వర్తమానము జెప్పి దూత=వైభవమున పోవుచున్నాడు
కర్తను జూచిన వెనుక కాంతుము విశ్రమంబప్పుడు ॥రక్ష॥
4. పశువుల తొట్టిలోన-భాసిల్లు వస్త్రముల జుట్టి=శిశువును
గనుగొందురని-శ్రీఘ్రముగను దూత తెల్పె ॥రక్ష॥

5. అనుచు గొల్లలొకరికొకరు ఆనవాలు జెప్పుకొనుచు
అనుమతించి కడకు క్రీస్తు–నందరికిని దెల్పినారు ॥రక్ష॥

# 249

పల్లవి : రండి యెహోవాను గూర్చి–ఉత్సాహ గానము చేసెదము
ఆయనే మన పోషకుడు–నమ్మదగిన దేవుడని (2)
ఆహా హల్లెలూయా–ఆహా హల్లెలూయా

1. కష్టనష్టము లెన్నున్నా–పొంగు సాగరా లెదురైనా
ఆయనే మన ఆశ్రయం–ఇరుకులో ఇబ్బందులలో ॥రండి॥
2. విరిగి నలిగిన హృదయముతో–దేవ దేవుని సన్నిధిలో
అనిశము ప్రార్థించిన–కలుగు ఈవులు మనకెన్నో ॥రండి॥
3. త్రోవ తప్పిన వారలను–చేరదీసే నాధుడని
నీతి సూర్యుండాయెనే యని–నిత్యము స్తుతి చేయుదము ॥రండి॥

# 250

పల్లవి : లెక్కించలేని స్తోత్రముల్–దేవా ఎల్లప్పుడు నే పాడెదన్
ఇంతవరకు నా బ్రతుకులో–నీవు చేసిన మేళ్ళకై ॥లెక్కి॥

1. ఆకాశమహాకాశముల్–దాని క్రిందున్న ఆకాశము
భూమిలో కనబడునవన్ని–ప్రభువా నిన్నే కీర్తించున్ ॥లెక్కి॥
2. అడవిలో నివశించునవన్ని–సుడిగాలియు మంచును
భూమిపై నున్న వన్ని దేవా నిన్నే పొగడును ॥లెక్కి॥
3. నీటిలో నివశించు ప్రాణుల్–ఈభువిలోని జీవరాసులు
ఆకాశమున ఎగురు వన్ని–ప్రభువా నిన్నే కీర్తించున్ ॥లెక్కి॥

# 251

పల్లవి : సందేహమేల–సంశయమదేల
ప్రభుయేసు గాయములను–పరికించి చూడు
గాయములలో నీ వ్రేలు తాకించి చూడు ॥సందే॥

1. ఆ ముళ్ళ మకుటము నీకై–ధరియించెనే
నీ పాప శిక్షను యేసు–భరియించెనే

ప్రవహించె రక్తధార-నీకోసమే
కడుఘోరహింసనొందె-నీకోసమే ॥సందే॥

2. లోకాన ఎవ్వరు-నీకై మరణించరు
నీ శిక్షలను భరియింప-సహియింపరు
నీతల్లియైన గాని-నిన్ను-మరచునే
ఆ ప్రేమ మూర్తి నిన్ను-మరువజాలునా? ॥సందే॥

3. ఎందాక యేసుని నీవు-ఎరుగనందువు?
ఎందాక హృదయము బయట-నిలువమందువు?
యేసయ్య ప్రేమ నీకు-లోకువాయెనా?
యేసయ్య సిలువ సువార్త చులకనాయెనా? ॥సందే॥

# 252

పల్లవి : నీజీవితంలో-గమ్యంబు యేదో-ఒకసారి యోచించవా
ఈనాడే నీవు-ప్రభు యేసు కొరకు-నీహృదయమర్పింపవా

1. నీ తల్లి గర్భమున నీవుండినపుడే-నిను చూచె ప్రభు కన్నులు (2)
యోచించినావా ఏరీతి నిన్ను-నిర్మించె తన చేతులు... ॥నీ॥

2. నీలోన తాను నివసింపగోరి-దినమెల్ల చేజాచెను (2)
హృదయంపు తలుపూ-తెరువంగ లేవా యేసుప్రవేశింపను ॥నీ॥

3. తన చేతులందు రుధిరంపుధారల్-స్రవియించె నీకోసమే (2)
భరియించె శిక్ష నీకోసమేగా-ఒకసారి గమనించవా ॥నీ॥

4. ప్రభుయేసు నిన్ను సంధించినట్టి-సమయంబు ఈనాడేగా (2)
ఈ చోటనుండి ప్రభు యేసు లేక-పోబోకుము సోదరా ॥నీ॥

# 253

పల్లవి : రండీ రండీ యేసుని యొద్దకు రమ్మనుచున్నాడు
ప్రయాసపడి భారము మోయువారలు
ప్రభుని చెంతకు పరుగిడి వేగమే ॥రండీ॥

1. యేసుని పిలుపు వినియు నింక
యోచింపరేల - అవనిలో అగచాట్లపాలైన

అబ్బదుశాంతి ఆత్మకు నిలలో ॥రండీ॥

2. కరువు రుణము మరణము చూచి మనస్సు మార్చరేల
యూదులు పాలస్తీను చేరుటలో ప్రవచనములు సంపూర్ణములాయె ॥రండీ॥
3. ప్రభుయేసు నీ కొరకై తనదు-ప్రాణము నిచ్చెగదా
సిలువను రక్తము చిందించియును
బలియాయెను యా ఘనుడు మనకై ॥రండీ॥
4. యేసుని నామమునందే పరమ-నివాసము దొరుకును
ముక్తిని పాప విమోచనమును
శక్తిమంతుడు యేసే యిచ్చును ॥రండీ॥
5. నేనే మార్గము నేనే సత్యము
నేనే జీవమును నేనే గాకింకెవ్వరు లేరని
యెంచి చెప్పిన యేసుని యెద్దకు ॥రండీ॥
6. హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ ఆమెన్
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ ॥రండి॥

# 254

పల్లవి : షాలేము రాజా-సర్వాధికారివినీవే-సైన్యములకు-అధిపతినీవే
నా మార్గము సర్వము నీవే-యేసయ్యా-నా యేసయ్యా

1. అబ్రాహాము నిను నమ్మగా-నీజనముగా చేసినావే
హాగరు ఆశలు అరికట్టినావే-శారా కన్నులు తెరిపించినావే ॥యే॥
2. నిను నమ్మిన జనులను-ఆరిన నేలను నడిపించినావే
అడవిలో మన్నా కురిపించినావే ॥యే॥
3. నిను నమ్మిన యోబును-నిండుగా దీవించినావే
వ్యాధులు నిందలు శోధించిన-భార్య బంధువులు వేధించినా ॥యే॥

# 255

పల్లవి : స్తోత్రము-స్తుతి చెల్లింతుము నీకే సత్యదేవుడా
యుగయుగాలకు ఆధారమా నీవే అద్వితీయుడా (2)
నీవే మార్గం-నీవే జీవం-నీవే సత్యం-నీవే సర్వం (2) ॥స్తో॥

1. మరణమైనను ఎట్టిసంద్రమైనను నీతోడు నాకుండ భయమేలను
శత్రు సైన్యమే నా యెదుట నిలిచినా నాయెడ బలమైన కోట నీవెగా (2)
నా దుర్గమా–నా శైలమా–నా అతిశయమా–నా ఆనందమా (2) ॥నీవే॥
2. హింసలైననూ - పలునిందలైననూ నీ చల్లని రెక్కలే నా కాశ్రయం
చీకటైననూ అగాధమైననూ నీ కృప కిరణమె వెలుగు మార్గము (2)
నీతిసూర్యుడా - నా పోషకుడా - నా వైద్యుడా - నా మంచి కాపరి(2)

# 256

పల్లవి : సమానులెవరు ప్రభో నీ సమానులెవరు ప్రభో
సమస్త మానవ శ్రమాను భవమును సహించి వహించి ప్రేమించగలనీ
1. సమానతత్వము - సహోదరత్వము
సమంజ సముగాను - మాకు తెలుపునీ ॥సమా॥
2. పరార్ధమైభవ - శరీరమొసగిన
పరోపకారా నరావతారా ॥సమా॥
3. దయా హృదయ - యీ దురాత్ములెల్లరిన్
నయాన భయాన దయాన బ్రోవని ॥సమా॥
4. ఓ పావనాత్ముడు - ఓ పుణ్యశీలుడా
పాపాత్ములను బ్రోవ - పరమాత్మ సుతనీ ॥సమా॥

# 257

పల్లవి : ముక్తి దిలాయె యీశు నాం శాంతీ దిలాయె–యీశు నాం
1. ధరణిమె తునె జన్మలియా యిశు (2)
క్రూస్ పెంహూ ఆ ఖుర్బాస్ ప్రభూజీ ॥ముక్తి॥
2. క్రూస్ ఫర్ ఆపనా ఖుస్ బహాయా (2)
సారా చుకాయా దామ ప్రభూజీ–బలో ॥ముక్తి॥
3. యీశు దయాకా బహుతా సాగర్ (2)
యీ శూ హైదాతా మహాస్ ప్రభూజీ –బోలో ॥ముక్తి॥
4. హమ్ సబ్కే పాపోంకొ మిటాని

యీశుహ ఆ బలిదాస్ ప్రభుజీ (2) బోలో ॥ముక్తి॥

5. హమ్ ఫర్‌- బియీ శూ కృపా కర్ నా
హమ్ హై పాపి నాదాస్ ప్రహుజీ (2) బలో ॥ముక్తి॥

# 258

పల్లవి : జయ్ జయ్ ప్రభు ఈశకీ (2) హమ్కో బచావో ఆయాజగతమే
ఉస్‌కి స్తుతి కరో... ఆహాహా... ఓహూల... హల్లెలూయా ఆమెన్

1. ఖూస్ కి ధారా బెహతి సులీసే-ఉస్‌మే-ధులే సబ్ పాప్
దోలో ఆబ్‌తుమ్-అపనె హీదయ్‌కో-ఉస్‌మె రహీనడాగ్ (2) ॥జ॥
2. వాసప్ ఆతా మేరా ప్రభుజీ-లేజాయేగా సాత్
ఆశామేరీ, ఆబ్‌తో యహీహై-తుమ్ బచలో మెరె సాత (2) ॥జ॥
3. భర్‌దమ హోంగే సాత ఈశుకే-ఖుశీ అవుర్ శాంతి ఆరామ్
ఆయేగా వహేలేపె తుమ్‌కో-రహనా తుమ్ బీ తయ్యార్ (2) ॥జ॥

# 259

పల్లవి : ఆశ్చర్య కరుడా-నా ఆలోచన కర్తవు
నిత్యుడగు తండ్రివి నా షాలేము రాజువు (2)

1. సింహపు పిల్లలైన-కొదువ కలిగి ఆకలిగొనినా (2)
నీ పిల్లలు ఆకలితో అలమటింతురా నీవున్నంత వరకూ (2) ॥ఆ॥
2. విత్తని పక్షులను-నిత్యము పోషించుచున్నావు (2)
నీ పిల్లలు వాటికంటే శ్రేష్టులే కదా నీవున్నంతవరకు (2) ॥ఆ॥
3. చీకటి తొలగే నీతి సూర్యుడు నాలో ఉదయించే (2)
నీ సాక్షిగా వెలుగు మయమై తేజరిల్లెదను నీవున్నంత వరకు (2)

# 260

పల్లవి : నా హృదయము వింతగా మారెను (3) యేసునాలో వచ్చినందున
సంతోషమే సమాధానమే-యేసు నాలో వచ్చినందున (3)

1. నిత్యజీవము నీకు కావలెనా-నేడే యేసు నొద్దకు రమ్ము (3)
2. యేసు క్రీస్తును నేడే చేర్చుకో-నేడే యేసు నొద్దకు రమ్ము (3)

3. నిత్య సమాధానం నీకు కావలెనా–నేడే యేసు నొద్దకు రమ్ము (3)
4. తెరువబడెను నా మనో నేత్రము–యేసు నాలో వచ్చినందున (3)
5. మోక్షభాగ్యము నీకు కావలెనా నేడే యేసు నొద్దకు రమ్ము (3)
6. నిత్యజీవము నీకు కావలెనా–నిత్యుడేసు నొద్దకు రమ్ము (3)

# 261

పల్లవి : నీ నామమున్ స్తుతియింతును – నిఖిలా లోక పూజితా
అనుదినము నీ సేవ చేసెద యేసయ్యా (2)

1. సర్వము నీవైన సర్వేశ్వరా – ఆది అంతంబైన అమరుండవు
శరణము నీవే కరుణించేసయ్యా ॥నీ॥
2. భూ మండలమును – సృజియించిన జల రాసులపై నిర్మించిన –
మహోన్నతుడా మమ్ము బ్రోవుదేవా ॥నీ॥
3. తరతరములలో నీవే ప్రభో – యుగయుగములలో నీవే ప్రభో
జీవముగల మా దేవా యేసయ్యా ॥నీ॥

# 262

పల్లవి : నా తలంపంత నీవే యేసయ్యా
నేకోరేదంత నీతోడే గదయ్యా
ఉప్పొంగుతుంది నాలో నీ ప్రేమా
నీ సేవయే నా భాగ్యం యేసయ్యా ॥నా తలంపంత॥

1. అణువణువునా ప్రాణమంతా
వేచి యున్నది నీకే నిరతము (2)
నీవే నాదు సర్వము ప్రభువా (2) ॥నా తలంపంత॥
2. నిన్ను ఎరుగక నశించి పోతున్న
ఆత్మల భారం నాలో రగిలే (2)
నీకై నేను ముందుకు సాగెద (2) ॥నా తలంపంత॥
3. నలిగిపోతుంది నా ప్రియ భారతం
శాంతి సమాధానం దయచేయుమయ్యా (2)
రక్షణ ఆనందం నింపుము దేవా (2) ॥నా తలంపంత॥

# 263

పల్లవి : నిన్నేనయ్యో యేసయ్య పిలిచినాడు
నిన్నేనమ్మో యేసయ్య పిలిచినాడు

1. త్రాగుబోతు వైనోడా-తగాదాలు పడినోడా
అటుఇటు తిరిగినోడా-అల్లరి పాలైనోడా
చీట్లపేకలాడినీవు-చెల్లకుండ పోయావా ॥నిన్నే॥

2. ఇంటర్ మీటియట్ తప్పినోడా-ఎటుగాక పోయినోడా
టెన్త్‌క్లాసు తప్పినోడా-చదువురాక తిరిగినోడా
బి.ఎ.నీవు చదివివా-బ్రతకలేక పోయావా ॥నిన్నే॥

3. పార్టీలో తిరిగినోడా - పనికి రాకపోయినోడా
ఉద్యోగం ఊడినోడా-ఎలక్షన్‌లో ఓడినోడా
అప్పుల పాలయ్యావా-తిప్పలు పడుతున్నావా ॥నిన్నే॥

4. డబ్బులెక్కువైనోడా-నిదురపట్టకున్నోడా
వడ్డీలకు తిప్పినోడా-వడ్రీలో పడ్డవాడా
కులము కులము అన్నావా-కూడులేక చచ్చావా ॥నిన్నే॥

# 264

పల్లవి : ప్రార్థన వినెడి పావనుడా-ప్రార్థన మాకు నేర్పుమయా

1. శ్రేష్టమైన భావము గూర్చి-శిష్య బృందముకు నేర్పితివి = పరముడ
నిన్ను-ప్రణుతించెద ప్రియముగ-
పరలోక ప్రార్థన నేర్పుమయ ॥ప్రార్థన॥

2. పరమదేవుడవని తెలిసి-కరము లెత్తి జంటగ మోడ్చి=
శిరమును వంచి సరిగనువేడిన
సుంకరి-ప్రార్థన నేర్పుమయా ॥ప్రార్థన॥

3. దినదినంబు చేసిన సేవ-దైవ చిత్తముకు సరిపోవ=
దీనుడవయ్యో ఒంటిగ కొండను-
చేసిన ప్రార్థన నేర్పుమయా ॥ప్రార్థన॥

4. శత్రుమూక నిను చుట్టుకొని - సిలువపైనిను జంపగను=
శాంతముతో నీ-శత్రుల బ్రోవగ-

సలిపిన ప్రార్థన నేర్పుమయ్యా ॥ప్రార్థన॥

# 265

పల్లవి : యేసు గొరియ పిల్లను నేను వధకు తేబడిన గొరియపిల్లను
దినదినము చనిపోవుచున్నాను యేసు క్రీస్తులో బ్రతుకు చున్నాను

1. నా తలపై ముళ్ళుగుచ్చబడినవి–నా తలంపులు ఏడుస్తున్నవి (2)
నామోమున ఉమ్మి వేయబడినది–నా చూపులు తలదించుకున్నవి(2) ॥యే॥

2. నాచేతులు సంకెళ్ళు పడినవి–నా వ్రాతలు చెరిగిపోతున్నవి
నాకాళ్ళకు మేకులు దిగబడినవి–నానడకలు రక్తసిక్తమైనవి (2) ॥యే॥

# 266

పల్లవి : సమర్పణ చేయుము ప్రభువునకు
నీ దేహము ధనము సమయమును

1. అబ్రామును అడిగెను ప్రభువపుడు ఇస్సాకును అర్పణ
ఇమ్మనెను–నీ బిడ్డను సేవకునిచ్చెదవా నీ విచ్చెదవా ॥స॥

2. ప్రియము దేవునికి హేబెలు బలి హేయము కయీనుని
అర్పణము–కళంకము కల్మష మంటనివి నీ విచ్చెదవా ॥స॥

3. అయిదు రొట్టెలు చేపలు రెండు అయిదువేలకు ఆహారముగా
అర్పించెను బాలుడాకటివేళ అట్లిచ్చెదవా ॥స॥

4. ప్రభుని ప్రేమించిన పేదరాలు కాసులు రెండిచ్చెను కానుకగా
జీవనమంతయు దేవునికిచ్చెన్ నీ విచ్చెదవా ॥స॥

5. నీ దేహము దేవుని ఆలయము నీ దేవుడు మలచిన మందిరము
సజీవ యాగముగా నిచ్చెదవా నీ విచ్చెదవా ॥సమ॥

# 267

పల్లవి : ఓ యేసు నీ ప్రేమా–ఎంతో మహానీయము
ఆకాశతార పర్వత సముద్రముల కన్న గొప్పది

1. ఆగమ్య ఆనందమే–హృదయము నిండెను
ప్రభుని కార్యక్రములు–గంభీరమైనవి
ప్రతి ఉదయ సాయంత్రములు–స్తుతికి యోగ్యములు

2. సంకట సయముములో-సాగలేకున్నాను
దయచూపు నా మీద అని నీకు మొఱ్ఱపెట్టగా
వింటినని నా మొఱ్ఱకు ముందే తోడునుందునంటివి
3. మరణాంధకారపు లోయనే సంచరించిన
నిరంతరము యేసు నాదు కాపరియై
కరము నిచ్చి నన్ను కాయుచు నడుపు కరుణగల ప్రభువు
4. కొదువలెన్ని ఉన్న భయపడను నేనెపుడు
పచ్చిక బయలులో పరుండజేయును
భోజన జలములతో తృప్తిపరచును నాతో నుండు నేసు
5. దేవుని గృహములో సదా స్తుతించెదను
సంపూర్ణ హృదయముతో సదా భజించెదను
స్తుతి ప్రసంశలకు యోగ్యుడేసు హల్లేలూయ ఆమెన్

# 268

పల్లవి : సదా కాలము నీతో నేను జీవించెదను యేసయ్యా
1. పాపాల ఊబిలో పడి ఉన్న నన్ను నీ ప్రేమతో నన్నులేపావయ్యా(2)
ఏ తోడు లేని నాకు నా తోడుగా నా అండగా నీవు నిలిచావయ్యా(2)॥యే॥
2. నీ వాత్సల్యమును నాపై చూపించి నీ సాక్షిగా నన్ను నిలిపావయ్యా(2)
ఆశ్చర్యకార్యములు ఎన్నో చేసి నీ పాత్రగా నన్ను నడిపావయ్యా(2)॥యే॥

# 269

పల్లవి : సోలిపోవలదు మనస్సా సోలిపోవలదు
నిను గనిపిలచిన దేవుడు విడచి పోతాడా
ఇక్కట్టులు ఇబ్బందులు నిన్ను చుట్టుముట్టినా
ప్రియుడు నిన్ను చేరదీసిన ఆనందము కాదా(2)
1. శోధనలను జయించినచో భాగ్యవంతుడవు
జీవ కిరీటం మోయు వేళ ఎంత సంతోషము(2)
2. వాక్కు ఇచ్చిన దేవుని నీవు పాడికొనియాడు
తీర్చి దిద్దే ఆత్మనిమ్మని చేరిప్రార్థించు(2)

## 270

పల్లవి : మాదు ప్రార్ధన సమయంబులో దేవా చెవియొగ్గుమా
మాదు కోటయు మాదు దుర్గము నీవే(2)

1. ఎడతెగక ప్రార్ధనాత్మ వరము నిమ్ము
ఆటంకము తొలగించుము దయకోరి నిన్ను చేరితిమి(2)

2. ఎడతెగక, నిలుచుండ పరిశుద్దుల సహవాసముతో
నీ యెక్క రాకడ కొరకై దయతోడ మము పరచు(2) ॥మాదు॥

## 271

పల్లవి : అదిగో అంజూరము ఓ క్రైస్తవ చిగురించెను చూడుము
ఇదిగో నేను త్వరగా వత్తును సిద్ధపడుడి అను స్వరమును వినవా ॥అ॥

1. నూట ఇరువది సంవత్సరములు చాటెను నోవహు దేవుని వార్తను
పాటించక ప్రభు మాటలు నీటిల మునిగిరి పాఠము మీకిది ॥అ॥

2. జ్ఞాపకముంచుము లోతు సతీమణి శాపనగర ప్రియ స్నేహితురాలు
ఆపదనెరిగియు ఆశలు వీడక నాశనమొందెను పాఠము మీకిది ॥అ॥

3. లోకము మోసము రంగుల వలయము నాశన కూపము నిరతము
శోకము యేసే మార్గము సత్యము జీవము యేసుని రాజ్యము నిత్యానందము

## 272

పల్లవి : అబ్బా తండ్రీ అని ప్రార్ధించెదము
విజ్ఞాపనలు యాచనలు కృతజ్ఞత స్తుతులు చెల్లింతును ॥అబ్బా॥

1. విశ్వాస ప్రార్ధన – రోగిని స్వస్థపరచును
ఏకాంత ప్రార్ధన – ఆత్మను బలపరుచును
కన్నీటి ప్రార్ధన – కనికరము పుట్టించును ॥అబ్బా॥

2. ఉపవాస ప్రార్ధన – ఉజ్జీవం కలిగించును
సహవాస ప్రార్ధన – చెరనుండి విడిపించును
ఆత్మలో ప్రార్ధన – అభిషేకం నింపును ॥అబ్బా॥

3. కనిపెట్టు ప్రార్ధన – దర్శనము కలిగించును
విజ్ఞాపనా ప్రార్ధన – ఆత్మలను కాపాడును

ఆసక్తితో ప్రార్ధన - అద్భుతములు జరిగించును ॥అబ్బా॥

# 273

పల్లవి : భయపడకు భయపడకు - ప్రభు నిన్ను చేయవిడువడు

1. శోధనలు ఎన్ని వచ్చినా - నిందలెన్నో ఎదురైనా
యేసయ్య తోడుండగా - భయమేల నీ కిలలో ॥భయ॥
2. సుడిగాలిలు ఎన్ని వచ్చినా - తుఫాను చుట్టిముట్టినా
యేసయ్యా నీకుండగా - దిగులేల ఓ మనసా...! ॥భయ॥
3. వెలుగైయున్న యేసయ్య - నీ మీద ప్రకాశించును
పాలుతేనె ప్రవహించు - దేశము నీకిచ్చును ॥భయ॥

# 274

పల్లవి : రాజులు మనకెవ్వరు లేరు శూరులు మనకెవ్వరు లేరు
విశ్వాసమునకు కర్త ఆయనే ఏసయ్యా మన అండ
యుద్ధమూ యెహోవాదే - యుద్ధమూ యెహోవాదే

1. బాధలు మనలను క్రుంగదీసినా వ్యాధులు మనలను పడగొట్టినా(2)
అద్భుత దేవుడు మనకుండగా భయమేలా మనకింకా ॥యుద్ధమూ॥
2. ఎరికో గోడలు కూలిననూ ఎర్రసముద్రము ఎదురైనా(2)
సైన్యములకు అధిపతియైనా ఏసయ్యా 'మన' అండ ॥యుద్ధమూ॥

# 275

పల్లవి : యేసయ్య పాదాలూ-బంగారు పాదాలు
ఎండల్లో కందాయయ్యా-అయ్యయ్యయ్యో రాళ్ళల్లో చిట్లాయయ్యా

1. గ్రామగ్రామాల్లో నడిచినా పాదాలు
మేలులే చేశాయయ్యాని-అయ్యయ్యయ్యో
పాదాలు-నలిగాయయ్యా ॥ఏసయ్య॥
2. మండేటి యెండల్లో-కాడి మోశాడయ్యా
నడవలేక తూలాడయ్యా-అయ్యయ్యయ్యో
నేలకూలాడయ్యా ॥ఏసయ్య॥

3. కొయ్యపై కాళ్ళుపెట్టి-శీలలు కొట్టారయ్యా
పాదాలు అదిరాయయ్యా-అయ్యయ్యయ్యో ॥ఏసయ్య॥
4. ఈ ప్రేమ మూర్తి-పాదాలు నమ్ముకుంటే
పాపాలు పోతాయయ్యా-అయ్యయ్యయ్యో
శాపాలు తీరుతాయయ్యా-అయ్యయ్యయ్యో
రోగాలు పోతాయయ్యా ॥ఏసయ్య॥

# 276

పల్లవి : నాదేవుడు ప్రతి అవసరమును
తీర్చును మహిమైశ్వర్యములో
తల్లివలె ప్రేమించును-తండ్రివలె పోషించును
కాపరివలె నడిపించును-వైద్యునిలా స్వస్థపర్చును ॥నాదేవుడు॥
1. కలవరపడినే కొండలవైపు కన్నులెత్తుదునా
నా సహాయము నీవెగా నా యేసు నారాజా ॥తల్లి॥
2. జీవించు చున్నది నేనుకాదు జీవించు క్రీస్తేసే
నామట్టుకైతే బ్రతుకుట క్రీస్తే చావైతే లాభమే ॥తల్లి॥

# 277

పల్లవి : ఆరాధనా ఆరాధనా-ప్రభుయేసు క్రీస్తుకే ఆరాధన
స్తుతికీర్తన స్తుతికీర్తన-రాజాధిరాజుకే స్తుతికీర్తన
జీవాధిపతియైన యెహోవకు ప్రభువుల ప్రభువైన యేసునకు
నేపాడెదన్-కొనియాడెదన్ కొనియాడి-కీర్తించెదన్ ॥ఆరాధన॥
1. చీకటి నుండి-వెలుగునకునడిపెను ప్రభుయేసు
మరణము నుండి జీవముకునడిపెను నను క్రీస్తు
మార్గము-సత్యము-జీవము- నాయేసే
నాగమ్యము-నా సరము-నా ఉన్నతమైన కోట ॥ఆరాధన॥
2. మోడైపోయిన నా బ్రతుకు-చిగురింపజేసిన ప్రభుయేసు
తన ద్రాక్షవల్లిలో ఒక తీగగా-మార్చెను నను క్రీస్తు
ఆత్మ ఫలములా ఫలియించెదన్-నా ప్రభుయేసుతో
చిరకాలము నా యేసుకై ఇలలో జీవింతును ॥ఆరాధన॥

## 278

పల్లవి : తండ్రి దేవా–ఆరాధించెదం యేసయ్యా–నిన్నే ఘనపరిచెదం
పావన ఆత్మప్రభూ–నిన్నే ప్రేమించి కొనియాడెదం
ఆరాధించెదం–ఘనపరిచెదం నిన్నే ప్రేమించి–కొనియాడెదం

1. పుత్రునిగా ఎన్నుకొంటివీ–మరుజన్మమొసగితివి
రారాజులం మేమేగా–యాజకులం మేమేగా ॥తండ్రి॥
2. సకల సృష్టికర్తవూ–సర్వ శక్తిమంతుడవూ
మహిమకు పాత్రుడా–ఆరని ప్రకాశమా ॥తండ్రి॥
3. పరిశుద్ధ పరిశుద్ధుడా–పరలోక రాజుండా
నిరతము ఉండువాడా–పునరుత్థానుడా ॥తండ్రి॥

## 279

పల్లవి : ఆశ్చర్యమే–మహాద్భుతమే–ఆనంద సాగరమే
ఎవరు మారినను మారనివాడు–నేడు నిరతము నా ప్రభువు

1. శోధనలు ప్రవాహము వలె పరిగి–ప్రాణాన్ని కృంగజేయేన్
క్రీస్తేసే బండయై–నా పాదములకు ఆధారమాయెను ॥ఆశ్చర్య॥
2. బేధములు ఏలు విదుతములు–పెనుగాలివలె వీచగా
విశ్వాసనావను గురి తప్పనీయకు యేసేలంగరాయెన్ ॥ఆశ్చర్య॥
3. నే నమ్మివవాడను తన నేత్రములను–నా మీదనే నిలిపి
రక్షణతోను మహా ధైర్యముతోను–కాచెనేటి వరకు ॥ఆశ్చర్య॥
4. పూర్ణశుద్ధి నొందిన పరిశుద్ధుల్–పొందు బహుమతుల
ప్రత్యేక పరచినన్ను చేర్చెను–ప్రియుని వలె స్వాస్థ్యముగ ॥ఆశ్చర్య॥
5. ప్రియుని రాకడ దినమున మనము–ప్రియుని వలె మారెదం
మృత్యువు దుఃఖము కన్నీరు తొలుగును మహామహుని గాంచెం

## 280

పల్లవి : పరదేశీ! పరదేశీ!
ఎటుచూసినా ఎడారులే–ఎండుపోయిన ఎండమావులే
ఏనాటికైనా ఈ కాయమూ–మాయమగుటే ఖాయమూ

ఏనాటికైనా యేసయ్యను చేరుకొనుటే న్యాయము
యేసు రక్తమే జయము-సిలువ రక్తమే జయము(2)

1. కట్టుకున్న భార్య నీపై కుప్పలా కూలినా
కన్నబిడ్డల కన్నీరు ఏరులైపారినా(2)
అన్నదమ్ములు నీకై కలవరించినా-అలమటించినా
బంధువులంతా బ్రతిమాలినా-ఆత్మయులే అడ్డగించినా ॥ఏనాటి॥

2. ఫ్యాక్టరీలు ఉన్నా-మోటారు కారులెన్ని ఉన్నా
పొలాలెన్ని ఉన్నా-ఇండ్ల స్థలాలెన్నో కొన్నా(2)
అందగాడివైనా-ఆటగాడివైనా-ఎంతటి మాటకారివైనా
సిపాయివైనా-కసాయివైనా-బికారివైనా-ఏకాకివైనా ॥ఏనాటి॥

3. తెల్లవాడివైనా-తెలిసిన నల్లవాడివైనా
కాయకష్టమున్నా-ఎంతటి ప్రేమ తత్వమున్నా(2)
విద్యావేత్తవైనా-తత్వవేత్తవైనా-ఎంతటి శాస్త్రవేత్తవైనా
ప్రీస్టువైనా-జడ్జిస్టువైనా-మార్కిస్టువైనా-కోపిస్టువైనా
యేసు రక్తమే జయము-సిలువ రక్తమే జయము ॥ఏనాటి॥

# 281

పల్లవి : పోదాము పోదాము-పయనమవుదాము సువార్త చెప్పబోదాము
అక్కడి పోదాం ఇక్కడి పోదాం ఎక్కడ పోదాము
సువార్త చాటింప సాగిపోదాము

1. ఆ జాతి ఈ జాతి ఏ జాతండి పరిశుద్ధతే మన సొంత జాతండి
ఆ ఊరు ఈ ఊరు ఏ ఊరండి-కనాను దేశమే మన తండ్రి

2. ఆ రక్తం ఏ రక్తమండి క్రీస్తు రక్తమే పాపం బాపండి
ఆ లోకం ఈ లోకం ఏలోకమే మన స్వాస్థ్యమండి
ఆ ప్రేమ ఏ ప్రేమండి క్రీస్తేసు ప్రేమతో మార్పుతీదండి!

3. పోదాము పోదాము చర్చికి పోదాము సువార్త వినగపోదాము
పోదాము పోదాము ఆరాధన చేయ పోదాము

# 282

పల్లవి : నీ వాక్యం నమ్మితిని-నీ పాదం పట్టితిని
నీదు నామస్మరణం- నాదినాహారం(2)
యేసయ్యా...యేసయ్యా...ఓ యేసయ్యా

1. ఎండిన ఎడారులలోన-కడువరి ఈ కాలములోన
ఎరిగినావు నన్ను మరువలేను నిన్ను(2)
యేసయ్యా...యేసయ్యా...ఓ యేసయ్యా
ఎలా వర్ణించను నీ ప్రేమను ॥నీ వాక్యం॥

2. మండుటెండలోన -కలువరి ఆ కొండపైన
అలసిపోయినా-పిలిచినావు నన్ను(2)
యేసయ్యా....యేసయ్యా...ఓ యేసయ్యా
ఎలా వర్ణించను నీ ప్రేమను ॥నీ వాక్యం॥

3. నలుదిక్కులు తిరిగి తినయ్యా-పలుకొండలు చూచితినయ్యా
ఆశపడితినయ్యా-నిరాశపోతినయ్యా(2)
యేసయ్యా....యేసయ్యా...ఓ యేసయ్యా
ఎలా వర్ణించను నీ ప్రేమను ॥నీ వాక్యం॥

# 283

పల్లవి : పరిశుద్ధాత్మను కోరుము జీవమా యేసు ప్రభుని పేరట
వేడుము నరులందరిమీద-నాయాత్మ నుంతునని
పరలోకపు దండ్రి పలికె వేదమునందు ॥పరి॥

1. పరిశుద్ధాత్మ లేనిది వేదాగమ పఠన పఠనముగాదది
నెర చీకటింట సర-కుల వెదకురీతి ప-ల్మరు వెదకినను
నిర-ర్ధకమైపోవును వేగ ॥పరి॥

2. పరిశుద్ధాత్మ లేనిది వర్షములేని పైరు చందంబేయది
పరబోధకములవ-ర్తితమైన పనులు జీ-వ
రహితములై యనుభవము గానివైయుండు ॥పరి॥

3. పరిశుద్ధాత్మ లేనిది - యేసుప్రభుని-నెరుగు
టెరుగుట గాదది నరరూపేదాల్చి దు-ర్నరుల

రక్షణ కొరకు–మరణమొందిన ప్రభుని కరుణాధికము సదయ

4. పరిశుద్ధాత్మ లేనిది–జీవములేని–బ్రతుకు బ్రతుకుగాదది
దురితేచ్ఛలను గొప్ప–యురులం దగిలి భక్తి
తరిగిపోవుట కద్ది దొరకనందున సుమ్ము ॥పరి॥

5. పరిశుద్ధాత్మను బొందుట–యన్నిటికన్న–ప్రభలంబైన
మేలిట–నెరనమ్మి మొరబెట్టు–పరమ పావను దద్ది–
కరుణించి నీ కొసగు–మరణాంత మగు దనుక ॥పరి॥

# 284

పల్లవి : సిల్వలో నాకై కార్చెను–యేసు రక్తము
శిలనైన నన్ను మార్చెను–యేసు రక్తము
అమూల్యమైన రక్తము–యేసు రక్తము

1. సమకూర్చునన్ను–తండ్రితో యేసు రక్తము
సంధిచేసి చేర్చును–యేసు రక్తము
యేసు రక్తము–ప్రభుయేసు రక్తము
ఐక్య పరచును–తండ్రితో యేసు రక్తము ॥సిల్వలో॥

2. సమాధాన పరచును–యేసు రక్తము
సమస్యలన్ని తీర్చును– యేసు రక్తము
సంపూర్ణశాంతి నిచ్చును యేసు రక్తము ॥సిల్వలో॥

3. నీతి మంతులుగా చేయును–యేసు రక్తము దుర్నీతి నంత
బాపును–యేసు రక్తము–యేసు రక్తము
నిబంధన నిలుపును రక్తము–యేసురక్తము ॥సిల్వలో॥

4. రోగములను బాపును–యేసు రక్తము దురాత్మల
పారద్రోలును–యేసు రక్తము–యేసు రక్తము–ప్రభు యేసురక్తము
శక్తి బలము నిచ్చును–యేసు రక్తము ॥సిల్వలో॥

# 285

పల్లవి : సిలువలో ఆ సిలువలో–ఆ–ఘోర కల్వరిలో
తులువల–మధ్యలో వ్రేలాడిన యేసయ్యా (2)

వెలియైన యేసయ్యా–బలియైనా యేసయ్యా
నిలువెల్ల నలిగితివా–నీవెంతో అలసితివా ॥2॥

1. నేరం చేయని నీవు–ఈఘోర పాపి కొరకు
భారమైన సిలువ–మోయలేక మోసావు (2)
కొరడాలు చెళ్ళని చీల్చెను–నీ సుందర దేహమునే
తడిపెను నీ తనువును–రుధిరంబు ధారలు ॥వెలి॥

2. వధకు సిద్ధమైన–గొర్రెపిల్ల వలె
మోమున ఉమ్మివేయ–మౌనివైనావే (2)
దూషించి అపహసించి–హింసించిరా నిన్ను
ఊహకు అందదు నీ త్యాగ మేసయ్యా ॥వెలి॥

3. నాదు పాపమె నిన్ను–సిలువకు గురిచేసెను
నాదు దోషమె నిన్ను–అడుగడుగున హింసించెను
నీవు కార్చిన రక్తధారలే–నా రక్షణ ఆధారము
సిలువను చేరెదన్–విరిగిన హృదయంతో ॥వెలి॥

# 286

పల్లవి : ఇదిగో నీ రాజు వచ్చుచుండె–సీయోను కుమారి సంతోషించు
యెరూషలేము కుమారి–ఉల్లసించు

1. నీదురాజు నీతితో–దోషమేమియు లేకయే
పాపరహితుడు ప్రభు–వచ్చుచుండె ॥ఇదిగో॥

2. రక్షణ గలవాడుగ–అక్షయుండగు యేసుడు
ఇచ్ఛతోడ యెరూషలేము–వచ్చుచుండె ॥ఇదిగో॥

3. సాత్వికుండు యీ భువిన్–అత్యంతమగు ప్రేమతో
నిత్య రాజు నరులకై–వచ్చుచుండె ॥ఇదిగో॥

4. దీనపరుడు నీ ప్రభు–ఘనత కలిగిన దేవుడు
ప్రాణమీయ పాపులకై–వచ్చుచుండె ॥ఇదిగో॥

5. ఇలను గాడిదనెక్కియు–బాలుర స్తోత్రములతో
బలుడగు నీ ప్రభు–వచ్చుచుండె ॥ఇదిగో॥

6. దావీదు కుమారుడు–దేవుడు పాపులకు

జయగీతములతో-వచ్చుచుండె ॥ఇదిగో॥

7. యేసుని ప్రేమించుచు-హోసన్నా పాడెదము
యేసుడిల వచ్చుచుండె-హల్లెలూయ ॥ఇదిగో॥

# 287

పల్లవి : ఒక్కడే-యేసు ఒక్కడే-ఒక్కడే పరిశుద్ధుడు ఒక్కడే
మహాదేవుడు-మహిమోన్నతుడు(2)
లోకానికి రక్షకుడు యేసు ఒక్కడే (2) ॥ఒక్క॥

1. పాపిని విడిపించువాడు యేసు ఒక్కడే
పాపిని ప్రేమించువాడు-యేసు ఒక్కడే (2)
జీవమార్గమై-సత్యదైవమై (2)
మోక్షానికి చేర్చువాడు యేసు ఒక్కడే (2) ॥ఒక్క॥

2. అద్వితీయ దేవుడు-యేసు ఒక్కడే
అద్భుతములు చేయువాడు యేసు ఒక్కడే (2)
ఆదరించి-ఆశ్రయమిచ్చి (2)
అనుక్షణము కాపాడు-యేసు ఒక్కడే (2) ॥ఒక్క॥

3. నిత్యము ప్రేమించువాడు-యేసు ఒక్కడే
నిత్య శాంతి నిచ్చువాడు-యేసు ఒక్కడే (2)
నీ వేదనలో-నీ బాధలలో (2) ॥ఒక్క॥
నీ అండగ నిలుచువాడు-యేసు ఒక్కడే

4. మరణము గెలిచినవాడు యేసు ఒక్కడే
మరల రానున్నవాడు-యేసు ఒక్కడే (2)
పరిశుద్ధులను-ఆపరమునకు (2)
కొనిపోవువాడు-యేసు ఒక్కడే (2) ॥ఒక్క

# 288

పల్లవి : కన్నీటితో నిను అభిషేకింతును నా ప్రభువా-నా-దేవా
నా దేవా-నా దేవా-నా దేవా ॥రండి॥

1. నా కోసమే-నీ జీవితం-శ్రమలతోనే-గడిచిందీ (2)

యేసూని గొప్ప త్యాగం-వేరెవరూ చేయనిదీ-అందుకే... ॥కన్నీ॥

2. మరువ లేను నీ ప్రేమను-మరణము గెల్చిన నా ప్రభువా (2)
మరువని వాడవనీ-నను విడువని వాడవని-అందుకే... ॥కన్నీ॥

# 289

పల్లవి : కృపామయుడా-నీలోన నివసింపజేసినందునా
ఇదిగో నా స్తుతుల సింహాసనం...
నీలో నివసింప చేసినందునా
ఇదిగో నాస్తుతుల సింహాసనం ॥కృపా॥

1. ఏ అపాయము నా గుడారము-సమీపింపనియ్యక (2)
నామార్గములన్నిటిలో-నీవే ఆశ్రయమైనందునా ॥కృపా॥

2. చీకటిలో నుండి వెలుగులోనికి-నన్ను పిలచిన తేజోమయా (2)
రాజవంశములో యాజకత్వము చేసెదను ॥కృపా॥

3. నీలో నిలచి ఆత్మఫలములు-ఫలించుటకొరకై (2)
నాపై నిండుగ-ఆత్మవర్షం కుమ్మరించు ॥కృపా॥

# 290

పల్లవి : క్రైస్తవుడా-సైనికుడా బలవంతుడా-పరిశుద్ధుడా
కదలిరావోయి-నీవు కదలిరా (2)

అ.ప :జాలరీ...మనుషులపట్టు జాలరీ-ఆత్మల కాయు-కాపరీ
అమృత-మందించె-ఆచారి-యేసుకై జీవించే పూజారి ॥క్రీస్తు॥

1. సిలువే నీ స్థావరము-శ్రమలే నీసైన్యము (2)
సాహసమే నీ ధైర్యము-సాక్ష్యమే నీ విజయము ॥కదలి॥

2. త్యాగమే నీ క్షేమము-ప్రార్థనే నీ యౌవ్వనము
వాక్యమే నీ బాణము-విశ్వాసమే నీ ఉద్యమం ॥కదలి॥

3. సత్యమే నీ గమ్యము-సమర్పణే నీ శీలం
యేసే నీ కార్యక్రమం-ప్రేమే నీ పరాక్రమం ॥కదలి॥

4. దేశంలో విదేశంలో-గ్రామంలో కుగ్రామంలో (2)
అడవులలో కొండలలో-పనియెంతో ఫలమెంతో ॥కదలి॥

5. జయించులే శరీరాన్ని–ధరించుకో శిరస్త్రాణాన్ని
బంధించు విషపు సర్పాన్ని–బోధించు యేసు పధాకాన్ని ॥కదలి॥
6. సిద్ధాంతపు గట్టు దుమికిరా–సాకులనే మెట్టులు దిగిరా (2)
దీనుడా కడు ధన్యుడా–విధేయుడా అజేయుడా ॥కదలి॥
7. వాగ్దాన భూమి స్వతంత్రించుకో–అధ్వాన్నపు అడవిదాటి (2)
ముందుకుపో–నీ యిల్లె పెనూయేలు–నీపేరే ఇశ్రాయేలు ॥కదలి॥

# 291

పల్లవి : కోటి కంఠాలతో నిన్ను కీర్తింతును
రాగ భావాలతో నిన్ను ధ్యానింతును (2)
గాత్ర వీణనే మీటి నేను పాడన
స్తోత్ర గీతమే బ్రతుకంత నే పాడన (2) ॥కోటి॥

1. రాగాలు నేను కూర్చనా–సంగీత నాధాలు నే పాడన (2)
హృదయమే నీ ఆలయం (2)
నాలోన నివసించు నా యేసువా (2) ॥కోటి॥
2. యాగంబునై నేను వేడన
సన్నుతి గీతాలు నే పాడన–జీవితం నీకంకితం (2)
స్తుతి యాగమై నేను జీవించన ॥కోటి॥
3. సువార్త నేను చాటన
నీ సాక్షిగా నేను జీవించన (2)
పానార్పణముగా పోయబడిన
నన్నిలలో నడిపించు నా యేసువా ॥కోటి॥

# 292

పల్లవి : గాడాంధకారములో–నేను తిరిగినను
నేనేల భయపడను–నాతోడు నీవుండగా

1. ఎన్నెన్నో ఆపదలు–నన్ను చుట్టినను
నిన్ను తలచినచో–నన్ను విడనాడు
అన్ని కాలముల – నిన్ను స్మరియింతు

ఎన్న రానివయ-నీకున్న సుగుణములు (2) ॥గా॥

2. నాకున్న మనుజులెల్ల-నన్ను విడిచినను
నా దేవా ఎపుడైనా - నన్ను విడిచితివా
నాహృదయ కమలమున నేను నిలిపెదను
నీ పాదకమలమున-నాదేవా కొలిచెదను (2) ॥గా॥

# 293

పల్లవి : మానవుల మేలు కొరకు-జ్ఞానియైన దేవుడు
మానుగ కళ్యాణ పద్ధతి మహిని నిర్ణయించెగా ॥మా॥

1. కానాయను నూరిలో మన కర్త చూచె బెండ్లిని
పానముగను ద్రాక్షారసము దానమొసగె బ్రీతిని ॥మా॥
2. యేసూ వీరిద్దరిని ఏకముగా జేయుమీ దాసులుగను
జేసి వీరి దోషము లెడబాపుమీ ॥మా॥
3. కర్త వీరులకు భార్య భర్తల ప్రేమంబును బూర్తిగ
నీ విచ్చి వీరి బొందుగాను నడుపుమీ ॥మా॥
4. భక్తియు విశ్వాస ప్రేమలు-భావమందు వ్రాయుమీ
ముక్తి సరణి వెదక వీరి భక్తి మిగుల జేయుమీ ॥మా॥

# 294

పల్లవి : పరిశుద్ధుడు-పరిశుద్ధుడు పరిశుద్ధుడూ అని నిత్యము దూతలతో
కొనియాడ బడుచున్న నా యేసయ్యా (2)
వందనం ప్రభు వందనం (2)

1. సర్వలోకం నీ మహిమతో నిండియున్నది దేవా (2)
గొప్ప స్వరముతో ప్రభుయేసు నామమునూ
గాన ప్రతిగానం చేసెద నిరతము
సదమ దానిస నిస మదస (2)
2. నీకంఠ స్వరము వలన గడప కమ్ముల పునాదులు
కదులు చున్నవి దేవా(2)
నా దేహమనే ఆలయమందున

స్తుతి ధూపము వేసెద నిరతం నీకు (2)
సదమ దానిస నిస మదప ॥పరిశుద్ధుడు॥

# 295

పల్లవి : ప్రియ యేసురాజును నేచూచిన చాలు
మహిమలో నేనాయతో నుంటే చాలు
నిత్యమైన మోక్షగృహమునందు చేరి
భక్తుల గుంపులో హర్షించిన చాలు

1. యేసుని రక్తమందు కడుగబడి
వాక్యముచే నిత్యం భద్రపరచబడి
నిష్కళంక పరిశుద్ధులలో పేదన్ నేను
బంగారు వీధులలో తిరిగెదను ॥ప్రియ॥

2. దూతలు వీణలను మీటునపుడు
గంభీరజయధ్వనులు మ్రోగునపుడు
హల్లెలూయా పాటలు పాడుచుండ
ప్రభు యేసుతోను నేను యుల్లసింతున్ ॥ప్రియ॥

3. ముండ్ల మకుటంబైన తలను జూచి
స్వర్ణకిరీటం బెట్టి యానందింతున్
కొరడాతో కొట్టబడిన వీపున్‌జూచి
ప్రతియొక్క గాయమును సంధింతును ॥ప్రియ॥

4. హృదయము స్తుతులతో నింపబడి
నా భాగ్య గృహమును స్మరించుచుండె
హల్లెలూయ ఆమెన్ హల్లెలూయా
వర్ణింప నా నాలుక చాలదయ్యా ॥ప్రియ॥

5. ఆహా యా బూరయెపుడు ధ్వనించునో
ఆహా నాయాశ యెపుడు తీరుతుందో
తండ్రీ నాకన్నీటిని తుడుచునెపుడో
ఆశతో వేచియుండె నా హృదయము ॥ప్రియ॥

# 296

పల్లవి : మహోన్నతుడా–నీ కృపలో నేను నివసించుట
నాజీవిత ధన్యతై యున్నది–మహోన్నతుడా (2)

1. మోడు బారిన జీవితాలను–చిగురింపచేయగలవు నీవు (2)
మారా అనుభవము–మధురముగా–మార్చగలవు నీవు (2) ॥మహా॥
2. ఆకు వాడక ఆత్మ ఫలములు–ఆనందముతో ఫలియించనా
జీవ జలముల ఊటయైనా–నీ యోరను నను నాటితివా ॥మహా॥
3. వాడబారని స్వాస్థ్యమునాకై–పరమందు దాచి యుంచితివా
వాగ్ధాన ఫలము అనుభవింపా–నీ కృపతో నన్ను పిలచితివా ॥మహా॥

# 297

పల్లవి : లెమ్ము తేజరిల్లుము నీకు - వెలుగు వచ్చియున్నది
యెహోవా మహిమ నీపై–ప్రకాశముగా నుదయించె ॥లె॥

1. జనములు నీదు వెలుగునకు పరుగెత్తి వచ్చెదరు
రాజు నీదు ఉదయ కాంతికి వచ్చెదరు ॥లె॥
2. సముద్ర వ్యాపారము నీవైపు త్రిప్పబడును
జనముల ఐశ్వర్యము నీ యొద్దకు వచ్చును ॥లె॥
3. దేవదారు సరళగొంజి చెట్లు నా ఆలయమునకు
తేబడును నాదు పాద స్థలము మహిమపరచెదను ॥లె॥
4. నిన్ను శాశ్వతమైన శోభాతిశయముగా చేతున్
బహు తరములకు సంతోష కారణముగా చేసెదను ॥లె॥
5. వారిలో ఒంటరియైన వాడు పదివందలగును
ఎన్నికలేనివాడు బలమైనట్టి జనమగును ॥లె॥

# 298

పల్లవి : యెహోవ నా మొఱలాలించెను–దన-
మహా దయను నను గణించెను
అహర్నిశల ధైర్యహీనుడగు నా–దుహాయనెడు ధ్వని-
గ్రహించి మనిపెను ॥యెహోవ॥

1. పిశాచి గడిమి బడగొట్టెను-దన-వశాన నను నిలువ బెట్టెను
ప్రశాంత మధుర సు-విశేష వాక్ఫల-నిశాంతమున
జే-ర్చి సేద దీర్చెను ॥యెహోవ॥
2. మదావళము బోలు నామదిన్-దన-ప్రదీప్త వాక్యం కుశాహతిన్
యధేచ్ఛలన్నిటి గుదించి పాపపు-మొదల్ తుదల్
నరికి-దరికి జేర్చెను ॥యెహోవ॥
3. అనీతి వస్త్ర మెడలించెను-యేసునాధు రక్తమున ముంచెను
వినూత్న యత్నమే-దనూని యెన్నడు-గనన్ వినన్
బ్రే-మ నాకు జూపెను ॥యెహోవ॥
4. విలాపమునకు జెవి నిచ్చెను-శ్రమ- కలాపమునకు సెలవిచ్చెను
శిలానగముపై-కిలాగి నను సుఖ-కళావళుల్
మన-సులోన నిలిపెను ॥యెహోవ॥
5. అగణ్య పాపియని త్రోయక-నన్ను గూర్చి తన సుతుని దాచక
తెగించి మృతికొ-ప్పగించి పాపపు-నెగుల్ దిగుల్
సొగ-సుగా నణంచెను ॥యెహోవ॥

# 299

పల్లవి : లేచినాడురా సమాధి గెలిచినాడురా యేసు-లేచినాడురా
సమాధి గెలిచినాడురా-లేతునని తాజెప్పినట్లు
లేఖనములో పలికినట్లు ॥లేచి॥
1. భద్రముగ సమాధిపైని - పెద్దరాతిని యుంచిరి భటులు
ముద్రవేసి రాత్రియంత-నిద్రలేక కావలియున్న ॥లేచి॥
2. ప్రభువు దూతపరము నుండి-త్వరగ దిగి రాతిని పొర్లించి
భళిరదానిపై కూర్చుండె-భయము నొందకావలివారు ॥లేచి॥
3. ప్రొద్దుపొడవక ముందే స్త్రీలు సిద్ధపరచిన సుగంధములు
శ్రద్ధతోడ తెచ్చి యేసుకు-రుద్దుదామని వచ్చిచూడ ॥లేచి॥
4. చూడ వెళ్ళిన స్త్రీలను దూత-చూచి యపుడే వారితోడ
లేదు గలిలయముందుగ పోతున్నాడు-అపుడె లేచినాడని ॥లేచి॥
5. చచ్చిపోయి లేచినాడు-స్వామి భక్తుల కగుపడినాడు

చచ్చినను-నను లేపుతాడు-చావు అంటే భయపడరాదు ॥లేచి॥

6. నేను చేసే పనుల నెరుగు - నేను నడిచే మార్గమెరుగు
నేను చెప్పుమాట లెరుగు-నేను బ్రతికే బ్రతుకు నెరుగు ॥లేచి॥

7. నేను లేచిన యేసునందు-మానక మది నమ్ముకొందు-తాను
నాలో యుండినందున-దయను చేర్చును పరమునందు ॥లేచి॥

8. పాపభారములేదు మనకు-మరణ భయములేదు మనకు
నరక బాధలేదు మనకు - మరువకండి యేసుప్రభుని ॥లేచి॥

9. యేసునందే రక్షణ భాగ్యం-యేసునందే నిత్యజీవం
యేసునందే ఆత్మశాంతి-యేసునందే మోక్షభాగ్యం ॥లేచి॥

10. పాపులకై వచ్చినాడు-పాపులను కరుణించినాడు
పాపులను ప్రేమించినాడు-ప్రాణదానము చేసినాడు ॥లేచి॥

# 300

పల్లవి : ఏది నీ సాక్షము ఏది నీ త్యాగము-యేసువార్తను
చాటింపను-ఏల నిర్లక్ష్యము-లేని రారమ్ము ఏ క్రైస్తవా

1. అపోస్తలు శిష్యులు-అపనిందలు హింసలు
అన్నిటి భరియించిరి-ఆత్మల రక్షించిరి ॥ఏది॥

2. అగ్నికి ఆహుతియై-అసువులు నర్పించిరి
ఆరని నరకాగ్నికి-దూరంబుగా నుండిరి ॥ఏది॥

3. ప్రాణాలు బలియిచ్చిరి-ప్రభునెంతో సేవించిరి
సింహాలకెరయైనను-చింతేమి లేకుండిరి ॥ఏది॥

4. ఆపదలు అపనిందలు-నిర్బంధము బంధము
చెరసాల సంకెళ్ళును-ఇంకేమి లేవిప్పుడు ॥ఏది॥

5. కోతెంతో విస్తారము-కోసెడి వారెవ్వరు
కొంత్తెన కోయంగను-కోరిక కలిగుండవా ॥ఏది॥

6. ప్రభుయేసు శీఘ్రముగ-పరము నుండి వచ్చును
ప్రభున్ నీవు సంధింపనూ-త్వరపడుము ఏ క్రైస్తవా ॥ఏది॥

# 301

పల్లవి : యేసయ్యా–యేసయ్యా–యేసయ్యా–యేసయ్యా
నిన్నే నిన్నే నే కొలుతునయ్యా–నీవే–నీవే–నా రాజువయ్యా
యేసయ్యా–యేసయ్యా–యేసయ్యా–యేసయ్యా (2)

1. కొండలలో–లోయలలో–అడవులలో–ఎడారులలో
నన్ను గమనించి నావా–నన్ను నడిపించినావా ॥యేస॥

2. ఆత్మీయులే నన్ను – అవమానించగా –
అన్యులే నన్ను–అపహసించగా
అండనీవైతివయ్యా–నా కొండ నీవే యేసయ్యా ॥యేస॥

3. మరణచ్ఛాయలో–మెరసిన నీ ప్రేమ
నలిగిన బ్రతుకునకురిసిన నీ కృప
నన్ను బలపరచెనయ్యా–నిన్ను ఘనపరతునయ్యా ॥యేస॥

4. వంచెన వంతెన ఒరిగిన భారాన–పొసగక విసిగిన
విసిరే కెరటాలు–కలలా కడతేర్చినావా
నీ వలలో నను మోసినావా ॥యేస॥

# 302

పల్లవి : ఎవరు నన్ను చేయివిడచినా – యేసు చేయి విడువడు

1. తల్లి ఆయనే తండ్రి ఆయనే – లాలించును పాలించునే
2. వేదన శ్రమలు ఉన్నప్పుడెల్లా – వేడుకొందునే కాపాడునే
3. రక్తము తోడ కడిగివేశాడే – రక్షణ సంతోషం నాకు ఇచ్చాడే
4. ఆత్మచేత అభిషేకించి – వాక్యము చేత నడుపుచున్నాడే

# 303

పల్లవి : కృపలను తలంచుచు–ఆయుష్కాలమంతా
ప్రభుని కృతజ్ఞతతో స్తుతింతున్

1. రూపింపబడుచున్న–ఏ ఆయుధముండినను
నాకు విరోధియై వర్ధిల్లదుయని–చెప్పిన మాట సత్యం ప్రభువు ॥కృ॥

2. కన్నీటి లోయలలోనే కృంగిన వేళలలో

నింగిని చీల్చి వర్షము పంపి నింపెను నా హృదయం యేసు ॥కృ॥
3. సర్వోన్నతుడైనా నా దేవునితో చేరి
సతతము తన కృప వెల్లడిచేయ స్తుతులతో నింపెను–ఇలలో॥కృ॥
4. హల్లెలూయ ఆమేన్ నాకెంతో ఆనందము
సీయోను నివాసం నాకెంతో ఆనందం ఆనందమానందమే ఆమేన్

# 304

పల్లవి :నీ సిలువే నా శరణము (2)
విలువైనా రుధిరాన్ని కార్చి వెలపోసి నన్ను కొన్నావు
ప్రేమా త్యాగం నీవే యేసయ్యా
మహిమ నీకే ఆరోపింతును
1. గాయాలు పొందినావు – వెలివేయబడినావు
నా శిక్ష నీవు పొంది – రక్షణను కనుపరిచావు
నీ ప్రేమ ఇంత అంతని నే తెలుపలేను
నీ కృపను పొంది ఇలలో నే జీవింతును ॥నీ సిలువే॥
2. ప్రాణార్పణముగా నీవు – బ్రతికింపబడినావు
మరణపు ముల్లు విరచి – విజయుడవై లేచావు
వర్ణింప శక్యంగాని – నీ ప్రేమ ప్రకటింతును
నీ సిలువ ప్రేమ వార్తన్ – నే పాడి ప్రకటింతున్ ॥నీ సిలువే॥

# 305

పల్లవి : ఓ ప్రభువా – ఓ ప్రభువా (2)
నీవేనా మంచి కాపరివి నీవేనా మంచి కాపరివి
1. దారి తప్పిన నన్నును నీవు – వెదకివచ్చి రక్షించితివి
నిత్య జీవం నిచ్చిన దేవా (2) నీవేనా మంచి కాపరివి ॥ఓ॥
2. నీవు ప్రేమించిన–గొర్రెలన్నిటిని ఎల్లప్పుడు చేయి విడువక
అంతము వరకు కాపాడుదేవా (2) నీవే నా మంచి కాపరివి ॥ఓ॥
3. ప్రధాన కాపరిగా నీవు నాకై–ప్రత్యక్షమగు ఆఘడియలో
నన్ను నీవు మరువని దేవా (2) నీవే నా మంచి కాపరివి (4) ॥ఓ॥

# 306

పల్లవి : కనలేని కనులేలనయ్యా - వినలేని చెవులేలనయ్య
నినుజూడ మనసాయెనయ్యా-యేసయ్యా

1. ఆకలి గొన్నావు యేసయ్యా-నాకై ఆహారంగా మారావయ్యా (2)
అట్టి జీవాహారమైన నిన్ను-చూడలేనట్టి కనులేలనయ్యా ॥కన॥
2. దాహము గొన్నావు యేసయ్యా-జీవజలములు నాకిచ్చావుగదయ్యా (2)
అట్టి జీవాధిపతి వైన నిన్ను-చూడలేనట్టి కనులేలనయ్యా ॥కన॥
3. మరణించావు యేసయ్యా-మరణించిన నన్ను లేపావు గదయ్యా
అట్టి మరణాధిపతివైన నిన్ను-చూడలేనట్టి కనులేలనయ్యా ॥కన॥
4. రాజ్యము విడిచిన యేసయ్య-నిత్యరాజ్యము నాకిచ్చావుగదయ్యా
అట్టిరాజులకు రాజైన నిన్ను - చూడలేనట్టి కనులేలనయ్యా ॥కన॥

# 307

పల్లవి : ఓ సంఘమా సర్వాంగమా పరలోక రాజ్యపు
ప్రతిబింబమా-యేసయ్యను ఎదుర్కొనగ నీతి
నలంకరించి సిద్ధపడుమా-ఓ సంఘమా వినుమా

1. రాణీ ఓఫిరు అపరంజితో-స్వర్ణ వివర్ణ వస్త్రధారణతో
వీణా వాయిద్య తరంగాలలో-ప్రాణేశ్వరుని ప్రసన్నతతో
ఆనందతైల సుగందాభిషేకము-నొందితివే యేసు నందు (2) ॥ఓ॥
2. క్రీస్తే నిను ప్రేమించెనని తన ప్రాణము నర్పించెనని
స్వస్థపరచె నిర్దోషముగా-ముడత కళంకములేనిదిగా
మహిమయుక్తంబుగా-నిలువగోరె యేసువా సహింతువా తీర్పునాడు(2) ॥ఓ॥
3. చీకటిలో నుండి వెలుగునకు - లోకములో నుండి
వెలుపలకు-శ్రీకర్తగుణాతిశయములను ప్రకటించుటకే
పిలిచెనని గుర్తించుచుంటివా క్రియలను గంటివా
సజీవముగా నున్నావా ॥ఓ॥
4. చల్లగనైనా వెచ్చగనూ-ఉండిన నీకది మేలగును
నులివెచ్చని స్థితి నీకుంటే-బయటకు ఉమ్మివేయ
బడుదువేమో-నీ మనస్సు మార్చుకో-తొలిప్రేమ
కూర్చుకో-ఆ సక్తితో రక్షణ నొందుమా (2) ॥ఓ॥

5. వ్యభిచారులు నరహంతకులు–పోకిరి చేష్ఠలు డాంబికులు
అబద్ధజనకుని యాసనము–యెజెబెలు నీ మధ్య నివశించినా
కృపావరములు–ఆత్మల భారములు ఉజ్జీవదాహము కలదా ॥ఓ॥
6. కడపటి బూర మ్రోగగానే–కనురెప్పపాటున మారెదవా
వడిగా మేఘా సీనుడువై–నడియకాశము పోగలవా
గొఱ్ఱెపిల్ల సంఘమా క్రీస్తేరాజు సంఘమా–రారాజు నెదుర్కొనగలవా ॥ఓ॥

# 308

పల్లవి : నాతో మాట్లాడు ప్రభువా నీవే మాట్లాడుమయ్యా
అ.ప : నీవు పలికితే నాకు మేలయా నీ దర్శనమే నాకు చాలయా
1. నీ వాక్యమే నన్ను బ్రతికించేది – నా బాధలలో నెమ్మది నిచ్చేది
2. నీ వాక్యమే స్వస్థత కలిగించేది – నా వేదనలో ఆదరణనిచ్చేది
3. నీ వాక్యమే నన్ను నడిపించేది –నా మార్గములో వెలుతురునిచ్చేది

# 309

పల్లవి : స్తోత్రము స్తోత్రమని కీర్తన పాడెదము
హల్లెలూయ హల్లెలూయని నిను కొనియాడెదము
అ.ప : ఉల్లసించెదమయ్యా నీ సన్నిధిని
సన్నుతింతుము నిన్నే రారాజువని
1. స్వస్థపరచు దేవుడవు నీవేయని కీర్తన పాడెదము
తృప్తిపరచగలిగి రారాజువని నినుకొనియాడెదము
2. శక్తినీయు దేవుడవు నీవేయని కీర్తన పాడెదము
గొప్ప చేయగలిగిన రారాజువని నిను కొనియాడెదము
3. ఉద్ధరించు దేవుడవు నీవేయని కీర్తన పాడెదము
ఆదరించ గలిగిన రారాజువని నిను కొనియాడెదము

# 310

పల్లవి : హోసన్నా హోసన్నా యేసే రక్షకుడన్నా
పాడాలి యేసన్నా పాటలను ఓరన్నా
1. గద్దించును యేసన్నా–గాలి తుఫాను నన్నా

గడచిపోయె గండాలు-విడిచిపోయే సుడిగుండాలు ॥హో॥

2. నడిచాడు యేసన్నా-నీళ్ళ మీద ఓరన్నా
నడిపాడు పేతురును-నడుపుతాడు నిన్ను నన్ను ॥హో॥

3. యేసుని మాటలన్నా-యేసుని పాటలన్నా
ఎన్న తరము కాదన్నా-చిన్నతనము అనుకోకన్నా ॥హో॥

# 311

పల్లవి : చూచుచున్న దేవుడవయ్యా నన్ను చూచినావు
నీ పేరేమిటో ఎరుగనయ్యా-నా పేరుతో నన్ను పిలిచావయ్యా

1. శారాయి మాటలే విన్నాను-అబ్రాము భార్యనై పోయాను
ఈ అరణ్యదారిలో ఒంటరినై-దిక్కులేక తిరుగుచున్న
హాగరును నేను హాగరును ॥చూచు॥

2. ఇష్మాయేలుకు తల్లినైతిని-అయిన వారితో త్రోసివేయబడితిని
కన్న కొడుకు మరణమును చూడలేక-తల్లడిల్లిపోతున్న
తల్లిని-అనాధ తల్లిని ॥చూచు॥

3. పసివాడి మొరను ఆలకించావు-జీవజలము నిచ్చి బ్రతికించావు
నీ సంతతిని దీవింతునని-వాగ్ధానమిచ్చిన
దేవుడవు గొప్పదేవుడవు ॥చూచు॥

# 312

పల్లవి : అయ్యా నిన్నొక్కసారి నేను చూడాలి-నా గుండెలోని బాధ చెప్పాలి
అమ్మ నాన్న అన్నియు నీవేనయ్యా-ఆదుకో ఆదుకుని ఆదరించయా

1. కోడి తన పిల్లలను రెక్కచాటున - దాచుంచి కాపాడునట్లు
నన్ను కాయుము నన్ను దాయుమా (2)
అయ్యా యేసయ్యా, అయ్యా యేసయ్యా ॥అయ్య॥

2. చిన్న గొర్రె పిల్లను నేను ఎత్తి ఆదుకో-ఒక్క అడుగు వేయలేనాయా
సేద తీర్చుము - విశ్రాంతి నియ్యుము
అయ్యా యేసయ్యా, అయ్యా యేసయ్యా ॥అయ్య॥

3. తండ్రి తన కుమారుని ఎత్తికొనునట్లు దేవుడే నన్ను మోసెను

యెహోవా భుజమే నాకు సుఖము
అయ్యా యేసయ్యా అయ్యా యేసయ్యా ॥అయ్య॥

4. పక్షిరాజు పిల్లలను గూడినుండి లేపి రెక్కపైన మోయునట్లు
ఎదుగజేసెను నను ఎగురువేసెను
అయ్యా యేసయ్యా-అయ్యా యేసయ్యా ॥అయ్య॥

# 313

పల్లవి : జగతికి వెలుగును తెచ్చెనులే క్రిస్మస్
వసంత రాగం పాడింది క్రిస్మస్
రాజుల రాజు పుట్టిన రోజు క్రిస్మస్
మనమంతా పాడే రోజు క్రిస్మస్

1. ఈ ధాత్రిలో కడుదీనుడై యేసు పుట్టెను బెత్లెహేములో (2)
తన స్థానం పరమార్థం విడిచాడు యేసు
నీ కోసం నా కోసం పవళించే పాకలో (2) ॥జగతి॥

2. ఇమ్మానుయేలుగా ఆదరించెను
దైవమానవుడు యేసుదేవుడు (2)
నీతోడు నాతోడు ఉంటాడు ఎప్పుడు
ఏ లోటు ఏ కీడు రానియ్యడు ఎన్నడు (2) ॥జగతి॥

# 314

పల్లవి : నాదంటు లోకాన ఏది లేదయ్యా
ఒక వేళ ఉందంటే నీవిచ్చినదే ప్రభువా (2)
నీదే నీదే బ్రతుకంతా నీదే (2)

1. నాకు ఉన్న సామర్థ్యం - నాకు ఉన్న సౌకర్యం
నాకు ఉన్న సౌభాగ్యం - నాకు ఉన్న సంతానం
ఆరగించె ఆహారం అనుభవించె ఆరోగ్యం (2) కేవలం నీదేనయ్యా(2)

2. నాకు ఉన్న ఈ బలం - నాకు ఉన్న ఈ పొలం
త్రాగుచున్న ఈ జలం - నిలువ నీడ ఈ గృహం (2)
నించి ఉన్న ఈ స్థలం - బ్రతుకుచున్న ప్రతిక్షణం (2)
కేవలం నీదేనయ్యా (2)

# 315

పల్లవి : ప్రతి రోజు చూడాలని నా ప్రభువైన యేసయ్యను
పలుమార్లు చూడాలని నా ప్రియుడైన యేసయ్యను
తనివితీర చూసిన నా యేసయ్య రూపము
నా హృదయమే పొంగి పొర్లును నా మనస్సే సంతోషించును (2)

1. ఆకాశమందున రారాజుగా వచ్చును
భూజనులందరు - రొమ్ముకొట్టుకొనుచుందురు (2)
కడభూర ధ్వని వినిపించును-పరలోక సైన్యముతో వచ్చును ॥నా॥

2. పరలోకముందున పరిశుద్ధ దూతలతో
పరిశుద్ధుడు పరిశుద్ధుడని స్తుతియింపబడుచుండును
జీవ జలము నొద్దకు నడిపించును ప్రతి భాష్ప బిందువు
తుడిచివేయును

# 316

పల్లవి : ఎవరైనా ఉన్నరా ఎచటైనా ఉన్నారా - ఈలాటి స్నేహితుడు
నా యేసయ్యలాంటి మంచి స్నేహితుడు
ప్రేమించి ప్రాణం పెట్టిన గొప్ప స్నేహితుడు

1. హేతువేమి లేకుండా లాభమేమి పొందకుండా
ప్రేమ చూపువారు లేరు లోకమందునా
నేను కోరుకోకుండా నా కోసము
తనకు తాను చేసినాడు సిలువ యాగము

2. అంతస్థులు లేకుండా అర్హతలు చూడకుండా
జతను కోరువారు దొరకరు ఎంత వెదికినా
నీచుడనని ఎంచకుండా నా కోసము
మహిమనంత వీడినాడు ఏమి చిత్రము (2)

3. స్వార్ధమేమి లేకుండా ఫలితం ఆశించకుండా
మేలుచేయువారు ఎవరు విశ్వమందున
ఏమి దాచుకోకుండా నా కోసము
ఉన్నదంత ఇచ్చినాడు ఏమి త్యాగము (2)

# 317

పల్లవి : మరుమలేను మరువలేను మరువలేనయ్యా
నీ ప్రేమ చరితం – ఆ ఘోర మరణం (2)
యేసయ్యా యేసయ్యా యేసయ్యా –దయామయా ఓ...ఓ...ఓ...

1. బలిపశువుగా నా పాపము కొరకై–బలియై పోతివయ్యా
నోరు తెరువక భారపు సిలువను భరియించి ఓర్చితివా నాకై భారము మోసితివా
యేసయ్యా యేసయ్యా యేసయ్యా–దయామయా ఓ...ఓ...ఓ...

2. పంచ గాయములతో కారుచున్న రుధిరం–నిను మంచి వేసెనయా
దోషరహితుడా హేతువులేక–నిను ద్వేషించిరయ్యా–పగపట్టి చంపిరయ్య
యేసయ్యా యేసయ్యా యేసయ్యా–దయామయా ఓ...ఓ...ఓ...

3. ఏ దరిగానక తిరిగిన నన్ను–నీ దరి చేర్చితివే మార్గము నీవై
సత్యము నీవై–జీవము నీవైతివే– నా సర్వము నీవైతివే
యేసయ్యా–యేసయ్యా–యేసయ్యా–దయామయా ఓ...ఓ...ఓ...

# 318

పల్లవి : నాకు ఆధారము – నాకు ఆశ్రయము
నాకు ఆదరణ – నా నిరీక్షణ
అ.ప : యేసు యేసు – యేసు క్రీస్తొక్కడే హల్లెలూయ (2)

1. పలు ప్రశ్నలకు – పలు సమస్యలకు
పలు శోధనలకు – జవాబు ఒక్కడే (2) ॥యేసు॥

2. పలు నిందలకు – పలు చింతలకు
పలు వేదనలకు – జవాబు ఒక్కడే (2) ॥యేసు॥

3. పలు వ్యాధులకు – పలు బాధలకు
పలు దెబ్బలకు – జవాబు ఒక్కడే (2) ॥యేసు॥

# 319

పల్లవి : సొంతమైపోవాలి నా యేసుకు
మిళితమైపోవాలి నా ప్రియునితో

సొంతమై మిళితమై యేసుతో ఏకమై
ఎగిరి వెళ్ళిపోవాలి నా రాజుతో – లీనమైపోవాలి ఆ ప్రేమలో

1. నా ప్రియుడు నా కొరకు చేతులు చాచి
నా వరుడు కలువరిలో బలి ఆయెను
బలియైనదానికే నా జీవితం అర్పించు కొనుటేనా
ధర్మము మర్మము యేసుతో జీవితం

2. పరదేశిగా నేను వచ్చానిలా
తన ప్రేమ కీర్తిని చాటాలని
ప్రియుని కోసమే బ్రతికెదను
కాపాడు కొందును నా సాక్ష్యము –
యేసుతో జీవితం పరమున శాశ్వతం

# 320

పల్లవి : పరలోకమే నా అంతఃపురం – చేరాలనే నా తాపత్రయం (2)
యేసు దేవరా – కనికరించవా దారి చూపవా (2)

1. స్వల్పకాలమే ఈ లోక జీవితం –నా భవ్య జీవితం– మహోజ్వలం
మజిలీలు దాటే మనోబలం – నీ మహిమ చూసే మధుర క్షణం
వీక్షించు కన్నులు విశ్వాస జీవితం నాకు ఇయ్యవా ॥పర॥

2. పాపము నెదిరించు శక్తిని నాకివ్వు
పరులను ప్రేమించే మనసే నాకివ్వు
ఉద్రేక పరచే దురాత్మను – ఎదిరించి పోరాడే శుద్ధాత్మను (2)
మోకాళ్ళ జీవితం కన్నీటి అనుభవం నాకు నేర్పువా ॥పర॥

# 321

పల్లవి : నీతోనే నుండుటయే – జీవిత వాంఛయ్యా
నీ చిత్తం నెరవేర్చుటకు – హృదయ తపనయ్యా ॥2॥
యేసయ్యా నిన్నే కదా! నా ముందు నిలిపేను ॥2॥

1. నా కొరకు అన్నియు చేయువాడా – చేసి ముగించువాడా ॥2॥
నా బరువు – నా బాధ్యత నీపాద చెంత దించితివే ॥2॥

యేసయ్య నిన్నే కదా......

2. కరుణయు కృపయు నిరంతర శాంతియు,
వినయము ఉన్నవాడా ॥2॥
నా జీవితం - నశియించిక కాపాడువాడా నా కాపరి ॥యేసయ్య॥

3. ఎబినేజర్ ఎల్ ఎలియా - ఎల్లప్పుడు ఉన్నవాడా ॥2॥
ఎల్‌షడాయ్ శక్తి పరుడా ఎల్‌రోయి నను చూచువాడా ॥2॥

# 322

పల్లవి : స్తుతి స్తోత్రములు చెల్లింతును
స్తుతి గీతమునే పాడెదను హోసన్నా...హోసన్నా..

1. ప్రభు ప్రేమకు నే పాత్రుడనా? ప్రభు కృపలకు నే నర్హుడనా
హోసన్నా....హోసన్నా నను కరుణించినా నా యేసుని
నా జీవిత కాలమంతా స్తుతించెదను హల్లెలూయ హల్లెలూయ॥స్తుతి॥

2. యేసుని ప్రేమను చాటెదను నా యేసుని కృపలను ప్రకటింతును
హల్లెలూయా హల్లెలూయా యేసుకు సాక్షిగా నేనుందును
యేసు కొరకే నే జీవింతును హల్లెలూయా హల్లెలూయా ॥స్తుతి॥

# 323

పల్లవి : యేసయ్య నా హృదయాభిలాష నీవేనయ్యా
మెస్సయ్య నా తియ్యని తలంపులు నీవేనయ్యా

1. పగలు మేఘస్తంభమై - రాత్రి అగ్ని స్తంభమై
నా పితరులను ఆవరించి ఆదరించిన మహనీయుడవు
పూజ్యనీయుడా నీతిసూర్యుడా
నిత్యము నా కనుల మెదలుచున్నవాడా ॥యేసయ్య॥

2. ఆత్మీయ పోరాటాలలో శత్రువు తంత్రాలన్నిటిలో
మెలకువ కలిగి ఎదిరించుటకు శక్తితో నింపిన షాలేమ్ రాజా
విజయశీలుడా - పరిశుద్ధాత్ముడా
నిత్యము నాలోనే నిలిచియున్నవాడా ॥యేసయ్య॥

# 324

పల్లవి : కీర్తించెదను - నీతి సూర్యుని
సర్వశక్తుని - సన్నుతించెదను
పరవశమొంది ఈ శుభవేళ వేనోళ్ళ పాడి పొగడెదను ॥కీ॥

1. లోకములో ఉన్నవాని కంటే నాలో ఉన్నవాడు శక్తిమంతుడు
ఊహలకందని క్రియలు చేసే ఉన్నవాడు అనువాడు యేసే ॥పర॥
2. వేల్పులందరిలో ఘనుడవు నీవే పిలచిన పలికే దైవము నీవే
మార్గము సత్యము జీవము నీవే మము నడిపించు కాపరి నీవే ॥పర॥
3. ప్రధాన దూత శబ్దముతో దేవదూతల సైన్యముతో
రాజాధిరాజుగా ఏతెంచినప్పుడు మధ్యాకాశంలో నిన్ను ఎదుర్కొందును
॥పర॥

# 325

పల్లవి : నిత్యానంద గృహము మనకై యేసు-సిద్ధపరచి పరమందున
మరలా వచ్చి మనలను యేసు-తానుండు స్థలముకుకొనిపోవును

1. అశాశ్వత లోకంలో-యాత్రికులం పరదేశులం
స్థిర నివాసము లేదు ఇలలో-యేసే ఆశ్రయం ॥మరల॥
2. పరము నుండి వరుడైన యేసు-మధ్యాకాశమునకు ఏతెంచును
సిద్దపడిన వధు సంఘమును మేఘాలపై ప్రభు కొనిపోవును
కన్నీరు లేదు ఆవేదన లేదు నిత్యము ప్రభుతో ఆనందము

# 326

పల్లవి : మధుర స్వరములతో - మ్రోగు తాళముతో
మృదంగ వీణలతో - మహిమ స్తోత్రముతో
మహోన్నతుడా నిన్నే - మనసార స్తుతియింతును ॥మధుర॥

1. సమానులెవ్వరు నీకు - సర్వశక్తి సంపన్నుడా
సూర్యకాంతి వంటి నీవు - నిత్య సింహాసనాసీనుడా ॥మధుర॥
2. బల సౌందర్యము నీవు -భక్త జనప్రియ పాలకుడే
భూమ్యకాశము సృజించినావు-నిత్య స్తుతి పాత్రుడవు నీవు ॥మధుర॥

3. దీర్ఘశాంతుడ నీవు-దయారస పరిపూర్ణుడవు
దావీదు దేవ దేవుడవు-దివ్య సుందర రూపడవు (2) ॥మధుర॥

# 327

పల్లవి : వధగొట్టెపిల్ల యేసురక్తము-పాపమెల్ల పరిహరించి శాపం బాపును
ఓ పాపిరా యేసునొద్దకు ఈ క్షణమే శాపం బాపును
తన యెద్దకు వచ్చివారిని ఎంత మాత్రము ప్రభు త్రోసివేయడు

1. సిలువలో చూడుము ఆ ప్రేమ మూర్తి - యేసు దేహమును
తనువంతయు రక్తధారలు - నీకై బలియాయెను(2)
ఏ రీతిగా నీవు త్రోసివేతువు నీపై చూపిన ఆ ప్రభు
ప్రేమను ఇప్పుడే నీవు పరగెడుచురమ్ము జాగు చేయక
త్వరపడుచు రమ్ము

2. ప్రభుని గాయము స్వస్థపరచును నీవు నమ్మినచో
ప్రభుని ఆత్మ జయము నిచ్చును పాపమంతటిపై
యేసురక్తము శక్తిగలది మరణ దూతయు దాటి పోవును
నిత్య నరకము తప్పించుకొందువు పరమున
సదా ప్రభుతోడ నుందువు

# 328

పల్లవి : రాజుల రాజుల రాజు సీయోను రారాజు
సీయోను రారాజు నా యేసు
పై నున్న యెరుషలేము నా గృహము

1. తల్లి గర్భము నుండి వేరుచేసి తండ్రి ఇంటి నుండి నన్ను పిలిచి
సీయోను కొరకే నన్ను ఏర్పరచిన సీయోను రారాజ నాయేసు ॥రాజుల॥

2. నిషేధించబడిన రాయి సీయోను మూలరాయి
ఎన్నికలేని నన్ను ఎన్నుకొనిన సీయోను రారాజు నాయేసు

# 329

పల్లవి : కలువరిగిరిలో సిలువదారియై వ్రేలాడితివా నా యేసయ్యా

1. అన్యాయపు తీర్పునొంది ఘోరమైన శిక్షను

ద్వేషాగ్ని జ్వాలలో – దోషివై నిలిచావా?
నా దోష క్రియలకై సిలువలో బలియైతివా?
నీ ప్రాణ క్రయధనముతో రక్షించితివా? ॥కలువరి॥

2. దారి తప్పిపోయిన గొర్రెనై తిరిగిన
ఏ దారి కానరాక సిలువ దారికి చేరాను
ఆఖరి రక్తపు బొట్టును నా కొరకై ధారపోసి
నీ ప్రాణాత్యాగముతో విడిపించితివా ॥కలువరి॥

# 330

పల్లవి : యేసు రాజు రాజులరాజై
త్వరగా వచ్చుచుండె త్వరగా వచ్చుచుండే
హోసన్నా జయమే హోసన్నా జయం మనకే

1. యోర్దాను ఎదురైనా – ఎఱ్ఱ సముద్రం పొంగి పొర్లినా
భయములేదు జయము మనకే
విజయ గీతము పాడెదము ॥హోసన్న జయమే॥

2. శరీర రోగమైనా అది ఆత్మీయ వ్యాధియైనా
యేసు గాయముల్ స్వస్థపరచును
రక్తమే రక్షణ నిచ్చున్ ॥హోసన్న జయమే॥

3. హల్లెలూయ స్తుతి మహిమ – ఎల్లప్పుడు
హల్లెలూయ స్తుతి మహిమ యేసు రాజు మనకు
ప్రభువు – త్వరగా వచ్చుచుండే ॥హోసన్న జయమే॥

# 331

పల్లవి : శాశ్వత కృపను నేను తలంచగా
కానుకనైతిని నీ సన్నిధిలో

1. నా హృదయ మెంతో జీవముగల దేవుని
దర్శింప ఆనందముతో కేకలేయుచున్నది
నా దేహమెంతో నీకై ఆశించే ॥శాశ్వత॥

2. దూతలు చేయని – నీ దివ్య సేవను

ధూళినైన నాకు – చేయ కృప నిచ్చితివి
ధూపార్తిని చేపట్టి చేసేద ॥శాశ్వత॥

3. భక్తిహీనులతో నివసించుట కంటేను
నీ మందిరావరణములో ఒక్క దినము గడుపుట
వేయి దినాల కంటే శ్రేష్ఠమైనది ॥శాశ్వత॥

4. సీయోను శిఖరాన – సిలువ సితారతో
సింహాసనం ఎదుట క్రొత్త పాట పాడెద
సీయోను రారాజువు నీవెగా ॥శాశ్వత॥

5. నూతనమైన ఈ జీవమార్గమందున
నూతన జీవము ఆత్మాభిషేకము
నూతన సృష్టిగా నన్ను మార్చెను ॥శాశ్వత॥

# 332

పల్లవి : సరిరారెవ్వరూ నా ప్రియుడైనా యేసయ్యకు
సర్వము నెరిగిన సర్వేశ్వరునికి
సరిహద్దులు లేని పరిశుద్ధునికి

1. నమ్మదగిన వాడే నలుదిశల నెమ్మది కలుగ జేయువాడే
నా జీరు వ్రతము జీవితమంతా అనుసరించినాడే
నాకై నిలువెల్ల సిలువలో నలిగి కరిగినాడే ॥సరి॥

2. ఆరోగ్య ప్రదాతయే సంపూర్ణ స్వస్థత అనుగ్రహించువాడే
ఆశ్చర్య క్రియలు జీవితమంతా చేయుచు తిరిగినాడే
నాకై కొరడాల దెబ్బలను అనుభవించినాడే ॥సరి॥

3. పునరుత్థానుడే జయశీలి మృతిని జయించి లేచినాడే
శ్రేష్ఠమైన పునరుత్థాన బలము యిచ్చినాడే
నాకై అతి త్వరలో మహిమతో రానై యున్నవాడే ॥సరి॥

# 333

పల్లవి : యవ్వనుడా కదలిరా యేసువైపు సాగిరా
నిత్యజీవ మార్గమున దారి ఉన్నది

నీ త్రోవకు అది వెలుగై యున్నది

1. పాపమనే సంకెళ్ళచే చిక్కియున్నావా
పాపమనే ఊబిలో పడియున్నావా
పాపమనే ఊబినుండి లేపిన యేసుని
వేడుకో సోదరా – వేడుకో సోదరి ॥యవ్వ॥

2. యవ్వనముందని నీవు ఎగురుచుంటివా
వయసు ఉందని నీవు విఱ్ఱ వీగుచుంటివా
రేపు నీది కాదని నీవు యోచించుమా
యేసే రక్షకుడని నేడే నమ్ముమా ॥యవ్వ॥

3. యేసు చెంత నిజమైన ప్రేమ ఉన్నది
ఆ ప్రేమలో నిత్య ఆనందమున్నది
ఆ ప్రేమను కోరుతూ యేసు వైపు సాగిరా
వేడుకో సోదరా – వేడుకో సోదరి ॥యవ్వ॥

# 334

పల్లవి : నా హృదయాన కొలువైన – యేసయ్యా
నా అణువణువు నిన్నే – ప్రస్తుతించేనే కీర్తనీయుడా
నా హృదయార్పణతో ప్రణమిల్లెదనే
నీ సన్నిధిలో పూజార్హుడా

1. అగ్ని ఏడంతలై – మండుచుండినను
అగ్ని జ్వాలలు తాకలేదులే నీ ప్రియుల దేహాలను
అగ్ని బలము చల్లారెనే – శత్రు సమూహమే అల్లాడెనే
నేనూ నీ స్వాస్థ్యమే – నీవు నా సొంతమే
నా స్తోత్రబలులన్ని నీకేనయ్యా ॥నా హృదయాన॥

2. అంతా వ్యర్థమని – వ్యర్థులైరెందరో
నా గురి నీపై నిల్పినందుకే – నా పరుగు సార్థకమాయెనే
నీ యందు పడిన ప్రయాసము – శాశ్వత కృపగా నా యందు నిలిచెనే
నీపై విశ్వాసమే నన్ను బలపరచేనే
నా స్వరమెత్తి నిన్నె కీర్తింతును ॥నా హృదయాన॥

3. విత్తినది ఒకరు - నీరు పోసింది వేరొకరు
ఎరువు వేసింది ఎవ్వరైననూ వృద్ధి చేసింది నీవే కదా
సంఘ క్షేమాభివృద్ధికే - పరిచర్య ధర్మము నియమించినావే
నీ ఉపదేశమే నన్ను స్థిరపరచేనే
నా సర్వము నీకే అర్పింతును ॥నా హృదయాన॥

# 335

పల్లవి : నమ్మి నమ్మి - మనుష్యలను నీవు నమ్మి నమ్మి
పలుమార్లు మోసపోయావు
ఇలా ఎంత కాలము నీవు - సాగిపోదువు

1. రాజులను నమ్మి - బహుమతిని ప్రేమించిన
బిలాము ఏమాయెను? దైవదర్శనం కోల్పోయెను
నా యేసయ్యను నమ్మిన యెడల
ఉన్నత బహుమానము నీకు నిశ్చయమే ॥నమ్మి నమ్మి॥

2. ఐశ్వర్యము నమ్మి - వెండి బంగారము ఆశించిన
ఆకాను ఏమాయెను - అగ్నికి ఆహుతి ఆయెను
నా యేసయ్యను నమ్మిన యెడల
మహిమైశ్వర్యము నీకు నిశ్చయమే ॥నమ్మి నమ్మి॥

3. సుఖభోగము నమ్మి - ధనాపేక్షతో పరుగెత్తిన
గెహాజి ఏమాయెను? - రోగమును సంపాదించెను
నా యేసయ్యను - నమ్మిన యెడల
శాశ్వతమైన ఘనత నీకు నిశ్చయమే ॥నమ్మి నమ్మి॥
నమ్ముట నీ వలన అయితే నా యేసయ్య మహిమను నీవు చూచెదవు

# 336

పల్లవి : రాజ జగమెరిగిన నా యేసు రాజా
రాగాలలో అనురాగాలు కురిపించిన
మన బంధము అనుబంధము
విడదీయగలరా - ఎవరైనను మరి ఏదైనను?

1. దీనస్థితియందున – సంపన్న స్థితియందున
నడచినను – ఎగిరినను సంతృప్తి కలిగి యుందునే
నిత్యము ఆరాధనకు నా ఆధారము
స్తోత్రబలులు నీకే అర్పించెద యేసయ్య ॥రాజ॥

2. బలహీనతల యందున – అవమానముల యందున
పడినను కృంగినను నీ కృప కలిగి యుందునే
నిత్యము ఆరాధనకు – నా ఆధారమా
స్తోత్రబలులు నీకే – అర్పించెద యేసయ్య ॥రాజ॥

3. సీయోను షాలేము – మన నిత్య నివాసము
చేరుటయే నా ధ్యానము – ఈ ఆశ కలిగి యుందునే
నిత్యమే ఆరాధనకు – నా ఆధారమా
స్తోత్రబలులు నీకే – అర్పించెద యేసయ్య ॥రాజ॥

# 337

పల్లవి : యూదా స్తుతి గోత్రపు సింహమా
యేసయ్యా నా ఆత్మీయ ప్రగతి నీ స్వాధీనమా
నీవే కదా నా ఆరాధనా
ఆరాధనా స్తుతి ఆరాధనా – ఆరాధనా స్తుతి ఆరాధనా

1. నీ ప్రజల నెమ్మదికై రాజాజ్ఞ మార్చింది నీవేనని
అహమును అణచి అధికారులను అధముల జేసిన నీకు
అసాధ్యమైనది ఏమున్నది – అసాధ్యమైనది ఏమున్నది ॥యూదా॥

2. నీ నీతి కిరణాలకై నా దిక్కు దిసలన్ని నీవేనని
అనతి కాలాన ప్రథమ ఫలముగా పక్వపరచిన నీకు
అసాధ్యమైనది ఏమున్నది – అసాధ్యమైనది ఏమున్నది ॥యూదా॥

3. నీ వారసత్వముకై నా జయము కోరింది నీవేనని
అత్యున్నతమైన సింహాసనమున నాకిచ్చుటలో నీకు
అసాధ్యమైనది ఏమున్నది – అసాధ్యమైనది ఏమున్నది ॥యూదా॥

# 338

పల్లవి : నిరంతరం నీతోనే జీవించాలనే ఆశ నన్నిల బ్రతికించుచున్నది
నా ప్రాణేశ్వరా - యేసయ్య నా సర్వస్వమా - యేసయ్య

1. చీకటిలో నేనున్నప్పుడు-నీ వెలుగు నాపై ఉదయించెను
నీలోనే నేను వెలగాలని-నీ మహిమ నాలో నిలవాలని
పరిశుద్ధాత్మ అభిషేకముతో-నన్ను నింపుచున్నావు నీ రాకడకై ॥నిర॥
2. నీ రూపము నేను కోల్పోయినా - నీ రక్తముతో కడిగితివి
నీతోనే నేను నడవాలని - నీ వలనే నేను మారాలని
పరిశుద్ధాత్మ వరములతో-అలంకరించుచున్నావు నీ రాకడకై ॥నిర॥
3. తొలకరి వర్షపు జల్లులతో - నీ పొలములోనే నాటితివి
నీలోనే చిగురించాలని - నీలోనే పుష్పించాలని
పరిశుద్ధాత్మ వర్షముతో - సిద్ధపరచుచున్నావు నీ రాకడకై ॥నిర॥

# 339

పల్లవి : వర్ధిల్లెదము మన దేవుని మందిరమందు నాటబడిన వారమై
నీతిమంతులమై - మెవ్వ వేయుదుము
యేసురక్తములోనే - జయము మనకు జయమే
స్తుతి స్తోత్రములోనే - జయము మనకు జయమే

1. యెహోవా మందిర ఆవరణములో-ఎన్నెన్నో మేలులు కలవు
ఆయన సన్నిధిలోనే నిలచి-అనుభవింతుము ప్రతి మేలును ॥వర్ధి॥
2. యేసయ్య సిలువ బలియాగములో-అత్యున్నత ప్రేమ కలదు
ఆయన సముఖములోనే నిలచి-పొందెదము శాశ్వత కృపను ॥వర్ధి॥
3. పరిశుద్ధాత్ముని అభిషేకములో - ఎంతో ఆదరణ కలదు
ఆయన మహిమైశ్వర్యము మన దు:ఖము సంతోషముగా మార్చును

# 340

పల్లవి : నా జీవిత భాగస్వామివి నీవు
నా ప్రాణముతో పెనవేసుకున్నావు నీవు
నాకే సమృద్ధిగా నీ కృపను పంచావు

నా యేసు రాజా - కృపా సాగరా అనంత స్తోత్రార్హుడా

1. నీ దయగల కనుసైగలే ధైర్యపరచినవి
నీ అడుగుజాడలే నాకు త్రోవను చూపినవి
నీ రాజ్య పౌరునిగా నన్ను మార్చితివి
నీ సైన్యములో నన్ను చేర్చితివి ॥నా జీవిత॥

2. నీ దయగల మాటలే చేరదీసినవి
నీతి నియమాలలో నన్ను నడిపించుచున్నవి
నీ కృపయే ధ్వజముగ నా పైన నిల్పితివి
నీ విందుశాలకు నను చేర్చితివి ॥నా జీవిత॥

3. నీ దయగల తలపులే రూపునిచ్చినివి
నీదు హస్తములే నన్ను నిర్మించుచున్నవి
నీ చిత్తమే నాలో నెరవేర్చుచున్నావు
నీ అంత:పురములో నను చేర్చుదువు ॥నా జీవిత॥

# 341

పల్లవి : ఆకాంక్షతో - నేను కనిపెట్టుదును
ప్రాణేశ్వరుడైన - యేసుని కొరకై

1. పావురము - పక్షులన్నియును
దు:ఖారావం అనుదినం చేయునట్లు
దేహవిమోచనము కొరకై నేను
మూల్గుచున్నాను సదా ॥ఆకాంక్ష॥

2. గువ్వలు - గూళ్ళకు ఎగుయునట్లు
శుద్ధులు తమ గృహమును చేరుచుండగా
నా దివ్య గృహమైన సీయోనులో
చేరుట నా ఆశయే ॥ఆకాంక్ష॥

# 342

పల్లవి : స్తుతి గానమా - నా యేసయ్య
నీ త్యాగమే - నా ధ్యానము నీ కోసమే - నా శేష జీవితం

1. నా హీనస్థితిని చూచి నా రక్షణ శృంగమై
నా సన్నిధి నీ తోడని నను ధైర్యపరచిన నా నజరేయుడా ॥స్తుతి॥
2. నీ కృపా పొందుటకు ఏ యోగ్యత లేకున్నను
నీ నామ ఘనతకే నా శాశ్వత నీ కృపతో నన్ను నింపితివా॥స్తుతి॥

# 343

పల్లవి : ఏమయ్యో ఏమనుకున్నావు యేస్సయంటే ఏమనుకున్నావు
ఏమయ్యో ఏమనుకున్నావు యేస్సయంటే ఏమనుకున్నావు
1. పాట పాడమన్నాడు - ప్రార్థించమన్నాడు
పాటపాడి ప్రార్థిస్తే - ప్రక్కనుంటానన్నాడు ॥ఏ॥
2. తోడు నేనన్నాడు - నీడ నేనన్నాడు
వేడుకతో వేడుకుంటే వెంట వస్తానన్నాడు ॥ఏ॥
3. చంటిపాపలాగ నిన్ను సాకుతానన్నాడు
కంటిపాపలాగ నిన్ను కాచుతానన్నాడు (2)
అమ్మలాగ నాన్నలాగ ఆదుకుంటానన్నాడు ॥ఏ॥

# 344

పల్లవి : గళమెత్తి పాడినా - స్వరమాలపించినా
నా గానము యేసు నీ కోసమే
నా ధ్యానము యేసూ నీ కోసమే
1. నశియించి పోయెనన్ను బ్రతికించినావు
కృశియించిపోయె నాలో వసియించినావు
నీ కార్యము వివరించెదన్
నీ నామము హెచ్చించెదన్
నాకున్న సర్వమా ఏకైక దైవమా
2. మతి లేక తిరిగే నన్ను సరిచేసి నావే
గతిలేని నా బ్రతుకునకు గురి చూపినావే
నీలో అతిశయించెదన్ నీలో ఆనందించెదన్
నాకున్న సర్వమా ఏకైక దైవమా

3. శ్రమచేత నలిగిన నన్ను కరుణించితివే
కృపచేత ఆపద నుండి విడిపించినావే
నీ నీతిని వర్ణించెదన్
నీ ప్రేమను  ప్రకటించెదన్
నాకున్న సర్వమా ఏకైక దైవమా

# 345

పల్లవి : కోయిలమ్మ పాటలా నేను పాడలేనులే
ఆశల సంగీతిలో పలికేను నీ స్వరములే...
సిరులు ఎంత మలచిన నీకు సాటి రావులే
యేసు నీదు సేవలో ఈ హృదయం నీదిలే
హల్లెలూయ ప్రభు హల్లెలూయ

1. విరులు తరులు నన్నేమని పిలిచిన
నీదు సేవలో కడదాక సాగెద....(2)
స్వార్థ చింతలో హృదయ కదిలి వెళ్ళిన
ఓదు తప్పని ప్రభు మందలించినా

2. సిరులు వరులు నన్నే మురిపించినా
నీదు బాటలో ఈ పయనం ఆగునా (2)
పరలోకపు గగనంలో అమర జ్యోతినై
వెలుగు చూపగ వెన్నంటి నడపవా

3. గెలవడానికే పుట్టించాడు
గెలుపు బాటలో యేసు నిన్నుంచాడు
అలసిపోక పరుగెత్తాలి
గెలుపు కోసం శ్రమించాలి
గురివైపే సాగాలి గమ్యాన్ని చేరాలి

4. పరిశుద్ధతనే ఆశించాడు
మహిమ కోసమె నిన్ను నియమించాడు
దైవతోటలో పని చెయ్యాలి
జీవ మార్గం ప్రకటించాలి

ఉత్సాహం కావాలి ఉజ్జీవం రావాలి
5. వరములు ఎన్నో నికిచ్చాడు
ఫలములిమ్మని నీకు సూచించాడు
కీడు చేయుట మానెయ్యాలి
నోట దీవెన రానియ్యాలి
అందరికీ నీ బ్రతుకు మాదిరిగా ఉండాలి

# 346

పల్లవి : కథకాదు కల్పన కాదు యేసుని జన్మము
శిధిలపు బ్రతుకున శుభమును గూర్చి
నిజమగు బహుమానము

1. మనిషి జననం కొందరికే ఆనందమునిచ్చును
మరల వెంటనే పొందినదంతా ఆవిరి కావచ్చును
యేసుని జననం సర్వజనులకు సంతోషము తెచ్చెను
శాశ్వత జీవం కలిగించుటకు మార్గము ఏర్పరచెను
2. మనిషి జీవితం కొందరికే ఉపయోగమునిచ్చును
కొన్నితరముల చరిత్ర యందు లిఖితం కావచ్చును
యేసుని జీవితం మానవ జాతికి దీవెనలను తెచ్చెను
కాల చరిత్రను రెండుగ విరిచి తరములకు నిలిచెను
3. మనిషి మరణం కొందరికే రోదన మిగుల్చును
రోజులు గడచిన అతని జ్ఞాపకం మరుగు కావచ్చును
యేసుని మరణం అందరికోసం రక్షణ కొనితెచ్చెను
పునరుత్థానం పరలోక భాగ్యం వరములుగాయిచ్చెను

# 347

పల్లవి : ప్రేమించెదన్ అధికముగా ఆరాధింతున్ ఆసక్తితో
పూర్ణమనస్సుతో ఆరాధింతున్
పూర్ణబలముతో ప్రేమించెదన్
ఆరాధన – ఆరాధన (4)

1. ఎబినేజరే  ఎబినేజరే ఇంత వరకూ
ఆదుకున్నావు ఇంత వరకూ ఆదుకున్నావు
నిను పూర్ణ మనస్సుతో ఆరాధింతున్
పూర్ణ బలముతో ప్రేమించెదన్ ॥ఆరాధన॥

2. యెహోవా యీరే యెహోవా యీరే నన్ను
చూచావే వందనమయ నన్ను చూచావే వందనమయ
నిను పూర్ణ మనస్సుతో ఆరాధింతున్
పూర్ణబలముతో ప్రేమించెదన్ ॥ఆరాధన॥

3. యెహోవా రాఫా యెహోవా రాఫా స్వస్థపరిచావే
వందనమయ్యా స్వస్థపరిచావే వందనమయ్యా
నిన్ను పూర్ణ మనస్సుతో ఆరాధింతున్
పూర్ణ బలముతో ప్రేమించెదన్ ॥ఆరాధన॥

# 348

పల్లవి : యేసు నాథా – ప్రేమ నాథా (2)
కరుణించి – కాపాడుమా
నీ ప్రేమ – నా ఆధారం

1. వ్యాధి బాధలలో పడి నేనుండగా
స్వస్థత నిచ్చి బలపరచితివి
నీ కేమి చెల్లింతునయ్య  ఆ.....(2)

2. శోధన వేదన – నను చుట్టినను
నీ రక్షణలో విడుదల నిచ్చావు(2)
నీ కేమి నే చేతునయ్యా  ఆ......(2)
నీ సేవ చేసేద జీవితకాలం

3. నీ మార్గములో నే సాగెదను
నీ సత్యములో జీవించెదను
నీ జీవ కిరిటమిచ్చి
నీ సాక్షిగా నను నిల్పుమయా(2)

# 349

పల్లవి : సత్యమునకు మేం సాక్షులము క్రీస్తుకు మేము సాక్షులము
రోషముగల దేవుని ప్రజలం సత్యము కలిగి జీవిస్తాం
రోషముగల దేవుని ప్రజలం సత్యము కొరకు మరణిస్తాం
హోసన్నా హోసన్నా ........ హోసన్నా
హోసన్నా హోసన్నా ........ హోసన్నా

1. ఉమ్మి వేసినా - ముఖము తిప్పము
ముళ్ళు గ్రుచ్చినా - తలను వంచము
కొరడ విసిరినా - వెనుకకు తిరగము
బల్లెము పొడిచినా - భయపడము(2)
సత్యము కొరకే మరణిస్తాం ॥హోసన్నా॥

2. మాకు మేము - తగ్గించుకొంటాం
మోకాళ్ళు కన్నీళ్ళు - ప్రార్ధన చేస్తాం
సిలువ సంకెళ్ళు -సమర్పణ చేస్తాం
దేవుని రాజ్యము - రగిలిస్తాం
సత్యము కలిగి జీవిస్తాం
సత్యము కొరకు మరణిస్తాం ॥హోసన్నా॥

# 350

పల్లవి : నిను నమ్మినచో సిగ్గుపడనీయవు
నను నెమ్మదితో నీవే ఉంచెదవు
ఆపత్కాలమున నమ్ముకొనదగిన
యేసూ నీవే ఆధారము యేసూ నీవే నా ప్రాణము

1. తెలివిని నమ్ముకొని తూలి పడ్డాను
బుద్ధి జ్ఞానము నీ దానమని నీ చెంతకు చేరాను

2. బలమును నమ్ముకోని భంగపడ్డాను
శక్తిమంతుడా నా కోటవని నీ చెంతకు చేరాను

3. ధనమును నమ్ముకొని దగా పడ్డాను
సుఖ సంపద నీ దీవెనని నీ చెంతకు చేరాను

4. మనుష్యుల నమ్ముకొని మభ్యపడ్డాను
సత్యవంతుడా ఆశ్రయుడవని నీ చెంతకు చేరాను

# 351

పల్లవి : కారుచున్న రక్తం – పారుచున్న రక్తం
జీవమున్న రక్తం – నన్నాదుకున్న రక్తం
ఇది రక్తం రక్తం రక్తం యేసు రక్తము
గొఱ్ఱెపిల్ల రక్తం రక్తం రక్తం యేసు రక్తం
జీవమున్న రక్తం – నన్నాదుకున్న రక్తం

1. మోషే అహరోను తెలియజేసిన గొఱ్రెపిల్ల రక్తం
ద్వార బంధపు నిలువు కమ్మిపైన కమ్మియున్న రక్తం
ఇశ్రాయేలును రక్షించినది పస్కా బలి రక్తం
ఐగుప్తు నుండి వేరు చేసినది గొఱ్రెపిల్ల రక్తం
జీవమున్న రక్తం – నన్నాదుకున్న రక్తం
2. రహాబు వేశ్యాను రక్షించినది మిద్దె మీది మర్మం
తాను దించిన కిటికి కట్టుకున్న ఎఱ్ర తగర దారం
తన తండ్రి ఇంటిని రక్షించినది ఇశ్రాయేలు సైన్యం
మరణము నుండి రక్షించినది యేసురాజు రక్తం
3. గొల్గొత నుండి పారుచున్నది గొఱ్రెపిల్ల రక్తం
సర్వమాన వాళికై కార్చబడినది క్రీస్తు యేసు రక్తం
తన సంఘ వధువును రూపించినది రాజు యేసు రక్తం
ప్రతి పాపము నుండి విడుదల చేయును పరిశుద్ధుని రక్తం ॥జీవ॥

# 352

పల్లవి : శాశ్వతమైనది నా యేసుని ప్రేమ
నిరంతరముండునది నిజదేవుని ప్రేమ
యేసుని ప్రేమ నా యేసు

1. మరణపు లోయలో నను కాచినది
నా శ్రమలలో నను ఓదార్చినది(2)

నను వీడనిది ఎడబాయనిది
మరువనిది మధురమైనది ॥యేసుని॥

2. నా పాపములను భరించించినది
నాకై శ్రమలను సహించినది(2)
నాకు మారుగా మరణించినది
నను జీవముతో బ్రతికించినది ॥యేసుని॥

3. మత్సరపడనిది డంబము లేనిది
మరణమంతా బలమైనది(2)
దయ చూపునది సహియించినది
అన్నిటిలో శ్రేష్ఠమైనది ॥యేసుని॥

# 353

పల్లవి : నేనే ప్రభువా నిన్ను అప్పగించేది
నేనే ప్రభువా నిన్ను అమ్ముకునేది(2)
రొట్టెల విరచి నీ రక్తముతో కడిగి
పంచి పెట్టు నన్ను నీ సాక్షిగా(2)

1. నా చూపులో నా మాటలో
నీ ముఖాన ఉమ్ములు పడుచున్నవి
నా తలంపులు నా ఆలోచనలు
నీ తలపై ముళ్ళ గుచ్చబడినవి

2. నా వ్రాతలు నా చేతులు
నీకు మేకులు దిగబడుచున్నవి
నా నడకలో నా పడకలో
నిన్ను సిలువ కట్టి మోస్తున్నది

# 354

పల్లవి : మహావివేకి యేసయ్యా – నా మదిలో మందసమాయెను
మహానుభావుడు యేసయ్యా – నాలో మ్రోగేను మృదంగమై
నిన్న నేడు రేపు ఎన్నడైన మారని త్రియేకుడు
మహిలో మన యేసుడు(2)

1. ఒబేదెము యింటిలో మందసము ఉండగా
దేవుని దీవెనలు మెండుగా నిండేను
దావీదు ఒంటిలో దేవుని స్తుతి వుండగా(2)
సితారను సంధించి సదా ప్రభుని స్తుతియించి
దేవుని దయ పొందెను దావీదు(2)
2. దేవుని నీడలో దీనురాలు ఎస్తేరు
కన్యకలు అందరిలో రాజుదయ పొందెను(2)
మోయాబు దేశంలో అన్యురాలు రూతు
బెత్లెహేము పురమందు బోయజు పొలమందు
దేవుని దయ పొందెను ఆ రూతు దేవుని దయపొందెను(2)

# 355

పల్లవి : ఎంత మధురము యేసు నామము
నా జీవిత కాలమంత నన్ను నడుపును(2)
1. అలసి సొలసిన సేదదీర్చును కరువు బరువులో ఆదరించును
కృంగిన వేళ లేవనెత్తును – శోధన వేళ జయము నిచ్చును
2. ఆకలైనను ఆహారమిచ్చును – శోకమైనను కన్నీరు తుడుచును
చింతలైనను మాన్పివేయును చెంత చేరిన సంతోషమిచ్చును
3. చీకటైనను వెలుగు చూపును – పాపినైనను మార్చి వేయును
వింత ప్రేమను బయలు పరిచిన వెంబడించిన మేలు కలుగును

# 356

పల్లవి : ప్రభుయేసు మనకై పరమున వీడి
పశువుల శాలలో పవళించినాడు
హల్లెలూయ హల్లెలూయా(2)
ఆడుపాడు లేడి కూనలా పాడు పాడు కోయిలమ్మలా
ఆడు పాడు నీవు ఆడి పాడు క్రిస్మస్ పాటపాడు ॥ప్రభు॥
1. అందాలు చిందె చిన్నారి యేసు
చిరునవ్వు చాలు మాయింటి వెలుగు(2)

పరలోకమందున అలసైన్యముతో
పరవశించి  నాదు పాటలు పాడుచు(2) ||ఆడు||

2. కష్టాలు తీరును కన్నీరు తుడుచును
కలకాలం నిన్ను కాపాడు దేవుడు(2)
విలువైన జీవితం వెలుగించు యేసుకై
రండి స్తుతించుచు పాటలు పాడుచు(2) ||ఆడు||

# 357

పల్లవి : యాత్రికులం పరదేశులం మా ఊరు పరలోకము
ఇది యాత్ర కనాను యాత్ర సీయోను యాత్ర యోరుషలేము యాత్ర

1. ఈ యాత్రలో ఆటుపోటులు ఎదురైనను ఆగిపోవును నేను
నా విశ్వాసము కాపాడు కొనుచు ఇలలో సాగెదను
విశ్వాసమే నా నిరీక్షణ నడుపును సీయోనుకు

2. శత్రు సమూహము వెంటాడినను భయపడను ఓడించెను
ఎర్ర సముద్రము ఎదురైనను యేసే నడిపించును
జయమిచ్చును నడిపించును చేర్చును కానానుకు

# 358

పల్లవి : నాకున్న చిన్న కోరికా యేసన్న నిన్నే అడగన ఆ.ఆ..ఆ
యుగాంతమైన క్షణాన నన్ను మరువబోకుమా(2)

1. చిన్ననాటి ఆటలన్ని నాకు చిలిపి నేర్పెను
యవ్వనల ఊహలన్ని రెక్కలచ్చి ఎగిరెను
ఆశలింతలాయెను నా యేసుని మరిచేను
వినవా ప్రభువా (2) నాదైన కోరికా

2. నాదు చెంత యేసు ఉన్న ఏచింతరాదులే
నారుధిర దారలంత సిలువ ధార ఆయెనే
నీదు మరు రాకడా నేను చేర నీకాడా
దేవా దేవా.....(2) ఆత్మ సిద్ధపడుదుమా

# 359

పల్లవి : కరుణ చూపు యేసయ్యా - కృపామయుడా
కరములు జోడించి నిన్ను కీర్తింతునయ్యా
లోకమనే సాగరాన యాత్రికుడనయ్య
గమ్యమేదో తెలియని ప్రయాణం

1. నడిసాగరాన నేను సాగుచుండగా
సుడిగాలి పెనుతుఫాను చుట్టుముట్టగా
దిక్కులేక దిశలన్ని చూచుచుండగా
నా దిక్కు నీవై నన్ను ఆదుకొంటివి ॥కరుణ॥

2. నా తల్లిదండ్రులు నన్ను విడచినా
నావారే నన్ను బహిష్కరించినా
నా బ్రతుకే చీకటిగా మిగిలిపోగా
నా వాడవు నీవై నన్ను ఆదకొంటివి ॥కరుణ॥

# 360

పల్లవి : నీ కిష్టమైనది కావాలి దేవునికి
బలియర్పణ కోరలేదు దేవుడు
ప్రభు మనస్సు తెలుసుకో - వాక్యాన్ని చదువుకో

1. దేహాన్ని దేవునికి ఇవ్వాలి దేవునికి
హెబేలు అర్పణ నచ్చింది దేవునికి
అర్పించు వాటికంటే అర్పించు మనిషి ముఖ్యం

2. దేహాన్ని దేవునికి ఇవ్వాలి కానుకగా
క్రీస్తునువలే దేహం కావాలి యాగముగా(2)
నీ ధనము ధాన్యము కంటే ఒకపాపి మార్పు ముఖ్యం(2)
ప్రకటించు క్రీస్తు కొరకు మరణించు పాపి కొరకు(2)

# 361

పల్లవి : అర్పించెదము మహిమాన్వితా
అర్పణముగను స్తుతియు ఘనత

ఉన్నతమైన నీ నామం – సన్నుతి చేతుము ప్రతిక్షణం

1. ఉత్సహించు పెదవులతో కీర్తనలు పాడెదము
2. కృతజ్ఞాత హృదయముతో ఆరాధన చేసెదము
3. సంగీత స్వరములతో నీ మహిమ చాటెదము

# 362

పల్లవి : నిజ స్నేహితుడా నా యేసువా
నీ ప్రేమను త్యాగమును నే మరుతున నేస్తమా (2)

1. గాయాలతో నే త్రోవలో పడియుండగ
జాలిచూపువారు లేక నే కుమిలితిని(2)
నాపైన ప్రేమను చూపి నను ఆదరించిన
సమరయుడ నీవే నేస్తమా
2. శోధనలోని పతనమై నేనుండగ
విడువక యెడబాయక తోడుంటివి
నా పాప శిక్ష నీవె సిలువలో భరియించి(2)
ప్రాణమర్పించిన మిత్రమా

# 363

పల్లవి : యేసయ్యా యేసయ్యా నీకే వందనమయ్య
మెస్సయ్యా మెస్సయ్యా నీకే స్తోత్రాలయ్యా
పాటలు పాడెదను నీకై నాట్యము చేసేదను
పరిశుద్ధ నీ నామాన్ని కీర్తించి కొనియాడెదను

1. పరమ పురికి నన్ను చేర్చు – పరమభాగ్యం నాకు నివ్వ
పరమ నుండి నా కొరకై భువికి వచ్చావు ॥పాటలు॥
2. నాకై రక్తము చిందించినావు పాపాన్నంత కడిగేశావు
నన్ను నీవు ప్రేమించి నీ స్వాస్థ్యాన్నిచ్చావు ॥పాటలు॥
3. సాతాను బంధాల నుండి నీవు నన్ను విడిపించావు
శోధన వేదన బాధల నుండి దూరం చేశావు ॥పాటలు॥
4. కష్టాలన్ని కడతేర్చావు కలుషాలన్ని కడిగేశావు

కలువరిలోని బలియాగం నన్ను రక్షించింది ॥పాటలు॥

# 364

పల్లవి : హెచ్చింపదగిన వాడా - పూజ్యనీయుడా
స్తుతియింపదగిన వాడా - నన్నేలు రాజా యేసయ్య
ఆమేన్ ఆమేన్ హల్లెలూయ (4)

1. శాశ్వతమైన నీ ప్రేమను వర్ణింపతరమా - నా జీవితాన
కొనియాడెదను - కీర్తించెదను
లక్ష్యము కలిగి - జీవించెదను (ఒక) ॥ఆమేన్॥

2. విడువని ఎడబాయని నీ కృపా - నాకు చాలును యేసయ్యా
మంచి దేవుడా మహోన్నతుడా
మారని వాడా మహనీయుడా ॥ఆమేన్॥

# 365

పల్లవి : అనురాగ దేవుడు ఆనంద దేవుడు
అందరిని ఒకే రీతిగా ప్రేమించు దేవుడు యేసు
ఆహా....హా....హా....ఓహో....హా....ఆ..ఆ ॥అనురాగ॥

1. దిక్కులేక ఉన్న నన్ను చేరదీసితివి
మక్కువతో ప్రక్కజేరి స్వస్థపరచితివి
స్వస్థపరచితివి నా దిక్కు చూచితివి
నేనెక్కడ ఉంటినో నాకు అక్కడ జయము ॥అనురాగ॥

2. లేమియున్న జనులలోన యందు జేరితి
తాకి తాకి ప్రభు వస్త్రం చెంగు తాకితిని
ఆగిపోయెను నా రక్తధారలు
నే సాగి పోదునూ నా ప్రభువు వెంబడి ॥అనురాగ॥

3. ఏడ్చి ఏడ్చి కన్నీళ్ళతో కాళ్ళు కడిగితిని
నా ముచ్చటైన కురులతో కాళ్ళు తుడిచితిన్
ముద్దులాడితిని ప్రభు శుద్ధి పాదముల్
నా పాపములన్ని క్షమించినపుడే ॥అనురాగ॥

# 366

పల్లవి : జీవితయాత్రలో తుఫాను రేగగా జీవన నౌక అల్లాడిపోగా
నా యేసయ్యా కనులు తెరచెను
కల్లోలమంతా నిమ్మళ మాయెను

1. అనుమానాలు అలలై  ఎగయగా
భయాల వానలు కలతలు తేగా
నా మెస్సయ్య కనులు తెరచెను
నా భయములన్ని పారిపోయెను

2. చీకటి రాత్రులు చిందులు వేయగా
వెలుగుల రేఖలు వెలవెల పోగా
నా యేసయ్యా కనులు తెరచెను
చీకట్లుపోయి వెలుతురాయెను

3. నా అంచనాలు తలక్రిందులవ్వగా
నాకున్న ఆశలు అడుగంటిపోగా
నా యేసయ్యా కనులు తెరచెను
నిరాశలన్ని దూరమాయెను

# 367

పల్లవి : సంగీత నాదముతో స్తోత్ర సంకీర్తనతో
నీ ప్రేమగీతం పాడెద – నీ గొప్ప కార్యం చాటెద
నా జీవితం మార్చిన యేసయ్యా
ఈ నీ ఋణం తీర్చుట ఎటులయా

1. నా కఠిన హృదయమున కారుణ్యమును నింపి
కలువలు పూయించిన కృపలను కొనియాడెద
పాపములు క్షమించి నను మార్చిన
దోషములు భరియించి దరిచేర్చిన
నీ ప్రేమగీతం పాడెద – నీ గొప్ప కార్యం చాటెద

2. నా కష్ట సమయమున నా చెంతనే నిలిచి
విడువక నడిపించిన విధమును వివరించెద

క్షేమము కలిగించి నను లేపిన
నీ ప్రేమ గీతం పాడెద – నీ గొప్ప కార్యం చాటెద

3. నీ దు:ఖ దినములలో ఓదార్పు కలిగించి
కన్నీటిని తుడిచిన క్రమమును ప్రకటించెద
వాక్యముతో సంధించి స్థిరపరచిన
నీ ప్రేమగీతం పాడెద – నీ గొప్ప కార్యం చాటెద

# 368

పల్లవి : ఇన్నాళ్ళు తోడుగా మాతో నడిచావు
ఇమ్మానుయేలుగా వెన్నంటి నిలిచావు
ఇశ్రాయేలు కాపరి నీకు స్తోత్రము
నిన్నె అనుసరింతుము జీవింతాంతము

1. ఘనులైన వారే గతియించగా
ధనమున్న వారే మరణించగా
ఎన్నతగని వారమైన మమ్ము కనికరించావు
మా దినములు పొడిగించి సజీవులుగా ఉంచావు

2. మా కంట కన్నీరు జారకుండా
ఏ కీడు మాదరికి చేరకుండా
కంటి రెప్పగా కాచి భద్రపరిచియున్నావు
దుష్టుల ఆలోచనలు భంగపరచియున్నావు

3. ఈ లోక యాత్రలో సాక్షులుగా
నీ రాజ్య వ్యాప్తిలో పాత్రలుగా
ఎట్టి యోగ్యతలేని మమ్ము ఎన్నుకున్నావు
నీదు ఆత్మశక్తితో నింపి నడుపుచున్నావు

# 369

పల్లవి : నీ సల్లని సూపే ఓ యేసయ్యా
నా బ్రతుకును మార్చింది మెస్సయ్యా
నీ మెల్లని మాటే ఓ యేసయ్యా

నను సేదదీర్చింది మెస్సయ్యా
1. పశుశాలలో నీ జన్మ యేసయ్యా
తగ్గింపు నేర్పింది మెస్సయ్యా
పరిశుద్ధ నీ నడత యేసయ్యా
మాదిరి నాకుంచింది మెస్సయ్యా
2. నీవు కార్చిన రక్తం యేసయ్యా
నా పాపం కడిగింది మెస్సయ్యా
నీవు పొందిన మరణం యేసయ్యా
నాకు జీవం పోసింది మెస్సయ్యా
3. నీ దేహపు గాయం యేసయ్యా
స్వస్థత కలిగించింది మెస్సయ్యా
నీ కలువరి యాగం యేసయ్యా
కొత్త జన్మనిచ్చింది మెస్సయ్యా

# 370

పల్లవి : యేసూ నీవే కావాలయ్యా – నాతో కూడా రావాలయ్య
ఘనుడా నీ దివ్య సన్నిధి – నను ఆదుకొనిన నా పెన్నిధి
నీవే కావాలయ్యా – నాతో రావాలయ్యా
1. నీవే నాతో వస్తే దిగులు నాకుండదు
నీవే ఆజ్ఞాపిస్తే తెగులు నన్నంటదు
2. నీవే నాతో వస్తే కొరత నాకుండదు
నీవే ఆజ్ఞాపిస్తే క్షమత నన్నంటదు
3. నీవే నాతో వస్తే ఓటమి నాకుండదు
నీవే ఆజ్ఞాపిస్తే చీకటి నన్నంటదు

# 371

పల్లవి : ఎన్నెలో ఎన్నెలా – కన్నుల్లో ఎన్నెల
యేసయ్యను నమ్ముకుంటే ఎన్నెలో ఎన్నెలా
ఆ సామిని కొలుసుకుంటే –బతుకంతా ఎన్నెలా

1. పరలోకం నుండి దొర నరలోకం వచ్చిండు
మన సీకటి బతుకల్లో ఎలుగు తెచ్చిండు
2. సెంత జేరి నోళ్ళకంత సింతలన్ని బాపెనంట
ఎంతటి రోగాలైనా సిటికెలో తీసేసేనంట
3. సోరగానికి దారిసూప అడుగుబెట్టి భూమిమీద
మరణానికి బుద్ధి సెప్ప కన్నుమూసే సిలువమీద
4. సక్కనయ్య మోము జూడ సిక్కులన్ని తీరిపోవు
మక్కువతో శరణు వేడ బతుకంతా మనలగాము

# 372

పల్లవి : ఇంతగ నన్ను ప్రేమించినది
నీ రూపము నాలో రూపించుటకా
ఇదియే నా యెడ నీకున్న నిత్య సంకల్పమా(2)
1. శ్రమలలో సిలువలో నీ రూపు నలిగినదా
శిలనైనా నన్ను - నీ వలె మార్చుటకా
శిల్పకారుడా - నా యేసయ్యా
మలచుచుంటివా నీ పోలికగా ॥ఇదియే॥
2. తీగలే సడలి - అపస్వరములమయమై
మూగబోయెనే - నా స్వర మండలము
అమరజీవ - స్వర కల్పనలు
నా అణువణువునా - పలికించితివా ॥ఇదియే॥

# 373

పల్లవి : సరిగమ పదనిస గానాలతో
విరివిగ సదయుని వేడుమా (3) ॥ఓ మనసా॥
1. రేయి పగలు నజరేయుడేసుని - వాయిద్యములన్నిటిలో
ముజ్జగములను మరచి ఉజ్జీవ గానాలతో (2) ॥విరి॥
2. మాయలోకము నందు నీవు సొంత ధ్యేయాలు మరచి
సజ్జనుడవుగా నీవు ధ్యేయాన్ని గుర్తించుమా (2) ॥విరి॥

3. అంతరంగము పులకించు విధముగా ఆనంద గానాలతో
అన్ని సమయములు యందు ఆత్మీయ గానాలతో (2) ॥విరి॥

# 374

పల్లవి : యేసయ్యా నీ నామగానం నే పాడెద జీవితాంతం
శోధన వేదన భాదలు కలిగిన నే పాడెద శాంతిగీతం (2)
హల్లెలూయ ఆమేన్ హల్లెలూయ (2)

1. జీవాధిపతియైన దేవా నిత్య జీవము నా కోసగినావా(2)
జీవ జలమై జీవాహారముగా పరమునే విడిచినావా(2) ॥హల్లె॥
2. నీ మాటే నా నోట పాటగా ప్రభు నీ మాటే నా బ్రతుకుబాటగా
ప్రకటింతునయ్యా నీ సిలువ వార్త ప్రాణమున్నంత వరకు(2)

# 375

పల్లవి : దేవా నీ గొప్ప కార్యములన్ మదితలంచి స్తుతియింతును
నీ ఆశ్చర్య క్రియలనే పాడి కీర్తించెదను(2)
హల్లెలూయ నా యేసు రాజ హల్లెలూయ నా ప్రాణనాథ(2)
స్తుతులు మహిమ ఘనత నీకే ॥దేవా॥

1. శాశ్వత ప్రేమతో నన్ను ప్రేమించి
పరమును వీడి భువి కరుదెంచి
కలువరి సిలువలో రక్తము కార్చి
నీదు కృపతో నను రక్షించి
నీ దివ్యప్రేమను అత్యధికముగా
స్మరింతును జీవితకాలం ॥దేవా॥
2. నీ కంటి పాపగ నన్ను కాచీ
నీ చేతి నీడలో నన్ను దాచీ
నీ అరచేతులో నన్ను చెక్కుకొని
నీదు సొత్తుగా నన్ను చేసుకొని
అక్షయమైన నీ మధుర ప్రేమను
దీక్షతో ఇలలో చాటెదనయ్యా ॥దేవా॥

# 376

పల్లవి : సింహాసనమందు ఆశీనుడా సీయోనులో పరిశుద్ధుడా(2)
పితరులు చేయు స్తుతులపై ఆశీనుడా - పూజార్హుడా స్తోత్రార్హుడా
వందనం యేసయ్యా వందనం వందనం మెస్సయ్యా వందనం(2)
ఆ....ఆ....ఆ....ఆ....ఆ....ఆ.... ॥హల్లె॥

1. ఎక్కడ ఇద్దరు ముగ్గురు కూడియుందురో
వారి మధ్య నుంటానని చెప్పిన దేవా
తనకు ప్రార్ధన చేయువారందరి యెడల(2)
కృప చూపుటకు నీవు ఐశ్వర్య వంతుడవు(2)
॥హల్లెలూయ॥ ॥హల్లెలూయ॥ (4)

2. నమ్ముట నీ వలనైతే నమ్మువారికి
సమస్తము సాధ్యమని పలికిన దేవా(2)
నమ్మి బాప్తిస్మము పొందిన యెడల (2)
నిత్యజీవము నొసగు నిరతము క్రీస్తు (2) ॥వందనం॥

# 377

పల్లవి : ప్రాణేశ్వర - ప్రభు దైవకుమార
ప్రణుతింతును నిన్నే ఆశతీర

1. నా ఆత్మతో పాటలు పాడ - నీ కృపలే నాకు హేతువులాయే
నిత్యనిబంధన నీతో చేసి-నీ పాద సన్నిధి చేరియున్నానే ॥ప్రాణే॥

2. మూలరాయి నీవై యుండగా-అపోస్తుల పునాది మీద
నిత్య నివాసముగ కట్టబడుటకై-ఆత్మాభిషేకము అనుగ్రహించితివే॥ప్రాణే॥

3. పిడుగులు విసిరే మెరుపుల వంటి-శత్రువులే నాకు ఎదురై నిలిచినా
నాకు విరోధముగా రూపించిన-ఏ ఆయుధము వర్ధిల్లలేదే ॥ప్రాణే॥

4. నా ఊటలన్నియు నీ యందేనని-వాయిద్యము వాయించి పాడెదను
జీవితకాలమంత నిన్నె స్తుతించి-సాగెద నూతన యెరుషలేము ॥ప్రాణే॥

5. కమనీయమైన నీ దర్శనము - కలనైనను మెలకువనైన
కనబడి నాకు ఆశలు తీరవే కనిపెట్టు చుంటిని కడబూర ధ్వనికై
॥ప్రాణే॥

# 378

పల్లవి : దేవుడే దేవుడే కనిపించి నీ కేమి కావాలని
అడిగితే నీ బదులేమో మానవా
బలము కోరతావా - ధనము కోరుతావా
అల్పకాల పాప భోగములు కోరుతావా

1. జ్ఞానమును అడిగాడు పాపంలో మునిగి అజ్ఞానిగా
మిగిలాడు సొలోమోను ఆనాడు
బలమును పొందాడు బలవంతుడాయ్యాడు
బలహీనతలో పడిపోయాడు సంసోను
జ్ఞానము బలములు బందిలైపోగ
బలహీనుడవైన నీవు ఏమి కోరతావు
ప్రభుకృప కోరుతావా

2. మన రక్షణ కొరకు మనకై ఎతెంచెను మన స్థనమందు
నిలచి మరణించే మన ప్రభువు
ఆత్మలను అడిగాడు హతసాక్షి అయ్యాడు
అందరికి మాదిరి చూపాడు అతను
యేసువైపు చూస్తు నీవు ప్రయాణవైనాదో
ఆ దేవుని దయను కోరి ధన్యుడమైనవో
మరి ఏమి కోరుతావో

# 379

పల్లవి : హల్లెలూయ యేసు ప్రభున్-యెల్లరు స్తుతియించుడీ
వల్లభుని చర్యలను-తిలకించి స్తుతియించుడి
బలమైన పనిచేయు-బలవంతున్ స్తుతియించుడి
ఎల్లరిని స్వీకరించు-యేసుని స్తుతియించుడి

అ.ప. : రాజుల రాజైన యేసు రాజు భూజనుల నేలున్
హల్లెలూయా-హల్లెలూయా- దేవుని స్తుతియించుడి (2)

1. తంబురతోను వీణతోను-ప్రభువును స్తుతియించుడి (2)
పాపమును రక్తముతో-తుడిచెను స్తుతియించుడి

బూరతోను తాళములన్-మ్రోగించి స్తుతియించుడి
నిరంతరము మరని-యేసుని స్తుతియించుడి ||రాజు||

2. సూర్యచంద్రులారా యిల-దేవుని స్తుతియించుడి
హృదయమును వెలిగించిన-యేసుని స్తుతియించుడి
అగ్నివడగండ్లార మీరు-కర్తను స్తుతియించుడి
హృదయమును ఛేధించిన-నాధుని స్తుతియించుడి ||రాజు||

3. యువకులారా బిడ్డలారా-దేవుని స్తుతియించుడి
జీవితమున్ ప్రభుపనికై-సమర్పించి స్తుతియించుడి
పెద్దలరా ప్రభువులారా-యెహోవాను స్తుతియించుడి
జీవితమున్ మార్చిన యేసుని స్తుతియించుడి ||రాజు||

4. అగాధమైన జలములారా-యేసుని స్తుతియించుడి
అలలవలె సేవకులు-లేచిరి స్తుతియించుడి
దూతలారా ప్రభు భక్తులారా-దేవుని స్తుతియించుడి
పరమందు పరిశుద్ధులు-ఎల్లరు స్తుతియించుడి ||రాజు||

# 380

పల్లవి : వందనం బనర్తుమో ప్రభో ప్రభో-వందనం బనర్తుమో
ప్రభో ప్రభో-వందనంబు తండ్రి తనయ
శుద్ధాత్ముడా-వందనంబులందుకో ప్రభో

1. ఇన్ని నాళ్ళు ధరను మమ్ము బ్రోచియు
గన్న తండ్రి మించి యెపుడు గాచియు ఎన్నలేని దీవెన
లిడు నన్ను యేసువా-యన్ని రెట్లు స్తోత్రము లివిగో ||వ||

2. పాత వత్సరంపు బాప మంతయు బ్రీతిని మన్నించి
మమ్ము గావుము= నూత నాబ్దమున నీదు
నీతి నొసగు మా-దాత క్రీస్తు నాధ రక్షకా ||వ||

3. దేవ మాదు కాలుసేతు లెల్లను- సేవకాళి తనువు
దినము లన్నియు నీ వొసంగు వెండి పసిడి
జ్ఞానమంత నీ-సేవకై యంగీకరించుమా ||వ||

4. కోతకొరకు దాస జనము నంపుము- ఈ తర ము

లోటుపాట్లు దీర్చుము = పాతకంబు లెల్ల మాపి-భీతి
బాపుము-ఖ్యాతి నొందు నీతి సూర్యుడా ॥వ॥

5. మా సభలను పెద్దజేసి పెంచుము-నీ సువార్త జెప్పశక్తి
నీయుము మోసపుచ్చు నంధకార-మంత ద్రోయుము
యేసు కృపన్ గుమ్మరించుము

# 381

1. సర్వచిత్తంబు నీ దేనయ్యా-స్వరూపమిచ్చు కుమ్మరివే=సారెపై
నున్న మంటినయ్యా-సరియైన పాత్రన్ జేయుమయ్యా-సర్వేశ్వరా
నేరిక్తుండను సర్వదా నిన్నే సేవింతును ॥సర్వ॥

2. ప్రభు! సిద్ధించు నీ చిత్తమే- ప్రార్థించుచుంటి నీ సన్నిధి=
పరికింపు నన్నీ దివసంబున-పరిశుభ్రమైన హిమముకన్న
పరిశుద్ధున్ జేసి పాలింపుమా-పాపంబుబ్రోవ నను కడుగుమా ॥సర్వ॥

3. నీచిత్తమే సిద్ధించు ప్రభూ నిన్నే ప్రార్థింతు నా రక్షకా =
నీచమౌ గాయముల చేతను-నిత్యంబు కృంగి అలసియుండ, నిజమైన
సర్వశక్తుం డవే-నీ చేతన్ బట్టినన్ రక్షింపుమా ॥సర్వ॥

4. ఆత్మస్వరూప నీ చిత్తమే-అనిశంబు చెల్లు ఇహపరమున=
అధికంబుగా నన్నీ యాత్మతో-ఆవరింపుమోనా రక్షకా-
అందరు నాలో క్రీస్తుని జాడ-ఆత్మతో నన్ను నింపుము దేవా ॥సర్వ॥

# 382

పల్లవి : వినుమా! సువార్తనూ క్రీస్తు సువార్తనూ!
శుభవార్తను సమాధానవార్తను- విమోచనా వార్తనూ

1. ఆది యందు వాక్యముండెను-వాక్యమే దేవుడై ఉండెను
కృపాసత్య సంపూర్ణుడుగా(2)-శరీరము దాల్చెను క్రీస్తేసే
చెప్పబడెన్ బైబిల్ గ్రంధమందు-నెరవేరెన్ క్రీస్తు యేసునందు ॥చె॥

2. పాపపరిహారం చేయబడెను-ఏసుక్రీస్తు శిలువయందు
పాపపు ముల్లు విరువబడెను(2) క్రీస్తేసు పునరుత్థానమందు ॥చె॥

3. బలులు నర్పించను పని ఇక లేదు-పస్కా పశువు బలిఆయెనుగా

జపతపములతో పనిలేదు(2) క్రీస్తే రక్షణ కాధారము ॥చె॥

4. కృపాకాలము దాటి పోవును -తరుణం ఉండగానే త్వరపడుమా
భూరాజుల మహిమపోవును(2) క్రీస్తురాజుగ పాలించును ॥చె॥

# 383

పల్లవి : మేనే మేనే టేకేల్ ఉపార్సీన్
వ్రాసెను శాసనం దేవుని చేతితో
దేవుని త్రాసులో నీవు తేలిపోదువో

1. న్యాయమైన త్రాసులో నినుతూచును
ఆజ్ఞలనే రాళ్ళువేసినిను తేల్చును
రాజగు బెల్సజరు తేలిపోయెను
మరినీగతి ఏమౌతుందో తెలుసుకో ॥మేనే॥

2. సౌలురాజు తేలిపోయెను
ఆహబురాజు తేలికూలెను
నీ క్రియలను బట్టి తీర్పు తీర్చును
మరి నీగతి ఏమౌతుందో తెలుసుకో ॥మేనే॥

3. ఘనుడవైన అల్పుడవైన
ఈలోకమేలే అధిపతివైనా
క్రీస్తు న్యాయపీఠము ఎదుట
మరినీగతి ఏమౌతుందో తెలుసుకో ॥మేనే॥

# 384

పల్లవి : మారుచున్న సమాజములోన-మారని యువకులు లేవాలి
మారని యేసు మార్గములోన మరలక నడవాలి

1. చదువులలో-పదవులలో పెదవులలో హృదయములో
మాటలలోన-పాటలలోన
పరిశుద్ధతయే కావాలి పరివర్తనయే రావాలి ॥పరి॥

2. చూపులలో రూపులలో-కోరికలో తీరికలో
అందములోన-చంధములోన ॥పరి॥

3. మోదములో బేధములో-శోధనలో రోదనలో
సాధనలోన-వాదనలోన ॥పరి॥
4. శౌర్యములో ధైర్యములో-సౌఖ్యములో ఐక్యములో
సంఘములోన-రంగములోన ॥పరి॥
5. సేవలలో త్రోవలలో-వేడుకలో కూడికలో
యౌవనములోన కవనములోన ॥పరి॥
6. జ్ఞానములో ధ్యానములో-గానములో దానములో
భోనములోన పానములోన ॥పరి॥

# 385

పల్లవి : ప్రియయేసు నిర్మించితివి- ప్రియమార నా హృదయం
ముదమార వసియించునా హృదయాంత రంగమున
1. నీ రక్త ప్రభావమున నా పాప హృదయంబును
పవిత్ర పరచుము తండ్రి ప్రతి పాపమును కడిగి ॥ప్రియ॥
2. అజాగరూకుడనైతి - నిజాశ్రయమును విడిచి
కరుణారసముతో నాకై-కనిపెట్టితివి తండ్రి ॥ప్రియ॥
3. వికసించె విశ్వాసంబు -వాక్యంబును చదువగనె
చేరితి నీదు దారి-కోరి నడిపించుము ॥ప్రియ॥
4. ప్రతిచోట నీ సాక్షిగ-ప్రభువా నేనుండునట్లు
ఆత్మాభిషేకము నిమ్ము ఆత్మీయ రూపుండ ॥ప్రియ॥

# 386

1. ఆశీరవంబుల్మామీద-వర్షింపజేయుమీశ
యాశతో నమ్మియున్నాము-నీ సత్యవాగ్దత్తము
పల్లవి : ఇమ్మహిమీద-కృమ్మరించుము దేవ
క్రమ్మర ప్రేమ వర్షంబున్-గ్రుమ్మరించుము దేవా
2. ఓ దేవ పంపింపవయ్యా-నీ దీవెన ధారలన్
మా దాహమెల్లను బాపు-మాధుర్య మౌవర్షమున్
3. మామీద కురియించు మీశ-ప్రేమ ప్రవాహంబులన్

సమస్తదేశంబు మీద-క్షామంబుపోనట్లుగన్
4. ఈనాడె వర్షింపుమీశ-నీ నిండు దీవెనలన్
నీ నామమందున వేడి-సన్నుతి బ్రార్ధింతుము

# 387

పల్లవి : నేడో రేపో యేసు రాకడ
కాలం సమయం ఎవ్వరెరుగరు
విశ్వాస యాత్రలో నే సాగిపోదును
లోకాన్ని ఆశించి నే వెనుక తిరుగను
వస్తాడు యేసు రాజై నీతి న్యాయముతో
నన్ను తీసుకెళతాడు నిత్య రాజ్యముకు ॥నేడో॥

1. చీకటి లోకాన్ని నమ్ముకుంది
గాఢాంధకారములో మునిగియుంది
నా అన్నవారే పరులైనారే
నమ్ముకున్న వారే వమ్ము చేస్తున్నారే
అన్యాయం విస్తరించింది-ఆత్మీయత అణగారి పోయింది
అనేకుల ప్రేమా చల్లారిపోయింది ॥నేడో॥

2. కరువులు యుద్ధాలు భూకంపాలు
స్వార్ధం నిండిన చీలిక సంఘాలు
ధనముకు లోకం దాసోహమాయే
నైతిక విలువలే నిర్వీర్యమాయే
ఎన్నాళ్ళీ క్రీస్తులేని క్రైస్తవ్యం ఎన్నాళ్ళీ ప్రేమలేని ఏకత్వం
ప్రతి క్రియ తీర్పులో విచారింపబడును ॥నేడో॥

# 388

పల్లవి : నూతన గీతము పాడెదనూ - నా ప్రియుడేసునిలో (2)
హల్లెలూయా - హల్లెలూయా - హల్లెలూయా ఆమెన్ (2)

1. ఆత్మలోనే పాడెదను - ఆర్భటించి పాడెదను (2)
అభినయించి పాడెదను - అనుభవించి పాడెదను

అనుదినమునే పాడెదను - అందరిలో పాడెదను ||నూత||

2. యేసే నా మంచి కాపరి - యేసే నా గొప్ప కాపరి (2)
యేసే నా ప్రధాన కాపరి - యేసే నా ఆత్మ కాపరి (2)
యేసే నా ధర్మ కాపరి - యేసే నాలో వున్న కాపరి ||నూత||

3. శత్రు సేనలు ఎదురైన-దుష్టులంతా ఒకటైనా
అజయుడేసుని చేరెదము- విజయగీతము పాడెదము
ధ్వజమునెత్తి సాగెదము-భజన చేయుచు పాడెదము (2)||నూత||

# 389

పల్లవి : నీ చేతితో నన్ను పట్టుకో-నీ ఆత్మతో నన్ను నడుపు
శిల్పి చేతిలో-కొయ్యను నేను-అనుక్షణము-నన్ను చెక్కుము

1. అంధకార-లోయలోన-సంచరించిన భయములేదు (2)
నీ వాక్యం-శక్తిగలది-నాత్రోవకు-నిత్యవెలుగు (2) ||నీ చేతి||

2. ఘోరపాపిని-నేను తండ్రి పాప ఊబిలో-పడియుంటిని (2)
లేవనెత్తుము-శుద్ధిచేయుము పొందనిమ్ము-నీదు ప్రేమను (2) ||నీ చేతి||

3. ఈ భువిలో-రాజునీవే నా హృదిలో-కాంతి నీవే (2)
కుమ్మరించుము-నీదు ఆత్మను-జీవితాంతము-నీసేవ చేయగ (2)

# 390

పల్లవి : దేవా నా మొరనాలకించితివి
నాకభయమిచ్చితివి- నాకెంతో సంతోషము ||దేవా||

1. కనికరించి నా మొరను-ఆలకించితివి
యేసుదేవా నిన్ను చేర-మార్గము చూపితివి (2)
స్తోత్రము చేయుదు హల్లెలూయని - నా జీవితకాలమంత (2)
హల్లెలూయ-హల్లెలూయ-హల్లెలూయ-హల్లెలూయ ||దేవా||

2. కృశించిపోయిన-నా ఆత్మకు నీవు జీవమిచ్చితివి
నా హృదయమున చీకటిమయమును-వెలుగుతో నింపితివి
నీ కృపాతిశయమును-నిత్యము కీర్తింతునో ప్రభువా (2)
హల్లెలూయ-హల్లెలూయ-హల్లెలూయ-హల్లెలూయ ||దేవా||

# 391

పల్లవి : నాకై నాయేసు కట్టెను సుందరము-బంగారు ఇల్లు
కన్నీరు కలతలులేవు యుగయుగము పరమానందం ఆ... ఆ...

1. సూర్య చంద్రులు ఉండరు-రాత్రి పగలు ఉండవు
ప్రభుయేసు ప్రకాశించే-ఆ వెలుగులో నడిచెదరు ఆ... ఆ... ॥నాకై॥
2. జీవ వృక్షము అందుండును జీవమకుటమందుండు ఆకలి లేదు
దాహములేదు తినుట త్రాగుట అందు ఉండవు ఆ... ॥నాకై॥
3. నీతి న్యాయములందుండున్ మహిమాఐక్యతలచటుండున్
వైదూర్య వజ్రములతో-నిండిన ధవళ సింహాసనముండున్॥నాకై॥

# 392

పల్లవి : నీవైపే చూస్తున్నా నిన్నే స్మరిస్తు స్తుతిస్తున్నా యేసయా స్తోత్రమా
లోకం ద్వేషించినా - నీవు హత్తుకొని ఉంటివి
నీ కౌగిలి ఛాయలో లోకాన్ని మరతును
కంటి పాపవలే నీవు నన్నూ కాచెదవు
నీదు సన్నిధి అది నాకు దీపమే
మీరే సంపదా విలువైన సంపదా
మీ యందే సంతసం - నిన్ను నేనేల మరచెదన్

# 393

పల్లవి :స్తుతించి ఆరాధింతును - ఘనపరచి కీర్తింతును
నా స్తుతులకు అర్హుడవు - ప్రియ ప్రభువా వందనము
రక్షణా నీకే స్తుతులు, యేసయ్యా నీకే మహిమ (2)

1. నిర్మించితివి, చూపించితివి, నీ స్వరూపమున (2)
నీ జీవము నా కిచ్చితివి - నను జీవింపజేసితివే (2)
2. పాపపు ఊబినుండి - నను లెవనేత్తితివే (2)
నీ రక్తము నాకై చిందించి - విడుదల నిచ్చితివే (2)

# 394

పల్లవి : మేలుకొలుపు స్వరము సర్వజగతిని మేలుకొలుపు
క్రీస్తేసుని మధుర స్వరము – మేలుకొలుపు స్వరము

1. కృంగిన వేళలో – అలసిన సమయములో
ఆదరించు స్వరము – నీ సేదదీర్చు స్వరము
అదియే క్రీస్తు స్వరము ॥మేలు॥

2. వాక్యమే నీ స్వరం – నీవే నా సర్వం
నీవు ఉండగయిలలో – లేదేమి కొదువ నాకు
నీవే నా బలం ॥మేలు॥

3. పరిశుద్ధ ఆత్ముడా – దిగిరమ్ము మా పైన
ఆత్మాభిషేకము నిమ్ము – ఆశీర్వదించుము మమ్ము
హల్లెలూయ ఆనందం ॥మేలు॥

# 395

పల్లవి : స్తోత్రము – స్తుతి చెల్లింతుము నీకే సత్యదేవుడా
యుగయుగాలకు ఆధారమా నీవే అద్వితీయుడా (2)
నీవే మార్గం నీవే జీవం – నీవే సత్యం నీవే సర్వం (2) ॥స్తోత్రము॥

1. మరణమైనను ఎఱ్ఱసంద్రమైనను నీతోడు నాకుండ భయమేలను
శత్రు సైన్యమే నా యెదుట నిలిచినా నా యెడ బలమైన కోట నీవెగా (2)
నా దుర్గమా నా శైలమా – నా అతిశయమా నా ఆనందమా (2)॥నీవే॥

2. హింసలైననూ పలునిందలైననూ నీ చల్లని రెక్కలే నా కాశ్రయం
చీకటైననూ అగాధమైననూ నీ కృప కిరణమే వెలుగు మార్గము (2)
నీతిసూర్యుడా నా పోషకుడా – నా వైద్యుడా నా మంచి కాపరి (2)
॥నీవే॥

# 396

పల్లవి : పరిశుద్ధాత్ముడా యేసు పంపిన వాడు నీవేగా
సర్వాంతర్యామి సర్వాంతర్యామి ఇప్పుడే దిగిరమ్మయ్యా

నాలో నీవు నీలో నేను కలసి ఉండాలయ్య

1. యేసుతో ఉండాలని యేసులాగా మారాలని, నా ఆశయ్య
నన్ను యేసు వలె మార్చుటకు పంపబడినవాడా
ఇప్పుడే దిగిరమ్మయ్యా ॥నాలో॥

2. తండ్రిని చూడాలని తండ్రి చిత్తం చెయ్యాలని నా ఆశయ్య
నాలో తండ్రి చిత్తం చేయుటకు పంపబడినవాడా
ఇప్పుడే దిగిరమ్మయ్యా ॥నాలో॥

3. నీతోనే ఉండాలని నీతో ఏకమవ్వాలని నా ఆశయ్య
నాతో సదాకాలం ఉండుటకు పంపబడినవాడా
ఇప్పుడే దిగిరమ్మయ్యా ॥నాలో॥

4. సత్యములో నడవాలని సత్యం తెలియాలని నా ఆశయ్యా
సర్వ సత్యంలో నడుపుటకు పంపబడినవాడా
ఇప్పుడే దిగిరమ్మయ్యా ॥నాలో॥

# 397

పల్లవి : దేవుని వారసులం-ప్రేమ నివాసులము
జీవన యాత్రికులం యేసుని దాసులము నవ యుగ
సైనికులం-పరలోక పౌరులము హల్లెలూయ ॥దేవుని॥

1. దారుణ హింసలలో -దేవుని దూతలుగా
ఆరని జ్వాలలలో ఆగని జయములతో
మారని ప్రేమ సమర్పణతో సర్వత్ర యేసుని కీర్తింతుము ॥దేవుని॥

2. పరిశుద్ధాత్మునికై-ప్రార్థన సలుపుదము పరమాత్ముని
రాక-బలము ప్రసాదింప-ధరణిలో ప్రభువును
జూపుటకై-సర్వాంగ హోమము చేయుదము ॥దేవుని॥

3. అనుదిన కూటములు అందరి గృహములలో
ఆనందముతోను-ఆరాధనలవగ వీనుల విందగు పాటలతో
ధ్యానము చేయుచు మురియుదురు ॥దేవుని॥

4. సజీవ సిలువ ప్రభు-సమాధి గెలుచుటచే
సజీవ ప్రేమికులం-విధేయ బోధకులం-నిజముగ రక్షణ

ప్రబలుటకై–ధ్వజముగ సిలువను నిలుపుదము ॥దేవుని॥

5. గోధుమ గింజవలె–క్రీస్తుడు చావగను
నాధుడు మరణములో–శాశ్వత జీవమును నిధులుగ
పండించి లేవగను–నరజాతికి రక్షణ లభియించె ॥దేవుని॥

6. హతసాక్షుల కాలం అవనిలో చెలరేగ–గతకాలపు సేవ
గొల్గత గిరి జేర–భీతులలో బహు రీతులలో
నూతన లోకము కాంక్షింతుము ॥దేవుని॥

7. ప్రభువును చూచుటకై–ప్రజలందరురాగా విభు
మహిమను గాంచి విశ్వమే మముగోర శుభములు
గూర్చుచు మాలోన శోభిల్లు యేసుని జూపుదము ॥దేవుని॥

# 398

పల్లవి : యేసయ్య దేవుడు ఎంత మంచి దేవుడు
యేసయ్య దేవుడు సత్యమైన దేవుడు
నీ దేవుడు నా దేవుడు అందరికి దేవుడు ॥యేసయ్య॥

1. పాపుల ప్రేమించినాడు యేసయ్య దేవుడు
పరలోకం విడిచినాడు యేసయ్య దేవుడు
పశుపాకలో పుట్టినాడు యేసయ్య దేవుడు
పరమునకు చేర్చువాడు యేసయ్య దేవుడు ॥యేసయ్య॥

2. కుంటోళ్ళకు కాళ్ళునిచ్చె యేసయ్య దేవుడు
గుడ్డోళ్ళకు చూపునిచ్చె యేసయ్య దేవుడు
కుష్టోళ్ళను శుద్ధిచేసిన యేసయ్య దేవుడు
చచ్చినోళ్ళ లేపినాడు యేసయ్య దేవుడు ॥యేసయ్య॥

3. నిన్నే ప్రేమిస్తున్న యేసయ్య దేవుడు
నీకై ప్రాణమునిచ్చే యేసయ్య దేవుడు
నన్ను నమ్మమన్నాడు యేసయ్య దేవుడు
నిన్ను రక్షించువాడు యేసయ్య దేవుడు ॥యేసయ్య॥

## 399

పల్లవి : జుంటితేనే ధారలకన్న–మధురమైనది
మంచి ముత్యాలకన్న–విలువైనది (2)
పర్వతాలు తొలగిన–తొలగిపోని ప్రేమ
శాశ్వత కాలము నిను ప్రేమించు ప్రేమ
సిలువ ప్రేమ–కల్వరి ప్రేమ (2) ॥జుంటి॥

1. బంధువులకన్న బహు విలువైన ప్రేమ
స్నేహితులు కన్న మరి శ్రేష్టమైన ప్రేమ (2)
విలువైన ప్రేమ నిను వీడని ప్రేమ
సిలువ ప్రేమ–కల్వరి ప్రేమ (2) ॥జుంటి॥

2. ధన ధాన్యాల కన్న ధన్యమైన ప్రేమ
రత్నరాసుల కన్న రమ్యమైన ప్రేమ (2)
బలమైన ప్రేమ రక్తమిచ్చిన ప్రేమ
సిలువ ప్రేమ–కల్వరి ప్రేమ (2) ॥జుంటి॥

## 400

పల్లవి : ఉన్నపాటున వచ్చుచున్నాను నీ పాద సన్నిధికో రక్షకా
యెన్న శక్యముగాని పాపములన్ని మోపుగ
వీపుపై బడి యున్న విదె నడలేక తొట్రిల్లు చున్న
వాడను నన్ను దయగను ॥ఉన్న॥

1. కారుణ్య నిధి యేసు నా రక్షకా నీ శరీర రక్తము
చిందుట భూరి దయతో నన్ను నీదరి – జేర రమ్మని
పిలుచుటయు నిష్కారణపు నీ ప్రేమ యిది
మరి – వేరే హేతువు లేదు నా యెడ ॥ఉన్న॥

2. మసి బొగ్గువలెనా మానస మెల్లగప్పె దోష సమూహములు
మచ్చలై అసితమగు ప్రతిడాగు తుడువను గసటు గడిగి
పవిత్ర పరపను – నసువులిడు నీ రక్తమే యని
మసల కిప్పుడు సిలువ నిదెగని ॥ఉన్న॥

3. వెలుపట బహు యుద్ధములు లోపటను భయము కలిగె

నెమ్మది దొలగెను పలువిధములగు సందియంబుల వలన
బోరాటములచే నే-నలసి యిటునటు గొట్టబడి
దుర్భలుడనై గాయములతో నిదె ॥ఉన్న॥

4. కడు బీదవాడ నంధుడను దౌర్భాగ్యుడను జెడిపోయి
పడి యున్నాను - సుడివడిన నా మదికి
స్వస్థత చెడిన కనులకు దృష్టి భాగ్యము బడయవలసిన వన్ని నీచే
బడయుటకు నా యొడయేడా యిదె ॥ఉన్న॥

5. నీ వాగ్ధత్తము నమ్మి నీపై భారము పెట్టి జీవమార్గము
గంటిని కేవలంబగు ప్రేమచేతను
నీవు నన్ను క్షమించి చేకొని భావశుద్ధి
నొనర్చి - సంతోషావసరముల నిడుదువని యిదే ॥ఉన్న॥

6. దరిలేని యానంద-కరమైన నీ ప్రేమ-
తరమే వర్ణన చేయను-తెరవు కడ్డంబైన యన్నిటి
విఱగగొట్టెను గాన నేనిపు దరుదుగా నీ వాడనవుటకు -
మఱి నిజము నీవాడనవుటకే ॥ఉన్న॥

# 401

పల్లవి : దేవా నా మొరనాలకించితివి
నాకభయమిచ్చితివి- నాకెంతో సంతోషము ॥దేవా॥

1. కనికరించి నా మొరను-ఆలకించితివి
యేసుదేవా నిన్నుచేర-మార్గము చూపితివి (2)
స్తోత్రము చేయుదు హల్లెలూయని - నా జీవితకాలమంత (2)
హల్లెలూయ-హల్లెలూయ-హల్లెలూయ-హల్లెలూయ ॥దేవా॥

2. కృశించిపోయిన-నా ఆత్మకు నీవు జీవమిచ్చితివి
నా హృదయమున చీకటిమయమును-వెలుగుతో నింపితివి
నీ కృపాతిశయమును-నిత్యము కీర్తింతునో ప్రభువా (2)
హల్లెలూయ-హల్లెలూయ-హల్లెలూయ-హల్లెలూయ ॥దేవా॥

# 402

పల్లవి : పాదాలనే-కడుగనా-యేసు పాదాలనే కడుగనా
కన్నీటితో కడిగి-పన్నీరు పూయనా
నన్నేలు స్వామికి-నా జీవ నాధునికి

1. నా పాపభారాన్ని-మోసేందుకు ప్రభువు
నా కొరకు సిలువపై-మరణించెను
నరకాగ్ని నుండి-నన్ను రక్షించెను
నూతన జీవము-నాకిచ్చెను ॥పాదాలు॥

2. పాపాల సుడిగాలి-పాలైతిని
కడకు శాపాల-సంద్రములో పడిపోతిని
నను తాను రక్షించి-దరి చేర్చెను
నూతన జీవము-నాకిచ్చెను ॥పాదాలు॥

# 403

పల్లవి : నీవే నీవే నా అతిశయము
నీవే నీవే నా పరవశము (2)
యేసయ్యా నా యేసయ్యా (4)
ఆరాధన, ఆరాధన, ఆరాధన, (2)

1. నీవే-నీవే-నా కేడెం
నీవే-నీవే-నా శృంగం (2) ॥యేసయ్యా॥

2. నీవే-నీవే-నా గానం
నీవే-నీవే-నా ప్రాణం (2) ॥యేసయ్య॥

3. నీవే-నీవే-నా క్షేమము
నీవే-నీవే-నా నెమ్మది (2) ॥యేసయ్య॥

4. నిన్నే-నిన్నే-నే స్తుతింతునయ్యా
నిన్నే-నిన్నే-నే కొనియాడెదనయ్య (2) ॥యేసయ్య॥

5. నిన్నే-నిన్నే-నే కొలుతునయ్యా
నీవే-నీవే-నా రాజువయ్యా (2) ॥యేసయ్య॥

# 404

పల్లవి : నన్ను ఆకర్షించుము నన్ను ఆదరించుము
ఓ ప్రభువా యేసు ప్రభువా నా ప్రభువా నా దేవా ॥నన్ను॥

1. నీదు సిలువ నీడలో నాకు కలిగెను రక్షణ
నీదు సన్నిధి శిరము వంచి ఆరాధించెదను
2. నీదు విందు శాలకు కృపతో నన్ను నడిపితివా
నీదు ప్రేమ ధ్వజము నాపై ఎగురవేసితివా నా ప్రాణ నాధుండా
3. మధురమైనది నీ స్వరము నాలో పోసెను జీవము
విందును నేనెందుకు నా జీవిత కాలము నీ స్వరమునే వినుచూ
4. నీ నేత్రములు పవిత్రమైనవి నిరంతరము నన్ను వీక్షించునవి
కాంక్షతోనే నిన్ను చూతును ఆశలు తీరగా
5. సూర్య తేజము కన్న ప్రకాశము నీ ముఖము మనోహరము
ధవళ వర్ణుడు రత్న వర్ణుడు నిను వర్ణించెదను నిను కీర్తించెదను.

# 405

పల్లవి : దేవుడే నా కాశ్రయంబు - దివ్యమైన దుర్గము
మహా- వినోదుడాపదల స- హాయుడైనన్ బ్రోచును
అభయ - మభయ - మభయ - మెప్పు
డానంద మానంద - మానంద మౌగ ॥దేవుడే॥

1. పర్వతములు కదలిన నీ - యుర్వి మారు పడినను
సర్వమున్ ఘోషించుచు నీ - సంద్ర ముప్పొంగినన్ ॥దేవుడే॥
2. దేవుడెప్డు తోడురాగ - దేశము వర్ధిల్లును
ఆ తావునందు ప్రజలు మిగుల - ధన్యులై వసింతురు ॥దేవుడే॥
3. రాజ్యముల్ కంపించిన భూ - రాష్ట్రముల్ ఘోషించిన
పూజ్యుడౌ యెహోవ వైరి - బూని సంహరించును ॥దేవుడే॥
4. విల్లు విఱుచు నాయన తెగ - బల్లెము నరకు నాయన
చెల్ల చెదర జేసి రిపుల - నెల్లద్రుంచు నాయనే ॥దేవుడే॥
5. పిశాచి పూర్ణబలము నాతో - బెనుగులాడ జడియును
నశించి శత్రుగణము దేవు - నాజ్ఞవలన మడియును ॥దేవుడే॥

6. కోటయు నాశ్రయమునై యా - కోబు దేవుడుండగ
వేటికింక వెరవ వలయు - నెప్పుడు నాకు బండుగ ॥దేవుడే॥

# 406

పల్లవి : క్రైస్తవ యువజనమా-క్రీస్తుకు సాక్షులు మీరు
క్రీస్తుని పోలినడువుడి-క్రీస్తేసు వార్తను చాటుడి

1. అబ్రహామువలె విశ్వాసముతో-యేసేపువలె పరిశుద్ధతతో
శోధన బాధలయందు యేసుని వెంటాడుము (2)
మోషేవంటి నాయకులు-కావాలి క్రీస్తేసుకు
బంధములలో ఉన్నవారిని-విమోచించుటకు ॥క్రైస్తవ॥
2. దురాత్మశక్తులను పాలద్రోలి-పాపమును జయించుటకు
దావీదువంటి వారులేవాలి-ఈ తరాన్ని ప్రేమించుటకు
సోలోమోను వంటి జ్ఞానులు కావాలి క్రీస్తేసుకు
వివేకముగా న్యాయమును తీర్చునట్టుగా ॥క్రైస్తవ॥
3. కన్నీటి ప్రార్థన చేయుచు-ప్రవక్తల కనే హన్నాలు
స్వజనుల రక్షణ కొరకై-భారముగల ఎస్తేరులు
దెబోరవంటి ప్రవక్తిలు-కావాలి క్రీస్తేసుకు
ధైర్యముతో శత్రువును-జయించునట్లుగా ॥క్రైస్తవ॥

# 407

పల్లవి : నా ప్రియ యేసు రాజా-ఆదుకో నన్నిపుడు
శోధనలో వేదనలో నిను వీడినన్ పోనియ్యకు

1. కలుషితమగు ఈ లోకం కదలెను నాకన్నులలో
మరణ శరీరపు మరులే మెదెలెను నా హృదయములనో
కల్వరిలో ఆదరించు ఆదరించు ఆదరించు ॥నా ప్రియ॥
2. మరచితి నీ వాగ్ధానం సడలెను నా విశ్వాసం
శ్రమల ప్రవాహపు సుడులే వడిగా నను పెనుగొనగా
కల్వరిలో ఆదరించు ఆదరించు ఆదరించు ॥నా ప్రియ॥
3. నేరము లెన్నో నాపై మోపెను ఆ అపవాది

తీరని పోరాటములో దూరముగా పరుగిడితి
కల్వరిలో ఆదరించు ఆదరించు ఆదరించు ॥నా ప్రియ॥

# 408

పల్లవి : తంబూర సితార నాదముతో-క్రీస్తుని వేడగ రారండి
ఇద్దరు ముగ్గురు కూడిన చోట-ఉంటాననిన-స్వామికి (2) ॥తం॥

1. పాపులకై దిగి వచ్చెనట - రోగులకే వైద్యుడని
పాపుల పంక్తిని కూర్చుని... ఆ... ఆ...
విందులు చేసిన యేసునికే-పేదల పాలిట పెన్నిధికే ॥తం॥
2. ప్రతి హృదయం-ప్రభు మందిరమై వెలుగులతో-విలసిల్లి
నీ శోధనలు ప్రమిదెలుగా...ఆ...ఆ...
నరకాగ్నిలో పడవేసే-క్రీస్తుని చేరగ పరుగిడవా ॥తం॥

# 409

పల్లవి : దేశమా ! సంతోషించుమా గంతులు వేయుమా
ఆశతో ఆ రాజు యేసుకై - ఎదురు చూడుమా (2)

1. అన్యులలో నీవు - అవమానం ఇక పొందవు
ధాన్యమును-ధన్యతను - మాన్యత నొసగెదను (2) ॥గం॥
2. తొలకరి జల్లులను - కడవరి వాన కురిపింతును
తైలమును-ఫలములను - పంటలనిచ్చెదను (2) ॥గం॥
3. సర్వజనుల మీద - నా ఆత్మను కురిపింతును
యవ్వనులు ప్రవచింతురు - దర్శనములు చూతురు (2) ॥గం॥
4. యెహోవా దినమున - ఆయన నామమున
ప్రార్థించెడి వారందరు - రక్షణ నొందెదరు (2) ॥గం॥
5. యెహోవా నేనని వేరొక దేవుడు లేడని గ్రహింతురు - ఫలియింతురు
- సిగ్గు పడక యుందురు (2) ॥గం॥

# 410

పల్లవి : దారి తప్పి పోతున్నావా విశ్వాసి
నీ తీరమేదో గమనించావా విశ్వాసి (2)

1. ఈ లోకం ముళ్ళబాట-విశ్రాంతి లేనిచోట (2)
యేసయ్యా జీవపు బాట-సాగిపో ఆయన వెంట
యేసులో నీ వుంటావా విశ్వాసీ-లోకం విడచి రానంటావా విశ్వాసి ॥దారి॥
2. ఓడలో నల్లకాకి చూడ పంపె లోకానికి (2)
చూడ చూడ లోకం రుచి-ఓడ మర్చిపోయెను కాకి (2)
కాకిలా నీవుంటావా విశ్వాసి-పావురం వలెమళ్ళోస్తావా విశ్వాసి ॥దారి॥
3. ఓడలో ఉన్నవాడు-యేసునీకు తోడుంటాడు
ఆశ్రయంగా నీకుంటాడు-ఆశలన్నీ తీరుస్తాడు (2)
యేసుతో నీవుంటావా విశ్వాసి-లోకం విడిచి రానంటావా విశ్వాసి॥దారి॥

# 411

పల్లవి : ఆ...ఆ...ఆ...ఆ...ఆ...ఆ...
పల్లవి : బండ సందులలో ఎగిరేపావురమా
పేటుబీటుల నాశ్రయించు పావురమా
మధురం నీ స్వరము-మనోహరం నీముఖము
నారీమణీ నాసుందరవతి-నా ప్రియురాలా షూలమ్మితి ॥మధు॥
1. ద్రాక్షతోటలు పూత పట్టెను-అంజూరకాయలు పక్వమగును
ఆ...ఆ...ఆ...ఆ...ఆ...ఆ...
పక్షులు కోలాహలం చేయుచుండెను-పావుర స్వరములు వినబడును
మధురం నీ స్వరం-మనోహరం నీ ముఖము
ప్రాణేశ్వరి నా సఖి-సహోదరి సుందరి
తేనియలొలికే పెదవులు-జిహ్వ క్రింద మధురక్షీరములు
ఆ.....ఆ.....ఆ.....ఆ.....ఆ.....ఆ.....ఆ
నీ చిగురులు దాడిమ వనము-లెబానోను పర్వత ప్రవాహము ॥మధు॥
3. సంఘమా వధువ సంఘమా-వరుని కడకు ఏతెంచుమా
ఆ.....ఆ.....ఆ.....ఆ.....ఆ.....ఆ.....ఆ
ఏడేండ్లవిందులో పాలు పొందుమా
హల్లెలూయ పాటలు పాడు కొందుమా
మధురం నీ స్వరము-మనోహరం నీ ముఖము
హల్లెలూయ-హల్లెలూయ-హల్లెలూయ-హల్లెలూయ ॥మధు॥

# 412

పల్లవి : దేవుని యందు నిరీక్షణయుంచి
ఆయనను స్తుతించు నా ప్రాణమా ॥దేవుని॥

1. ఏ అపాయము రాకుండ నిన్ను దివారాత్రులు కాపాడువాడు
ప్రతి క్షణం నీ పక్షముండు రక్షకుడు ॥దేవుని॥
2. చీకటిని వెలుగుగా చేసి ఆయనే నీముందు పోవువాడు
సత్యమగు జీవమగు మార్గమేసే ॥దేవుని॥
3. నీకు సహాయము చేయువాడు సదా ఆదుకొనువాడు
ఆయనే – ఆధారము ఆదరణ ఆయనలో ॥దేవుని॥
4. తల్లి తనబిడ్డను మరచినను మరువడు నీ దేవుడు
నిన్ను – తల్లికన్న తండ్రికన్న ఉత్తముడు ॥దేవుని॥
5. నీకు విరోధముగా రూపొందించిన ఏ విధ ఆయుధము
వర్ధిల్లదు శత్రువులు మిత్రులుగా మారుదురు ॥దేవుని॥
6. పర్వతములు తొలగిపోయినను తన కృప నిన్ను ఎన్నడు
విడువదు కనికర సంపన్నుడు నీ దేవుడు ॥దేవుని॥
7. స్తుతి మహిమలు నీకే ప్రభు నిత్యము నిన్నే కొనియాడెద
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ ॥దేవుని॥

# 413

పల్లవి : కలువరిగిరి నుండి పిలిచిన నా యేసు
శిలువ మరణమును గెలిచిన నాయేసు (2)
అ.ప. : హల్లెలూయా...హల్లెలూయా (4)

1. మధురప్రేమను–జూపించి నాపై
మదిని నెమ్మది–చేకూర్చినావు (2)
మారని యేసురాజా–మరువను నిన్ను దేవా ॥హల్లె॥
2. బెదరి బ్రతుకున–నే చెదరిపోగ
వెదకి దరిచేరి–సమకూర్చినావు (2)
వేదనలు బాపినావు–విడువను నిన్ను దేవా ॥హల్లె॥

3. మర్త్యమైన-ఇహలోక మందె-నిత్య రాజ్యము-నాకొసగినావు (2)
శక్తిగల నీ నామంబు-నిరతం-భక్తితోనే ప్రకటింతు దేవా ॥హల్లె॥

# 414

పల్లవి : ఇది కోతకు సమయం - పనివారి తరుణం ప్రార్థన చేయుదమా
పైరును చూచెదమా - పంటను కోయుదమా

1. కోతెంతో విస్తారమాయెనే
కోతకు పనివారు కొదువాయెనే
(మని) నిధులన్ని నిలువాయెనే(2) ॥యిది॥

2. సంఘమా మౌనము దాల్చకుమా
కోసేటి పనిలోన పాల్గొందువా
(మని) నిధులన్ని నీవేకదా(2) ॥యిది॥

3. శ్రమలేని ఫలితంబు నీకియ్యగా వలదంచు వెనుదీసి విడిపోదువా
జీవార్థ ఫలములను భుజియింపవా
నిత్యజీవార్థ ఫలములను భుజియింపవా ॥యిది॥

# 415

పల్లవి : కుమ్మరి కుమ్మరి జగదుత్పత్తి దారి
జిగట మన్నైన నావంక-చల్లగ చూడుమయా

1. పనికిరాని పాత్రయని-త్రోసివేయకుమా
పొంగిపొరలు పాత్రగా-మార్చివేయుమా ॥కుమ్మరి॥

2. యోగ్యమైన పాత్రగా-పావన పరుచుమా
ఘనతకైన పాత్రగా-సిద్ధము చేయుమా ॥కుమ్మరి॥

3. లేఖనమందలి పాత్రలు-యేసును స్తుతియించెను
నన్నును అట్టి పాత్రగా-మార్చి వేయుమా ॥కుమ్మరి॥

# 416

పల్లవి : తరతరాలలో యుగయుగాలలో జగజగాలలో
దేవుడు-దేవుడు యేసే దేవుడు-హల్లెలూయా (2) ॥తర॥

1. భూమిని పుట్టింపక మునుపు- లోకపు పునాది
లేనప్పుడు-దేవుడు దేవుడు యేసే దేవుడు ||తర||
2. పర్వతములు పుట్టకమునుపు నరునికి రూపం
లేనప్పుడు దేవుడు దేవుడు యేసే దేవుడు ||తర||
3. సృష్టికి శిల్పాకారుడు - జగతికి ఆది సంభూతుడు
దేవుడు దేవుడు యేసే దేవుడు ||తర||
4. తండ్రి కుమార ఆత్మలో ఒక్కటై యున్న రూపము
దేవుడు దేవుడు యేసే దేవుడు ||తర||

# 417

పల్లవి : మన ప్రభువైన యేసయ్యా ఉండగా
ఇల దేవతలంతా-దండగా ఆ... ఆ... ఆ... ఆ... (2)
1. చేతి పనులేగా-దేవత విగ్రహములు
చేసినవియేగా-బంగారు బొమ్మలు (2)
వెండివి అయినా-బంగారు అయినా
రాతివి అయినా-రతనాలివి అయినా ||మన||
2. మమత చూపలేని-మనుష్యుల విగ్రహములు
మాటలాడలేవు-మహిమ చూపలేవు (2)
ఈ విగ్రహములు-మహిమ చూపలేవు (2)
విసరి వేతురు-ఎలుక గబ్బిలములకు (2) ||మన||
3. అణచి పోవును-నరుల అహంకారము
ఆదినమున యెహోవా-ఘనత నొందును (2)
ఈ భూమి గజగజవణికి పోవును
ఈ భూమి భీకర సన్నిధిగా మారును (2) ||మన||
4. కొండ గుహలలో-బండ బీటలలో
నక్క బొరియలలో-చెట్టు చేమలలో (2)
దాగాలని నరులు-పరుగెత్తెదరు
దూరాన నిలిచుండి-ప్రలాపింతురు ||మన|

# 418

పల్లవి : గగనము చీల్చుకొని యేసు–ఘనులను తీసుకొని
వేలాది దూతలతో భువికి వేగమెరానుండె

1. మొదటగను గొర్రెగను ముదమారగ వచ్చెను
కొదమ సింహపు రీతి–కదలెను గర్జనతో (2) ॥గగన॥

2. పరలోక పెద్దలతో–పరివారముతో కదలి
ధరసంఘ వధువునకై–తరలెను వరుడదిగో (2) ॥గగన॥

3. కనిపెట్టు భక్తాళి–కనురెప్పలో మారెదరు
ప్రథమమున లేచెదరు పరిశుద్ధులు మృతులు (2) ॥గగన॥

# 419

పల్లవి : పరలోకము నా దేశము పరదేశి నేనిల
మాయ లోకమేగా నేను యాత్రికుడను
ఎంతో అందమైనది పరలోకము
అసమానమైనది నా దేశము
ఎల్లప్పుడు విశ్వాసముతో యాత్రను సాగింతును

1. దూతలు పాడుచుందురు పరమందున
దివారాత్రములందు పాడుచుందురు
పావనుని చూచి నేను హర్షింతును నిత్యము ॥పర॥

2. రక్షకుని చెంతకు ఎప్పుడేగెదన్
వీక్షించెద నెప్పుడు నాదు ప్రియుని
కాంక్షించెద నా మదిలో ఆయన చెంత నుండ ॥పర॥

3. అద్దరికి ఎప్పుడు నేను వెళ్ళెదన్
అగుపడుచున్నది గమ్య స్థానము
అచ్చటనే చూచెదను పరిశుద్ధలెల్లరిన్ ॥పర॥

4. నిత్యానందముండును పరమందున
నీతి సమాధానముండునచ్చట
పొందెదను విశ్రాంతిని శ్రమలన్నియు వీడి ॥పర॥

# 420

పల్లవి : సిలువే నా శరణాయెనురా నీ-సిలువే నా శరణాయెనురా
సిలువయందే ముక్తిబలము జూచితిరా ||సిలువే||

1. సిలువను వ్రాలియేసు - పలికిన పలుకులందు-
విలువలేని ప్రేమామృతము గ్రోలితిరా ||సిలువే||
2. సిలువను జూచుకొలది - శిల సమానమైన
మనసు -నలిగి కరిగి నీరగుచున్నది రా ||సిలువే||
3. సిలువను దరచి తరచితి - విలువ కందగరాని
నీ కృప కలుషమెల్లను బాపగ జాలునురా ||సిలువే||
4. పలు విధ పథము లరసి - ఫలితమేమి గానలేక
సిలువ యెదుటను నిలిచి నాడనురా ||సిలువే||
5. శరణు యేసు శరణు శరణు - శరణు శరణు
నా ప్రభువా-దురితదూరుడ నీ దరి జేరితిరా ||సిలువే||

# 421

పల్లవి : నాదు జీవితం-మారిపోయినది
నిన్నాశ్రయించిన వేళ-నన్నాదుకొంటివి ప్రభువా ||నాదు||

1. చాలునయ్యా దేవా-నాజన్మధన్యమే ప్రభువా
పాపకూపము విడిచి-నాదారి నడిచితి
దేవా నిన్నాశ్రయించితి ప్రభువా ||నాదు||
2. కన్నుగానని దిశగా-బహుదూర మేగితినయ్యా
నీ ప్రేమ వాక్యం వినగా-నాకళ్ళు కరిగెను దేవా ||నాదు||
3. లోకమంతా విషమై నరకాగ్ని జ్వాలలు రేగే
ఆదారి నడుపక నన్ను కాపాడినావనీ దేవా
నిన్నాశ్రయించితి ప్రభువా ||నాదు||

# 422

పల్లవి : దేవుని ప్రేమ యిదిగో -జనులారా భావంబును దెలియరే
కేవలము నమ్ముకొనిన-పరలోక జీవంబు మనకబ్బును

1. సర్వలోకము మనలను తన వాక్య సత్యంబుతో జేసెను
సర్వోపకారుడుండే-మనమీద జాలిపరుడై యుండెను ॥దేవుడు॥
2. మానవుల రక్షింపను దేవుండు తన కుమారుని బంపెను మన
శరీరము దాల్చెను ఆ ప్రభువు మన పాపముకు దూరుడే ॥దేవుడు॥
3. యేసుక్రీస్తను పేరున రక్షకుడు వెలసినాడిలలోపల దోస
కారి జనులతో - నెంతో సు-భాషలను బల్కినాడు ॥దేవుడు॥
4. పాప భారంబుతోడ నేప్రొద్దు-ప్రయాసముల బొందెడి
పాపులందరు నమ్మిన -విశ్రాంతి పరిపూర్ణ మిత్తుననెను ॥దేవుడు॥
5. నమ్మి బాప్తీస్మ మొందు-నరులకు-రక్షణ మరి కల్గును
నమ్మనొల్లక పోయెదు-నరులకు నరకంబు సిద్ధమనెను ॥దేవుడు॥

# 423

పల్లవి : పాడెద దేవా నీ కృపలన్-నూతన గీతములన్
స్తోత్రము చెల్లింతును-స్తుతి స్తోత్రము చెల్లింతున్
1. భూమి పునాదులు వేయక ముందే-యేసులో చూచితిని
ప్రేమపునాదులు వేసితివి-దీనుని బ్రోచితివి ॥ఈ॥
2. పరిమళరక్తము కలువరి సిలువలో-ఖలునకు నిచ్చితివి?
ప్రేమ కృపా మహాదైశ్వర్యములతో-పాపము తుడిచితివి ॥నా॥
3. పాపము శాపము నరకపు వేదన-మరి తొలగించితివి
అపరాధములచే చచ్చిన నన్ను-ధర బ్రతికించితివి ॥నను॥
4. దేవుని రాజ్యపు వారసునిగా-క్రీస్తులో చేసితివి
చీకటి రాజ్యపు శక్తుల నుండి-నను విడిపించితివి ॥చెర॥
5. ముద్రించితివి శుద్ధాత్మతో నన్ను-భద్రము చేసితివి
సత్యస్వరూపి నిత్యనివాసి-సొత్తుగ చేసితివి ॥నీ॥

# 424

పల్లవి : ప్రభువా కాచితివి యింతకాలం-కాచితివి యింతకాలం
చావైనా బ్రతుకైనా నీ కొఱకే దేవా-
నీ సాక్షిగ నేను జీవింతునయ్యా ॥ప్రభువా॥

1. కోరి వలచావు నా బ్రతుకు మలచావయ్యా
మరణ ఛాయలన్నిటిని విరిచావయ్యా (2)
నన్ను తలచావులే మరి పిలిచావులే
అరచేతుల్లో నను చెక్కుకున్నావులే ॥ప్రభువా॥
2. నిలువెల్ల ఘోరపు విషమేనయ్య
మనిషిగ పుట్టిన సర్పాన్నయ్యా
పాపం కడిగావులే-విషము విరిచావులే
నన్ను మనిషిగ యిల నీవు నిలిపావులే ॥ప్రభువా॥
3. బాధలు బాపితివి నీవేనయ్యా
కన్నీరు తుడిచితివి నీవేనయ్యా
నన్ను దీవించితివి-నన్ను పోషింతివి
నీ కౌగిట్లో నన్ను పెంచుతున్నావులే ॥ప్రభువా॥

# 425

పల్లవి : నా హృదయము వింతగా మారెను (3) యేసు నాలో వచ్చినందున
సంతోషమే సమాధానమే-యేసు నాలో వచ్చినందున (3)
1. నిత్యజీవము నీకు కావలెనా-నేడే యేసు నొద్దకు రమ్ము (3)
2. యేసు క్రీస్తును నేడే చేర్చుకో-నేడే యేసు నొద్దకు రమ్ము (3)
3. నిత్య సమాధానం నీకు కావలెనా-నేడే యేసు నొద్దకు రమ్ము (3)
4. తెరువబడెను నా మనోనేత్రము-యేసు నాలో వచ్చినందున
5. మోక్షభాగ్యము నీకు కావలెనా నేడే యేసు నొద్దకు రమ్ము
6. నిత్యజీవము నీకు కావలెనా-నిత్యుడేసు నొద్దకు రమ్ము

# 426

పల్లవి : పశువుల పాకలో మరియమ్మ గర్భాన
ప్రభుయేసు జన్మించె ఓరన్నో యేసన్న (2)
పాపుల కొరకై వచ్చినరో ఓరన్నో యేసన్న
1. ఐదు రొట్టెలు రెండు చేపలు-ఐదువేలకు పెట్టెనురో
నీళ్ళమీద నడిచెనురో-ఓరన్నో యేసన్న (2)

2. కుంటోళ్ళు గ్రుడ్డోళ్ళు–మూగోళ్ళు చెవిటోళ్ళు
స్వస్థతను ఇచ్చెనురో–ఓరన్నో యేసన్న (2)
3. చచ్చినోళ్ళను లేపినాడు–గాలి తుఫాను ఆపినాడు
పాపులకొరకై వచ్చెనరో–ఓరన్నో యేసన్న (2)

# 427

పల్లవి : ఓ సద్భక్తులారా! లోక రక్షకుండు
బెత్లెహేమందు నేడు జన్మించెను
రాజాధి రాజు ప్రభువైన యేసు నమస్కరింప రండి
నమస్కరింప రండి నమస్కరింప రండి యుత్సాహముతో

1. సర్వేశ్వరుండు నరరూపమెత్తి
కన్యకుబుట్టి నేడు వేంచేసెన్
మానవ జన్మ మెత్తిన శ్రీ యేసూ!
నీకు నమస్కరించి నీకు నమస్కరించి
నీకు నమస్కరించి పూజింతుము
2. ఓ దూతలారా! ఉత్సహించి పాడి
రక్షకుండైన యేసున్ స్తుతించుడి
పరాత్పరుండా! నీకు స్తోత్రమంచు
నమస్కరింప రండి నమస్కరింప రండి
నమస్కరింప రండి యుత్సాహముతో
3. ఓ దూతలారా! ఉత్సహించి పాడి
రక్షకుండైన యేసున్ స్తుతించుడి
పరాత్పరుండా–నీకు స్తోత్రమంచు
నమస్కరింపబడి–నమస్కరింపరండి
4. యేసు! ధ్యానించి నీ పవిత్ర జన్మ
మీ వేళ స్తోత్రము నర్పింతుము
అనాది వాక్య మాయె నరరూపు
నమస్కరింప రండి నమస్కరింప రండి
నమస్కరింప రండి యుత్సాహముతో

# 428

పల్లవి : ఆకాశవాసులారా-యెహోవాను స్తుతియించుడి
ఉన్నత స్థలముల నివాసులారా-యెహోవాను స్తుతియించుడి (2)

1. ఆయన దూతలారా-మరియు ఆయన సైన్యములారా
సూర్యచంద్రతారలారా-యెహోవాను స్తుతియించుడి
2. సమస్త భూజనులారా - మరియు జనముల అధిపతులారా
వృద్ధులు బాలురు యౌవ్వనులారా - యెహోవాను స్తుతియించుడి

# 429

పల్లవి :భయములేదు దిగులులేదు జీవిత యాత్రలో
యేసు ప్రభువు మనతో నుండ భయము లేదుగా హల్లెలూయ

1. గాలితుఫాను రేగి అలలు పొంగిన విశ్వాసనావ మునిగి
కొట్టబడిన సముద్రము పొంగి నురుగు కట్టిన
యేసు ప్రభువుమనతో నుండ-భయములేదుగా (2) ॥భయ॥
2. వ్యాధి బాధలు నన్ను ముట్టిన అంతులేని వేదననాకు
కల్గిన గర్జించు సింహము ఎదురు వచ్చిన
యేసు ప్రభువు మనతో నుండ-భయములేదుగా (2) ॥భయ॥
3. శత్రువున్ చూచి విస్మయ మొందుకు నీతోకూడ
వచ్చువాడు-దేవుడే నిన్ను విడువడెన్నడు-ఎడబాయడు
యేసుప్రభువు మనతో నుండ-భయములేదుగా (2) ॥భయ॥

# 430

పల్లవి : షారోను పొలములో పూసిన పుష్పమా
ఆగాధలోయలో దాగిన పద్మమా (2)
ప్రియ సంఘమా ప్రియ సంఘమా

1. ఆనంద భరితం నీ హృదయం-నీ ప్రేమ అపారము (2)
యేసు నాధుడు-నిన్ను పిలువగా-సిద్ధపడుమా ఓ సంఘమా (2)
ఓ సంఘమా-నాసంఘమా ॥షారోను॥
2. కొండలు దాటి బండలు దాటి యేసునాధుడు నిను చేరగా

నీదు హృదయమున నివసింపనీయుమా–సిద్ధపడుమా ఓ సంఘమా
ఓ సంఘమా ప్రియ సంఘమా ॥షారోను॥

3. లోయలు దాటి బీళ్ళను దాటి–నీదు ప్రియుడు నిను చేరగ
ధవళ వర్ణుడు రత్న వర్ణుడు –పోల్చదగు అతి సుందరుడు
గుర్తించుమా ఓ సంఘమా ॥షారోను॥

# 431

పల్లవి : ఈ దినం అనుకూలపు సమయం
అన్నిటిలో మధురం యేసుడిచ్చేటి ఈ తరుణం ॥ఈదినం॥

1. తప్పి చెదరిన కుమారుని తప్పులన్నీ మన్నించు జనకుని
చెంతచేరగ చింత దీరగ చింతలన్నీ తీరే దినం ॥ఈదినం॥
2. పాపి పశ్చాత్తాపపడు పరమందలి దూతలబ్బురపడు
సంతానమున వింత పాటలు ఎంతగాను పాడే దినం ॥ఈదినం॥
3. పాపి బ్రతుకు మారే దినం పాపి క్రీస్తుతో స్నేహమాడే దినం
పాపము పోయెనే శాపము దీరెనే కాపరి నన్ను గాచె దినం

# 432

పల్లవి : ఈ లోకం కాదు కాదు శాశ్వతము అసలు కాదు
ఈ జీవం కాదు కాదు శాశ్వతము అసలు కాదు
ఈ తనువు మంటికి మన్నె పోవునెపుడో తెలుసుకో

1. ఈ ధనము ఘనము మాయ ఈ చదువు పదవి మాయ
నీకున్నవి అన్ని క్షయము ప్రభుయేసే అక్షయము
2. ఈ అందం చందముమాయ ఈ దేహము ప్రాణము మాయ
బాంధవ్యం అన్నీ క్షయము ప్రభుయేసే అక్షయము
3. ప్రభుయేసే నిత్య జీవం ప్రభురాజ్యం నీదు గమ్యం
ప్రతి క్షణం కోరు యేసునే పరమార్థం తెలుసుకో
4. ఈ భోగం అహము మాయ ఈ కీర్తి ఖ్యాతియు మాయ
నీకున్నవి అన్నీ వదలి ప్రభుయేసుకై కదలిరా

# 433

పల్లవి : ఊహలకందని లోకములో-ఉన్నత సింహాసనమందు
ఉంటివిగా నిరంతరము-ఉన్నతుడా సర్వోన్నతుడా ॥ఊహ॥

1. సెరూపులు దూతాళిపరిశుద్ధుడు పరిశుద్ధుడని
సర్వమెత్తి పరమందు - పాటలుపాడెడి పావనుడా
హల్లెలుయా.....హల్లెలూయా..... (2) ॥ఊహ॥

2. నీ శిరము ధవళముగా - పాదములు ప్రకాశముగా
నేత్రములు జ్వాలలుగా - కంఠధ్వని జలపాతముగా
హల్లెలూయా.....హల్లెలూయా..... (2) ॥ఊహ॥

3. అల్ఫయును ఒ మేగయును - అన్ని కాలంబుల నుండువాడా
సర్వాధికారుండా - సర్వేశ సజీవుండా
హల్లెలూయా.....హల్లెలూయా.... (2) ॥ఊహ॥

# 434

పల్లవి : బూర ధ్వని ఆకాశములో ధ్వనియించగా
మాయేసు మహారాజు వచ్చుచుండెను (2)

1. ఆ దినం మిక్కిలి సమీపం శుద్ధులు అందరు లేచెదరు
దేవుని బూరధ్వనియించగా-దేవాది దేవుని సంధించెదము ॥బూర॥

2. ఆకాశం భూమియు మారినను-శక్తిమంతున్ వాగ్ధానం మారదు
దేవుని దూతలు ధ్వనియించగా-దేవాది దేవుని ధర్శించెదము ॥బూర॥

3. కనురెప్పపాటున మారెదము-మోక్షములో అందరం చేరెదము
కన్నీరు దిగులు అచ్చట లేవు-దేవుడు తానే వెలుగై యుండెను॥బూర॥

# 435

పల్లవి : మూడు నాళ్ళ ముచ్చట కోసం ఈ మనిషి పడే తపన చూడరా
నీటి బుడగ వంటి జీవితం ఏనాడు సమసిపోవునో ఎరుగం ఆ...

1. మనిషికి తన మనసే చెరసాలరా మమతలు మమకారాలు బంధాలురా
వల్లకాటి వరకేరా భవబంధాలు ఏ కల్లానికి చేరవురా అనుబంధాలు
కల్లలైన కలలు మానుకో- ఎల్లవేళలా ప్రభుని వేడుకో ఆ... ఆ...

2. ఇంద్ర ధనస్సు లాంటి దోయి సంసారము
అది కనిపించి మాయమయ్యే రంగుల వలయం
గడ్డిపూవులవంటిది దోయి ఇలలో సౌఖ్యం
అది పాపానికి జీతమురా మనిషికి మరణం
నిత్యమైన సుఖం వెదకరా నిరంతంబు ప్రభుని వేడరా ఆ... ఆ...

# 436

పల్లవి : మహిమ గల తండ్రి మంచి వ్యవసాయకుడు
మహిమ తోటలో నరమొక్కలు నాటించాడు
తన పుత్రుని రక్త నీరు మడికట్టి పెంచాడు
తన పరిశుద్ధాత్మను కాపుగాయుంచాడు

అ.ప. : కాయవే తోట కమ్మని కాయలు
పండవే చెట్టా తీయని ఫలములు (2) ॥మహిమ॥

1. నీతిపూత జాతికాపు-ఆత్మశుద్ధిఫలములు
నీతండ్రి నిల్వచేయు నిత్యజీవనిధులు (2)
అనంతమైన ఆత్మబంధు-అమర శుభాకాంక్షలు
అనుకూల సమయమిదే-పూయు పరమపూతలు ॥కాయవే॥

2. అపవాది కంటబడి కుంటుబడిపోకు
కాపుకాస్తు చేదుపండు గంపలుగా కాయకు (2)
వెర్రిగా చుక్కలాగ విర్రవీగబోకు
అదిగో గొడ్డలి వేరున-పదును పెట్టియున్నది (2) ॥కాయవే॥

3. కల్వరి కొండలో పుట్టి పారిన కరుణానది
కలుషమైన చీడపీడ తరిగిన ప్రేమానది (2)
నిజముగా నీవు నీసొత్తువు కాదు
యజమానుడొస్తాడు ఏమి ఫలాలిస్తావు (2 ॥కాయవే॥

4. ముద్దుగా పెంచాడు మొద్దుగా ఉండకు
ముదముతోనుంచాడు మోడుబారిపోకు
ముండ్లపొదలలో కృంగి మెత్తబడిపోకు
పండ్లు కోయువాడు వచ్చిఅగ్నివేసి పోతాడు (2) ॥కాయవే॥

# 437

పల్లవి : ప్రకటింతునయ్యా ప్రతీచోట నీ ప్రేమ వార్త
యేసయ్యా ప్రతీచోట నీదుసువార్త (2)
రారండి జనులారా నేను చేసినవన్నీ
నాతో చెప్పిన వానిని చూచానండి

అ.ప. : అతడే యేసయ్యా-ఆయనే మెస్సయ్యా

1. ఎండవేళ ఎంతో అలసి ఒంటరిగా ఒకనాడు
యాకోబు బావి దగ్గర కూర్చున్నాడే కూర్చున్నాడే (2)
నీటికై నేను వెళ్ళగా దాహమిమ్మని నన్నడిగాడే (2)
2. ఎరుగకనే ఎన్నో ప్రశ్నలు ఎదురుగానే అడిగానే
విసుకకనే వినయముతో వివరముగా చెప్పాడే
నేనిచ్చు నీళ్ళు త్రాగితే దప్పిగొనవని అన్నాడే (2) ॥అతడే॥
3. జీవజలం తానన్నాడే జీవం నేనన్నాడే
ఆ జలములు కావాలంటే పాపపుకుండను విడవాలంట (2)
మనము విడువాలంట
ఆ కుండను అచటే విడచి యేసు సాక్షినై నేవచ్చానే(2)॥అతడే॥

# 438

1. చాటించుడి మనుష్యజాతి కేసు నామము
చాటించుడి యవస్య యేసు ప్రేమ సారము
జనాదులు విశేష రక్షణ సునాదము విను పర్యంతము
చాటుదము-చాటుదము చాటుదము-చాటుదము
చాటుదము-చాటుదము శ్రీయేసు నామము
2. కన్నీళ్ళతో విత్తెదువార లానందంబుతో
నెన్నడు గోయుడు రనెడివాగ్దత్తంబుతో
మన్నన గోరు భక్తులార నిండు మైత్రితో మానవ ప్రేమతో
॥చాటుదము-చాటుదము చాటుదము-చాటుదము (5)
చాటుదము-చాటుదము చక్కని మార్గము॥
3. సమీపమందు నుండు నేమో చావుకాలము

సదా నశించిపోవువారి కీ సుభాగ్యము
విధంబు జూపగోరి యాశతోడ నిత్యము విన్పించుచుందుము
॥చాటుదము-చాటుదము చాటుదము-చాటుదము (5)
చాటుదము-చాటుదము సత్య సువార్తను॥

# 439

పల్లవి : జీవితమంతా నీ ప్రేమ గానం-ప్రణుతింతుమో యేసుదేవా
ప్రచురింతు మేము నీ కీర్తిన్-ఆనంద గానంబుతో

1. సర్వ సమయములలో నీ స్తుతి గానం
ఎల్లవేళలయందు నీ నామధ్యానం
మా కదియేమేలు ఈ జీవితమున
స్తుతియింతు నా రక్షకా... (2) ॥జీవి॥

2. సృష్టినంతటిని-నీ మాట చేత
సృజియించితివిగా-మా దేవదేవా
నీ ఘనమగు మహిమ - వర్ణింపతరమా
స్తుతియింతు-నా రక్షకా (2) ॥జీవి॥

3. కలుషాత్ములమైన మా కొరకు నీ
విలువైన ప్రాణంబు నర్పించితివిగా
కలువరి గిరిపైన చూపిన ప్రేమన్
స్తుతియింతు నా రక్షకా... (2) ॥జీవి॥

# 440

పల్లవి : అనుక్షణము నిన్నే కొలుతు-పునరుత్థానుడా
పునరుత్థానుడా-పరిశుద్ధుడా (2)

1. అధికారులైనా-దేవదూతలైనా
వస్త్రహీనతైనా-ఉపద్రవమైనా-కరువైనా-ఖడ్గమైనా (2)

2. రోగినైనా నన్ను-చేరదీసివావే
ద్రోహినైనా నాకై దాహము గొన్నావే-
శ్రమలైనా-హింసలైనా ॥అను॥

3. ఒంటి నైనా నాకు–కంటినీరు తుడిచావే
కంటిపాపలా నీ–ఇంట చేర్చుకొన్నావే
మంటినైనా నన్ను–నీ బంటులా చేసావే

4. సోమవారమైనా–మంగళవారమైనా
బుధవారమైనా–గురువారమైనా
శుక్రవారమైనా–శనివారమైనా ॥అను॥

# 441

పల్లవి : శ్రమలందు నీవు నలిగే సమయములో
ప్రభు నీకు తోడుండునని యోచించలేదా
గమనించ లేదా ఇమ్మానుయేలుండునని (2)

1. శ్రమలందు ఏలియాకు కాకోలము చేత
ఆహారము పంపించలేదా (2)
ఈనాడు నీకు జీవాహారముతో నీ ఆకలి తీర్చుట లేదా (2)

2. శ్రమలందు యోసేపును ప్రభువు కరుణించి
రాజ్యధికారమియ్య లేదా (2)
ఈనాడు నిన్ను ప్రభువు కరుణించి పరలోక
రాజ్యమియ్య లేదా (2)

# 442

పల్లవి : నిన్నే ప్రేమింతును – నిన్నే ప్రేమింతును
నిన్నే ప్రేమింతును నేవెనుతిరుగ
నీ సన్నిధిలో మోకరించి నీ మార్గంలో సాగెద
నీరసింపక నే సాగెద నే వెనుతిరుగ
నిన్నే ఆరాధింతును
నిన్నే సేవింతును
నిన్నే పూజింతును
నిన్నే స్తోత్రియింతును

# 443

పల్లవి : యేసు ని నామములో మన బాధలు పోవును
దుష్ట ఆత్మలు పారిపోవును
శోధనలో జయమిచ్చును - మృతులకు నిండు జీవమిచ్చును
హృదయములో నెమ్మదొచ్చును
యేసు రక్తముకే యేసు నామమునకు
యుగయుగములకు మహిమే అభిశక్తులను
తన దాసులకు ప్రతి సమయమున జయమే

1. ఘోరమైన వ్యాధులెన్నున్న మార్పులేని
వ్యసనపరులైన - ఆర్థికముగ లోటులెన్నున్న
ఆశలు నిరాశలే అయిన
ప్రభుయేసుని  నామమున నీవు విడుదల
నొందెదవు పరివర్తన చెందినచో పరలోకం చేరేదవు

2. రాజువైనా యాజకుడవైనా నిరుపేదవైన
బ్రతుకు చెడియున్న ఆశయముగ
గృహములెన్నున్న శ్రీయేసుని నామమున విశ్వాసము నీకున్న
నేడు నిలువ నీడ నీకు లేకున్న నీ స్థితి ఏదైనా నిత్య జీవం పొందెదవు

# 444

పల్లవి : ప్రభువా నీ కార్యములు ఆశ్చర్యకరమైనవి
దేవా నీదు క్రియలు అద్భుతములైయున్నవి
నే పాడెద నే చాటెద నీదు నామం భువిలో
సన్నుతించెద నా యేసయ్య నా జీవితము నీకేనయ్య (2)

1. భరియింప రాని దుఃఖములు ఇహమందు నన్ను
చుట్టిన - నా పాపము నిమిత్తమై నీదు ప్రాణం
పెట్టితివి - నా వేదనంతటిని నాట్యముగా మార్చితివి
నీదు సాక్షిగా ఇలలో జీవింతును (2) ॥సన్ను॥

2. లోకములో నేనుండగా నే నిర్మలమైన సమయంలో

నూతన వాత్సల్యముచే అనుదినము నడిపితివి
నిర్దోషిగా చేయుటకై నీవు దోషివైనవా
నీదు సాక్షిగా ఇలలో జీవింతును (2) ॥సన్ను॥

# 445

పల్లవి : ఓ హల్లెలూయా – ఓ హల్లెలూయని
స్తోత్రాలాపన చేసెదన్
స్తోత్రమూ .... స్తోత్రమూ ..... స్తోత్రమూ...... (2)

1. నీవు నా సొత్తుకి పేరుపెట్టి నన్ను
పిలిచిన తండ్రీ స్తోత్రం
ప్రత్యేక పరచి కృప చేత నన్ను
పిలిచిన తండ్రీ స్తోత్రం ॥స్తోత్రము॥

2. ఆశ్చర్యమైన నీ వెలుగులోనికి
పిలిచిన తండ్రీ స్తోత్రం
ఏర్పరచబడిన ప్రత్యేక జనముగా
పిలచిన తండ్రి స్తోత్రం ॥స్తోత్రము॥
ఆరాధన ......... ఆరాధన
ఆరాధన ......... ఆరాధన (4)
హల్లెలూయ ........... హల్లెలూయ
హల్లెలూయ ............ హల్లెలూయ

# 446

పల్లవి : కన్నీటి చుక్కలతోను – నీ పాద సన్నిధిలోను
దినమెల్ల ధ్యానింతునయ్యా నా యేసయ్యా
నిను నేను ఆరాధింతునయ్యా ॥కన్నీటి॥

1. ఈ లోక సంద్రములోన ఏకాకినైతిని తండ్రి
ఆదరించువారే లేరయ్యా నా యేసయ్యా
ఆదుకొనేవారు లేరయ్యా నా యేసయ్యా ॥కన్నీటి॥

2. సిలువను మోసిన తండ్రి మరణము గెల్చిన తండ్రి

మా కొరకే రానైయున్నావా నా యేసయ్యా
నీ రాజ్యం ఇస్తానన్నావా

3. ఎన్నికలేని నన్ను ఎన్నుకున్నావా తండ్రి
ఆదరించి లాలించవయ్యా నా యేసయ్యా
లాలించి పాలించవయ్యా

# 447

పల్లవి : ప్రభువా ఈ ఆనందం నాలో కలిగిన
వైనం వర్ణింప లేనిది ఈ అద్భుతం (2)
నీలో నేను ఉండగ నాలో నీవు నిలువగా
నీకై నేను పాడగా ఆనందం (2)
ప్రైజెస్ట్ హెవెన్‌ల్లి ఫాదర్ ప్రైజెస్ట్ టుద సేవియర్
క్రైస్ట్ ప్రైజెస్టుద లార్డ్ ఆఫ్ ట్రినిటీ (2)

1. ఆత్మలో ఆనందం నా ప్రియుని బహుమానం
అంతమే లేనిది ఆ ప్రేమ మకరందం (2)
వర్ణింప లేనిది సరిపోల్చ లేనిది
నా ప్రభువు నీలో ఆనందం (2) ॥ప్రైజెస్ట్॥

2. స్వతంత్ర్య మిచ్చునది యేసులో ఆనందం
ఆత్మను బలపరచునది అక్షయమగు ఆనందం (2)
పరలోకపు మార్గంలో నను నడువ
చేయునది ప్రభు యేసుని వాక్యహారం (2)

# 448

పల్లవి : నిన్న నేడు రేపు – మారని దేవుడు నీవు
మనుష్యులు మారిన మమతలు తరిగిన
మార్పులేని దేవుడవు నీవు (2)

1. అబ్రహామును పిలిచావు – యాకోబును దర్శించావు
తరగని ప్రేమతో కృపతో నింపి మెండుగా దీవించావు
ఈనాటికైన ఏనాటికైన మార్పులేని దేవుడవు నీవే ॥నిన్న॥

2. యోసేపును హెచ్చించావు దావీదును ప్రేమించావు
శ్రమలోనైన ధైర్యము నింపి సర్వము సమకూర్చావు (2)
ఈనాటికైన ఏనాటికైన మార్పులేని దేవుడవు నీవే ॥నీవే॥
3. జీవపు మార్గము చూపించి ఆశ్రయ పురములో నడిపించి
నీ దయ నాపై కురిపించి నెమ్మది కలిగించావు
ఈనాటికైన ఏనాటికైన మార్పులేని దేవుడవు నీవు ॥నిన్న॥

# 449

పల్లవి : యేసు దేవుని ఆరాధికులం వెనుక చూడని సైనికులం
మరణమైన శ్రమ ఎదురైన బెదిరిపోని విశ్వాసులం (2)
మాయేసుడే మా బలం – మా యేసుడే మా జయం (2)
ప్రాణమిచ్చి మృతినిగెల్చిన యేసురాజే మా అతిశయం (2)
1. షద్రకు మెషాకు అబెద్నగోలను అగ్ని గుండంలో త్రోయబోగా
నెబుకద్నెజరు మాకు చింతయే లేదులే
మహా దేవుడు మమ్ములను రక్షించులే (2)
అని బరి తెగించి విశ్వసించి ముగ్గురు నలుగురై జయించిరి (2)
2. శత్రు సైన్యము దండెత్తి వచ్చినా యుద్ధము నాదని దేవుడు సెలవిచ్చెగా!
భయమే లేక వారు జయగీతం పాడెగా (2)
ఆత్మతోడ, స్తుతిస్తుండ దేవుడే యుద్ధం
జరిగించెగా వారు యేసుడే (2)
3. శత్రు గొల్యాతు సవాలు విసెరగా దేవుని ప్రజలంతా మౌనమాయెగా (2)
ఒక్క దావీదు రోషముతో లేచెగా
జీవముగల దేవుని నామాన్ని చాటెగా (2)
చిన్నరాయి వడిసేతోడ ఆత్మ శక్తితో జయించెరుగా వారు (2)

# 450

పల్లవి : క్రీస్తు జన్మించే లోకాన అందరికి
క్రీస్తు ఉదయించే హృదయాన ఎందరికి
క్రిస్మస్ తాత అడిగిన ప్రశ్న యిది

ఏది ఏది బదులేది

1. ఆకాశ దూతల స్వరం విని
పశువుల పాకలో శిశువును కనుగొని
విశ్వాసముతో ప్రణమిల్లిరి గొల్లలు ఆనాడు
నిజ విశ్వాసులు ఎందరు ఈనాడు
నిజ క్రిస్మస్ తాత అడిగిన ప్రశ్న ఇది
ఏది ఏది బదులేది ॥క్రీస్తు॥

2. తూర్పు దిక్కున చుక్కను కనుగొని
ఓర్పున దేవుని ఉపదేశము విని
వెలుగు దారి పయనించిరి జ్ఞానులు ఆనాడు
మరి నిజ జ్ఞానులు ఎందరు ఈనాడు
క్రిస్మస్ తాత అడిగిన ప్రశ్న ఇది
ఏది ఏది బదులేది ॥క్రీస్తు॥

# 451

పల్లవి : కన్ను తెరిస్తే వెలుగురా
కన్ను మూస్తే చీకటిరా
నోరు తెరిస్తె శబ్ధమురా
నోరు మూస్తే నిశబ్ధంరా
ఏ క్షణమో తెలియదు జీవితాంతం
ఈ క్షణమో చేసుకో యేసుని సొంతం

1. ఊయల ఉగితే జోల పాటరా
ఊయల ఆగితే ఏడుపు పాటరా (2)
ఊపిరి ఆడితే ఊగిసలాటరా
ఊపిరి ఆగితే సమాధి తోటరా ॥ఏ క్షణమో॥

2. బంగారు ఊయల ఊగిన నీవు
భుజాలపై నిన్ను మోయక తప్పదురా
పట్టు పరుపు పైన దొర్లిన నిన్ను
మట్టి పరుపులో నిన్ను పెట్టక తప్పదురా ॥ఏ క్షణమో॥

# 452

సిలువను మోసి ఈ లోకమును తలక్రిందులు చేయు తరుణమిదే

1. లే లెమ్ము సోదరుడా నిద్ర నుండి – ప్రకటింపను యేసు నామమును
సోమరి యేల నిద్రించెదవు–ఈ ధరను లేపెడి సమయమిదే ॥సిలువ॥

2. లోక రక్షణకై ప్రభు యేసు – దీక్షతో నరుదెంచెను ఈ ధరకు
వెలుగును మనకు నిచ్చెను యేసు–తన స్తుతులను పాడెడు సమయమిదే ॥సిలువ॥

3. పాతాళమునకు కొనిపోయెడు నీ–పాప నిద్రను విడనాడుమిక సిలువ
మర్మము–నెరుగుమిపుడే కునికెడి సమయము కాదిది ప్రియుడా ॥సిలువ॥

# 453

పల్లవి : సీయోను కుమారి సంతోషించు (2)
ఈ రోజు పుట్టిన రోజు పండుగమ్మ
యెరూషలేమా గంతులు వేయుము
ఈ రోజు రాజాధి రాజుగా పుట్టి నాడమ్మ
దేవునికేమో మహిమ కలిగెనమ్మా
మనిషికే ఇంక సమాధానమమ్మా (2)

1. పరలోకమే ప్రసవించిదమ్మా
పశువుల పాకే పురుడు పోసిందమ్మా (2)
భూలోకమే ఊయల ఊపిందమ్మా
రక్షణ స్తుతి రెక్కలు విప్పిందమ్మా
కాలమే పేరు వ్రాలు ఇచ్చిందమ్మా
క్రీస్తు శకమై సాక్ష్యం ఇచ్చిందమ్మా ॥సీయోను॥

2. గ్రుడ్డి వారికి చూపు వచ్చిందమ్మా
చెవిటి వారికి వినికిడి నేర్పిందమ్మా
మూగ వారికే మాట వచ్చిందమ్మా
కుంటి వారికి నడక నేర్పిందమ్మా
చెరసాల సంకెళ్ళు తెగిపోయిందమ్మా
కలుషాల కన్నీళ్ళు ఆగిపోయిందమ్మా ॥సీయోను॥

# 454

పల్లవి : ఓ........ ఓ......... క్రైస్తవా నీ జీవితం ఓ సిలువ
ప్రయాణం = ఓ..... ఓ..... నేస్తమా నీ ప్రయాణం
ఓ క్రిస్మస్ ప్రారంభం (2)

1. పశువుల పాక ఈ లోకమే
పశువుల తొట్టె నీ హృదయమే (2)
పుట్టాలి ప్రభు యేసు నీలోనా
పెరగాలి ప్రభుక్రీస్తు లోలోనా (2)

2. గెత్సెమనె తోట నీ గృహమే
ఉత్సాహ బలిపాట నీ ప్రార్ధనే (2)
వేయాలి మోకాళ్ళ సంకెళ్ళు నీవు
చేయాలి సమర్పణ సతతము నీవు (2)

3. గొల్గొత కొండ నీ సంఘమే
సిలువలో బలి పశువు నీ బ్రతుకే (2)
చావాలి స్వార్ధంలో ప్రతి దినము
బ్రతకాలి క్రీస్తులో ప్రతి దినము (2)

# 455

పల్లవి : ఆనందం అమర ఆనందం
లోకానికే మహ దానందం
ప్రభువు యేసు జన్మించే ఆనందం
హృదయాలు ప్రభవించే ఆనందం

1. దూతలు స్తోత్రగీతాలు పాడిరి ఆనాడు
భూపాలుడేలే గోపాలుడేలే రారాజు పుట్టె ఈ వేళ (2)
మహిమలే ప్రభువుగా మరియకే శిశువుగా
ప్రభు యేసు జన్మించే లోకాన  ఆనంద మానందం

2. గగానాన తూర్పు శిఖరాన తార దీవించి
అది గాంచి జ్ఞానులర్పించినారు వేవేగా

ప్రభువుకే ప్రియముగా ప్రణుతులు చేయగా
బంగారు సాంబ్రాణి అర్పించే ఆనందమానందం

# 456

పల్లవి : ఆకాశ మందు నీవు తప్ప ప్రభువా
ఎవరు ఉన్నారు వేరేవరు ఉన్నారు
నీవు మాకుండగా లోకములోనిది
ఏదియు మాకు అక్కరలేదు (2)
"ప్రభువా నీవే మాకుంటే చాలు"

1. ఆకాశము నీ సింహాసనం
ఈ భూమి నీ పాద పీఠము (2)
నిన్ను నేను స్తుతియింతును
నిత్యము నిన్నే కొనియాడెదను (2)

2. నా తల్లి దండ్రులు నన్ను విడనాడిన
నా బంధు స్నేహితులు మరచిపోయినా (2)
మరువనంటివా విడువనంటివా
ప్రేమతో నన్ను ఆదరించినావు (2)

# 457

పల్లవి : తల్లి మరచినా నీవు మరువలేదు
తండ్రి విడిచినా నీవు విడువలేదు
తల్లి తండ్రి కంటే శ్రేష్ఠుడు
కాచి నన్ను కాపాడును (2)

1. తూర్పు పడమరకు ఎంత దూరమో
అంత దూరము నా పాపము చేసితివి (2)

2. కొండలాంటి నా బండ హృదయము
వీపున వెనుకకు విసిరితివి (2)

3. కాల మంతా కన్నీరు కలిగించినా పాపము
లన్నీ సముద్ర గర్భములో వేసితివి (2)

# 458

పల్లవి : వందనాలు యేసు నా వందనాలు
వందనాలు శతకోటి వందనాలు
నన్ను పిలిచావు వందనాలు
నన్ను కలిసావు వందనాలు
నన్ను మరువలేదు వందనాలు
నన్ను విడువలేదు వందనాలు

1. అబ్రహాము దేవా వందనాలు
ఇస్సాకు దేవా వందనాలు
అబ్రహాము దేవా ఇస్సాకు దేవా - యాకోబు
దేవా నా వందనాలు ॥వందనాలు॥

2. నరునిగా పుట్టినావు వందనాలు
నా పాపమే మోసావు వందనాలు
నరునిగా పుట్టావు నా పాపమే మోసావు నా భారమే
దించావు వందనాలు ॥వందనాలు॥

3. నా మంచి కాపరి వందనాలు
నా గొప్ప కాపరి వందనాలు
నా మంచి కాపరి నా గొప్ప కాపరి నీవే
నా మాదిరి వందనాలు ॥వందనాలు॥

# 459

పల్లవి : నా యేసు నా రక్షకా నా ప్రభువు నీవే కదా
హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా యేసువా
మా యేసు దేవా మహ యేసు దేవా (2)
కరుణ గల రాజా నా శరణు నీవే కదా

1. సముద్రము పాయలు చేసిన దేవా
శత్రు సమూహము కూల్చిన ప్రభువా
మన్నాను కురిపించి పోషించినావా (2)

మా యేసు దేవా మహా యేసు దేవా (4)
కరుణ గల రాజా నా శరణు నీవే కదా

2. అంధకారము నన్ను ఆవరించగా
ఆశా కిరణమే అంతరించగా
అద్భుతములు చేయు ఆదర్శమూర్తి
మా యేసు దేవా మహా యేసు దేవా
కరుణ గల రాజా నా శరణు నీవే కదా ॥నా యేసు॥

# 460

పల్లవి : దేవా పాపిని నిన్నాశ్రయించాను
ప్రేమ చూపించి నన్నాదుకోవయ్యా (2)

1. అపరాధినై అంధుడనై
అపవాదితో అనుచరునై (2)
సంచరించితి చీకటితో
వంచన చేసితి ఎందరినో (2)

2. కలువరిలో సిలువంత
కలువరమెందె జగమంత (2)
పాపినైన నా కొరకు
మరణమునే జయించితివి (2) ॥దేవా॥

# 461

వేడెదము కొనియాడెదము క్రీస్తు నామము (2)

1. ఈ లోకమందునా అంధకార మందునా
దేవా నీవే నాకు దివ్యమైన జ్యోతివి

2. శ్రమలెన్ని వచ్చినా బాధలెన్ని చుట్టినా
దేవా నీవే నాకు ఆశ్రయము దుర్గము

3. ఈ లోకము ఆశలన్ని విడనాడే మనస్సును
దేవా నీవే నాకు దయచేయుము దిన దినం

# 462

పల్లవి : ఆనంద గీతాలు నే పాడుచు
యేసయ్యా సన్నిధి నే చేరనా (2)
ఎల్లవేళల యందు స్తుతియింతును
హల్లెలూయా పాట నే పాడనా

1. నేను నా యింటి వారందరు
యెహోవాను సేవింతుము
రేయి పగలు కాపాడిన కన్న తండ్రిని స్తుతియింతుము
వాగ్ధానములిచ్చి నా దేవుడు విడువడు నిన్ను ఎడబాయడు

2. నాదు యేసుని దూతలతో
కలుసుకొందును మేఘాలలో
కష్టములు నా శ్రమలు అగిపోవును రాకడలో
నా దుఃఖము ఇంక ఉండదు
ఆనందితును హల్లెలూయా
ఆనందింతును హల్లెలూయా

# 463

పల్లవి : ప్రేమ రాజు యేసు ప్రభువు మరలా వస్తాడు
ప్రియమైన తన పెండ్లి సంఘమును తీసుకు పోతాడు
గగనములోన మేఘాలపైన త్వరగా త్వరగా వస్తాడు

1. ఇద్దరు తిరుగలి విసరుచుండగా అ...అ.... అ......
పొలములో ఇద్దరు పనిచేయుచుండగా అ.... అ..... అ....
ఒకరు ఎత్తబడి ఒకరు విడువబడి
రెప్పపాటున కొనిపోబడుదురు ॥ప్రేమ॥

2. సూర్యుని అంత కాంతిని కలిగి అ... అ...... అ.....
చంద్రుని అంత అందం కలిగి అ.. అ... అ....
తూర్పున పుట్టి పడమర మెరిసే
మెరుపులాగనే వస్తాడు ॥ప్రేమ॥

3. సిద్ధపడండి అని ప్రభువే చెప్పగా అ......అ..... అ........
తన ప్రియ సంఘం దీవెన లొంద అ..... అ...... అ.....
వధువు నిరీక్షణ ఆ.... ప్రభువే పిలువగా
పరమ విందుకు కొనిపోబడుదురు ॥ప్రేమ॥

# 464

పల్లవి : మానవుడా కారణజన్ముడా నీ జన్మకు కారణముంది
అర్థం తెలియక నీవు వ్యర్థంగా బ్రతుకకు (2)
పరమార్ధమున్నదని ప్రభు కొరకే బ్రతకమని (2)

1. పూవులెందుకు కాయలెందుకు
ఋతువులెందుకు కాలాలెందుకు
ఉన్నవన్ని నీ కోసమేనని నీవు దేవుని కోసమేనని
గమనించి తెలుసుకో గ్రహించి మసలుకో
నీ జన్మకు కారణముంది

2. సూర్యుడెందుకు చంద్రుడెందుకు
రాత్రులెందుకు పగలు ఎందుకు
రాత్రి పగలు దేవుడు చేసినవని
ఆ దేవుని పని నీవు చేయాలని
ప్రభువును ప్రకటించి పాపిని రక్షించి
పరలోకం చేర్చాలని (2)

# 465

పల్లవి : పువ్వుకింత పరిమళమా
ఒక రోజు కింత అందమా (2)
పూస్తున్నది ఉదయాన్నే రాలిపోతున్నది త్వరలోనే

1. ఓ చిన్న పువ్వు తన జీవితంలో
పరిమళాన్ని ఇస్తుందయా (2)
ఆ పువ్వు కంటే గొప్ప చేసిన
నీలో ఆ పరిమళముందా (2)

2. ఒక నాడు యేసు మన పాపములకై
పరిమళాన్ని వెదజల్లెను (2)
ఆ యేసు మరణం నీ కొరకేనని
ఇకనైనా గమనించావా (2)

3. అతి చిన్న ఆయువు ప్రతి పువ్వు కలిగి
అందరిని ఆకర్షించును (2)
బహుకాలము బ్రతికి బహు జనులను
పిలిచి సువార్తను వెదజల్లవా (2)

# 466

పల్లవి : స్వస్థత పరచు యెహోవా నీవే
నీ రక్తంతో మమ్ము కడుగు యేసయ్యా
మా ఆరోగ్యం నీవే - ఆదరణ నీవే
ఆనందం నీవేగా (2)

1. ఒక్కమాట మాత్రం నీవు సెలవిమ్ము
వదిలిపోవును వ్యాధి బాధలన్ని (2)
శ్రమ పడువారిని సేదతీర్చి
సమకూర్చుము వారికి ఘన విజయం (2)

2. పాపపు శాపము తొలగించుము
అపవాది కట్లను విరిచి వేయుము (2)
క్రీస్తు నిత్యము ఐక్యముగా
నీ మహిమతో నిత్యము వసింపనిమ్ము (2)

# 467

పల్లవి : సాగిలపడి మ్రొక్కెదము - సత్యముతో
ఆత్మలో మన ప్రభు యేసుని ఆ.... ఆ...... ఆ....

1. మోషే కంటే శ్రేష్టుడు - అన్ని మోసముల నుండి విడిపించున్
వేషదారులను ద్వేషించున్ - ఆశతో మ్రొక్కెదము (2)

2. అహరోను కంటే శ్రేష్టుడు - మన ఆరాధనకు పాత్రుండు
ఆయనే ప్రధాన యాజకుడు - అందరము మ్రొక్కెదము

3. ఆలయము కన్న శ్రేష్టుడు – నిజ ఆలయముగ తానే యుండెన్
ఆలయము మీరేయనెను – ఎల్లకాలము మ్రొక్కెదము
4. యోనాకంటే శ్రేష్ఠుడు – ప్రాణదానముగా తన్ను అర్పించెన్
మానవులను విమోచించెన్ – ఘనపరచి మ్రొక్కెదము
5. సొలోమోను కన్న శ్రేష్టుడు – సర్వ జ్ఞానమునకు ఆధారుండు
పదివేలలో అతి ప్రియుండు – పదిలముగా మ్రొక్కెదము
6. రాజులకంటే శ్రేష్టుడు – యాజకులనుగా మనలను చేసెన్
రారాజుగా త్వరలో వచ్చున్ – రయముగను మ్రొక్కెదము
7. అందరిలో అతి శ్రేష్టుడు – మనందరికి తానే ప్రభువు
హల్లెలూయకు పాత్రుండు – అను దినము మ్రొక్కెదము

# 468

పల్లవి : ఆత్మతో నింపవా పరిశుద్ధాత్మతో నింపవా
అగ్నిని పంపవా పరిశుద్ధాగ్నిని పంపవా
నను దహింపగా నశియించు ఆత్మల రక్షింపగా ॥ఆత్మ॥

1. యెషయా పెదవులు కాల్చిన ఆత్మ
యెషయా దోషము కడిగిన ఆత్మ
నా పెదవులనూ కాల్చగ రావా
నా పాపమును పరిహరింపవా ॥ఆత్మ॥
2. యిర్మీయా తలను జలమయముగా
కన్నులు కన్నీటి ఊటగా
నింపిన పరిశుద్ధాత్మ దేవా
నా కన్నులను నింపగ రావా
నా తల జలమయముగా చేయగరావా ॥ఆత్మ॥
3. ఎండిన ఎముకలలోనికి జీవం
రప్పించుటకై యెహెజ్కేలుతో
ప్రవచించమని పలికిన ఆత్మ
నాలో నీవు ప్రవహింపగరావా
జీవాత్మ నలుదిక్కుల సంచరింపగరావా

# 469

పల్లవి : ఆరాధనకు యోగ్యుడా – ఆది నుండి ఉన్నవాడా
ఆనందముతో నింపేవాడా (2)
ఆశ్చర్యకరుడా నా యేసు రాజా – యేసు రాజా (6)

1. పరిశుద్ధమైనవాడా – పూజింపదగినవాడా
కాలాలు మారినా – యుగాలు మారినా
మారని వాడా – నా యేసు రాజా ॥ఆరాధనకు॥

2. పరిపూర్ణుడైన వాడా – పరలోకమేలు వాడా
కాలాలు మారినా – యుగాలు మారినా
మారని వాడా – నా యేసు రాజా

3. కన్నీరు తుడిచేవాడా – కౌగిలిలో చేర్చేవాడా
కాలాలు మారినా యుగాలు మారినా
మారని వాడా – నా యేసు రాజా

4. ఇమ్మానుయేలు గృహము నందు మమ్ములను
చేర్చేవాడా స్వస్థత నిచ్చినవాడా
రక్షణ నిచ్చిన వాడా – మారని వాడా నా యేసు రాజా

# 470

పల్లవి : ఆరాధించెదను ఆత్మతో నిరతం
ఆరాధ్య దైవమా ప్రభు యేసుని
ఆనందగానము మన సార పాడుచు
అనుదినం స్తోత్రింతును నా యేసుని

1. నరరూప ధారుడు పాప రహితుడు
మరణపు ముల్లును విరచిన విభుని
భజియించి స్తోత్రించి ఆరాధించెదను
అల్ఫయు ఒ మేఘయు నా యేసుడు ॥ఆరాధించెద॥

2. హల్లెలూయా యనుచు అర్పింతు నా హృదిని
భజియించి స్తోత్రించి మహిమ పరచెదను
ఆరాధించెద ప్రభుని ఆత్మ సత్యములన్

అందరి ప్రభుడాయనే నా యేసుడు ॥ఆరాధించెద॥

3. పరలోక రాజ్యమును ధరయందు స్థాపించ
మహిమతో శ్రీయేసు రాజ్య పాలన చేయగ
వరదూత గణములతో సమకూడి మనమంతా
స్తోత్ర గీతముల్ పాడెదం మన రాజును ॥ఆరాధించెద॥

# 471

పల్లవి : చెప్పలేను బాబోయ్ ప్రభు గొప్ప తనాలు
చెప్పి చెప్పి చేస్తాడు చిత్రమైన పనులెన్నో (2)

1. ఐదు రొట్టెలు రెండు చిన్న చేపలు
ఐదు వేల పీపుల్స్‌కి పంచిపెట్టాడు

2. కానాలోన పెండ్లి విందులో
వాటర్‌ని వైన్‌గా మార్చివేశాడు

3. కుళ్ళి పోయిన శవాన్ని చూసి
కమాన్ గెటప్ అంటూనే పైకి లేపాడు

# 472

పల్లవి : మా నాన్న ఇంటికి నేను వెళ్ళాలి
నా తండ్రీ యేసుని నేను చూడాలి
మా నాన్న ఇంటిలో ఆదరణ ఉన్నది
మా నాన్న ఇంటిలో సంతోషం ఉన్నది
మా నాన్న ఇంటిలో నాట్యమున్నది

1. మగ్ధలేని మరియలాగా నీ పాదములు చేరెదను
కన్నీరుతో నేను కడిగెదను
తల వెంట్రుకలతో తుడిచెదను

2. బేతనియ మరియలాగా నీ సన్నిధి చేరెదను
పరలోక ఆనందము పొందెదను
ఈ లోకమును నేను మరిచెదను

3. నీ దివ్య సన్నిధి నాకు మధురముగా ఉన్నదయ్య

నీ వాక్యమును నేను ధ్యానింతును
ఎడ తెగక నీ సన్నిధి చేరెదను

# 473

పల్లవి : సిలువపై వ్రేలాడు శ్రీ యేసుడు
నరులకై విలపించు నజరేయుడు
ఆ దేవుడు చిందించిన రుధిర ధారలు
ఈ జగతిని విమోచించు జీవధారలు

1. నిరపరాధి మాతృభూమి దేవుడాయెను
మాతృమూర్తి వేదనతో ఓదార్చెను
అపవాది అహంకార మణచి వేసెను
పగవారికై పరదైసులో ప్రార్థించెను

2. కలువరిగిరి కన్నీళ్ళతో కరిగిపోయెను
పాపజగతి పునాదులే వదిలిపోయెను
లోకమంతా చీకటితో ఆవరించెను
శ్రీ యేసుడు తలవాల్చి కన్ను మూసెను

# 474

పల్లవి : యెహోవాను గానము చేసెదము ఏకముగా
మనకు రక్షకుడు ఆయనే ఆయన మహిమ
పాడెదము ఆయనను వర్ణించెదము
ఆయనే దేవుడు మనకు

1. యుద్ధశూరుడు యెహోవా నా బలము నా గానము
నా పితరుల దేవుడు ఆయన పేరు యెహోవా

2. ఫరో రథముల సేనలను తన శ్రేష్ఠాధిపతులను
ఎఱ్ఱ సముద్రములోన ముంచి వేసెను యెహోవా

3. నీ మహిమాతిశయమున – కోపాగ్ని రగుల జేసి
చెత్తవలె దహించెదవు – నీపై లేచు వారిని

4. దోపుడు సొమ్ము పంచుకొని ఆశ తీర్చుకొందును

నా కత్తి దూసెదను అని శత్రువు అనుకొనెను

5. వేల్పులలో నీ సముడెవడు పరిశుద్ధ మహనీయుడా
అద్భుతమైన పూజ్యుండ - నీవంటి వాడెవడు

6. ఇశ్రాయేలీయులంతా ఎంతో సురక్షితముగా సముద్రము మధ్యను
ఆరిన నేలను నడిచిరి

# 475

పల్లవి : యెరూషలేములో గొఱ్ఱెల ద్వారం దగ్గర
బేతెస్థ కొనేరు కలదు ఐదు మండపములు చుట్టు కలవు

1. కుంటి వారు గ్రుడ్డివారు
ఊచకాళ్ళు చేతులు గలవారు
గుంపులు గుంపులుగా అందు పడియుండిరి ॥యెరూ॥

2. దేవ దూత దిగు వేళ నీళ్ళు కదులును
ఆ నీళ్ళు కదులు వేళ రోగి బాగుపడును
ఏ రోగి ముందు దిగునో ఆ రోగి బాగుపడును ॥యెరూ॥

3. ముప్పది ఎనిమిది యేండ్ల నుండి రోగి ఒక్కడు
స్వస్థత నొందలేక పడియుండెనక్కడ
యేసు వచ్చి వానిని చూచి స్వస్థపరచెను ॥యెరూ॥

4. యేసు లేక లోకమందు మేలు ఉండదు
ఏ మేలు ఉన్నా యేసు లేక శాంతి ఉండదు
యేసు ఉంటే శాంతి ఉండి కాంతి ఉంటుంది ॥యెరూ॥

# 476

పల్లవి : భయము చెందకు భక్తుడా - ఈ మాయ
లోక ఛాయలు చూచినప్పుడు
భయము చెందకు నీవు దిగులు చెందకు నీవు
జీవమిచ్చిన యెహోవా వున్నాడు
ఓ భక్తుడా ప్రాణం పెట్టిన యేసయ్యా ఉన్నాడు

1. బబులోను దేశమందునా - ఆ ముగ్గురు భక్తులు

బొమ్మకు మ్రొక్కనందున – పట్టి బంధించి రాజు
అగ్నిలో పడవేసే నాల్గోవాడు తిరుగలేదా
ఓ భక్తుడా రాజు రమ్మని పిలువలేదా

2. ఆస్తి అంతయు పోయినా ఆ దేహమంత కురుపులతో
నిండియుండిన అన్నియు ఇచ్చిన తండ్రి అన్నియు
తీసుకుపోయె అని యోబు పలుకలేదా
ఓ భక్తుడా అన్ని మరల యివ్వలేదా

3. ఐగుప్తు దేశమందునా ఆ యోసేపు పాపము
చేయనందునా – పట్టిబంధించి రాజు చెరసాలలో
వేస్తే రాజు కలలు చెప్పలేదా
ఓ భక్తుడా రాజ్యమంతా ఏలలేదా

# 477

పల్లవి : మార్పుచెందవా నీవు మార్పుచెందవా
నీ బ్రతుకు మార్చుకోవా అనుకూల సమయం
ఇదియేనని ఎరిగి మారు మనస్సు నీవు పొందవా

1. ఎన్నాళ్ళు నీవు జీవించినాగాని ఏమున్నది ఈ లోకములో
యిన్నాళ్ళుగా నీవు చేసిన క్రియలన్నిటికి తీర్పున్నది పై లోకంలో
తీర్పు దినమందున ఆయన ముందర నీవు నిలిచే ధైర్యం నీకుందా

2. దిగంబరిగానే వచ్చావు నీవు – దిగంబరిగా పోతావు
మన్నైన నీవు మన్నై పోతావు – ఏదో ఒక దినమందున
నీ అస్తి అంతస్తు నీ అందచందాలు నీ వెంట రావెన్నడు

3. ఆత్మను చంపక నీదేహాన్ని చంపే మనుష్యులకు భయపడకయ్యా
ఆత్మతోపాటు నీ దేహాన్ని చంపే దేవునికి భయపడవయ్యా
దేవుడు ఇచ్చిన ఆత్మ దేవుని యొద్దకు చేరున్ నీ కంటు ఏముందిలే

# 478

పల్లవి : యేసే గొప్ప దేవుడు మన యేసే శక్తిమంతుడు
యేసే ప్రేమ పూర్ణుడు యుగయుగముల స్తుతి పాత్రుడు

స్తోత్రము మహిమ జ్ఞానము శక్తి
ఘనతా బలము కలుగును ఆమేన్

1. మహా శ్రమలలో వ్యాధి బాధలలో
సహనము చూపి స్థిరముగ నిలిచిన యోబు వలెనే జీవించెదను
అద్వితీయుడు ఆది సంభూతుడు
దీర్ఘశాంతుడు – మన ప్రభుయేసే

2. ప్రార్ధన శక్తితో ఆత్మ బలముతో
లోకమునకు ప్రభువును చాటిన
దానియేలు వలె జీవింతును
మహోన్నతుడు మన రక్షకుడు
ఆశ్రయదుర్గము మన ప్రభుయేసే

3. జీవితమంతా ప్రభువుతో నడిచి
ఎంతో ఇష్టుడై సాక్ష్యము పొందిన హనోకు వలెనే
అద్భుత కరుడు – ఆశ్చర్యకరుడు
నీతిసూర్యుడు – మన ప్రభుయేసే

# 479

పల్లవి : నీ మాట నా పాటగా అనుక్షణం పాడనీ
లోకాన నిను చాటగా నా స్వరం వాడనీ
నా గీతం ఆత్మలను నీవైపే ఆకర్షించనీ
ఆదరణ కలిగించి నీలోనే ప్రహర్షించనీ

1. ఏ చోట గళమెత్తినా నీ ప్రేమ ధ్వనియించనీ
పాడేటి ప్రతి పాటలో నీ రూపు కనిపించనీ
వినిపించుచున్నప్పుడే ఉద్రేకమును రేపక
స్థిరమైన ఉజ్జీవములోలోన రగిలించనీ

2. నీ దివ్యగానామృతం జలధారలుగా పొంగనీ
తాకేటి ప్రతి వారిని ఫలవంతముగా మార్చనీ
శృతిలయలు లోపించక విసిగింపు కలిగించక
నిజమైన ఉల్లాసమై నిలువెల్ల కనిపించనీ

3. ఆత్మీయ గీతాలతో తనువంత పులకించనీ
సంగీతమే బోధయై కనువిప్పు కలిగించనీ
కాలక్షేపం కోసమే పరిమితము కాకుండగ
హృదయాలలో నివసించుచూ కార్యాలు జరిగించనీ

# 480

పల్లవి : నన్ను విడువని యేసయ్యా - నిన్ను విడచి ఉండనయ్యా
కన్న తల్లి నను మరచినను ఎన్నడు మరువనంటివయ్యా
వందనం నీకే నా వందనం నీకే

1. నా స్వంత ఆశలతో నిన్ను విడిచి వెళ్ళియుంటిని
ఈ లోక స్నేహముతో నాశనము తెచ్చుకొంటిని
తప్పిన నన్ను వెదకుటకై నిత్య జీవమునిచ్చుటకై
నీవే దిగివచ్చినావయ్య - నీవే దిగివచ్చినావయ్యా

2. నీ అరచేతులలో నన్ను నీవు చెక్కుకుంటివి
జీవ గ్రంథములో నా పేరును రాసియుంటివి
వ్యసనములను నిందలను నాదు వ్యాధి బాధలను
నీవే భరియించినావయ్యా - నీవే భరియించినావయ్యా

3. విలువనైన రక్తముతో నన్ను శుద్ధి చేసియుంటివి
పరిశుద్ధ నామములో కొత్త జన్మ నిచ్చియుంటివి
ఆత్మతో సత్యముతో విరిగిన హృదయముతో
నిన్నే ఆరాధిస్తానయ్యా నిన్నే ఆరాధిస్తానయ్యా

# 481

పల్లవి : ఈ లోకం మాయరా - గతియించే ఛాయరా
పరలోకమే శాశ్వతంరా - ప్రభునామమే శరణంరా
స్థిరమైన రాజ్యము కొరకే అన్వేషణ చేయరా

1. అందమైన రంగులతో రకరకాలతో హంగులతో
నిన్ను ఆకర్షించురా
గురి చూసి ఎరవేసి పాపంలో పడద్రోసి

దైవానికి దూరం చేసేనురా

2. పాపిని పరిశుద్ధపరచి తన సుతునిగా చేయదలచి
యేసు పరమును వీడెరా
ఇలలో తన వారిని పరలోకం చేర్చాలని
భూమ్యాకాశం మధ్య నిలిచెరా

# 482

పల్లవి : ప్రేమ కలిగి సత్యము పలుకుచూ
క్రీస్తు వలే సాగెదమా (2)
అందరితోను ప్రతి విషయములో క్రీస్తు వలే మెలిగెదమా
హల్లెలూయా – హల్లెలూయా – హల్లెలూయా – హల్లెలూయా

1. క్రీస్తే వెలుగు క్రీస్తే ప్రేమ క్రీస్తే జగతికి మూలం
క్రీస్తే మార్గం సత్యం జీవం క్రీస్తే మనకాధారం
క్రీస్తు యేసుతో నడచుచూ క్రీస్తు ప్రేమను చాటెదమా
క్రీస్తు ప్రేమను చాటెదమా ॥హల్లె॥

2. శిరస్సై క్రీస్తు సంఘము నడుప సంఘ క్షేమం సాధ్యం
సంఘమునందు అవయవములై సహకరించుచు సాగెదమా (2)
సార్వత్రిక సంఘముగా సత్య సువార్తను చాటెదమా
సత్య సువార్తను చాటెదమా ॥హల్లె॥

# 483

పల్లవి : ఓ విశ్వాసి నీవు మెలుకువగా ఉండుమా ఉండుమా
కాలుజారి పోదువేమో అదరి చెదరి పోవునేమో
నీ విరోధి సాతాను నీతో యుద్ధము చేయసాగే ॥ఓ॥

1. లోక జనులతో అపవాది యేసునేమి చేసెను
ఊరి వెలుపల జనులంతా సిలువ వేసిరి యేసును
నీ విశ్వాసము బలమైనచో శ్రమలు ఆనందమే ॥ఓ॥

2. తల్లిదండ్రులు మరచినను భార్యనిన్ను ద్వేషించినా
కన్న బిడ్డలు కాదని ఎవరు ఏమి అన్ననూ

నీ విశ్వాసము బలమైనచో యేసులో ఆనందమే ||ఓ||

3. బంధుమిత్రులు మరచినను లోకము ద్వేషించినా
ఎవరు నిన్ను కాదనినా యేసు నీకు తోడుండగా
నీ విశ్వాసము బలమైనచో అంతయు ఆనందమే ||ఓ||

# 484

పల్లవి : నా ప్రాణ ప్రియుడా నా యేసు రాజా
నా జీవితం అంకితం నీకే నా జీవితం అంకితం
సత్యము సమాజములో నీ నీతిని నా హృదయములో
దాచియుండగలేను ప్రభు స్తుతియాగముగా
నూతన గీతము నే పాడెద ||నా ప్రాణ||

1. జ్ఞానులకు నీ సందేశం మత కర్తలకు నీ ఉపదేశం
అర్థము కాకపొందక పతితలెందరో
నీ జీవజలములు త్రాగితిరే త్రాగితిరే ||నా ప్రాణ||

2. నా యెడ నీకున్న తలంపులు బహు విస్తారములై
యున్నవి వాటిని వివరించి చెప్పలేనే అవి అన్నియును
లెక్కకు మించినవై యున్నవి ||నా ప్రాణ||

# 485

పల్లవి : రాకడ సమయములో కడబూర శబ్ధముతో
యేసుని చేరుకునే విశ్వాసము నీకుందా
రావయ్యా యేసయ్యా - వేగమే రావయ్యా
రావయ్యా యేసయ్యా వేగమే రావయ్యా ||రా||

1. యేసయ్యా రాకడ సమయంలో ఎదురేగే రక్షణ నీకుందా (2)
లోకాశలపై విజయము నీకుందా ? (2) ||రా||

2. ఇంపైన ధూప వేదికగా ఏకాంత ప్రార్ధన నీకుందా? (2)
యేసుని ఆశించే దీన మనస్సుందా (2) ||రా||

3. దినమంతా దేవుని సన్నిధిలో వాక్యం కొరకు ఆకలి నీకుందా? (2)
యేసుని నాధునితో సహవాసం నీకుందా? (2) ||రా||

4. శ్రమలోన సహనం నీకుందా స్తుతియించే నాలుక నీకుందా
ఆత్మల కొరకైన భారం నీకుందా? (2) ॥రా॥
5. అన్నిటి కన్న మిన్నగా కన్నీటి ప్రార్థన నీకుందా (2)
ఎల్లవేళలలో స్తుతియాగం నీకుందా? (2) ॥రా॥

# 486

పల్లవి : ప్రార్థన యేసుని సందర్శన పరమ తండ్రితో సంభాషణ ॥ప్రా॥
1. కరములెత్తి ప్రార్థించగా పరమ తండ్రి కౌగిలించును
స్వరములెత్తి ప్రార్థించగా మధుర స్వరముతో మాట్లాడును ॥ప్రా॥
2. తండ్రీయని పిలువగా తనయుడా అనిపలుకును
ఆదుకొనును అన్ని వేళలో కన్నీరంతయు తుడిచివేయును ॥ప్రా॥
3. మోకరించి ప్రార్థించగా సమీపముగా వేంచేయును
మనవులెల్ల మన్నించును మహిమతో నలంకరించును ॥ప్రా॥
4. కుటుంబముతో ప్రార్థించగా కొదువ ఏమియు లేకుండును
ఐక్యత దానిలో నివసించును శాశ్వత జీవము అందుండును ॥ప్రా॥
5. సంఘమును ప్రార్థించగా కూడిన చోటు కంపించును
పరిశుద్ధాత్ముడు దిగివచ్చును ఆత్మ వరములతో నింపును ॥ప్రా॥
6. ఉపవాసముతో ప్రార్థించగా కీడులన్నియు తొలగిపోవును
కొట్లు ధాన్యముతో నింపును క్రొత్త పానము త్రాగించును ॥ప్రా॥
7. ఏకాంతముగా ప్రార్థించగా నీతిని నాకు నేర్పించును
యేసు రూపము నాకిచ్చును యేసు రాజ్యమునకు చేర్చును ॥ప్రా॥

# 487

పల్లవి : హల్లెలూయా యని పాడి స్తుతింపను రారే!
జనులారా మనసారా ఊరూరా
రారే! జనులారా! ఊరూరా! నో రారా
1. పాడిపంటల నిచ్చు పాలించు దేవుడని
కూడు గుడ్డలు నిచ్చు పోషించు దేవుడని
తోడు నీడగ నిన్ను కాపాడు నాథుడని

పూజించి, పూజించి, పాటించి, చాటించరారే ॥హల్లె॥

2. తాత ముత్తాతలకన్నా ముందున్న దేవుడని
తల్లిదండ్రుల కన్నా ప్రేమించే దేవుడని
కల్లా కపటములేని కరుణ సంపన్నుడని
పూజించి, పూజించి, పాటించి, చాటించరారే ॥హల్లె॥

3. బంధుమిత్రుల కన్నా బలమైన దేవుడని
అన్నదమ్ముల కన్నా ప్రియమైన దేవుడని
కన్న బిడ్డల కన్న కన్నుల పండుగని
పూజించి, పూజించి, పాటించి చాటించరారే ॥హల్లె॥

4. రాజాధి రాజులకన్న రాజైన దేవుడని
నీచాతి నీచులను ప్రేమించి వచ్చెనని
నిన్న నేడు ఏక రీతిగా వున్నాడని
పూజించి, పూజించి, పాటించి చాటించరారే ॥హల్లె॥

# 488

పల్లవి : చిన్న గొఱ్ఱె పిల్లను నేను యేసయ్యా
మెల్ల మెల్లగా నడుపు యేసయ్యా
యేసయ్యా యేసయ్యా యేసయ్యా
హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయ ॥చిన్న॥

1. శాంతి జలములందు పచ్చగడ్డిలో
శాంతి బాటలో నడుపు యేసయ్యా ॥యే।

2. అంధకార లోయలో అండగా
ఉండుగాక నీ సిలువ యేసయ్యా ॥యే॥

3. అంటు నా తలను ఆత్మ నూనెతో
ఇంట బయట నీ సాక్షి నవుదును ॥యే॥

4. శత్రువైన సాతాను యెదుట
విందు చేసినావు నాకు యేసయ్యా ॥యే॥

5. ఐదు రొట్టెలు రెండు చిన్న చేపలు
ఐదు వేల మందికి పంచగా ॥యే॥

6. ఒక్కటే ఆశగలదు యేసయ్యా
చక్కనైన నీ యిల్లు చేరెదా ॥యే॥

# 489

పల్లవి : ఏమని నే పాడెదన్ ఎట్లు నిన్ను స్తుతియింతును
నిన్ను ఏమని నే పాడెదన్ ఎట్లు నిన్ను స్తుతియింతును

1. రక్తం కార్చిన రక్షకుడా కనికర సంపన్నుడా (2)
కనికర సంపన్నుడా అయ్యా కనికర సంపన్నుడా (2)
2. అభిషేకించి ఆదరించినా ఆదరణ నాయకుడా (2)
ఆదరణ నాయకుడా అయ్యా ఆదరణ నాయకుడా (2)
3. నీ పాదాల దరిచేరి తనివి తీర ముద్దాడెదన్ (2)
తనివి తీరా ముద్దాడెదన్ అయ్యా తనివి తీరా ముద్దాడెదన్
4. నిన్ను విడచి వేరెవ్వరు ఉత్తముడు నీవేనయ్యా (2)
ఉత్తముడా నీవేనయ్యా అయ్యా ఉత్తముడా నీవేనయ్యా
5. రాకడలో కొనిపోదువు నీతో నేనుందును (2)
నీతో నేనుందును అయ్యా నీతో నేనుందును

# 490

పల్లవి : నీవు లేని రోజంతా రోజేనా – నీవు లేని బ్రతుకంతా బ్రతుకేనా (2)

1. జీవ జల ఊటయు ప్రభు నీవే సత్యము మార్గము ప్రభు నీవే (2)
నా తోడ బుట్టువు ప్రభు నీవే నాలో సతతము ప్రభు నీవే
2. వెలుగొందు జ్వాలయు ప్రభు నీవే గాలియు శబ్దము ప్రభు నీవే
తాళము రాగము ప్రభు నీవే మ్రోగెడు కంచు ప్రభు నీవే
3. నా క్రియలు అన్నియు ప్రభు నీవే నాదు బలమంతయు ప్రభు నీవే (2)
నా కోట బాటయు ప్రభు నీవే నాడాలు కేడెము ప్రభు నీవే (2)
4. నా తలంపులన్నియు ప్రభు నీవే నా భాష మాటయు ప్రభు నీవే (2)
నాదు విమోచన ప్రభు నీవే నా పునరుత్థానము ప్రభు నీవే (2)

# 491

పల్లవి : సిలువ చెంత చేరిన నాడు కలుషములను కడిగివేయు
పౌలు వలెను, సీలవలెను సిద్ధపడిన భక్తుల జూచి

1. కొండ లాంటి బండలాంటి మొండి హృదయం మండించును
పండియున్న పాపులనైన పిలుచుచుండె పరముజేర
2. వంద గొర్రెల మందల నుండి ఒకటి తప్పి ఒంటరి యాయె
తొంబది తొమ్మిది గొర్రెల విడిచి ఒంటరియైన గొర్రెను వెదకున్
3. తప్పిపోయిన కుమారుండు తండ్రిని విడిచి తరలిపోయె
తప్పు తెలిసి తిరిగి రాగా తండ్రి యతని చేర్చుకొనెను
4. పాపి రావా పాపము విడిచి పరిశుద్ధుల విందులో జేర
పాపుల గతిని పరికించితివా పాతాళంబే వారి అంతము ॥సిలువ॥

# 492

పల్లవి : దావీదు వలె నాట్యమాడి తండ్రిని స్తుతించెదము
యేసయ్యా... స్తోత్రముల్ యేసయ్య స్తోత్రముల్ (2)

1. తంబుర తోను సితారతోను తండ్రిని స్తుతించెదము
2. కష్టము కలిగినా నష్టము కలిగినా తండ్రిని స్తుతించెదము
3. పరిశుద్ధుల రక్తముతో పాపము కడిగిన తండ్రిని స్తుతించెదము
4. క్రీస్తుని నన్ను ఫలింపజేసిన తండ్రిని స్తుతించెదము

# 493

పల్లవి : రమ్ము నీ తరుణమిదే రమ్మనుచున్నాడు
నీ ప్రభువైన యేసు నొద్దకు రమ్ము

1. జీవితమంతయు వ్యర్థంగాను దుఃఖముతోను గడుపుటయేల
వచ్చి ఆయన శరణుజొచ్చినచో వాంఛతో నిన్ను స్వీకరించు ॥రమ్ము॥
2. కట్టిన ఇల్లు ధన ధాన్యములు కనబడు బంధుమిత్రులను
గూడు విడిచి నీవు పోయినచో వెంట నీతో రారెవ్వరు
3. అందము మాయ అస్థిరమే దాని నమ్మకు మోసగించును
మరణము ఒకనాడు వచ్చినను మరువకు ప్రభువును

4. మిన్ను మీదన్ భూమి క్రిందన్ మిత్రుడు యేసు నామము గాక
రక్షణ పొందు దారిలేదు రక్షకుడేసే మార్గము ॥రము॥

5. తీరని పాప వ్యాధులను మారని నీదు బలహీనతలన్
ఘోర సిలువలో మోసి తీర్చన్ గాయములచే బాగుపడున్

# 494

పల్లవి : ఏ తెగులూ నీ గుడారమున్ సమీపించదయ్యా
అపాయమేమియు రానేరాదు రానేరాదమ్మా
హల్లెలూయా స్తోత్రం (3) స్తోత్రం

1. ఉన్నతమైన ప్రభు యేసుని సొంతం చేసుకొంటివే
ఆశ్రయమిచ్చు దేవుని నీవు ఆదాయం చేసుకొంటివే ॥ఏ తెగులు॥

2. గొర్రెపిల్ల రక్తముతో సాతానున్ జయించితివే
ఆత్మతోను వాక్యముతోను అనుదినం జయం పొందెదము ॥ఏ॥

3. ప్రభు కోసము మన శ్రమలు ఎప్పుడును వ్యర్థం కాదు
తొట్రిల్లకా స్థిరముగను విరివిగా సేవ చేసెదం ॥ఏ॥

# 495

పల్లవి : జీవన తొలి సంధ్య నీతోనే ఆరంభం
నా జీవన మలి సంధ్య అంతయు (2)
నా జీవనయాత్రకు మలి సంధ్య ఆసన్నం అవుతుంది
నన్ను సిద్ధపర్చు యేసునాధ నీతో నుండుటకు ॥జీ॥
నా జీవన యాత్రలో ఎన్నో అపరాధాలు
నా జీవన గమనంలో ఎన్నో అవమానాలు (2)
నిరీక్షణ లేని ఇతరులు వలే దుఃఖించను
నా భారం నీపై మోపి ముందుకు సాగుతున్నాను
దేవా నీవే నా ఆశ్రయ దుర్గము (2) ॥జీ॥
నా పూర్వీకులందరు ఎప్పుడో గతించారు ఏదో
ఒక రోజున నా యాత్ర ముగించెదను (2)
నా శేష జీవితం అంతయు నీవే అర్పింతునయ్యా

నా వేష భాషలన్నియు నీకే సమర్పింతును దేవా
దేవా నన్ను నీ సాక్షిగా నిల్పుమా (2) ॥జీ॥

# 496

పల్లవి : నా స్తుతులపైన నివసించువాడా - నా అంతరంగికుడా యేసయ్యా
నీవు నా పక్షమైయున్నావు గనుకే - జయమే జయమే ఎల్లవేళ జయమే

1. నన్ను నిర్మించిన రీతి తలచగా ఎంతో ఆశ్చర్యమే
అవి నా ఊహలకే వింతైనది
ఎరుపెక్కిన శత్రువుల చూపు నుండి తప్పించి
ఎనలేని ప్రేమను నాపై కురిపించావు

2. ద్రాక్షవల్లి అయిన నీలోనే బహుగా వేరు పారగా
నీతో మధురమైన ఫలములియ్యగా
ఉన్నతస్థలముపై నాకు స్థానమిచ్చితివి - విజయుడా
నీ కృప చాలును నా జీవితాన ॥నా॥

3. నీతో యాత్ర చేయు మార్గములు ఎంతో రమ్యమైనది
అవి నాకెంతో ప్రియమైనవి
నీ మహిమను కొనియాడు పరిశుద్ధులతో నిలిచి
పదితంతుల సితారతో నిన్నే కీర్తించెద ॥నా॥

# 497

పల్లవి : నిన్న నేడు నిరంతరం మారనే మారవు
నా జ్ఞాపకాలలో చెరగని వాడవు
నీవే నీవే నమ్మదగిన దేవుడవు
నీవు నా పక్షమై నిలిచేయున్నావు

1. యేసయ్యా నీ ప్రత్యక్షతలో - బయలుపడే నే శాశ్వత కృప నాకై
విడువదే నన్నెల్లప్పుడు కృప - విజయపథమున నడిపించే నీకృప
విస్తరించెనే నిన్ను స్తుతించినపుడు

2. యేసయ్యా నీ కృపాతిశయము
ఆదరించెనే శాశ్వత జీవముకై

మరువదే నన్నెల్లప్పుడు కృప
మైమరచితినే – నీ కృప తలంచినప్పుడు ॥నిన్న॥

3. యేసయ్యా నీ మహిమైశ్వర్యము
చూపెనే నీ దీర్ఘశాంతము నాపై
ఆదుకొనే నన్నెల్లప్పుడు కృప
శాంత సమరము చేసెనే కృప
మహిమోన్నతము పొందితి ప్రశాంతతలోనే

# 498

పల్లవి : దేవా నా ఆర్త ధ్వని వినవా
నేనేల దూరమైతిని – కృప చూపవా నీదరికి చేర్చుకొనవా

1. గాలివాన హోరులో – గమ్యమెటో కానరాక
గురియైన నిను చేర – పరితపించుచున్నాను
ఆదరణయైనను – ఆరోగ్యమైనను – ఆనందమైనను నీవే గదా

2. అంతరంగ సమరములో – ఆశలెన్నో విఫలముగా కాగా
శరణుకోర నిను చేర – తల్లడిల్లు చున్నాను
ఆధారమైనను – ఆశ్రయమైనను – ఆరాధనైనను నీవేగదా

# 499

పల్లవి : పాడనా! మౌనముగానే స్తుతి కీర్తన
చూడనా! ఊరకనే నిలిచి – నీ పరాక్రమ కార్యములు
యేసయ్యా నీతో సహజీవనము – నా ఆశతీర్చి తృప్తిపరచెనే

1. ప్రతి ఉదయమున నీ కృపలో నేను ఉల్లసింతునే
నీ రక్తాభిషేకము కడిగెనే – నా ప్రాణాత్మ శరీరమును
నా విమోచన గానమునీవే – నా రక్షణ శృంగము నీవే ॥పా॥

2. దీర్ఘశాంతము నీ కాడిని మోయుచు నేర్చుకొందునే
నీ ప్రశాంత పవనాలు అణచేసే – నా వ్యామోహపు పొంగులన్నియు
నా ఓదార్పు నిధివి నీవే – నా ఆనందక్షేత్రమునీవే ॥పా॥

3. నీ ఆలయమై నీ మహిమను నేను కప్పుకొంటినే

నీ తైలాభిషేకము నిండేనే - నా అంతరంగమంతయును
నా మానస వీణవు నీవే - నా ఆరాధన పల్లకినీవే ॥పా॥

# 500

పల్లవి : విజయగీతము మనసారా నేను పాడెదను - నా
విజయముకై ప్రాణత్యాగము చేసావు నీవు (2)
పునరుత్థానుడా! నీవే నా ఆలాపన నీకే నా ఆరాధన (2)

1. ఉన్నతమైన నీ ఉపదేశము నా నిత్యజీవముకే
పుటము వేసితివి నీ రూపము చూడ నాలో
యేసయ్యా నీ తీర్మానమే
నను నిలిపినది నీ ఉన్నతమైన సంఘములో ।విజయ॥

2. ఒకని ఆయుష్షు - ఆశీర్వాదము నీ వశమైయున్నవి
నీ సరిహద్దులలో నెమ్మది కలిగెను నాలో
యేసయ్యా నీ సంకల్పమే
మహిమైశ్వర్యము నీ పరిశుద్ధులతో చూపినది ॥విజయ॥

3. నూతన యెరూషలేం సీయోను నాకై నిర్మించుచున్నావు నీవే
నీ నిరీక్షణయే రగులుచున్నది నాలో యేసయ్యా నీ ఆధిపత్యమే
అర్హత కలిగించే నీ ప్రసన్న వదనమును ఆరాధించ ॥విజయ॥

# 501

పల్లవి : నా అర్పణలు నీవు పరిశుద్ధ పరచుచున్నావని
యేసయ్యా నీ పాదాల చెంత నాశిరము వంచెద
నీవే నాకని - నేనే నీకని - నాకై విజ్ఞాపన చేయుచున్నావని

1. ఆదరణలేని ఈ లోకములో
ఆనుకొంటినే యెదుటే నిలచే నీపైనే
అనురాగ సీమలో అనుబంధము పెంచిన నీతో
అరణ్య వాసమే నాకు మేలాయెను ॥నా అర్పణ॥

2. గమ్య మెరుగని వ్యామోహాలతో
గురి నిలిపితినే మార్గము చూపిన నీ పైనే

గాలిని గద్దించి గాలిమేడలు కూల్చిన నీతో
షాలేము నీడయే నాకు మేలాయెను ॥నా అర్పణ॥

3. మందకాపరుల గుడారులలో
మైమరచితినే మమతను చూపిన నీ పైనే
మహిమాన్వితమైన నీ మందలోనను దాచిన నీతో
సీయోను ధ్యానమే నాకు మేలాయెను ॥నా అర్పణ॥

# 502

పల్లవి : నా దీపము – యేసయ్యా నీవు వెలిగించినావు
సుడిగాలిలోనైనా జడివానలోనైనా
ఆరిపోదులే నీవు వెలిగించిన దీపము
నీవు వెలిగించిన దీపము – నీవు వెలిగించిన దీపము

1. ఆరని దీపమై దేదీప్యమానమై
నా హృదయ కోవెలపై దీపాలతోరణమై
చేసావు పండుగ – వెలిగావు నిండుగా ॥నా ॥

2. మారని నీ కృప నను వీడనన్నది
మర్మాల ఒడిలోన సేద దీర్చుచున్నది
మ్రోగించుచున్నది ప్రతి చోట సాక్షిగా ॥నా॥

3. ఆగని హోరులో ఆరిన నేలపై
నా ముందు వెలసితివే సైన్యములకధిపతివై
పరాక్రమశాలివై – నడిచావు కాపరిగా ॥నా॥

# 503

పల్లవి : దయగలిగిన స్వామి ఓ యేసయ్యా
భయభక్తితో నిన్ను కొలిసేమయ్యా
మనిషి రూపులో వచ్చిన మెస్సయ్యా
మనస్సుల్లో నీ రూపం నిలిపేవయ్యా
నీకెరుకలేంది ఏమున్నది మా లోపల
నీ కనికరం లేకపోతే బతికేదెలా

1. నేలమన్నును తీసి – నరునిగా చేసి
నీ జీవం పోసావయ్యా – జీవాత్మగ మార్చావయ్యా
నీ ఊపిరి సృష్టి అందము – మా కాపరి నీవే నిత్య జీవము
2. ఆజ్ఞ ఇయ్యగానే – నోటి మాటతోనే
సృష్టంతా కలిగేనయ్యా – అందంగా వెలిగేనయ్యా
నీ ఊపిరి సృష్టి అందము – మా కాపరి నీవే నిత్య జీవము
3. ప్రాణమునే నీవు – ధారపోసినావు
మరణాన్నే గెలిచావయ్యా – సాతానుని కూల్చావయ్యా
నీ ఊపిరి సృష్టి అందము – మా కాపరి నీవే నిత్య జీవము

# 504

పల్లవి : నా కేడెమా నా దుర్గమా – నేను నమ్ముకున్న దైవమా
నీవే నివాస స్థలము – నీవే ఆశ్రయ పురము
1. నా పక్క వేయిమంది పడినను
కుడి ప్రక్క వేల మంది కూలినను
అపాయమేమి రానేరాదు – ఏ తెగులు నా దరిచేరదు ॥నీవే॥
2. రాత్రిలో కలుగు భయమైనను
పగలు ఎగురు బాణమైనను
నన్నే మాత్రము కదిలింపవు – నాకే విధమైన హాని చేయవు
3. దూతలు చేతులపై ఎత్తుకొందురు
పాదాలు రాయిపైన పడనీయరు
దీర్ఘాయువుతో దీవింతువు – నీ రక్షణను చూపింతువు ॥నీవే॥

# 505

పల్లవి : జయము నీదే జయము నీదే ఓ సేవకుడా
భయములేదు భయము లేదు ఓ సేవకుడా క్రైస్తవుడా
హల్లెలూయా – హల్లెలూయా
1. యేసుక్రీస్తు నీతో నుండి చేయిపట్టి నడుపగా
భయమేంటి? నీకు భయమేంటి

2. రాజులే అయినా అధికారులైనా
భయమేంటి? నీకు భయమేంటి
3. ముందు సముద్రము ఉన్న వెనుక శత్రువే తరిమినా
భయమేంటి? నీకు భయమేంటి
4. తుఫాన్ నీకు ఎదురైనా సుడిగాలులెదురైనా
భయమేంటి? నీకు భయమేంటి

# 506

పల్లవి : యుద్ధవీరుడా కదులు ముందుకు పాలు తేనెలు నగరుకు
వెట్టిచాకిరిపోయె – విడుదలిచ్చెగా రక్తం మనలను
లేదు మనకిక అపజయం యేసు రక్తమే మన జయం
హల్లెలూయా! హోసన్నా (3) మనదే విజయం హల్లెలూయా!
హోసన్న (3) మనదే విజయం ॥యుద్ధ॥

1. ఏదేమైన గాని ఎదురేమున్నగాని ముందుకే పయనము
ఎఱ్ఱ సముద్రమైన యెరికో గోడలైన మేం వెను కడుగు వేయము
యేసుడే సత్య దైవం అంటూ సిలువను చాటుదాం
అడ్డుగా ఉన్న సాతాను కోటలన్నిటిని కూల్చుతాం ॥లేదు॥
2. పగలు మేఘ స్తంభం రాత్రి అగ్ని స్తంభమై ప్రభువు తోడుండగా
చింతయే లేదు ఏ కొదువలేదు నిస్సత్తువే రాదుగా
ఆకలి తీర్చ మన్నా కురియును యేసుని నీడలో
దాహము తీర్చబండయే చీలెను కలువరి సిలువలో ॥లేదు॥
3. గొర్రె పిల్ల రక్తం యేసు దివ్య వాక్యం మాకిచ్చెను బహు బలం
శక్తి చేత కాదు బలము చేత కాదు ప్రభు ఆత్మతో గెలిచెదం
యేసుని గొప్ప వాగ్ధానములే నింపెను నిబ్బరం
యేసుని యందు విశ్వాసమే మా విజయపు సూచకం

# 507

పల్లవి : రోషం కలిగిన సేవకుడా (క్రైస్తవుడా) హద్దులే నీకు లేవు
హల్లె హల్లె హల్లెలూయా

1. ఎవరూ చేరని ప్రాంతాలు యేసుకే స్వంతం చేయాలి
మెట్టలు ఆపలేవు కొండలు ఆపలేవు లోయలు ఆపలేవు
యేసు నీతో నుండగా యేసు నాతో నుండగా

2. ఎవరూ చేయని పనులన్ని నువ్వే నువ్వే
నువ్వే నువ్వే చేయాలి

3. సృష్టి కర్తచేసిన ఈ సృష్టి యేసుకే స్వంతం కావాలి
మెట్టలు ఆపలేవు కొండలు ఆపలేవు లోయలు ఆపలేవు

4. సాతాను దుర్గాన్ని కూలద్రోసి దేవుని రాజ్యం
కట్టాలి మెట్టలు ఆపలేవు కొండలు ఆపలేవు
లోయలు ఆపలేవు యేసు నీతో నుండగా యేసు నాతో నుండగా

# 508

పల్లవి : ఊహించలేని మేలులతో నింపిన
నా యేసయ్యా నీకు నా వందనం
వర్ణింపగలనా నీ కార్యములన్
వివరింపగలనా నీ మేలులన్

1. మేలులతో నా హృదయం తృప్తిపరచినావు
రక్షణ పాత్ర నిచ్చిన నిన్ను స్తుతియింతును
ఇశ్రాయేలు దేవుడా నా రక్షకా
స్తుతియింతును నీ నామమున్

2. నా ప్రాణమా నా అంతరంగమా
యెహోవా నామమును సన్నుతించుమా
యేసయ్య చేసిన ఉపకారములలో
దేనిని నీవు మరువకుమా

3. నా దీన స్థితిని నీవు మార్చినావు
నా జీవితానికి విలువ నిచ్చినావు
నీ కృపతో నన్ను ఆవరించినావు
నీ సన్నిధి నాకు తోడునిచ్చినావు

# 509

పల్లవి : అసతోమా సద్గమయ
తమ సోమా జ్యోతిర్గమయ
మృత్యోర్మా - అమృతంగమయా
సదయా - ప్రియ - యేసయ్యా
సరిగ - రిగ - గమ - మద - దనిస - గమదనిస
గమదనిస - గమదనిస - సరి (3)

1. నీవే నా స్వర్గమయా - నీవే నా మార్గమయా
నీవే నా జ్యోతివయా - నీవేనా నీతిమయా
సరిగ - రిగమ - గమద - మదని - దనిస -
గమదనిస - గమదనిస - గమదనిస ॥అసతోమా॥

2. నీవే నా సత్యమయా - నీవె నా జీవమయా
నీవే నా సర్వమయా - శ్రీ యేసయ్యా శాంతిమయా
సరిగ - రిగమ - గమద - మదని - దనిస
గమదనిస - గమదనిస - గమదనిస ॥అసతోమా॥

# 510

పల్లవి : పూజ్యనీయుడా - ఓ ప్రేమ రూపుడా
మమ్మేలు రాజా - మాదు దేవా
నీకే వందనం - నీకే వందనం

1. ఇహపరములలో నీ నామం చాటెను స్తుతికి పరమార్థం
భూమ్యాకాశపు లోయలలో భూదర వినీల గగనములో
నీ సృష్టి తలచి సన్నుతించి శిరములు వంచెనయా

2. మా స్తుతులపై ఆశీనుడవై మా హృదయపు నివాసుడవై
నిన్ను ఎరుగని ప్రతి నామం చేరును చివరకు ఆ నరకం
నీ వాక్కు మారని ప్రేమ చెరగని దేవా స్తోత్రములు

3. నీ కృపలను నే మరువనయా సిలువను చాటగ నా తరమా
యేసుని విశాల హృదయమును తరతరములకు చాటాలి
ఈ గీతమై ప్రభు కోసమై పలికించి ఈ ధరలో

# 511

పల్లవి : యేసు నీలాంటి దేవుడు
జగాన లేనేలేడు వినుటకైనను
ఆ...... ఆ...... లేనేలేడు వినుటకైనను

1. నీకు సాటి ఎవరు ప్రభోజగాన కానరావే ప్రభో
ప్రాణ రుధిర ధారలు చిందించిన
మధుర ప్రేమ దాల్చి నాకు ఇచ్చిన ॥ యేసు॥

2. నీకు సాటి ఎవరు ప్రభో మనుజులకై మరణమొందిన
రక్తమిచ్చిరా మరి ప్రాణమిచ్చిరా
దేవతలు వినుటకైనను

3. నీకు సాటి ఎవరు ప్రభో కరుణ చూపి కనికరించిన
క్షమించుట పరమార్ధమని తలచిన
ప్రేమ శ్రేష్టంబని బోధించిన

# 512

పల్లవి : స్తుతికి పాత్రుడా – స్తోత్రార్హుడా
ఘనత నీకేనయ్యా – ప్రభావము కలిగినరాజువే
ఆరాధనా ఆరాధనా – హల్లెలూయా – హల్లెలూయా
సదా పాడుచు కొనసాగెదన్ ఆరాధనా
స్తుతి పాడుచు కొనసాగెదన్ జీవితాంతము

1. యుగముల పూర్వము నుండి సర్వయుగముల వరకు
ఆది అంతము లేని అత్యంత రహితుడవు
ఉన్నవాడవు – అనువాడవు
మారని ప్రేమకు వందనము ॥ఆరాధనా॥

2. ప్రేమను ధ్వజముచే మమ్ము ఆవరించావు
ప్రేమను కటకముచే మమ్ము చూచుచున్నావు
యేసు నందున మమ్ములను
నూతన సృష్టిగ చేసావు ॥ఆరాధనా॥

# 513

పల్లవి : నీ కృప నిత్యముండును – నీ కృప నిత్య
జీవము – నీ కృప వివరింప నా తరమా
యేసయ్యా – నీతి మంతుల గుడారాలలో
వినబడుచున్నది రక్షణ సంగీత సునాదము

1. శృతి వున్న పాటలకు విలువలు వున్నట్లే
కృతజ్ఞతనిచ్చావు కృపలో నిలిపేవు
కృంగిన వేళలో నను లేవనెత్తిన
చిరునామా నీవేగా ॥నీ॥

2. ప్రతి చరణము వెంట పల్లవి వున్నట్లే
ప్రతి క్షణమున నీవు పలుకరించావు
ప్రతి కూలమైన పరిస్థితితులన్నియు
కనుమరుగై పోయెనే ॥నీ॥

3. అనుభవ అనురాగం కలకాలమున్నట్లే
నీ రాజ్య నియమాలలో నిలువ నిచ్చావు
రాజ మార్గములో నను నడుపుచున్న రారాజువు నీవేగా

# 514

పల్లవి : యేసయ్యా త్వరగా వస్తున్నావు నీ వొస్తున్నావు
నీ ఎదుట నిలువబడే శక్తిని నిమ్మయ్యా (2)

1. ద్రాక్షవల్లి నీవే కదా – ద్రాక్షా తీగెను నేనేకదా (2)
నీ జీవము నాలో పోసి నను ఫలియించే
తీగగా చేయుమయ్యా ॥యే॥

2. పరమ కుమ్మరి నీవే కదా – జిగటమన్ను నేనేకదా (2)
నీ హస్తము నాపై చాపి నను సరియైన
పాత్రగా చేయుమయ్యా ॥యే॥

3. గొఱ్ఱెల కాపరి నీవేకదా – గొఱ్ఱెపిల్లను నేనేకదా (2)
నీవు నాకు తోడుండి – నిత్య మార్గములో
నను నడుపుమయ్యా (2) ॥యే॥

# 515

పల్లవి : స్తుతి ఘనత మహిమంతయు యేసుకే చెల్లించెదము
స్తుతి ఘనత మహిమంతయు – మన యేసుకే చెల్లించెదము

1. దూతలారా – స్తుతియించుడి
దూతసైన్యమా – స్తుతియించుడి (2)
సూర్య చంద్రులారా – స్తుతియించుడి
నక్షత్రములారా – స్తుతియించుడి (2)

2. పరమాకాశమా – స్తుతియించుడి
ఆకాశమండలమా – స్తుతియించుడి
అగాధ జలమా – స్తుతియించుడి
భూమియు సమస్తమా – స్తుతియించుడి

3. అగ్ని వడగండ్లారా – స్తుతియించుడి
మహిమా తుఫాను – స్తుతియించుడి
పర్వతము గుట్టలారా – స్తుతియించుడి
వృక్షము, పక్షులారా – స్తుతియించుడి

4. యౌవ్వనులు, కన్యకలు – స్తుతియించుడి
పిన్నలు, పెద్దలు – స్తుతియించుడి
వృద్ధులు బాలురు – స్తుతియించుడి
నిత్య యేసు నామము – స్తుతియించుడి

# 516

పల్లవి : నీ దేవుడేడంచు నన్నడుగుచున్నారు ఎక్కడున్నావని చెప్పనూ
ఎలా ఉన్నావని చూపనూ – యేసూ (2)

1. ఆకాశముల నడుగరాదా – అంతరిక్షము చెప్పలేదా
యేసు రాజే సృష్టికర్తయని – యేసు నాధుడు సార్వభౌముడని
అంతరిక్షము చెప్పలేదా – ఆకాశముల నడుగరాదా ॥నీ॥

2. నక్షత్రముల నడుగరాదా – సాక్షులై అవి చెప్పలేవా
యేసు రాజే దేవ దేవుడని – విశ్వమంత యేసు సృష్టియని

సాక్షులై అని చెప్పలేదా - నక్షత్రముల నడుగ రాదా ॥నీ॥

3. మానవాత్మ నడుగరాదా - అంతరాత్మ చెప్పలేదా
యేసు దేవుడే నిన్ను చేసెనని - యేసు లేనిదే యేదీ కలుగలేదని
అంతరాత్మ చెప్పలేదా - మానవాత్మను అడుగరాదా ॥నీ॥

4. దైవ వాక్యం చదువరాదా - వాక్యం సత్యం చెప్పలేదా
యేసే ప్రజల రక్షకుండని - యేసే ప్రజల విమోచకుండని
వాక్య సత్యం చెప్పలేదా - దైవ వాక్యం చదువరాదా ॥నీ॥

# 517

పల్లవి : ఏ సమయమందైన - ఏ స్థలమందైన
ఏ స్థితిలో నేనున్నా - స్తుతి పాడెదన్
ఆరాధన ఆరాధన - నా ప్రియుడేసు క్రీస్తుకే ఆరాధన
ఆరాధనా ఆరాధన - గొర్రెపిల్ల క్రీస్తుకే ఆరాధన

1. చెరసాలలో నేను బంధీగ ఉన్నా - సింహాల బోనులో
పడ వేసినా - కరువు ఖడ్గము హింస ఏదైనను
మరణ శాసనమే పొంచి వున్నను
పగటి ఎండలో రాత్రి వెన్నెలలో-కునుకక కాపాడు యేసు దేవునికే ॥ఆరా॥

2. నా జీవనాధారం శ్రీ యేసుడే-నా స్తుతి పాత్రుడు ప్రభు క్రీస్తుడే
తన చేతులతో నను నిర్మించిన-నా సృష్టికర్తను కొనియాడెదన్
యెహోవా రాఫా నన్ను స్వస్థపరచెను-యెహోవా షమ్మా నాకు
ముందుగా యెహోవా నిస్సీ నా ధ్వజముగా-అల్ఫాఒమేగా ఆది దేవునికే

# 518

పల్లవి : విడువని దేవుడనీవే - మా మంచి యేసయ్యా
పాపికి ఆశ్రయ పురము - నీవే యేసయ్యా
ప్రేమించుటకు - క్షమించుటకు
రక్షించుటకు - అర్హుడ నీవే
యేసయ్యా - యేసయ్యా - యేసయ్యా - యేసయ్యా

1. నలువది సంవత్సరములు - మా పితరుల నడిపిన దేవా

అరణ్యమార్గమైన - అన్నీ నీవై నావు
జీవాహారమై - ఆకలి తీర్చావు
కదిలే బండవై - దాహం తీర్చావు

2. ఇత్తడి సర్పము వోలె - పైకెత్త బడినావు
నిన్ను చూచిన వారు - ఆనాడు బ్రతికారు
సిలువలో వ్రేలాడే - నీ దరి చేరిన
జనులందరు నేడు - నిత్యం బ్రతుకుదురు ॥యే॥

# 519

పల్లవి : మధుర మధుర మధుర సేవ యేసు ప్రభు సేవ

1. దేవదూతలకు లేని దైవజనుని సేవ
దేవసుతుని సంఘ సేవ దివ్యమౌ సువార్త సేవ ॥మధుర॥

2. పరిశుద్ధాత్మ ప్రోక్షణముచే ప్రజ్వరిల్లు సేవ
పరిమళించు వాక్య సేవ ప్రతి ఫలించు సాక్ష్య సేవ ॥మధుర॥

3. ప్రభుని పేర ప్రజల యెదుట ప్రవచనాల సేవ ప్రజల
పేర ప్రభుని యెదుట ప్రార్థనలు వచించు సేవ ॥మధుర॥

4. భోగ భాగనిధులు లేని భారభరిత సేవ
భాష్ప నరులలోన మెలగి బాధలను వరించు సేవ ॥మధుర॥

5. సిలువ మూర్తి కృపలు జారు సిగ్గుపడని సేవ
సిలువ నిందలను భరింప శిరమువంచి మురియు సేవ

6. లోక జ్ఞాని పరవశించు శోకమూర్తి సేవ - లోకులను
దీవించు సేవ లోకమునకు జయించు సేవ ॥మధుర॥

7. దైవజనుడా మరువకోయి దైవ పిలుపునోయి -
దైవ నీతి వదలకోయి దేవుడు దీవించునోయి ॥మధుర॥

# 520

పల్లవి : ఆలోచనలో గొప్పవాడా - ఆరాధన ఆరాధన
క్రియల యందు శక్తిమంతుడా - ఆరాధన ఆరాధన
హోసన్నా ఉన్నత దైవమా! హోసన్నా హోసన్నా హోసన్నా

1. కనుపాపలా కాయువాడా – ఆరాధన ఆరాధన
గరుడవలె మోయువాడా – ఆరాధన ఆరాధన
హోసన్న ఉన్నత దైవమా – హోసన్నా హోసన్నా హోసన్నా
2. సిలువ చేత రక్షించువాడా – ఆరాధన ఆరాధన
రెక్కల క్రింద కప్పువాడా – ఆరాధన ఆరాధన
హోసన్న ఉన్నత దైవమా! – హోసన్నా హోసన్నా హోసన్నా
3. వెదకి నన్ను చూచువాడా – ఆరాధన ఆరాధన
దినదినము ఓదార్చువాడా – ఆరాధన ఆరాధన
హోసన్న ఉన్నత దైవమా! హోసన్నా హోసన్నా హోసన్నా

# 521

పల్లవి : ఓ నేస్తమా యోచించుమా సూర్యుని
క్రింద అంతా శూన్యమే
వ్యర్థమే అంతా వ్యర్థమే – సమస్తము వ్యర్థమే వ్యర్థమే

1. విద్యా జ్ఞానాభ్యాసము శోకమే
అందం ఐశ్వర్యము ఆయాసమే (2)
కండ అండ బలమున్న వ్యర్థమే
ఎన్ని ఉన్న నీ బ్రతుకు దుఃఖమే
యేసు లేని నీ బ్రతుకు శూన్యమే (2) ॥ఓ॥

2. లోకములో మమతలన్ని శూన్యమే
లోక భోగములన్ని క్షణికమే (2)
నీ దేహము లయమగుట ఖాయమే
ప్రభు యేసే నీ జీవిత గమ్యము
సత్య వేదము చెప్పు నిత్య సత్యము (2) ॥ఓ॥

# 522

పల్లవి : నన్నెంతగానో ప్రేమించెను – నన్నెంతగానో కరుణించెను
నా యేసుడు నా పాపము నా శాపము తొలగించెను – నన్ను
కరుణించెను

1. సాతాను బంధాలలో జీవపు డంబాలలో
పడనీయక దరి చేరనియక
తన కృపలో నిరతంబు నను నిల్పెను
2. సత్యంబు జీవంబును – ఈ బ్రతుకు సాఫల్యము
నేర్పించెను నాకు చూపించెను
వర్ణించగా లేను ఆ ప్రభువును
3. కల్వరి గిరి పైనను ఆ సిల్వ మరణమును
నా కోసమే శ్రమ పొందేను
నా పాపమంతటిని క్షమియించెను
4. ఘనమైన ఆ ప్రేమకు – వెలలేని త్యాగంబును
ఏ మిత్తును నే – నేమిత్తును
నను నేను ఆ ప్రభుకు సమర్పింతును

# 523

పల్లవి : యేసు చావొందె సిలువపై నీ కొరకే నా కొరకే
ఎంత గొప్ప శ్రమ నొర్చెను నీ కొరకే నా కొరకే
1. నది వలె యేసు రక్తము సిలువలో నుండి ప్రవహించె
పాపము కడిగి మలినంబు తుడిచె – ఆ ప్రశస్త రక్తములో
2. నేడే నీ పాపము లొప్పుకో నీ పాపడాగు తుడుచుకో
నీ ఆత్మ తనువుల శుద్ధి పరచుకో – క్రీస్తు యేసు రక్తములో
3. పాప శిక్ష పొందె తగియుంటిమి మన శిక్ష ప్రభువే సహించెను
నలుగ గొట్టబడె పొడవబడె – నీకై అంగీకరించు యేసుని

# 524

పల్లవి : బెత్లెహేములో సందడి – పశులపాకలో సందడి
శ్రీ యేసు పుట్టాడని – మహరాజు పుట్టాడని (2)
1. ఆకాశములో సందడి – చుక్కలలో సందడి
వెలుగులతో సందడి – మిలమిల మెరిసే సందడి
2. దూతల పాటలతో సందడి – సమధాన వార్తతో సందడి

గొల్లల పరుగులతో సందడి – క్రిస్మస్ పాటలతో సందడి
3. దావీదు పురములో సందడి – రక్షకుని వార్తతో సందడి
జ్ఞానుల రాకతో సందడి – లోకమంతా సందడి

# 525

పల్లవి : జ్యోతిగా మమ్ము జేయుమో దేవా – ఈ లోకమున
నీ ఖ్యాతి నిలువగ జేయుమో దేవా – జ్యోతిగా మముజేసి
మాలో క్రీస్తు మార్గము బయలుపరచి నీతి ప్రేమల తోడ
హృదయము నింపి మము నడిపింపుమయ్యా
1. మా కుటుంబములోన నీ వెలుగు – ప్రసరించునట్లుగ
మాదు బ్రతుకును శుద్ధిజేయుమయా = మా కుటుంబ
ములోని వారలు – మానకను నీ వెలుగు జూపగ – మమ్ము
నీ మార్గంబు – నందున మనుప పరిశుద్ధాత్మనిడుమా
2. సంఘమున నీకీర్తి కనపడగ – పరిశుద్ధ సహవాసంబులో
నను వృద్ధి జేయుమయా – భంగపరచెడి కక్షలన్నిటి
బాధపరచెడి శక్తులన్నిటి – పారదోలగ శక్తినిడిన
భక్తి కాంతిని జూపి నాలో
3. నిన్ను దెలియని యాత్మలెన్నెన్నో – మా చుట్టునున్నవి
నీ కొరకు కనిపెట్టుచున్నామయా – అన్ని వేళల నీ సువార్తను
అందరికి ప్రకటింప మనసున – నాశవిడి నీ వార్త వెలుగును
అన్ని దిశలకు జాటునట్లుగ
4. సమయమును వరముల నొసంగితిని – మా రక్షకా
ధన సంపదను నీవె యొసంగితివి విమల
జీవితమందు వానిని విరివిగా నితరుల కొసంగి
వీర త్యాగార్పణములతో నీ వెలుగు ప్రసరింపజేయుము

# 526

పల్లవి : దూత పాట పాడుడి – రక్షకున్ స్తుతియించుడి
ఆ ప్రభుండు పుట్టెను బెత్లెహేము నందునన్

భూజనంబుకెల్లను సౌఖ్యా సంభ్రమాయెను
ఆకశంబు నందున మ్రోగు పాట చాటుడి

1. ఊర్ధ్వలోకమందున - గొల్వగాను శుద్ధులు
అంత్యకాల మందున కన్యగర్భమందున
పుట్టినట్టి రక్షకా ఓ ఇమ్మానుయేల్ ప్రభో
ఓ నరావతారుడి నిన్ను నెన్న శక్యమా ||దూత||

2. రావె నీతి సూర్యుడా - రావే దేవ పుత్రుడా
నీదు రాక వల్లను లోక సౌఖ్యమాయెను
భూనివాసులందరు మృత్యుభీతిగెల్తురు
నిన్ను నమ్మువారికి ఆత్మ శుద్ధి కల్గును ||దూత||

# 527

పల్లవి : నా ప్రాణానికి ప్రాణం - నా జీవానికి జీవం
నా హృదయానికి - హృదయం నీవే
నా పాదాలకు దీపం - నా నావకు తీరం
నా పయనానికి - గమ్యం నీవే నీవే
నా కొండ నీవే - నా కోట నీవే (2)
నా కన్నీ నీవేలే యేసయ్యా యేసయ్యా (2)

1. ఒంటరి బ్రతుకున ఒంటిగా నిలిచిన తోడువు నీవే
చీకటి బ్రతుకున వెలుగును నింపే జ్యోతివి నీవే
ఇమ్మానుయేలు నీవే - మహిమాన్వితుడవు నీవే (2) ||నా||

2. కృంగిన మనస్సుకు నలిగిన తనువుకు స్వస్థత నీవే
శోధన వేదన రోదనలో నా బలము ననీవే
నా యెహోవా యీరే - నా యెహోవా రాఫా (2) ||నా||

3. కరుణతో నింపిన కలుషము బాపే కర్తవు నీవే
పాపక్షమాపణ - శాపవిమోచన మోక్షం నీవే
నా రక్షణ నీవే నా నిరీక్షణ నీవే (2) ||నా||

# 528

పల్లవి : ఆత్మీయ బండ - నా యేసయ్యా కొండ (2)
నీ జయ జెండా పట్టుకొని - ఊరూర ఊరేగుచూ
సీయోను కొండకు చేరెదము

1. పరమున చేర్చేటివాడు
పాపాలు క్షమియించువాడు (2)
లోక రక్షకుడు యేసేయని ॥ఊరూర॥

2. మరణములో నుండి నిన్ను
రక్షించువాడు ఆయనే (2)
ప్రాణము నిచ్చే ప్రాణ ప్రియుడని ॥ఊరూర॥

3. సర్మము నెరిగిన వాడు
జగతిని సృష్టించినాడు
నిజమగు దైవము యేసయని ॥ఊరూర॥

# 529

పల్లవి : మారని దేవుడవు నీవేనయ్యా
మరుగై వుండలేదు నీకు యేసయ్యా
సుడిగుండాలైనా సుడిగుండలైనా
వ్యధలైనా - వ్యాధిబాధలైనా
మరుగైవుండలేదు నీకు యేసయ్యా

1. చిగురాకు కొసల నుండి జారిపడే మంచులా
నిలకడలేని నా బ్రతుకును మార్చితివి
మధురమైన నీ ప్రేమను - నే మరువలేనయ్యా
మరువని దేవుడవయ్య - మా యేసయ్యా

2. నా జీవిత యాత్రలో - మలుపులెన్నో తిరిగినా
నిత్యజీవగమ్యాన్ని - నను నడిపించితివి
నిలచి వుంటినయ్యా - నిజ దేవుడవనుచు
నన్ను చూచినవయ్యా - నన్ను కాచితివయ్యా

# 530

పల్లవి : నా కోసమే బలి అయితివా
నా పాపముకై మరణించితివా
యేసయ్యా – యేసయ్యా – యేసయ్యా – యేసయ్యా

1. మోయలేని పాపము చేసి
నీ వీపుపైన మోపితినయ్యా
అలసిపోయి నడిచిన వేళ
నీ ప్రేమతో పిలిచితివయ్యా

2. కరుణగల మాటలు చేత
నా కఠినమైన హృదయము మార్చి
కలతలేని మమతల చేత
గత కాలమంత కాచితివయ్యా

# 531

పల్లవి : మిర్యాము వలె ఓ–ఓ–ఓ నాట్యము చేసి
ఓ–ఓ–ఓ తంబురతో సితారతో
స్తుతిగానము చేయుదమా
ఆగకనే సాగిపోదును నా ప్రభుడవైపు

1. ఆనందముతో – ఆర్భాటముతో
ఉల్లాసముతో – ఉత్సాహముతో
స్తుతిగానము చేసెదము

2. సంతోషముతో – సంగీతముతో
సహవాసముతో – సమర్పణతో
స్తుతి గానము చేసెదనూ

3. సునాదములతో – శృంగధ్వనులతో
మేళాతాళములతో – మన యేసుని
స్తుతి గానము చేసెదనూ

# 532

పల్లవి : పరమ కుమ్మరి నా యేసయ్యా
నీదు పాత్రను నేనయ్యా (2)
మట్టితో మహిమగా మార్చినావు నా దేవా

1. సిలువలో నీవు మరణించి – ప్రేమతో నన్ను కరుణించి
చేసావు దేవా  నీ సొత్తుగా
మనసులో మలినం తొలగించి – మంచిని మదిలో
స్థాపించి = మలిచావు నన్ను నీ దానిగా
శిలను నేను నా యేసయ్యా – పరమ శిల్పి మాదిరి నీవయ్యా
నీ చేతితో నన్ను చెక్కవులే – నీ రూపమే నాలో మలిచిపోవులే
నీ కోసమే నను చేసావులే

2. పాపక్షమాపణ నీవిచ్చి – రక్షణ నీవే కలిగించి
పాపికి విడుదల నిచ్చావుగా
నీతికి నిలువుగా నను చేసి – నీతి రాజ్యమే నాకిచ్చి

# 533

పల్లవి : తేనెకన్నా తియ్యనైనది నా యేసు ప్రేమ
మల్లెకన్నా తెల్లనైనది నా యేసు ప్రేమ
నన్ను ప్రేమించెను – నను రక్షించెను
కష్టకాలమందు నాకు తోడైయుండును

1. ఆగకనే సాగిపోదును నా ప్రభు చూపించు
బాటలో అడ్డంకులన్నీ నన్ను చుట్టినా
నా దేవుని చేయి విడువకుందును

2. నావాళ్ళు నన్ను విడచినా
నా బంధువులే దూరమైనను (2)
ఏ తోడు లేక ఒంటరినైనాను
నా తోడు క్రీస్తుని ఆనందింతును (2)

3. నా బ్రతుకులో నీదు బోధలే

నా మనస్సు కృంగియుండగా (2)
ఓ దార్పు నిచ్చి నన్ను నిలిపితివే
నీ ప్రేమ పంచి ఆదరించితివే (2)

## 534

పల్లవి : గొఱ్ఱెల గొప్ప కాపరి నా యేసు
మంద కొరకు - ప్రాణం పెట్టెను - నా యేసు
మంచి కాపరి - ప్రధాన కాపరి
ప్రేమ కాపరి - నిత్య కాపరి

1. తప్పిపోయిన నన్ను వెదకుట కొరకు
దారి తప్పిన నన్ను రక్షించుటకు
కొండలు కోనలు దాటాడు
లోయలు లోతులు వెదికాడు

2. జబ్బుపడి నేనున్నప్పుడు - అక్కున చేర్చాడు
మబ్బుపడి నేనున్నప్పుడు గొర్రెల పాకలో నడిపాడు
పచ్చిక బయళ్ళు మేపాడు
శాంతి జలములకు నడిపాడు

3. ఎండ వేళల నన్ను - నీడకు నడిపాడు
చీకటి వేళలో - వెలుగుకు నడిపాడు
ఎన్నడు నన్ను వీడడు - ఎప్పుడు నాతో వుంటాడు

## 535

పల్లవి : దూతలు పాడిన దేవుని పాట
గొల్లలు చెప్పిన దూతల మాట
జ్ఞానులు చూచిన వేకువచుక్క
రక్షణ తెచ్చింది (2)
పాడండి క్రిస్మస్ పాటలను
ఆత్మతో సత్యముతో పాడండి క్రిస్మస్ పాటలను

1. యూదుల రాజుగా పుట్టినవాడు

రాజుల కోటలో లేదని తెలిసి (2)
పశువుల పాకలో ప్రభువుని చూచి
సాగిల పడిరి (2)
“రారండి ఆరాధించండి ఆత్మతో సత్యముతో
రారండి ఆరాధించండి”

2. రాజ యాజకుడు సేవకుడని
లోక రక్షకుడు యేసుక్రీస్తని
బంగారు భోళము సాంబ్రాణి
కానుకలర్పించిరి (2)
ఇవ్వండి హృదయ అర్పణను ఆత్మతో
సత్యముతో ఇవ్వండి హృదయ అర్పణను”

# 536

పల్లవి : కరుణామయుడా పరలోక రాజా
నిత్య నివాసి నిర్మల హృదయుడా (2)
నీకే స్తోత్రములు నీకే స్తోత్రములు దేవా యేసయ్యా

1. గడిచిన దినములన్ని కాపాడినావు
కృపా క్షేమములై నా వెంట వచ్చావు (2)
విడువక నా యెడల కృప చూపినావు
విడువను యేసయ్యా మరువను నీ ప్రేమ (2)

2. నూతన యుగంలోన నను ఉంచినావు
నూతన ఆత్మతో నను నింపు దేవా (2)
నిత్యము సేవలో పౌలువలె పరుగెత్తి
ప్రాణము పోయే వరకు ప్రకటింతు నీ వార్త (2)

3. శోధనలెన్నో నా చుట్టు కమ్మిన
వేదనలెన్నో కల్గిన వెళ్ళి
సహించె శక్తి నాకిచ్చినావు
నీ సేవలో నన్ను నడిపించినావు (2)

# 537

పల్లవి : సర్వశక్తితో నిన్ను స్తుతింతున్
సర్వ శక్తుడు నా యేసయ్యా
సర్వమిచ్చి నిన్ను సేవింతున్
నా బలము నీవే నా కలిమి నీవే
నాకున్నదంత నీవే యేసయ్యా
యేసయ్యా నా యేసయ్యా

1. నీ ప్రేమ అమరం అతి మధురం
అపరంజి కంటే కోరదగినది
పూర్ణ హృదయముతో ప్రేమింతున్
నా పూర్ణ హృదయముతో నిన్నే సేవింతును నిన్నే సేవింతును

2. యెహోవా నీవే నా కాపరివి
గాడాంధకారపు లోయలు నన్నేమి చేయవు
పగలు మేఘ స్థంభమై
రాత్రి అగ్ని స్థంభమై కాచికాపడితివి
నాతో నీవుంటివి

# 538

పల్లవి : నిన్ను పోలిన వారెవ్వరు యేసయ్యా నీ కంటే
మాకెవ్వరు – యేసయ్యా నీ కంటే మాకెవ్వరు
నీ ప్రేమ గొప్పది నీ జాలి గొప్పది
నీ దయ గొప్పది నీ కృప గొప్పది

1. కనికరము చూపె కరుణ మూర్తివి
ప్రేమను చూపించె ప్రేమ మూర్తివి (2)
దయను కురిపించె దక్షిన మూర్తివి
ప్రాణాలర్పించిన త్యాగ మూర్తివి (2)

2. పాపాలు కడిగిన పావన మూర్తి
పరలోకము నిచ్చిన ప్రభు యేసుడు (2)
పరిశుద్ధత నిచ్చి పరమ తండ్రివి
నా కొరకు మరణించిన నా యేసువా (2)

# 539

పల్లవి : అంకితం ప్రభో నా జీవితం
నీ శరణాల సేవకే అంకితమయ్యా (2)
నీ సేవకై ఈ సమర్పణ – అంగీకరించుము నాదు రక్షకా

1. మోడుబారినా నా జీవితం – చిగురింప చేసావుదేవా
నిష్ఫలమైన నా జీవితం, ఫలింపచేసావు దేవా
నీ కృపలో బహుగా ఫలించుట
ఫలింపని వారికి ప్రకటించుటకు
అంగీకరించుము నా సమర్పణ

2. కారు చీకటి కఠిన్యములో నీ కాంతి నిచ్చావు ప్రభువా
చీకటిలో ఉన్న నా జీవితం చిరుదివ్వెగా చేసావు
ప్రభువా నీ సన్నిధిలో ప్రకాశించుటకు
అంధకార ఛాయలను తొలగించుటకై
అంగీకరించుము నాదు రక్షకా

# 540

పల్లవి : కొండ కోన లోయలోతుల్లో
వినబడుతుంది నా యేసుని స్వరమే (2)
తెలుసుకో నేస్తమా యేసే నిజ దైవం
ప్రభు యేసే మన రక్షణ ప్రాకారం (2)

1. నా హృదయమనే ద్వారమున నిలుచున్నాడు
నా యేసు హృదయం నందు చేర్చుకో నేస్తమా (2)
ఏ స్థితికైన చాలిన దేవుడు నా యేసయ్యా (2)
నీ స్థితిని ఎరిగినవాడు నా యేసయ్యా (2)
నీవు ఈ దినమందే యేసుని స్వరము వినమన్న

2. ఆకాశానికి భూమి మధ్య సిలువలో వ్రేలాడు నా యేసు
నిన్ను రక్షించాలని (2)
కలువరి సిలువలో తన రక్తమును కార్చిన యేసయ్యా

తన రాజ్యములో నిన్ను చేర్చుటకు పిలిచిన యేసయ్యా
నీవు ఈ దినమందే యేసు స్వరము వినుమన్న (2)

# 541

పల్లవి : మార్గము జూపుము యింటికి – నా తండ్రి యింటికి
మాధుర్య ప్రేమ ప్రపంచము – చూపించుకంటికి ॥మార్గము॥

1. పాప మమతలచేత పారిపోయిన నాకు ప్రాప్తించె క్షామము
పశ్చాత్తాపము నొంది తండ్రి క్షమ గోరుదు పంపుము క్షేమము
ప్రభు నీదు ముఖము చెల్లని నాకు – పుట్టించె ధైర్యము ॥మార్గము॥

2. కొడుకునే కాదనుచు – గృహమే చెఱసాలనుచు కోపించి వెళ్ళితి
కూలివానిగనైన – నీ యింట పని చేసి – కనికరమే కోరుచు
కాదనకు నా తండ్రి దిక్కెవ్వరును లేరు – క్షమియించి బ్రోవుము

3. నా తండ్రి నను జూచి – పరుగిడుచు యేతెంచె నాపై బడి ఏడ్చెను
నవ జీవమును గూర్చి – యింటికి తోడ్కొని వెళ్ళి – నన్ను దీవించెను
నా జీవిత కథయంత – యేసు ప్రేమకు ధరలో సాక్ష్యమైయుండును

# 542

పల్లవి :: జగద్విజయునకు – జయ గీతమును
జయోత్సాహముతో – పాడెదము
మా ప్రభువు – మరణమును – జయించెను
మా దోషములను తొలగించెను ॥జగ॥

1. అపవాదిని – ఓడించి
పాపపు నిగళాలను – ధృంచి
యేసు ప్రభువు – మూడవనాడు
సమాధి నుండి లేచినాడు ॥జగ॥

2. దురితాత్ముల కరుణించి
వారి పాపములను మన్నించి
కైవల్య ప్రాప్తులుగ జేయన్
మరణముపై విజయము సాధించెను ॥జగ॥

# 543

పల్లవి : దేవా నా దేవా – నన్నేల విడిచితివి
నన్ను రక్షింపవు – నా మొరను వినవేల ॥దేవా॥

1. బదులేల చెప్పవు – అతి బాధలో వున్నాను
మానవుడనే – కాదు దేవా
దేవా – నా దేవా
మంటి పురుగును దేవా ॥దేవా॥

2. ప్రజలెల్ల నన్ను చూచి – పరిహాసమాడెదరు
నాకు దూరము – కాక
దేవా – నా దేవా
నన్ను విడువకుమో దేవా

3. భాషాను వృషభము – బలమైన సింహాలు
వన్య మృగములు – నన్ను వెంటాడె
దేవా – నా దేవా
నన్ను విడువకుమో దేవా ॥దేవా॥

# 544

పల్లవి : యెహోవా దయాళుడు ఆయనకే
కృతజ్ఞత – స్తుతి చెల్లించుడి
కృతజ్ఞతలర్పించుడి
స్తుతులను చెల్లించుడి ॥యెహోవా॥

1. నాకము వర్షించినా – లోకము నశించినా
మీకు అండగా నిలిచిన విభునకు
కృతజ్ఞత లర్పించుడి
స్తుతులను చెల్లించుడి ॥యెహోవా॥

2. కరువులు కలిగినను మరణము వచ్చినను
కరుణతో కొరతలను – తీర్చిన ప్రభునకు
కృతజ్ఞతలర్పించుడి

స్తుతులను చెల్లించుడి ॥యెహోవా॥

3. ఆపదలేరాని - అపనిందలే గాని
కాపరియై మిమ్ము - గాచిన క్రీస్తుకు
కృతజ్ఞతలర్పించుడి
స్తుతులను - చెల్లించుడి ॥యెహోవా॥

# 545

పల్లవి : ఎంత రమణీయములు
యెహోవా నీ నివాసములు
నీ సన్నిధిలో కనిపించువారలే ధన్య జీవులు ॥ఎంత॥

1. వేకువనే నిను వెదకి - విజయగీతికలు పాడెదను
విమోచన గీతంబులను - విశ్వమునకు వినిపించెదను ॥ఎంత॥

2. నీ సన్నిధానములో - నీ బలమును కొనియాడెదను
నీ కుడి చేతిలో నాకు - నిత్య సుఖశాంతులు కలవు ॥ఎంత॥

# 546

పల్లవి : వేకువనే లేచి నిను ఆరాధింతును
వినయ మనస్సుతో - అనుక్షణమును
నీ నామ గానము - చేసెదను
తేజోరూపి-జీవనదాత-యేసు నాథా-నిను భజియింతును ॥వేకు॥
పాపవలయములో నుండి - ప్రేమతో నను రక్షించితివి
అనూహ్యమైన నీ రక్షణకై - ఆనందముతో నిను కీర్తింతును ॥వేకు॥
అరుణోదయమున ప్రార్థనతో - నీ సన్నిధిలో వేచియుందును
ప్రతి ఉదయమున - నా కంఠధ్వని నీ సన్నిధిలో వినబడును ॥వేకు॥

# 547

పల్లవి : జుంటి తేనె ధారలకన్న యేసు నామమే మధురం
యేసయ్య సన్నిధి నే మరువజాలను
జీవిత కాలమంతా ఆనందించెద - యేసయ్యనే ఆరాధించెద

1. యేసయ్య నామమే బహు పూజనీయము
నాపై దృష్టి నిలిపి సంతుష్టిగ నను ఉంచి
నన్నెంతగానో దీవించి – జీవజలపు ఊటలతో ఉజ్జీవింపజేసెనే
2. యేసయ్య నామమే బలమైన దుర్గము
నాతోడై నిలిచి క్షేమముగా నను దాచి
నన్నెంతగానో కరుణించి – పవిత్ర లేఖనాలతో
ఉజ్జీవింపజేసెనే
3. యేసయ్య నామమే పరిమళ తైలము
నాలో నివసించే – సువాసనగా నను మార్చి
నన్నెంతగానో ప్రేమించి – విజయోత్సవాలతో ఊరేగింపజేసెనే

# 548

పల్లవి : సర్వయుగములలో సజీవుడవు
సరిపోల్చగలనా నీ సామర్థ్యమును
కొనియాడతగినది నీ దివ్య తేజం
నా ధ్యానం నా ప్రాణం నీవే యేసయ్య (2)
ప్రేమతో ప్రాణమును అర్పించినావు
శ్రమల సంకెళ్ళలోనైనా శత్రువును కరుణించు వాడవు నీవె
శూరులు నీ యెదుట వీరులు కారెన్నడు
జగతిని జయించిన జయశీలుడా (2)
స్తుతులతో మార్గమును స్థాపించువాడు
శృంగ ధ్వనులతో సైన్యము
నడిపించువాడవు నీవే (2)
నీ యందు ధైర్యము నే పొందుకొనెదను
మరణము గెలిచిన బహు ధీరుడా (2)
కృపలతో రాజ్యమును స్థిరపచు నీవు
బహు తరములకు శోభాతిశయముగా చేసితివి నన్ను (2)
నెమ్మది కలిగించే – నీ బహు బలముతో
శత్రువు నణిన బహు శూరుడా (2)

# 549

పల్లవి : సర్వ జనాంగమా సంతోషించుమా
సజీవుడై యేసుడు తిరిగి లేచెను
ఆనందిచుమా అరుదించుమా
సజీవుని కొనియాడుమా

1. నరునిగవచ్చెను మరణము నోడెను
సమాధినే చీల్చెను సజీవుడై నిలిచెను
ఆనందించుమా అరుదించుమా
సజీవుని కొనియాడుమా

2. మూడోవదినమందే మృత్యువునే గెలిచేను
విజేయుడై యేసే మహిమతో నిలిచెను
ఆనందిచుమా అరుదించుమా
సజీవుని కొనియాడుమా

# 550

పల్లవి : పాడలేను పలుకలేను - యేసయ్యా నీ ప్రేమను
యాకోబు వలెను హారాను మార్గమందు
నే వెళ్ళుచుండగనే - వెదకి రక్షించిన కల్వరి ప్రేమ
ఏమని వివరింతును - ఏమని వర్ణింతును

1. పలు నిందలలో పలు శోధనలలో పగిలిన నా హృదయం
వేదన గొలిపే చీకటి రాత్రి వెలుగుగా మార్చితివి కన్నీరు తుడిచితివే

2. పనికిరాని నను నీవు అగ్ని వంటి ఆత్మతో నిండుగా నింపితివే
మారాను పోలిన చేదైన బ్రతుకును–మహిమకు మార్చితివే విలువను ఇచ్చితివే

# 551

పల్లవి : నిత్యం స్తుతియించినా నీ ఋణము తీర్చలేము (2)
సమస్తము నీకిచ్చినా నీ త్యాగము మరువలేము (2)
రాజా, రాజా, రాజా - రాజాధి రాజువు నీవు
దేవా, దేవా, దేవా - దేవాది దేవుడు (2) ॥నిత్యం॥

1. అద్వితీయ దేవుడా ఆది అంతమునైయున్నవాడా (2)
అంగలార్పును నాట్యముగా మార్చివేసిన మా ప్రభువా (2) ||నిత్యం||
2. జీవమైన దేవుడా జీవమిచ్చిన నాథుడా (2)
జీవజలముల బుగ్గ యొద్దకు నన్ను నడిపిన కాపరి (2) ||నిత్యం||
3. మార్పులేని దేవుడా, మాకు సరిపోయిన వాడా (2)
మాటతోనే సృష్టినంతా కలుగజేసిన పూజ్యుడా (2) ||నిత్యం||

# 552

పల్లవి : వందనాలు - వందనాలు
వరాలు పంచే - నీ గుణ సంపన్నతకు (2)
నీ త్యాగ శీలతకు నీ పరవశమైతినే
అతికాంక్షనీయుడా నా యేసయ్యా ||వంద||
1. ఇహలోక ధననిధులన్నీ శాశ్వతము కావనీ ఎరిగితినే (2)
ఆత్మీయ ఐశ్వర్యము పొందుట కొరకే
ఉపదేశ క్రమమొకటి మాకిచ్చితివే (2) ||వంద||
2. యజమానుడా నీ వైపు దాసుడనై నా కన్నులెత్తగా (2)
యాజక వస్త్రములతో నను అలంకరించి
నా ఉన్నత పిలుపును స్థిరపరచితివే ||వంద||
3. ఆద్యంతము లేని అమరత్వమే నీ స్వంతము
నీ వారసత్వపు హక్కులన్నియు
నీ ఆజ్ఞను నెరవేర్చగా దయచేసితివే ||వంద||

# 553

పల్లవి : యేసు కొరకే బ్రతికెదనూ - యేసుతోనే జీవించెదనూ
వెనుకకి చూడను నేనూ..
యేసే నా ధ్వజము నేనాయన వశము
1. నాగతి మీద చెయ్యి ఉన్నది
నా యేసు జాడలు నా ముందు ఉన్నవి పిలువబడిన నేను
వెనుకకు చూడను నేను (2)

యేసే నా ధ్వజము నేనాయన వశము

2. నా యేసు కాడి నా మీద ఉన్నది
నశించు ఆత్మలు నా యందు ఉన్నవి
పంపబడిన నేను వెనుకచూడను నేను
యేసు నా వరము నేను ఆయన భూరను

3. విశ్వాసమాత్ర నాకెంతో ఘనము
సాక్షి సమూహము నా కెంతో ప్రియము
పరుగులో ఉన్న నేను
వెనుకకే చూడను నేను
యేసే నా కర్త నేను ఆయన వార్తని

# 554

పల్లవి : ఎన్నో ఎన్నో మేలులు చేసావయ్యా
నిన్నే నిన్నే స్తుతియింతును యేసయ్యా (2)
హల్లెలూయా హల్లెలూయా (2)

1. బాధలలో మంచి బంధువైనావు
వ్యాధులలో పరమ వైద్యుడవైనావు (2)
చీకటి బ్రతుకులో దీపము నీవై
పాపములన్నియు కడిగిన దేవా (2)

2. శోధనలో సొంత రక్షకుడైనావు – శ్రేష్ఠ ప్రేమ చూపు స్నేహితుడైనావు
హృదయ వేదన తొలగించినావు –కృప క్షేమముతో నడిపించినావు (2)
నా కోసం భువికొచ్చిన దైవ మానవ–నా బ్రతుకు దినములెల్ల నిన్ను వేడెద

# 555

పల్లవి : దేవా నీ నామ కీర్తన గానం చేసెదను (2)
యేసయ్య యేసయ్య యేసయ్య యేసయ్య (2)

1. నీ నామమేగా కుంటి వారిని స్వస్థపరచేను
నీ నామమేగా ఆపవిత్రత్మాను పారద్రోలెను
ఓ దేవా దేవా లోక రక్షక నీకే స్తోత్రముల్

2. దావీదు గెలిచెను గొల్యాతుని ఘనమైన నామంలో
పౌలు సీలలు గానం చెయ్యగా చెరసాల అదరెనుగా
ఓ దేవా దేవా లోక రక్షక నీకే స్తోత్రముల్

# 556

పల్లవి : ఊహకు మించిన–కృప చూపించిన దేవా నీకే వందనమయ్యా
క్రొత్తవత్సరం అనుగ్రహించిన - దయాకిరీటం అలంకరించిన
అ.ప : దేవా వందనమయ్యా - స్తుతియింతు యేసయ్యా
1. ఏ తెగులైనా నా ఇంట లేకుండా
ఆపద లేమీ నా వెంటరాకుండా
ఆదరించావు ఆదుకొన్నావు - ఆవరించావు ఆప్తుడయ్యావు
కంటికి రెప్పలాగా నన్ను కాచావు
ఇమ్మని చెప్పేలోగ అక్కర తీర్చావు
2. ఏ శోధనైనా నే లొంగిపోకుండా
బాధలయందు నే దూరం కాకుండా
చెంత నిలిచావు చేయిపట్టావు - ధైర్యపరచావు వెన్ను తట్టావు
పచ్చిక ఉన్న చోట నన్ను నిలిపావు
శాంతి నీళ్ళ ఊట నాకై పంపావు

# 557

1. శుద్ధరాత్రి! సద్దణంగ నందఱు నిద్రపోవ
శుద్ధ దంపతుల్ మేల్కొనగా పరిశుద్దుడా బాలకుడా!
దివ్య నిద్ర పొమ్ము, దివ్య నిద్రపొమ్మా
2. శుద్ధరాత్రి! సద్దణంగ దూతల హల్లెలూయ
గొల్లవాండ్రకు దెలిపెను ఎందుకిట్టులు పాడెదరు?
క్రీస్తు జన్మించెను క్రీస్తు జన్మించెను
3. శుద్ధరాత్రి! సద్దణంగ దేవుని కొమరుడ!
నీ ముఖంబున ప్రేమ లొల్కు నేడు రక్షణ మాకు వచ్చె
నీవు పుట్టుటచే నీవు పుట్టుటచే

# 558

ఇదే నా కోరిక – నవజీవన రాగమాలిక

1. యేసులాగా వుండాలని – యేసుతోనే నడవాలని
నిలవాలని గెలవాలని – యేసునందే ఆనందించాలని

2. ఈ లోకంలో పరలోకము – నాలోనే నివసించాలని
ఇంటా బయటా యేసునాథునికి – కంటి పాపనై పోవాలని

3. యాత్రను ముగించిన వేళ – ఆరోహణమై పోవాలని
క్రీస్తు యేసుతో సింహాసనము – పైకెగసి కూర్చోవాలని

# 559

జనగణ మన అధినాయక జయహే
భారత భాగ్యవిధాత
గుజరాత మరాఠ
పంజాబ సింధు గుజరాత మారాట
ద్రావిడ ఉత్కళ వంగ
వింధ్య హిమాచల యమునా గంగ
ఉచ్ఛల జలధి తరంగ
తవశుభనామే జాగే తవశుభ ఆశిషమాగే
గాహే తవ జయ గాథ
జనగణ మంగళ దాయక జయహే
భారత భాగ్య విధాత
జయహే జయహే జయహే
జయ జయ జయ జయహే

# 560

మనసున్న మంచిదేవా – నీ మనసును నాకిచ్చావా
మనసు మలినమైన నాకై మనిషిగా దిగి వచ్చావా

అ.ప: నా మది నీ కోవెలగా మలచుకోవయా
నా హృదిని రారాజుగా నిలిచిపోవయా ॥మనసున్న॥
1. హృదయము వ్యాధితో నిండిన కపట కేంద్రము
దానిని గ్రహియించుట ఎవరి సాధ్యము
మనసు మర్మమెరిగిన మహనీయుడా
మనసు మార్చ గలిగిన నిజదేవుడా ॥మనసున్న॥
2. చంచల మనస్సాడించు బ్రతుకు ఆటను
వంచన చేసి నడుపును తప్పు బాటను
అంతరంగమును పరిశీలించు యేసయ్యా
స్థిరమనస్సుతో నీ దారిలో సాగనీవయ్యా ॥మనసున్న॥
3. నిండు మనస్సుతో నిన్ను ఆశ్రయించితి
దీన మనస్సుతో నీ కడ శిరము వంచితి
పూర్ణశాంతి గలవానిగా నన్ను మార్చుమా
తరతరములకు క్షేమము చేకూర్చుమా ॥మనసున్న॥

# 561

పోరాటం ఆత్మీయ పోరాటం
చివరి శ్వాస వరకు ఈ – పోరాటం ఆగదు
సాగిపోవుచున్నాను – సిలువను మోసికొని నాగమ్య స్థానానికి
1. నా యేసుతో కలిసి పోరాడుతున్నాను
అపజయమే ఎరుగని జయశీలుడాయన
నా యేసు కొరకే సమర్పించుకున్నాను (2)
ఆగిపోను నేను – సాగిపోవుచున్నాను ॥పోరాటం॥
2. నా యేసు వెళ్ళిన మార్గము లేవని
అవమానములైనా – ఆవేదనలైనా
నా యేసు కృప నుండి దూరపరచలేవని (2)
ఆగిపోను నేను – సాగిపోవుచున్నాను
3. ఆదియు అంతము లేనివాడు నాయేసు

ఆశీనుడయ్యాడు – సింహాసనమునందు
ఆ సింహాసనం – నాగమ్య స్థానం (2)
ఆగిపోను నేను – సాగిపోవుచున్నాను ॥పోరాటం॥

# 562

యేసే నా పరిహారి – ప్రియ యేసేనా పరిహారి
నా జీవిత కాలమెల్లా – ప్రియ ప్రభువే నా పరిహారి

1. ఎన్ని కష్టాలు కలిగినను – నన్ను కృంగించే బాధలెన్నో
ఎన్ని నష్టాలు శోభిల్లినా – ప్రియ ప్రభువే నా పరిహారి ॥యేసే॥
2. నన్ను సాతాను వెంబడించినా – నన్ను శత్రువు ఎదిరించిన
పలు నిందలు నన్ను చుట్టినా – ప్రియ ప్రభువే నా పరిహారి ॥యేసే॥
3. మణి మాణ్యాలు లేకున్న – మనోవేదనలు వేధించిన
నరులెల్లరు నను విడిచిన – ప్రియ ప్రభువే నా పరిహారి ॥యేసే॥
4. బహు వ్యాధులు నను సోకిన – నాకు శాంతి కరువైన
నను శోధకుడు శోధించిన – ప్రియ ప్రభువే నా పరిహారి ॥యేసే॥
5. దేవా నీవే నా ఆధారం – నీ ప్రేమకు సాటెవ్వరు
నా జీవిత కాలమంతా – నిను పాడి స్తుతించెదను ॥యేసే॥

# 563

ఎంతో సుందరుడమ్మా తాను – నేనెంతో మురిసిపోయాను

1. ధవళ వర్ణుడు రత్నవర్ణుండు – నా ప్రియుడు
అవని పదివేలలో అతి శ్రేష్ఠుడాతండు
ఎవరు ఆయన కిలలో సమరూప పురుషుండు
అవలీల గానతని గుర్తింపగలనమ్మా
2. కురుల నొక్కుల కలిగి – స్ఫురద్రూపి యగు విభుడు
మరులు మనస్సున నింపు – మహనీయుడాతండు
సిరులు కురిపించెను – పరలోకతనయుండు
విరబూయు పరలోక – షారోను విరజాజి
3. పాలతో కడిగిన – నయనాలు కలవాడు

విలువగు రతనాల – వలె పొదిగిన కనులు
విలువైన చూపొసగె వరమేరి – తనయుండు
4. అతడతికాంక్షనీయుండు – కాయుండు
అతడే నా ప్రియుడు – అతడే నాహితుడు
అతని నోరతి మధురంబు – మధురంబు
అతని పలువరస ముత్యాల సరివరస

# 564

1. ఆల్ టు జీజస్ ఐ సరెండర్
ఆల్ టు హిమ్ ఐ ఫ్రీలీ గివ్
ఐ విల్ ఎవర్ లవ్ అండ్ ట్రంస్ట్ హిమ్
ఇన్ హిర్జ్ ప్రజెన్స్ డైలీ లివ్
ఐ సరెండర్ ఆల్ – ఐ సరెండర్ ఆల్
ఆల్ టు దీ మై బ్లెస్సెడ్ సేవియర్, ఐ సరెండర్ ఆల్
2. ఆల్ టు జీజస్ ఐ సరెండర్ ఆల్
హుంబ్లి ఎట్ హిజ్ ఫీట్ ఐ బో
వరల్డ్ ప్లెజర్స్ ఆల్ ఫర్ సేకెన్
టేక్ మి జీజస్ టేక్ మి నౌ
ఐ సరెండర్ ఆల్ – ఐ సరెండర్ ఆల్
ఆల్ టు దీ మై బ్లెస్సెడ్ సేవియర్, ఐ సరెండర్ ఆల్

# 565

జాయ్ టు ద వరల్డ్! ద లార్డ్ ఈ జ్ కమ్
లెట్ ఎర్త్ రిసీవ్ హార్ కింగ్,
లెట్ ఎవ్రీ హార్ట్ ప్రిపేర్ హిమ్ రూమ్
ఎండ్ హెవెన్ ఎండ్ నేచర్ సింగ్
జాయ్ టు ద వరల్డ్! ద సేవియర్ రీయిన్స్
లెట్ మెన్ దెయిర్ సాంగ్స్ ఎంప్లాయ్
వైల్ ఫీల్డ్స్ ఎండ్ ఫ్లాక్స్, రాక్స్ హిల్స్ ఎండ్ ప్లెయిన్స్

డిపీట్ ద సౌండింగ్ జాయ్

# 566

ఇన్ ద నేమ్ ఆఫ్ జీజస్ (2)
వి హేవ్ ద విక్టరి
ఇన్ ద నేమ్ ఆఫ్ జీజస్ (2)
సాటన్ విల్ హేవ్ ఫ్లీ
వెన్ వి స్టేండ్ ఆన్ ద నేమ్ ఆఫ్ జీజస్
టెల్ మి హు కెన్ స్టేండ్ బిఫ్లోర్?
ఇన్ ద మైటీ నేమ్ ఆఫ్ జీజస్
వి హేవ్ ద విక్టరి

# 567

దిస్ ఈజ్ ద డే (2) దట్ ద లార్డ్ హేజ్ మేడ్ (2)
వి విల్ రిజాయ్స్ (2) ఎండ్ బి గ్లేడ్ ఇన్ ఇట్ (2)
దిస్ ఈ జ్ ద డే దట్ దలార్డ్ హేజ్ మేడ్ (2)
వి విల్ రిజాయ్స్ ఎండ్ బి గ్లేడ్ ఇన్ ఇట్ (2)
దిస్ ఈజ్ ద డే (2) దట్ ద లార్డ్ హేజ్ మేడే (2)

# 568

రిజాయ్స్ ఇన్ ద లార్డ్ ఆల్వేస్
ఎండ్ ఎగెయిన్ ఐ సే రిజాయ్స్ (2)
రిజాయ్స్, రిజాయ్స్
ఎండ్ ఎగెయిన్ ఐసే రిజాయ్స్ (2)

# 569

ఐ హేవ్ డిసైడెడ్  టు ఫాలో జీజస్ (3)
నో టర్నింగ్ బాక్, నో టర్నింగ్ బాక్,

దో ఆల్ మే లివ్ మి, స్టిల్ ఐ విల్ ఫాలో (2)
నో టర్నింగ్ బాక్, నోటర్నింగ్ బాక్,
ద క్రాస్ బిఫోర్ మి, దవరల్డ్ బిహైండ్ మి (3)
నో టర్నింగ్ బాక్, నోటర్నింగ్ బాక్ ॥ఐ హేవ్॥

# 570

దొరుకుతావులే చెల్లీ దొరుకుతావులే
ఏదో ఒక రోజు నువ్వు దొరుకుతావులే యేసుకి

1. అందగత్తె నేనేననీ ఆస్థిపాస్తులున్నాయనీ
కాలేజీలో చదివానని సినిమాలెన్నో చూశానని
నాకేమి లోటుందనీ అహ్హా హ్హాహ్హా – అనుకుంటే

2. ఎమ్మేల్యేని నేనేనని యం.పి. గార్ని నేనేనని ॥దొరు॥
ముఖ్యమంత్రిని నేనేననీ, ప్రధాన మంత్రిని నేనేనని
నాకేమి లోటుందనీ – అహ్హా హ్హా హ్హా – అనుకుంటే
దొరుకుతావులే అన్నా దొరుకుతావులే ॥దొరు॥

3. ఎస్.పి.గార్ని నేనేనని, డి.ఎస్.పి.ని నేనని
కానిస్టేబుల్ నేనేనని, హెడ్ కానిస్టేబుల్ నేనెనని
నాకేమి లోటుందని – అహ్హా హ్హా హ్హా అనుకుంటే
దొరుకుతావులే తమ్ముడు దొరుకుతావులే ॥దొరు॥

4. విశ్వాసిని నేనేనని మారు మనస్సు పొందాననీ
ప్రార్థనెంతో చేస్తానని ప్రవచనాలు పలుకుతాననీ
నాకేమి లోటుందని అహ్హా హ్హా హ్హా అనుకుంటే
దొరుకుతావులే విశ్వాసి దొరుకుతావులే... ॥దొరు॥

# 571

కెనడాకు వెళ్ళినా ఓహో! ఓహో!
అమెరికాకు వెళ్ళినా ఓహో! ఓహో!
ఢిల్లీ, మద్రాసు, బొంబాయి, కలకత్తా
ఈ లోకంలో ఎక్కిడికెళ్ళినా ఉంటాడు

నా దేవుడు (4) అతడే అతడే అతడే యేసుక్రీస్తు

1. హిందూ దేశాన్ని కూడ ఎంతగానో ప్రేమించిన దేవుడు నా దేవుడు
అందుకే రెండుసార్లు నా దేశం పేరును
పరిశుద్ధ గ్రంథములో వ్రాయించాడు
అందుకే రెండు సార్లు నా దేశం పేరును
ఎస్తేరు గ్రంథంలో వ్రాయించాడు ॥కెనడా॥

2. నా దేవుడు పుట్టినపుడు నక్షత్రం చూచి
లోక రక్షకుడితడేనని చెప్పిన వారు
తూర్పు దేశపు జ్ఞానులేనని పరిశుద్ధ గ్రంథంలో వ్రాయించాడు
మత్తయి సువార్తలో వ్రాయించాడు ॥కెనడా॥

3. అనుమానపు తోమాకు అనుమానం తీర్చి
కేరళ ప్రాంతానికి పంపించాడు నిజమైన రక్షకుడు క్రీస్తేనని
ఏ అనుమానం లేకుండ ప్రకటించమన్నాడు ॥కెనడా॥

# 572

కాలమనే సంద్రములో ప్రేమను వెదికే మానవుడా
యేసుని ప్రేమ శాశ్వత ప్రేమ – ప్రేమను నేర్పేది ఆ ప్రేమ

1. దివినే విడచి భువికేతించి – కరుణను తెచ్చింది నా యేసు ప్రేమ
కల్వరిలోన రక్తము కార్చి రక్షణ యిచ్చింది నా క్రీస్తు ప్రేమ ॥యేసు॥

2. ఒక తల్లి కడుపులో పుట్టిన వారే ఒకరిని ఒకరు ప్రేమించలేరు
ప్రేమించామని చెప్పిన వారు కడవరకు కొనసాగించలేరు ॥యేసు॥

# 573

ఆత్మలేనివాడు నా వాడు కాడు, ఆత్మలేని వాడునను చేరలేడు
అని చెప్పిన యేసయ్యా స్తోత్రము, స్తోత్రము
సెలవిచ్చిన మెస్సయ్యా స్తోత్రము, స్తోత్రము

1. ఆత్మ లేకుండా నీపాపాన్ని ఒప్పుకోలేవు
ఆత్మ స్వరము వినకుండా నీ పాపాన్ని విడువనూ లేవు
అందుకే సంఘమా ఆత్మ చెప్పే మాట విను ॥అందు॥

2. ఆత్మ లేకుండా క్రీస్తుని ప్రభువుగా ప్రతిష్ఠించుకోలేవు
ఆత్మ లేకుండా క్రీస్తును ప్రభువుగా ప్రకటించలేవు ॥అందు॥
3. ఆత్మ లేకుండా నీ పొరుగువారిని ప్రేమించలేవు
ఆత్మ లేకుండా తండ్రిని సత్యముతో ఆరాధించలేవు ॥అందు॥

# 574

నీవు లేని బంగారు గనులు - నాకు ఎందుకు యేసయ్యా
నీవు ఉంటే అగాధమైనా - నాకు మేలే మెస్సయ్యా హల్లెలూయా (2)
1. ఆకాశమందు నీవు తప్ప - నాకు ఎవ్వరు లేరయ్యా (2)
నాలోన నీవు నీలోన నేను - ఉంటే చాలును మెస్సయ్యా (2) ॥నీవు॥
2. నీ జాడలేని నా గుండె చప్పుడు - నాకు ఎందుకు యేసయ్యా (2)
కన్నులైనా వెన్నెలైనా - కటిక చీకటె కదయ్యా (2) ॥నీవు॥

# 575

సిలువలో - వ్రేలాడే నీ కొరకే
యేసు నిన్ను - పిలుచుచుండె - ఆలస్యము నీవు చేయకుము
1. కల్వరి శ్రమలన్ని నీ కొరకే - ఘోర సిలువ మోసే కృంగుచునే
గాయములచే బాధ నొంది - రక్తము కార్చి హింస నొంది ॥సిలువే॥
2. నాలుక యెండెను దప్పిగొని - కేకలు వేసెను దాహమని
చేదురసమును పానము చేసి - చేసెను జీవయాగమును ॥సిలువే॥
3. అగాధ సముద్ర జలములైనా - ఈ ప్రేమ ఆర్పజాలవుగా
ఈ ప్రేమ నీకై విలపించుచూ - ప్రాణము దార బోయుచునే ॥సిలువే॥

# 576

స్తుతి పాత్రుడా స్తోత్రార్హుడా-స్తుతులందుకో పూజార్హుడా
ఆకాశమందు నీవు తప్ప - నాకెవరున్నారు నా ప్రభు
1. నా శత్రువులు - నను తరుముచుండగా
నా యాత్మ నాలో - కృంగెనే ప్రభూ
నా మనస్సు నీ వైపు - త్రిప్పిన వెంటనే

శత్రువుల చేతి నుండి - విడిపించినావు కాపాడినావు ॥స్తుతి॥

2. నా ప్రాణ స్నేహితులు - నన్ను చూచి
దూరాన నిలిచేరు - నా ప్రభూ
నీ వాక్య ధ్యానమే - నా త్రోవకు వెలుగై
నన్ను నిలిపెను నీ సన్నిధిలో నీ సంఘములో ॥స్తుతి॥

# 577

నావన్ని యంగీకరించుమీ-దేవా-నన్నెప్పుడు
నీవు కరుణించుమీ నావన్ని కృపచేత నీ వలన నొందిన
భావంబునను నేను బహు ధైర్యమొందెద ॥నా॥

1. నీకు నా ప్రాణము-నిజముగా నర్పించి
నీకు మీదు గట్టి నీ కొరకు నిలిపెద ॥నా॥
2. సత్యంబు నీ ప్రేమ-చక్కగా మది బూని
నిత్యంబు గరముల-నీ సేవ జేసెద ॥నా॥
3. నీ సేవ జరిగెడు-నీ యాలయమునకు
నాశచే నడిపించు-మరల నా పదములు ॥నా॥
4. పెదవులతో నేను-బెంపుగ నీ వార్త
గదలక ప్రకటింప-గలిగించు దృఢ భక్తి ॥నా॥
5. నా వెండి కనకంబు-నా తండ్రి గైకొనుమీ
యావంతయైనను-నాశింప మదిలోన ॥నా॥
6. నీవు నా కొసగిన-నిర్మల బుద్ధిచే
సేవ జేయగ నిమ్ము-స్థిర భక్తితో నీకు ॥నా॥
7. చిత్తము నీ కృపా-యత్తంబు గావించి
మత్తిల్లకుండగ మార్గంబు దెలుపుము ॥నా॥
8. హృదయంబు నీకిత్తు సదనంబు గావించి
పదిలంబుగా దాని-బట్టి కాపాడుము ॥నా॥

## 578

కాచి కాపాడినావు నన్ను రక్షించినావు (2)
గడచిన కాలమంత నన్ను దీవించినావు (2)

1. ఇశ్రాయేలైన జనాంగమును ప్రేమతో నీవు పిలిచినావు (2)
నలభైయేళ్ళ ప్రయాణములో కొరత లేకుండ నడిపినావు (2)
నీవే నాతోడుగా అండగా నిలువగా (2)
గడచిన కాలమంత నన్ను దీవించినావు
గడచిన కాలమంత నన్ను రక్షించినావు ॥నీవే॥

2. అబ్రహామును ఆశీర్వదించి
గర్భ ఫలమును ఇచ్చినావు (2)
ఆస్తి ఐశ్వర్యం సర్వసంపదలిచ్చినావు
శారా కోరిక తీర్చినావు (2) శారా కోరిక తీర్చినావు ॥నీవే॥

## 579

అత్యున్నత సింహాసనముపై–ఆశీనుడా
దేవదూతలు ఆరాధించు పరిశుద్ధుడా
యేసయ్యా నా నిలువెల్ల నిండియున్నావు
నా మనసారా నీ సన్నిధిలో సాగిలపడి నమస్కారము చేసెద

1. ప్రతి వసంతము నీ దయాకిరీటమే
ప్రకృతి కళలన్నియు నీ మహిమను వివరించునే
ప్రభువా నిన్నే ఆరాధించెద – కృతజ్ఞతార్పణలతో ॥అత్యు॥

2. పరిమళించునే నా సాక్ష్య జీవితమే
పరిశుద్ధాత్ముడు నన్ను నడిపించుచున్నందునే
పరిశుద్ధాత్మలో ఆనందించెద – హర్షధ్వనులతో ॥అత్యు॥

3. పక్షిరాజువై నీ రెక్కలపై మోసితివే
నీవే నా తండ్రివై నా బాధ్యతలు భరించితివే
యెహోవా నిన్నే మహిమపరచెద – స్తుతి గీతాలతో ॥అత్యు॥

# 580

జీవితమంటే మాటలు కాదు చెల్లెమ్మా
మనిషి మనిషిని నమ్మే రోజులు కావమ్మా ॥జీవిత॥

1. నమ్ముకున్నాడు యోసేపు – అమ్ముకున్నారు అన్నలు
నమ్ముకున్నాడు ఏశావు – మోసగించాడు యాకోబు
ఈ అన్నల నమ్ముటకంటే – అన్న యేసునే నమ్ముకో
రాజ్యము నీదే యేలుకో – పరలోకం నీదే మేలుకో ॥జీవిత॥

2. నమ్ముకున్నాడు యేసయ్యా – అమ్ముకున్నాడు శిష్యుడు
పాపుల కొరకై వచ్చాడమ్మా – ప్రాణాలే తీసారమ్మా
ఈ మనషులలోనే మమతలు లేవు – మంచి తనానికి రోజులు లేవు
సమయము మనకు లేదమ్మా – యిక త్వరపడి యేసును చేరమ్మా

3. నమ్మకమైన వాడు – ఉన్నాడు మన దేవుడు
నమ్మదగిన వాడు – వస్తాడు త్వరలోనే
ఆ యేసుని రాకడమందే – మారు మనస్సు పొందుమా
ఆ ప్రేమను చెంతకు చేరుమా నీవు రక్షణ భాగ్యం పొందుమా ॥జీవిత॥

# 581

ఆ భోజన పంక్తిలో సీమోను ఇంటిలో
అభిషేకం చేసింది అత్తరుతో యేసయ్యను
కన్నీళ్ళతో పాదాలు కడిగింది తన కురులతో పాదాలు తుడిచింది
సువాసనా సువాసనా ఇల్లంత సువాసనా
ఆరాధన దైవారాధన ఆత్మీయ ఆరాధన (2)

1. సముద్ర తీరాన పౌలు గారి బోధవిని
లూధియా హృదయం తెరువబడి తన పాపములు విడిచి
ప్రభునే ఆరాధించి తన ఇంటికి రక్షణ తెచ్చింది ॥ఆ॥

2. ఎస్తేరు ప్రార్ధనతో ఉపవాస ప్రార్ధనతో
యూదులను రక్షించి తన భర్తను మార్చింది
హల్లెలూయా – హల్లెలూయా హల్లెలూయా ఆరాధన
ఆరాధన – దైవా ఆరాధన ఆత్మీయ ఆరాధన ॥ఆ॥

# 582

అగ్ని మండించు నాలో అగ్ని మండించు
పరిశుద్ధాత్ముడా – నాలో అగ్ని మండించు నాలో అగ్ని మండించు

1. అగ్ని మండుచుండెనే – పొద కాలిపోలేదుగా (2)
ఆ అగ్నిలో నుండే – నీవు మోషేను దర్శించినావే (2) ॥అగ్ని॥
2. అగ్ని కాల్చి వేసెనే – సిద్ధం చేసిన అర్పణను (2)
ఆ అగ్ని ద్వారానే – నీవు గిద్యోన్ని ధైర్యపరచితివే (2) ॥అగ్ని॥
3. అగ్ని కాన రానందునా – వారు సిగ్గుపడి పోయిరే (2)
నీ అగ్ని దిగి రాగా – నీవు ఏలియాను ఘనపరచినావే ॥అగ్ని॥
4. ప్రాణ ఆత్మ శరీరము – నీకు అర్పించుచున్నామయ్యా (2)
నీ ఆత్మ వరములతో – నన్ను అలంకరించుమయ్యా (2) ॥అగ్ని॥

# 583

చూచుచున్న దేవుడవు నీవే యేసయ్యా
చూడముచ్చటాయెనే సుకుమార సుమములైన నీ నేత్రాలంకృతము

1. పశ్చాత్తాపము కలుగునే – నీ దయగల చూపులతో
క్షమించబడుదురు ఎవరైనా – రక్త ప్రోక్షణతో
ఆప్యాయతకు నోచుకొనని నను చేరదీసిన కృపా సాగరా!
2. అగ్ని జ్వాలామయమే నీ చూపులవలయాలు
తప్పించుకొందురా? ఎవరైనా ఎంతటి ఘనులైనా
అగ్ని వంటి శోధనలను తప్పించితివే దయసాగరా!

# 584

భూమ్యాకాశములు సృజించిన యేసయ్యా నీకే స్తోత్రం
నీ ఆశ్చర్యమైన క్రియలు – నేనెలా మరచిపోదును
హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా

1. బానిసత్వము నుండి – శ్రమల బారి నుండి – విడిపించినావు నన్ను
దీన దశలో నేనుండగా – నను విడువనైతివి ॥భూమ్యా॥

2. జీవాహారమై – నీదు వాక్యము – పోషించెను నన్ను
ఆకలితో అల్లాడగా నను తృప్తి పరచితివి ॥భూమ్యా॥
3. భుజంగములను – అణచివేసి – కాచినావు నన్ను
ఆపదలో చిక్కుకొనగా – నను లేవనెత్తితివి ॥భూమ్యా॥
4. నూతన యెరూషలేం – నిత్య నివాసమని – తెలియజేసితివి
నిట్టూర్పులలో వుండగా – నను ఉజ్జీవపరచితివి ॥భూమ్యా॥

# 585

కళ్ళల్లో కన్నీరెందుకు – గుండెల్లో దిగులెందుకు
ఇక నీవు కలత చెందకు
నెమ్మది లేకున్నదా– గుండెల్లో గాయమైనదా
ఇక అది ఉండబోదుగా
యేసే నీ.... రక్షణ – యేసే నిరీక్షణ .... (2)
1. హోరు గాలులు వీచగా – తుఫానులే చెలరేగగా
మాట మాత్రం సెలవియ్యగా – నిమ్మలమాయెనుగా (2)
యేసే నీ నావిక – దిగులు చెందకు నీవిక ॥కళ్ళల్లో॥
2. కరువు ఖడ్గములొచ్చినా – నిందలే నిను చుట్టినా
లోకమంత ఏకమైనా – కలత చెందకుమా (2)
యేసే నీ రక్షణ – భయము చెందకు నీవిక
యేసే విమోచకా – సంతసించుము నీవిక ॥కళ్ళల్లో॥

# 586

కృపా సత్య సంపూర్ణుడా
సర్వలోకానికే చక్రవర్తివి నీవే యేసయ్యా
నా సన్మానికే మహనీయుడవు నీవేనయ్యా (2)
1. ఎఱ్ఱ సముద్రము నీ ఆజ్ఞ మేరకు రహదారిగా మారెగా
దాటిరే నీ జనులు బహు క్షేమముగా (2)
ఆ జలములలోనే శత్రు సైన్యము మునిగిపోయెనే (2) ॥కృపా॥

2. నూతన క్రియను చేయుచున్నానని నీవు సెలవియ్యగా
నా ఎడారి జీవితమే సుఖ సౌఖ్యము కాగా (2)
నా అరణ్య రోదన ఉల్లాసముగా మారిపోయెనే (2) ॥కృపా॥
3. నైవేద్యములు దహన బలులు నీవు కోరవుగా
నా ప్రాణాత్మ శరీరము బలి అర్పణ కాగా (2)
నా జిహ్వాబలులు స్తోత్రబలులుగ మారిపోయెనే (2) ॥కృపా॥

# 587

నాతో మాట్లాడుమయ్యా – నన్ను దర్శించుమయ్యా
నీ మందిరాన – నీ సన్నిధాన
నీ ఆత్మతో నన్ను – నింపుమయా
యేసయ్యా.... ఆ.... ఆ... (3)
యేసయ్యా .... యేసయ్యా.... (2)
1. కన్నీళ్ళైనా కష్టాలెదురైనా – కడవరకు నను చేర్చుమయ్యా
కరువు తోడైనా – కలిమి వేరైనా – కరుణించి కాపాడుమయ్యా
నా వేదనలో నీ జాలితో – నా శోధనలో నీ చేతితో
నిత్యము నను నడిపించుమయ్యా.... ॥యేసయ్యా॥
2. నావారే నన్ను నిందించు వేళ – నను విడిచి పోబోకుమయ్యా
ఆదరణ నాకు కరువైన వేళ – దరిచేర్చి ఓదార్చుమయ్యా
నా నిందలలో నా తోడువై – అపనిందలలో నా చేరువై
నిత్యము నను నడిపించుమయ్యా.... ॥యేసయ్యా॥
3. నా కాలు జారి తొట్రిల్లు వేళ – చేజాచి నిలుబెట్టుమయ్యా
సాతాను నన్ను బంధించువేళ – నను చేరి విడిపించుమయ్యా
నీ చేతితో నను పట్టుకో – నీ సేవలో నను వాడుకో
నిత్యము నను నడిపించుమయ్యా... ॥యేసయ్యా॥

# 588

శుద్ధ హృదయం కలుగచేయుము
నాలోనా.......... నాలోనా......

1. నీ వాత్సల్యం.......... నీ బాహుళ్యం
నీ కృప కనికరము ......... చూపించుము
పాపము చేసాను........... దోషినైయున్నాను
తెలిసియున్నది .......... నా అతిక్రమమే
తెలిసియున్నవి ........... నా పాపములే
నీ సన్నిధిలో పరిశుద్ధాత్మతో నన్ను నింపుమయ్యా ॥శుద్ధ॥
2. నీ జ్ఞానము ............ నీ సత్యమును
నా అంతర్యములో పుట్టించుము
ఉత్సాహ సంతోషం ........... నీ రక్షనానందం
కలుగుచేయుము .......... నా హృదయములో
నీ సన్నిధిలో నా పాపములే ఒప్పుకొందునయ్యా ॥శుద్ధ॥

# 589

స్తోత్రబలి అర్పించెదను – మంచి యేసు మేలు చేసెన్ (2)
చేసెను మేలులెన్నో పాడి పాడి పొగడెదన్ (2)
తండ్రి స్తోత్రం – దేవా స్తోత్రం (2)
1. ప్రాణం ఇచ్చి నను ప్రేమించి పాపం తొలగించి కడిగితివే (2)
నీ కొరకు బ్రతుక వేరుపరచి సేవ చేయ కృప నిచ్చితివే (2) ॥త॥
2. గొప్ప స్వరముతో మొరపెట్టి సిలువ రక్తము కాచితివే (2)
రక్త కోటలో దాచుకొని శత్రు రాకుండా కాచితివే (2) ॥త॥
3. చూచె కన్నులు ఇచ్చితివి పాడే పెదవులు ఇచ్చితివి (2)
కష్టించే చేతులు ఇచ్చితివే పరుగెత్తే కాళ్ళను ఇచ్చితివే (2) ॥త॥

# 590

దేవా దృష్టించు మా దేశం – నశించు దానిని బాగు చేయుము
పాపము క్షమియించి స్వస్థపరచుము
శాపము తొలగించి దీవించుము ॥దేవా॥
1. తుఫానులెన్నో మాపై కొట్టగా – వరదలెన్నో ముంచి వేయగా
పంటలన్నీ పాడైపోయే తగిన కరువు ఆసన్నమాయే

దేశపు నిధులే ఖాళీ ఆయే (2)
పేదరికము రాజ్యము చేయుచున్నది ॥దేవా॥

2. దేశాధికారులను దీవించుము – తగిన జ్ఞానము వారికియ్యుము
స్వార్థము నుండి దూరపరచుము
మంచి ఆలోచనలు వారికియ్యుము
మంచి సహకారులను దయచేయుమో దేవా
నీతి న్యాయములు వారిలో పెట్టుము తండ్రి ॥దేవా॥

3. మతము అంటూ కలహాలు రేగగా – నీది నాదని బేధము చూపగా
నీ మార్గములో ప్రేమ నిండి యుందని
ఈ దేశమునకు క్షేమము నిచ్చునని
క్రైస్తవ్యము ఒక మతము కాదని (2)
రక్షణ మార్గమని జనులకు తెలుపుము తండ్రి ॥దేవా॥

# 591

ఎప్పుడూ ఆనందం – నా యేసు ఇచ్చెనే స్తుతింతున్
స్తుతింతున్ స్తుతి చేయుచూ నుందున్ హల్లెలూయా ఆనందమే
ఉన్నతుని చాటున సర్వశక్తుని నీడన్ ఎప్పుడూ ఉందునే
దేవుని గూర్చి ఆశ్రయకోటని – తెలిపెద ఎప్పుడూ
హల్లెలూయా ఆనందమే ॥ఎ॥

1. తన రెక్కలతో నన్ను కప్పి కాచి నడిపించున్
ఆయన వాక్యం ఆత్మీయ ఖడ్గం నాకు కేడెము
హల్లెలూయా ఆనందమే ॥ఎ॥

2. మార్గములందు నన్ను కాన దూతలు నాకుండ
రాతికి పాదము తగులకుండా నన్నెత్తి పట్టుకొనును
హల్లెలూయా ఆనందమే ॥ఎ॥

3. సింహములను త్రాచుపాములన్ త్రొక్కి నడిచెదన్
సాతానులోని శక్తిని జయింప అధికారం ఉన్నది
హల్లెలూయా ఆనందమే ॥ఎ॥

# 592

యేసు నాథా దేవా వందనాలు రాజా వందనాలు
రాజాధిరాజా నీకే వందనాలు–రవి కోటి తేజ నీకే వందనాలు ॥యే॥

1. పాపిని కరుణించి ప్రాణ దాన మిచ్చావు
పరమ జీవమిచ్చి పరలోక రాజ్యమిచ్చి
పండ్రెండు గుమ్మముల – పట్టణమే నాకు కట్టబెట్టినావా ॥యే॥

2. నీచుని ప్రేమించి నీ ప్రాణమిచ్చావు
నీ నీతి నాకిచ్చి నిత్య రాజ్య మిచ్చావు
నీ నీతి నీ రాజ్యం – నిండైన నా భాగ్యమే ॥యే॥

3. హీనుని దీవించి ఘనునిగా చేసావు
నీ రుతధిరమే కార్చి నా ఋణము తీర్చావు
నా చల్లనయ్యా – నా అన్న నీవే నా యేసయ్యా ॥యే॥

4. కన్ను మిన్ను కానకుండా నిన్ను వీడి పోయాను
చిన్న బుచ్చుకోకుండా నన్ను సమకూర్చావు
నీ మనసే వెన్నయ్యా – నా కన్న తండ్రి నా యేసయ్యా ॥యే॥

# 593

రేయిపగలు నీ పద సేవే–యేసు ప్రభువా–చేయుట మేలు
సాటిలేని దేవుడ నీవే–నాదు కోటకొండయు నీవే

1. పరమ పురిలో వరదా నిరతం–దూతగణముల స్తుతులను సల్పి
శుద్ధుడు పరిశుద్ధుడనుచు దేవుడ నీవే–పూజనొందె దేవుడ నీవె ॥రేయి॥

2. జిగటమన్నే మానవులంతా–పరమ కుమ్మరి ప్రభుడవు నీవే
సృష్టికర్తను మరచి జనులు–సృష్టినే పూజించుట తగునా ॥రేయి॥

3. పెంట కుప్పల నుండి దీనుల–పైకి లేపు ప్రభుడవు నీవే
గర్వమణచి గద్దెలు దింపి–ఘనులనైన మేడవగడ్డి

4. నరుల నమ్ముట కంటే నిజముగ–నీదు శరణం శరణం దేవా
రాజులను ధర నమ్ముట కంటే–రాజరాజువు నాకాశ్రయము ॥రేయి॥

5. అగ్ని వాసన నంటకుండా–అబెద్నగోలతో నుండిన దేవా
దానియేలును సింహపు బోనులో–ఆదుకొన్న నాథుడ నీవే ॥రేయి॥

6. పరమగురుడవు ప్రభులకు ప్రభుడవు–పరముచేర్చు పథము నీవే
అడుగుజాడల నడచిన–హనోకు–పరముచేరె ప్రాణము తోడ ||రేయి||
7. మృతుల సహితము లేపినావు–మృతిని గెల్చి లేచినావు
మృతులనెల్ల లేపేవాడవు–మృత్యువును మృతి చేసితివీవు ||రేయి||

# 594

ఏ రీతి నీ ఋణం తీర్చుకొందునేసువా (2)
ఏ దిక్కులేని నన్ను ప్రేమించినావయ్యా
ఎంతో కృపను చూపి నన్ను దీవించినావయ్యా ||ఏ రీతి||
1. పాపాల సంద్రమందున పడియున్న వేళలో
పాషాణ మనస్సు మార్చి పరిశుద్ధుని చేశావయా ||ఏ రీతి||
2. నా పాప శిక్ష సిలువపై భరియించినావయా
నా లోపములను గ్రహించి నను క్షమియించి నావయా ||ఏ రీతి||

# 595

ఆరని ప్రేమ ఇది – ఆర్ప జాలని జ్వాల అది
అతి శ్రేష్ఠమైనది – అంతమే లేనిది
అవధులే లేనిది – అక్షయమైన ప్రేమ ఇది
కలువరి ప్రేమ ఇది – క్రీస్తు కలువరి ప్రేమ ఇది (2) ||ఆరని||
1. సింహాసనము నుండి – సిలువకు దిగి వచ్చినది
బలమైనది మరణము కన్నా – మృతిని గెల్చిలేచినది
ఇది సజీవమైనది – ఇది సత్యమైనది
ఇదే నిత్యమైనది – క్రీస్తే యేసు ప్రేమ ఇది
కలువరి ప్రేమ ఇది – క్రీస్తు కలువరి ప్రేమ ఇది.....(2) ||ఆరని||
2. నా స్థానమందు నిలిచి – నా శిక్షనే భరియించి
క్రయధనమును చెల్లించి – గొప్ప రక్షణ నిచ్చినది
నాకు విలువను ఇచ్చినది – నన్ను వెలిగించినది
ఆ ఉన్న రాజ్యమందు – నాకు స్థానమిచ్చినది
ఉన్నత ప్రేమ ఇది – అత్యున్నత ప్రేమ ఇది ... (2) ||ఆరని||

3. భూరాజులు అధిపతులు - రాజ్యాలు అధికారాలు
చెడయైన ఖడ్గమైన - కరువైన యెదురైన
ఎవరు ఆపలేనిది - ఎవడు ఆర్పలేనిది
ప్రవహించుచున్నది - ప్రతి పాపి చెంతకు
ప్రేమ ప్రవాహమిది - క్రీస్తు ప్రేమ ప్రవాహమిది..... (2) ॥ఆరని॥

# 596

రాజులకు రాజు పుట్టెనన్నయ్యా (2)
రారేజూడ మనం వెళ్లుదామన్నయ్య (2)
1. యూదయ దేశమందనన్నయ్య (2)
యూదులకు గొప్ప రాజు పుట్టెనన్నయ్య (2) ॥రాజు॥
2. తారను జూచి తూర్పుజ్ఞానులనన్నయ్య (2)
తరలిరారే బెత్లేహేమనన్నయ్య (2) ॥రాజు॥
3. ఆడెదాము పాడెదమనన్నయ్య (2)
కూడి యేసున్ మనం వేడుదమనన్నయ్య ॥రాజు॥

# 597

అర్పింతు స్తుతులన్ - నీ సిలువలోన చూపిన నీప్రేమకై
మరణమొంది సమాధినుండి - మరల లేచితివి
1. తలను ముండ్ల కిరీటముపొంది - కాళ్ళు చేతులు గ్రుచ్చబడి (2)
బలియైతివి గొర్రెపిల్లవోలెనా - కొరకే ఓనా ప్రభువా ॥అ॥
2. నీ చింత వలన నాశాంతి - కల్గే నీ సిలువ వలన కిరీటం (2)
నీ మరణమే నా జీవమాయే - నీ ప్రేమ గొప్పదెంతో ॥అ॥
3. నీ సిలువలో తొలగె నానీచపాపము నే ద్వేషింతునన్నియును (2)
నీ సింహాసనమే నాలో యుంచుము - నిన్ను నే స్తుతియింతును ॥అ॥

# 598

గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ - సమయము వచ్చెను - రండి

1. సర్వాధికారియు - సర్వోన్నతుండైన - మన తండ్రిని
ఘనపరచి మనముత్సహించెదము ॥గొ॥
2. సిద్ధపడెను వధువు - సుప్రకాశము గల
నిర్మల వస్త్రములతో - నలకరించుకొనెన్ ॥గొ॥
3. పరిశుద్ధుని నీతి - క్రియలే యా వస్త్రములు
గొఱ్ఱెపిల్ల రక్తములో - శుద్ధినొందెను వారు ॥గొ॥
4. తెల్లని గుఱ్ఱముపై - కూర్చుండిన వారు
నమ్మకమైయున్నటి - పెండ్లి కుమారుడు ॥గొ॥
5. దేవుని వాక్యము - నామముగలవాడు
రక్తములో ముంచిన - వస్త్రమున్ ధరియించె ॥గొ॥

# 599

ప్రేమామృత ధారలు చిందించిన మన యేసుకు సమమెవరు ఆ..ఆ....ఆ.
ప్రేమయే తానై నిలచి ప్రేమ వాక్కులనే పల్కి
ప్రేమతో ప్రాణము బెట్టి ప్రేమ నగరికి చనియె


1. నిశ్చలమైన ప్రేమమూర్తికి ఇలలో తావేది ఆ... ఆ...
ప్రేమ ద్రోహులేగాని ప్రియమున చేరరు వాని
చేరిన చెలికాడగురా సమయమిదే పరుగిడరా ఆ.....ఆ.... ॥ప్రేమా॥
2. ఎంత ఘోర పాపాత్ములనైన ప్రేమించును రారా ఆ... ఆ...
పాపభారముతో రారా - పాదములపై బడరా
పాపుల రక్షకుడేసు తప్పక నిన్ను రక్షించున్ ఆ... ఆ... ॥ప్రేమా॥
3. ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యము చేసెదవేల ఆ... ఆ...
రక్షణ దిన మిది యేరా - తక్షణమే కనుగొనరా
ఇదియే దేవుని వరము ముదమారగ చేకొనుము ఆ... ఆ... ॥ప్రేమా॥

# 600

నే పాడెదన్ ప్రభుకృపాతిశయమును నా ఆత్మతో
నిత్యము కీర్తించెదన్ (2)

1. నీ ప్రేమ కరుణను – నే కొలుచుచుండగా ప్రభుయేసు నాయకా
పరలోకము నిన్ను స్తుతియించును – పరిశుద్ధులు కీర్తించెదరు నీ
మహిమను (2) ॥నే పాడెదన్॥

2. నేపాపినైనన్ – నశింపనుండగా నీవే సదా దేవా – ఆపదల నుండి
నన్‌బ్రోచితివి – నీలో నేను నుండుటకై నన్ను గావుమా ॥నే పాడెదన్॥


ప్రతి శుక్రవారం
ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు
ప॥గో॥ జిల్లా తాడేపల్లిగూడెం మండలంలోని కుంచనపల్లి లోని
ఇమ్మానుయేలు స్వస్థత గృహము నందు స్వస్థత ఉపవాస ప్రార్థన జరుగును

## ఇమ్మానుయేలు స్వస్థత గృహములు ఆరాధన వివరములు

ఆదివారం ఉదయం **10:00** నుండి **2:00** గంటల వరకు : ఆరాధన - కుంచనపల్లి


ఆదివారం సాయంత్రం **7:00** నుండి **8:30** గంటల వరకు : ఆరాధన - హౌసింగ్ బోర్డు


ఆదివారం రాత్రి **8:30** నుండి **10:30** గంటల వరకు : ఆరాధన - పాతూరు, తాడేపల్లిగూడెం

శుక్రవారం ఉదయం **10:00** నుండి **3:00** గంటల వరకు : స్వస్థత ఉపవాస ప్రార్థన - కుంచనపల్లి

**24 గంటల ప్రార్థనా శిబిరము**

9849184346, 9177496764


లక్షలాది ప్రజల క్రైస్తవ ఆధ్యాత్మిక అభివృద్ధికై
మేము చేయుచున్న దూర శ్రవణ యంత్ర (Television)
కార్యక్రమము మీరు వీక్షించుచున్నారా?
మేలుకొలుపు స్వరము
శుభవార్త ఛానల్లో
ప్రతి గురువారం
సాయంత్రం 6:30 కు



చదవండి!
చదివించండి!
మేలుకొలుపు స్వరం
మేలుకొలుపు స్వరం
మేలుకొలుపు స్వరం
మీరు చదువుచున్నారా?
ఆధ్యాత్మికథను అక్కున చేర్చుకునే అరుదైన అంశాలు
లేఖనాల వైపు పరుగులు తీయించే పసందైన సందేశాలు
మన చుట్టూవున్న లోకంలో జరుగుచున్న సంభవాల సమాచారాలు
వివిధ ఘట్టాల శీర్షికల సమాహారం
మేలుకొలుపు స్వరం
ఆధ్యాత్మిక ద్విమాస పత్రిక
సంవత్సర చందా కేవలం – రూ.100
పోషక చందా నెలకు – రూ.500
వలయువారు మా చిరునామాకు వ్రాయండి లేదా ఫోన్ చేయండి






**సిద్ధముగా వున్న**
**డా॥ బి. రవికుమార్, శ్రీమతి అరుణ గార్ల టి.వి. ప్రసంగముల VCD లు**
**మరియు నిత్యస్తోత్రములు, పాటల పుస్తకములు**



**1.** బంధకముల నుండి విడుదల
**2.** క్రీస్తుకు కలిగిన సంపూర్ణత
**3.** ఆధారం నీవే
**4.** దేవుని ఆజ్ఞ
**5.** యేసయ్య పాదాలు
**6.** భయపడకుడి
**7.** ఆసా
**8.** నిన్ను నీవే చూచుకో
**9.** నీతిమంతుని వస్త్రమం
**10.** మన మాట
**11.** యెహోవాను స్తుతించుడి
**12.** దేవుని తోడు
**13.** దేవుని చిత్తం
**14.** వీని కన్నులు తెరువుము
**15.** అపవాదిని ఎదిరించుడి
**16.** ప్రభు ఉన్న ఇంటిలో
**17.** గురి యొద్దకే
**18.** యేసు మాటలో
**19.** సర్వశక్తిగల దేవుడు
**20.** ఆకాశమందున్న దేవుడు

1. దేవునియందు భయభక్తులు
2. యెఫ్తా
3. రెహబాము
4. పావురము
5. ప్రార్థన - 1
6. ప్రార్థన - 2
7. వసంతకాలం
8. ఐక్యత
9. అబ్రహాము ఆశీర్వాదాలు
10. ఆదర్శ కుటుంబం
11. కృప
12. యాకోబు మందిర ప్రయాణం
13. ఎఫఫ్రా
14. నిబంధన పూర్వక ఆశీర్వాదాలు
15. ఇస్సాకు బావులు
16. నిజమైన స్నేహం
17. ఆసాపు ఆవేదన
18. విశ్వాసము, ప్రార్థన, నిరీక్షణ
19. నిజమైన జ్ఞానులు
20. క్రీస్తు నాలో పుట్టెను
21. నూతన వత్సర తీర్మానాలు
22. సద్గుణం
23. ఏడు ఆశీర్వాదాలు
24. ఇస్సాకు మందిర ప్రయాణం
25. నా గిన్ని నిండి పొర్లుచున్నది
26. నాటబడిన చెట్టు
27. దేవుడు ప్రార్థన వినడా?
28. యోసేపు ప్రయాణం
29. సిలువ మాటలు
30. యేసు పునరుత్థానం
31. ఆరోగ్య రహస్యం
32. హేమాను ప్రార్థన
33. జ్ఞానము
34. ఆశానిగ్రహము
35. దయాహృదయం
36. స్వస్థత
37. యోనా
38. ధేమా
39. శ్రమ నీ మేలుకే
40. సాతాను కట్లు
41. తగ్గింపులో హెచ్చింపు
42. అప్పలు తిప్పలు
43. క్రైస్తవ ప్రవర్తన
44. కీడు మేలుకే
45. తుఫానులో అద్భుతం
46. నక్షత్రం
47. తప్పిపోయిన కుమారులు
48. ధనవంతుడైన అబ్రహాము

*ఒక్కొక్క వి.సి.డి వెల రూ. 50/- కావలసిన వారు మా అడ్రస్‌కు సంప్రదించి పొందవచ్చును*

T V Club Members